31-3Pg1exHMNWJQE.qxd:31-3Pg1exHMNWJQE.qxd 1/1/02 7:07 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
31-3-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 60 పేజీలు: 16 వెల: 8.00

మద్యం కేసు: మరో ఆప్ మంత్రిని ప్రశ్నించిన ఇడి
కాలేజి విద్యార్థికి రూ.46కోట్ల పన్ను నోటీసులు
5లో



మాజీ ప్రధాని పివికి భారతరత్న పురస్కారాన్ని శనివారం న్యూఢిల్లీలో ఆయన తనయుడు ప్రభాకరరావుకు అందజేస్తున్న రాష్ట్రపతి ముర్ము

## పివికి 'భారత రత్న' ప్రదానం

### పురస్కారం స్వీకరించిన పివి తనయుడు ప్రభాకరరావు

### చరణ్‌సింగ్, కర్పూరి ఠాకూర్, స్వామినాథన్ తరఫున అవార్డు అందుకొన్న కుటుంబీకులు

### నేడు అద్వానీకి ప్రదానం

**న్యూఢిల్లీ,మార్చి 30:** మాజీ ప్రధాని పీవీ నరసింహారావును కేంద్ర ప్రభుత్వం భారత రత్నతో సత్కరించిన సంగతి తెలిసిందే.ఆ అవార్డు నేడు కుటుంబ సభ్యులు స్వీకరించారు.దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న ప్రధానోత్సవం శనివారం నిర్వహించారు.ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రథమ మహిళ ద్రౌపదీ ముర్ము వీటిని ప్రదానం చేశారు. దివంగత మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు తరఫున ఆయన కుమారుడు ప్రభాకర్ రావు ఈ పురస్కారాన్ని స్వీకరించాడు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా >>2

## విశాఖలో కరోనాతో ఒకరు మృతి!

**జ్ఞానాపురం ,మార్చి 30, ప్రభాతవార్త:** విశాఖలో కరోనా కలకలం భయందోళనలకు గురి చేస్తోంది. కెజిహెచ్‌లో మృతి చెందిన 14 ఏళ్ళ బాలుడు కరోనాతో మృతి చెందినట్టు వైద్య వర్గాలు చెబుతుండగా జిల్లా వైద్యశాఖ మాత్రం బాలుడు ' జూనియల్ ఆర్థోరైటీస్ విత్ మల్టీ ఆర్గాన్స్ ఫైయిల్యూర్‌తో' మృతి చెందినట్టు చెబుతున్నారు. బాలునికి కరోనా సోకడంతో మృతి చెందిన వార్త వైద్య వర్గాలు విస్మయానికి గురి అవుతున్నాయి. కీళ్ళ సమస్యతో 14 సంవత్సరాల బాలుడు కెజిహెచ్ ఆసుపత్రిలో చేరినట్టు ఆసుపత్రి వర్గాలు చెబుతున్నాయి. బాలున్ని పరీక్షించిన వైద్యులు బాలుని లక్షణాలను గుర్తించి ఎందుకైనా మంచిదన్న ఉద్ధేశ్యంతో బాలుని సేంపిల్స్ సేకరించి కరోనా చికిత్సకు పంపించినట్టు పలువురు చెబుతున్నారు. ఈ నెల 29వ తేదీన కోవిడ్ పరీక్షలు నిర్వహించగా పాజిటివ్‌గా రిపోర్టు వచ్చిందన్న ప్రచారం ముమ్మరం అయింది. దీంతో బాలుడు కోవిడ్‌తో మరణించినట్టు వార్తలు ప్రచారం అయ్యాయి. దీంతో ఒక్కసారిగా విశాఖ కెజిహెచ్‌లో ఆందోళనలు మొదలయ్యాయి. వెంటనే అప్రమత్తమైన కెజిహెచ్ యాజమాన్యం ఆసుపత్రి కరోనా >>2

## మచిలీపట్టణం జనసేన ఎంపి అభ్యర్థిగా శౌరి



**విజయవాడ,మార్చి 30, ప్రభాతవార్తప్రతినిధి:** మచిలీపట్టణం లోక్‌సభ నియోజకవర్గ జనసేన అభ్యర్ధిగా వల్లభనేని శౌరిని ఆ పార్టీ అధి ష్టానం అధికారికంగా ప్రకటించింది. గత ఎన్నికలలో వై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎంపికైన బాలశౌరి ఇటీవలి రాజకీయ పరి ణామాల్లో ఆ పార్టీకి రాజీనామా చేసి జనసేనలో చేరారు.సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితుడైన శౌరి తీసుకున్న ఈ నిర్ణయం రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. జనసేన పక్షాన ఆయన గుంటూరు పార్ల మెంటు టిక్కెట్టును ఆశించారు.అయితే పోత్తులో టీడీపీ జనసేనకు మచిలీపట్టణం. కాకినాడ లోక్‌సభ స్థానాలను మాత్రమే కేటా యించింది.దీంతో బాలశౌరి స్టిటింగ్ స్థానమైన బందరు ఏంపీ సీటు కేటాయిస్తారని భావించారు.పార్టీ మరోలాఆలోచన చేసింది. ఆయనను అవనిగడ్డ నుంచి ఎంఎల్‌ఏ స్థానానికి పోటీ చేయించాలి భావించింది.ఇందుకు బాలశౌరి అంగీకరిం చలేదు.ఇటీవల పవన్ బాలశౌరితోబేటీ అయిన సందర్భంలో తాను అవనిగడ్డ అసెంబ్లీనుంచి పోటీ చేసేది లేదని ఖరాఖండిగా చెప్పారంటున్నారు.ఈ పరిణామం తరువాత బాలశౌరి >>2



శనివారం నాయుడుపేట ప్రజాగళం సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

# పది రూపాయలిచ్చి వంద దోచుకొన్న జగన్

●వైఎస్సార్సీ హయాంలో మారని పేదల జీవితాలు●సూళ్లూరుపేటను ఐటి హబ్‌గా తీర్చిదిద్దుతా●నాయుడుపేట ప్రజాగళంసభలో చంద్రబాబు

**నాయుడుపేట, మార్చి 30 ప్రభాతవార్త:** పారిశ్రామిక కేంద్రంగా ఉన్న సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని ఐటీ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, విపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. శనివారం నాయుడుపేటలోని అంబేద్కర్ కూడలిలో ప్రజాగళం సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తెలుగుదేశం పార్టీ తరపున మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం తనయ విజయశ్రీ సూళ్లూరుపేట అసెంబ్లీ బరిలో దిగు తుండగా,బీజేపీ తిరుపతి ఎంపీ అభ్యర్థిగా >>2

# 58 నెలలుగా.. వివక్షలేని పాలన

### మీరు తోడుంటే..మళ్లీ మంచిపాలన అందిస్తా

### మినీ హెల్త్‌సెంటర్ల ద్వారా ప్రతి గ్రామంలో వైద్యపరీక్షలు

### కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ బడులు

### తుగ్గలి, రాతన గ్రామాల ప్రజలతో సిఎం జగన్



శనివారం తుగ్గలి, రాతన గ్రామాల ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎం జగన్

**తుగ్గలి,మార్చి 30,ప్రభాతవార్త:** మంచి జరగాలంటే మీ బిడ్డకు తోడుగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను కోరారు. మేము సిద్ధం బస్సు యాత్ర శనివారం ఉదయం రాతన మీదుగా తుగ్గలికి చేరుకుంది. తుగ్గలిలో తుగ్గలి,రాతన గ్రామాల ప్రజలతో సిఎం జగన్ ముఖాముఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ముఖాముఖీ కార్యక్రమంలో ప్రజలనుద్దేశించి సిఎం జగన్ మాట్లాడారు. గతంలో జన్మభూమి కమిటీల ద్వారా లంచాల పాలన ఉండేదని పేద బడుగు,బలహీన వర్గాల ప్రజలకు పెన్షన్, మరుగుదొడ్లు,సబ్సిడీ లోన్లు ఏవి కావాలన్నా లంచాలు ఇస్తే తప్ప ప్రజలకు అందేవి కావన్నారు. జగనన్న ప్రభుత్వంలో గడిచిన 58 నెలల్లో ఏ మాత్రం వివక్షత లేకుండ పాలన కొనసాగిస్తున్నా మన్నారు. తుగ్గలి, రాతన గ్రామాలలో పదివేలు జనాభా ఉన్నారు తుగ్గలి గ్రామ సచివాలయ పరిధిలో అర్హులైన లబ్దిదారులకు వివిధ సంక్షేమ పథకాలద్వారా ప్రతి గడపకు రూ. 29కోట్ల65లక్షలు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. రాతన సచివాలయం పరిధిలో కుల,మతాలకు పార్టీలకు అతీతంగా వివిధ సంక్షేమ పథకాలకు లంచాలు వివక్షత లేకుండ రూ. 26కోట్ల 59 లక్షలు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి బటన్ నొక్కి జమచేయడం జరిగిందన్నారు. వైసిపి పార్టీకి ఓటు వేయని వారికి కూడా సంక్షేమ పథకాల లబ్దిని చేకూర్చడం జరిగిందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించామన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయం,రైతుభరోసా కేంద్రం,మినీ హెల్త్ సెంటర్ నిర్మాణాలను చేపట్టి సచివాలయం, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రతి సంక్షేమపథకం నేరుగా తలుపు తట్టి >>2



శనివారం పవన్‌కు స్వాగతం పలుకుతున్న మాజీ ఎమ్మెల్యే వర్మ

# జనసేన శంఖారావం

### పిఠాపురంలో ప్రారంభించిన పవన్

### మాజీ ఎమ్మెల్యే వర్మతో భేటీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 30, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా పిఠాపురం నుంచి విజయ భేరి ఎన్నికల శంఖారావానికి శనివారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. ఏప్రిల్ 2వ తేదీవరకు పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1గంట సమయంలో గొల్లప్రోలు చేరుకున్న పవన్ కళ్యాణ్ తొలుత మర్యాద పూర్వకంగా మాజీ ఎమ్మెల్యే పిఠాపురం టిడిపి ఇంచార్జ్ ఎస్‌విఎస్‌ఎన్ వర్మ నివాసానికి నేరుగా వెళ్లారు. గొల్లప్రోలులో హెలికాప్టర్ దిగిన పవన్ కళ్యాణ్‌కు పెద్ద సంఖ్యలో జన సైనికులు చేరుకుని ఘన స్వాగతం పలికారు. హెలిపాడ్ వద్ద కాకినాడ జనసేన పార్లమెంట్ అభ్యర్థి ఉదయ శ్రీనివాస్, కాకినాడ >>2

# వలంటీర్లపై ఆంక్షలు

### వారితో పెన్షన్ల పంపిణి చేయించొద్దు

### వలంటీర్లకు ఇచ్చిన ట్యాబ్, మొబైల్ డిపాజిట్ చేయాలి

### శాంతిభద్రతలపై పూర్తి నిఘా

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా



**విజయవాడ,మార్చి30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గ్రామవాలంటీర్లు చేత సామాజిక పెన్షన్లు పంపిణీ చేయించవద్దని ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు.ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసారు. పించన్లు పంపిణీ నుంచి వాలంటీర్లును పక్కన పెట్టాలని ఆయన ఆదేశించారు.ఈ నిర్ణయం వెనుక హైకోర్టు ఆదేశాలున్నాయని తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు వాలంటీర్లుకు ఇచ్చిర ట్యాబ్,మొబైల్ డిపాజిట్ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.నగదు పంపిణీ పథకాల్లో ప్రభుత్వ ఉద్యోగులను వినియోగించుకోవాలని సూచించారు. ఏపీలో సున్నిత,అతి సున్నిత పరిస్థితులపై పూర్తి స్థాయి నిఘాను ఉండాలని మరో పక్క ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా పోలీసు అధికారులను ఆదేశించారు.సార్వత్రిక ఎన్నికల సందర్భంగా భద్రతా చర్యల్లో భాగంగా పోలీసులు శాంతిభద్రత పరిస్థితులపై పూర్తి దృష్టిపెట్టి చర్యలు తీసుకోవాలన్నారు.ఎక్కడిక్కడ సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించినప్పుడు ఆ స్థాయిలో అక్కడ భద్రతా చర్యలుండాలన్నారు. అనుమానితంశాలు,సంబంధిత ఫిర్యాదులపై చాలా సునిశితంగా వ్యవహరించాలన్నారు. ప్రత్యేకించి ఏ,ఏ ప్రాంతాల్లో సున్నిత అంశాలకు అవకాశం ఉందో గుర్తించాలన్నారు.పరిస్థితులు అదుపు తప్పుకుండా ఎప్పటికప్పుడు ఆయా గ్రామాలు,పట్టణాల్లో నిఘా చర్యలుండాల న్నారు. అనుమానిత వ్యక్తులపై ప్రత్యేకదృష్టి పెట్టడం.వారి కదలికలపై దృష్టి ఉండాలన్నారు. ముందే సమాచారం ఉన్న చోట్ల పోలీసుల పికెట్లు,పహారా కచ్చితంగా ఉండాలన్నారు. ఏ మాత్రం అప్రమత్తంగా ఉన్న పరిస్థితులు అదుపు తప్పుతాయనే ఆలోచనతో వ్యవహరించాలన్నారు. ఇటీవల హత్యలు,దాడులు జరిగిన జిల్లాల ఎస్పీల నుంచి వివరణ తీసుకున్నా మన్నారు.వారి వివరణను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపినట్లు తెలిపారు.ముందుగా స్పందించి ఉంటే ఆయా జిల్లాలో సున్నిత పరిస్థితులను అదుపు చేసే అవకాశం ఉండేదన్నారు. ఎన్నికల ప్రశాంతంగా జరిగే దిశలో పోలీసు వ్యవహరించాలన్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మద్యం,డబ్బు, ఇతర ప్రలోభాలకు గురిచేసే వాహనాలను పోలీసులు తనిఖీల ద్వారా గుర్తించాలన్నారు. అనుమానం వచ్చిన ప్రతి వాహానాన్ని తప్పని సరిగా తనిఖీ చేయాలన్నారు.ఎక్కడిక్కడ శాంతి భద్రతల పరిస్థితులపై నిఘా నివేదికలకు అప్డేట్‌గా ఎన్నికల అధికారులకు పంపించాలన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుండి ప్రతి రోజు తొమ్మిది నివేదికలను భారత ఎన్నికల సంఘానికి పంపాల్సి ఉందని ఈ నివేదికలు పంపే విషయంలో ఏ మాత్రం అలక్ష్యం వహించకుండా సకాలంలో నివేదికలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. తాను అడిగిన ప్రతిఅంశానికి సంబంధించిన నివేదికలను వెను వెంటనే అందజేసే విషయంలో ఎన్నికల అధికారులు బాధ్యతగా ఉండాలన్నారు. >>2

# పదేళ్లు ప్రత్యేక హోదా



### ఒక్కో మహిళకు యేడాదికి రూ.లక్ష

### కుటుంబంలోని వృద్ధులందరికి నెలకు రూ.4వేలు పింఛన్

### తొమ్మిది గ్యారంటీలను ప్రకటించిన పిసిసి చీఫ్ షర్మిల

**విజయవాడ,మార్చి30,ప్రభాతవార్తప్రతినిధి:** కాంగ్రెస్‌కు అధికార మిస్తే ఏపీకి పదేళ్ళు హోదాను కల్పిస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రకటించారు.విజయవాడలో ఓ ప్రైవేటు సమావేశ ప్రాంగణంలో జరిగిన కాంగ్రెస్ ముఖ్యనేతల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, విభజన హామీల విషయంలో ఏపీకి అన్యాయం జరిగిందన్నారు.ఈ విషయంలో మోడీపై వత్తిడి తేవడంలో ఎన్డీఏ కూటమి,అధికార పార్టీ విఫలమైనట్లు ఆమె ఆరోపించారు.ప్రత్యేక హోదా విషయంలో డ్రామాలాడారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పదేళ్ళ ప్రత్యేక హోదాతో పాటు,ఒక్కో మహిళకు ఏడాదికి రూ.లక్ష ఇచ్చేలా మహాలక్ష్మి పథకం అమలు చేస్తామన్నారు. రైతులకు రూ.రెండు లక్షల వరకు రుణమాఫీ, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేస్తూ పంట పెట్టుబడిపై 50శాతం అధికంగా మద్దతు ధర ఇచ్చే పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చారు.ఉపాధి హామీ కింద కూలీలు కనీసవేతనం రూ.400లు,ఇళ్ళులేని ప్రతి వారికి పక్కా ఇల్లు కోసం రూ.5లక్షలు,వృద్ధులకు ఎంట్లో ఎంత మంది ఉంటే అంతమందికి నెలకు రూ.4వేలు ఫించను ఇస్తామని ప్రకటించారు.కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామన్నారు.తమ పార్టీలో అభ్యర్ధుల ఎంపిక ప్రాంతీయ పార్టీలు మాదిరిగా ఉండదన్నారు. ప్రజాస్వామ్యయుతంగా ఉంటుందన్నారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా,పార్టీకి వారందించిన సేవలు ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుం దన్నారు.రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి పక్షాలు,అధికార పార్టీపై పీసీసీ అధ్యక్షురాలు పలు ఆరోపణలు చేసారు.రాష్ట్ర ప్రజలు గత 10ఏళ్ళ కాలంలో దగా పడ్డారన్నారు.ఇండియా కూటమి పక్షాలతో కలిసి,రాష్ట్రంలో కాంగ్రెస్ పోటీ చేస్తుందన్నారు.దేశ ప్రధానిగా రాహుల్‌గాంధీగా ఎన్నికయ్యే దిశలో రాష్ట్ర కాంగ్రెస్ పనిచేస్తుందన్నారు.ఆయన అధికారంలోకి రాగానే ప్రత్యేక హోదా మొదటి సంతకం చేస్తారన్నారు. 2.25లక్షల మందికి ఉద్యోగాలకు ఇస్తామన్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి గడప,గడపకు తీసుకుని వెళ్ళాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన తొమ్మిది గ్యారెంటీలను వివరించే బ్రోచర్‌ను ఈ సమావేశంలో ఆవిష్కరించారు.పార్టీ కీలక నేతలంతా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# కోడ్ ముగిసే దాకా డిఎస్సీ వాయిదా

### టెట్ ఫలితాలకూ అవాంతరం

**విజయవాడ,మార్చి30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో డీఎస్సీ పరీక్షల నిర్వహణ,ఉపాధ్యాయ అర్హత పరీక్షలు(టెట్) ఫలితాలకు ఎన్నికల కోడ్ నిబంధనలు అడ్డుపడ్డాయి.ఈ నెలల్లోనే టెట్ ఫలితాలు వెలువడాల్సి ఉంది.అదే విధంగా ఈ రోజు నుంచి ఏప్రిల్ 30 వరకు డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది.ఈ రెండింటికి ఈసీ అనుమతి తప్పని సరని రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా ఇప్పటికే పలు పర్యాయాలు స్పష్టం చేసారు.ఏకంగా శనివారం ఎన్నికల కోడ్ ముగిసేవరకు డీఎస్సీని వాయిదా వేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మీనా అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసారు.అయితే ఇప్పటికే ఏపీ విద్యాశాఖ డిఎస్సీ పరీక్షలు,టెట్ ఫలితాలు వాయిదా వేస్తున్నట్లు సంబంధిత వెబ్‌సైట్‌లో ప్రకటించాయి.వీటిని తమ అనుమతి లేకుండా నిర్వహించవద్దని ఇసీ స్పష్టం చేసినందున ముందు ప్రకటించిన నిర్దేశిత తేదిల్లో చేపట్టలేమని వివరించింది.ఎన్నికల కోడ్ కారణంగా ఇసి ఆదేశాలతో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపింది.ఏ పనులైన కేవలం ఎలక్షన్ కమిషన్ అనుమతి ఇస్తేనే తాము ముందుకు వెళ్ళగలమని విద్యాశాఖ ప్రకటించింది.ఏపీలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు మే 13న జరుగనున్నాయి. ఎన్నికల తరువాత డీఎస్సీ పరీక్షలు నిర్వహించాలంటూ 1000కిపైగా ఫిర్యాదులు వచ్చాయని అన్నింటిని కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించామని గతంలో ఏపీ ఎన్నికల అధికారి ముఖేశ్‌కుమార్ మీనా తెలిపారు.ఈ నేపథ్యంలో డీఎస్సీ పరీక్షల నిర్వహణ,ఉపాధ్యాయ అర్హత పరీక్షల ఫలితాలు వాయిదా పడ్డాయి,

## లోక్‌సభ బరిలో 15 మంది మాజీ సిఎంలు

ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా..

5లో

## సునీతా కేజ్రీవాల్‌కు కల్పనా సోరెన్ సంఘీభావం



శనివారం నాయుడుపేటలో జరిగిన ప్రజాగళం సభకు హాజరైన ప్రజానీకం

# వంద దోచుకొన్న జగన్

>> వరప్రసాదరావును ప్రజలు ఆదరించి వట్టంకట్టాలని విన్నవించారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబునాయుడు అధికార పక్షంపై నిప్పులు చెరిగారు. ప్రజలందరూ ఒక్క అవకాశం అంటూ జగన్ ఓటు వేసి గెలిపిస్తే నమ్మించి వారి గొంతు కోసిన ఘనుడని అన్నారు. జగన్ చేపట్టిన సంస్కరణల వల్ల పేదల జీవితాల్లో మార్పు వచ్చిందా అంటూ ఆయన ప్రజలను ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వంలో నిత్యావసర సరుకులపై బాదుడే తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. పదిరూపాయలు ప్రజలకు ఇచ్చి, వంద రూపాయలు దోచుకోవడమే జగన్‌కు తెలుసన్నారు. ప్రజాస్వామ్యానికి పనికిరాని ముఖ్యమంత్రి వైఎస్ జగనే అని ప్రజలకు సూచించారు. కేంద్రంలో ఎన్‌డిఏ సహకారం కోసమే పొత్తు లు పెట్టుకున్నామని, ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలన్నారు. తిరుపతి జిల్లాను ఎలక్ట్రానిక్ హబ్‌గా తయారు చేసి నిరుద్యోగులైన యువతీ యువకులను సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా చూడటమే తన లక్ష్యమన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు కంపెనీలు విరివిగా వచ్చేవని, కానీ ప్రస్తుతం జగన్ పాలనలో కంపెనీల పరిస్థితి ఎవోజాని బూమ్‌బూమ్ మద్యం బ్రాండ్లు దర్శనమిస్తున్నాయని అన్నారు. జగన్ ప్రభుత్వంలో ఎర్రచందనం దొంగలకు ఎమ్మెల్యే టికెట్లతో పాటు దోపిడీదారులకు ఎంపీ టికెట్లు, లూటీ చేసే వారికి పార్టీలో గుర్తింపు ఇస్తున్నారని విమర్శించారు. నాడు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన తాను 11 సార్లు నిరుద్యోగుల కోసం డీఎస్సీని అమలు చేశామని, కానీ జగన్ హయాంలో ఒక్క డీఎస్సీ కూడా వేయలేదన్నారు. వాలంటీర్లు అందరూ తటస్థంగా పనిచేస్తే రానున్న తమ ప్రభుత్వంలో వారి విద్యార్హతలను బట్టి తగిన సముచిత స్థానం ఉంటుందని హామీ ఇచ్చారు. యువత కోసం ప్రతి సంవత్సరం మెగా డీఎస్సీ ఏర్పాటు చేయడంతో పాటు మొదటి సంతకం కూడా డీఎస్సీపైనే ఉంటుందని చెప్పారు. అంతేకాకుండా మొదటి నెలలోనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి మూడు నెలల్లో ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. వైసీపీ ప్రతి స్కీమ్‌లో పెద్ద స్కామే ఉందన్నారు. నాడు రూ.60 ఉన్న క్వార్టర్ బాటిల్ మద్యం నేడు రూ.200కు చేరిందని, నాశిరకం మద్యం కంపెనీలతో జగన్ సర్కార్ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. పక్క రాష్ట్రాలలోని తమిళనాడులో ఉన్న మద్యం బ్రాండ్లు ఏపీలో కనిపించడం లేదన్నారు. బాబు వస్తే నాణ్యమైన మద్యం సరఫరాతో పాటు ధరల నియంత్రణ ఉంటుందన్నారు. రాష్ట్రంలో యథేచ్ఛగా ఇసుక దోపిడీ జరుగుతున్నా పట్టించుకునే వారు లేరన్నారు. 40లక్షల మంది భవన కార్మికులను ఇసుక కొరత కారణంగా రోడ్డున వదిలేసిన పరిస్థితి నేడు చూస్తున్నామని అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే అర్హులందరికీ రెండు సెంట్ల ఇళ్ల స్థలంతో పాటు ఇళ్లు కట్టించే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. వైసీపీ పాలనలో ప్రతి కార్యాలయాన్ని తాకట్టుపెట్టి రాష్ట్రాన్ని అప్పులమయం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. అంతకుముందు నాయుడుపేట ప్రాంతంలోని ఎల్ఏసిఎం గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద స్థానిక నేతలు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంతో పాటు సూళ్లూరుపేట అభ్యర్థి నెలవల విజయశ్రీ, గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, నాయుడుపేట పట్టణ సీనియర్ నాయకులు శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, కేంద్ర మాజీమంత్రి పనబాక లక్ష్మి, మాజీ ఎంఎల్‌సీ వాకాటి నారాయణరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు చక్రా ఉషా, మాజీ ఎమ్మెల్యే పరసా రత్నం, 786 రఫీ, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు కందల కృష్ణారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీపతి బాబు తదితరులు పాల్గొన్నారు.

# 58 నెలలుగా..వివక్షలేని పాలన

>> అందించామన్నారు. రైతుభరోసా కేంద్రం ద్వారా రైతులకు రైతుభరోసా,ఇన్పుట్ సబ్సిడీ, పంట ఈక్రాప్ నమోదుతో పాటు విత్తనం నుండి మొదలు పంట కొనుగోలు వరకు అండగా నిలుస్తామన్నారు. మినీ హెల్త్ సెంటర్ల ద్వారా ప్రతి గ్రామంలో 15రోజులకు ఒకసారి డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ఉచితంగా మందులను పంపిణీ చేసి మెరుగైన చికిత్స నిమిత్తం కార్పొరేట్ ఆసుపత్రులకు అందించడం జరుగుతుందన్నారు. తుగ్గలిలో అమ్మఒడి పథకం ద్వారా రూ.2కోట్ల91లక్షలు,రాతనలో రూ.2కోట్ల57 లక్షలు నేరుగా తల్లుల ఖాతాల్లో జమచేశామన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పు లు తీసుకొచ్చామని కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దామని ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం తీసుకొచ్చామని నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రతి పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో రూపురేఖలు మార్చి వేశామన్నారు. విద్యార్థుల చదువు పట్ల గతంలో ఏ పాలకుడు పట్టించుకోలేదన్నారు. పేదరికం నుండి బయట పడాలంటే పిల్లల చదువు ముఖ్యమన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా తుగ్గలిలో రూ.2కోట్ల30 లక్షలు,రాతనలో రూ.2కోట్ల19లక్షలు,వైఎస్సార్ పెన్షన్ పథకం దేశంలోనే మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఒకటవ తేదీన వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు నేరుగా తలుపు తట్టి సూర్యోదయం కాకముందే రూ.3వేలను పింఛన్లను అందించడం జరుగుతుందన్నారు. తుగ్గలిలోనే వైఎస్సార్ పింఛన్ రూ.7కోట్ల58 లక్షలు,రాతనలో రూ.7కోట్ల4లక్షలు అందించామన్నారు. నిరుపేదలకు ఇల్లు తుగ్గలిలో 66ఇళ్లకు గాను రూ.78లక్షల68వేలు,రాతనలో 462ఇళ్లకు గాను రూ.1కోటి15లక్షలు ఖర్చు చేసి సొంతింటి కలను నెరవేర్చడం జరిగిందన్నారు. ఆరోగ్య శ్రీ పథకం పరిమితి రూ.25లక్షలకు పెంచామన్నారు. దీంతో గత ప్రభుత్వానికి వైసిపి ప్రభుత్వానికి తేడాను గమనించమని ప్రజలను కోరారు. చంద్రబాబునాయుడు హయాంలో ఒక్క రూపాయి అయినా పేదప్రజల కోసం ఖర్చు చేశారా...ప్రజల ఖాతాల్లో జమ చేశారా...అంటూ సిఎం జగన్ ప్రశ్నించారు. మే 13న జరుగున్న కురుక్షేత్ర యుద్ధంలో పేదలకు,పెత్తందారులకు మధ్య యుద్ధం కొనసాగుతుందని పేదల పక్షాన కులను ఓడించి మీ బిడ్డకు అండగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి,జిల్లా కోఆర్డినేటర్ రామ సుబ్బారెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ,ఎంపి అభ్యర్థి బివై రామయ్య,ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి,నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వలంటీర్లపై ఆంక్షలు

>> రాజకీయ పార్టీల నుంచి ప్రయోజనం, బహుమతి పొందటం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడమేనన్నారు. అటు వంటి ఉద్యోగులపై ఐపీసీ సెక్షన్ 171,123, 129 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 134,134ఏ సెక్షన్లు కింద చట్టపరమైన చర్యలతో పాటు సర్వీసు నియమావళిని అనుసరించి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కొత్త పథకాలు ప్రకటించడానికి వీల్లేదన్నారు.బడ్జెట్ ప్రొవిజన్ ఉన్నప్పటికీ కొత్త ప్రాజెక్టులు, పథకాలు,రాయితీలు,గ్రాంట్లు మంజూరు, వాగ్దానాలు, శంకుస్థాపనలు పూర్తిగా నిషేధమన్నారు,పూర్తయిన పనులకు సంబంధించి నిధుల విడుదలకు ఎటువంటి అడ్డంకి లేదు.వివిధ రకాల ఫించన్లు పంపిణీకి అభ్యంతరం లేదు,వర్క్ ఆర్డరు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో ప్రారంభం కాని పనులేవీ ఇప్పుడు చేపట్టకూడదన్నారు.ఎన్నికల నిర్వాహకుల ఎవ్వరు ఆటంకం కలిగించిన సహించమన్నారు. అయా రాజకీయపార్టీలు ఇచ్చే ప్రతి ఫిర్యాదు విచారిస్తామన్నారు.వాటిలో నిజా నిజాలను విచారించిన తరువాత చర్యలు ఉంటాయన్నారు. వాటిలో పిర్యాదులోని అంశంలో ఉన్న ఆరోప ణల తీవ్రతను బట్టి కేంద్ర ఎన్నికల సంఘానికి సమాచారం పంపిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఏదైనా రాజకీయ పార్టీకి లేదా అభ్యర్థికి అనుకూల రీతిలో ఎన్నికల ప్రచారం చేసినా, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## దేశంలో కరోనా తాజా కేసులు- 114, మరో నలుగురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 114 కేసులు న మోదయ్యాయి. కరోనా కారణంగా నలుగురు మృతి చెందారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,34,136కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,99,792 మంది కోలుకోగా 797 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,547కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,76,044కి చేరగా,80,27, 241మంది వరకు కోలుకున్నారు.1,48,590 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,577కి చేరింది. అందులో 68,45,461మంది కోలుకున్నారు. 72,103మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,95,971కి చేరింది.అందులో 40,55, 493మంది కోలుకున్నారు.40,398మంది మరణించారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:30/03/24

DAY - SINGAM SERIES Dr No:232
1st Prize Rs.100000/- 156258
2nd Prize Rs.7000/- 59066
3rd Prize Rs.3500/-
02842 16410 21148 27278 41938
62750 78657 83841 85197 96175
4th Prize Rs.200/-
0536 1612 2588 3230 4422 5283 5416
5829 6922 8980
5th Prize Rs.100/-
2323 3069 3541 4593 5587 6502 6748
8334 8573 9207
6th Prize Rs.50/-
0114 1274 3454 4355 6187 7646 9368
0185 1543 3572 4553 6200 7664 9390
0200 1686 3706 4692 6259 7789 9604
0270 1984 3726 4822 6330 7833 9707
0278 2011 3761 4850 6478 7836 9741
0295 2013 3903 5127 6497 7957 9756
0335 2034 4071 5298 6567 8081 9765
0414 2393 4072 5303 6582 8404 9881
0589 2412 4090 5355 6750 8575 9916
0616 2420 4107 5663 6917 8613 9998
0682 2495 4127 5731 6985 8796
0803 2624 4246 5770 6988 8805
0822 2740 4261 6005 7129 8806
1092 2811 4270 6104 7376 8990
1269 2911 4303 6125 7587 9336

DAY - KUIL SERIES Dr No:232
1st Prize Rs.100000/- 356820
2nd Prize Rs.7000/- 79728
3rd Prize Rs.3500/-
03185 06935 07418 08867 50619
56590 65420 79093 79798 93661
4th Prize Rs.200/-
0233 1278 2698 3568 3859 5196 5467
6387 7092 7324
5th Prize Rs.100/-
0032 1841 2051 2096 3620 5397 7135
7775 8779 9429
6th Prize Rs.50/-
0037 1575 2934 4675 5985 7376 8801
0062 1630 3173 4830 6294 7454 9143
0113 1667 3204 4840 6405 7468 9174
0219 1671 3486 4921 6484 7785 9240
0412 1678 3786 5015 6488 7870 9242
0573 1805 3984 5061 6506 7958 9304
0667 1870 4146 5223 6900 8040 9547
0798 2173 4224 5328 6905 8076 9660
0935 2255 4247 5330 6906 8200 9775
0993 2269 4273 5455 6996 8263 9865
1012 2407 4283 5556 7165 8459
1065 2415 4385 5593 7176 8535
1134 2439 4396 5641 7181 8562
1228 2814 4461 5784 7193 8616
1318 2904 4593 5956 7287 8790

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:30/03/24

DAY - ROSA SERIES Dr No:232
1st Prize Rs.100000/- 549796
2nd Prize Rs.7000/- 09006
3rd Prize Rs.3500/-
03543 04710 06596 41788 48105
59927 61730 78722 81868 82544
4th Prize Rs.200/-
2148 2923 3323 3681 3758 5700 5736
7330 8151 9533
5th Prize Rs.100/-
1118 1913 2388 2504 3431 5297 6065
8195 8524 9488
6th Prize Rs.50/-
0067 1460 3609 4311 5664 7081 9359
0167 1490 3648 4322 5707 7268 9756
0173 1609 3735 4427 5837 7641 9789
0299 1762 3745 4428 5862 7735 9862
0437 2054 3787 4528 5984 7943 9901
0461 2309 3851 4533 6208 7955 9925
0473 2353 3869 4576 6250 8057 9979
0525 2536 3942 4664 6270 8356 9982
0673 2780 3962 4734 6539 8652 9994
0676 2908 3996 4997 6738 8811 9996
0747 3094 4006 5074 6746 9137
0772 3254 4016 5121 6790 9196
1072 3385 4026 5280 6979 9243
1336 3469 4094 5436 7005 9251
1340 3495 4161 5456 7067 9347

DAY - DEAR SERIES Dr No:232
1st Prize Rs.100000/- 336320
2nd Prize Rs.7000/- 26481
3rd Prize Rs.3500/-
21737 21764 32823 38363 45979
65100 68892 79379 84282 91856
4th Prize Rs.200/-
2115 3629 5034 5484 6056 6599 7208
7872 8694 8705
5th Prize Rs.100/-
0708 1227 2135 4867 6437 7200 8221
8979 9007 9074
6th Prize Rs.50/-
0105 2166 3247 4693 6117 7704 8992
0147 2204 3254 4998 6224 7706 9079
0298 2307 3401 5090 6491 7707 9165
0403 2399 3422 5181 6545 7744 9235
0567 2641 3582 5289 6552 7795 9330
0661 2709 3658 5519 6596 7830 9479
0827 2903 3902 5558 6754 8011 9595
0869 2953 3922 5604 6837 8069 9598
1134 3017 3932 5668 7055 8117 9855
1297 3025 3958 5682 7249 8227 9952
1494 3026 3990 5820 7271 8323
1612 3087 4040 5900 7313 8613
1665 3130 4224 5954 7360 8863
1878 3163 4504 6005 7409 8896
1903 3241 4648 6096 7453 8937

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:30/03/24

DAY - THANGAM SERIES Dr No:232
1st Prize Rs.100000/- 425709
2nd Prize Rs.7000/- 08994
3rd Prize Rs.3500/-
01353 07704 24791 27327 38828
40554 53026 60160 64876 69746
4th Prize Rs.200/-
1020 3378 4729 5954 6230 7109 8213
8344 8538 9956
5th Prize Rs.100/-
1693 2550 2762 3071 4434 4519 6006
6757 6878 8278
6th Prize Rs.50/-
0013 0869 2694 3832 5390 7094 8746
0047 0930 2806 3892 5431 7163 9249
0099 1055 2933 4138 5689 7355 9558
0266 1066 3034 4209 5850 7465 9573
0274 1280 3157 4259 5856 7626 9589
0306 1478 3337 4369 5963 7685 9614
0353 1697 3440 4709 5965 7922 9624
0374 1988 3520 4854 5967 8097 9677
0392 2004 3532 4906 6003 8144 9718
0401 2112 3548 4965 6095 8216 9880
0501 2238 3647 5159 6235 8282
0663 2247 3657 5164 6353 8322
0679 2480 3782 5331 6477 8387
0783 2572 3791 5344 6537 8542
0790 2661 3797 5358 6778 8589

DAY - VAIRAM SERIES Dr No:91
1st Prize Rs.50000/- 237715
2nd Prize Rs.7000/- 67440
3rd Prize Rs.3500/-
06709 09647 12476 36619 62009
69146 92432 95777 97786 97792
4th Prize Rs.200/-
2570 4152 4184 4656 7310 8063 8216
9596 9627 9855
5th Prize Rs.100/-
3592 4096 4501 5310 6234 6609 6686
6884 8089 8557
6th Prize Rs.50/-
0022 1277 2411 4513 6184 7393 9363
0092 1331 2448 4582 6255 7707 9444
0141 1343 2501 4600 6381 7778 9489
0150 1410 2620 4642 6386 8254 9522
0461 1566 2630 4667 6532 8268 9570
0650 1585 2714 4674 6630 8325 9583
0666 1608 2761 4700 6669 8455 9600
0741 1614 2977 4832 6725 8595 9645
0821 1751 3165 4923 6947 8756 9761
0852 1817 3331 5141 6956 8909 9880
0900 1876 3886 5738 7064 8917
0965 2100 3984 5776 7134 8926
1140 2222 4332 5896 7194 9178
1165 2235 4347 5899 7250 9188
1251 2392 4354 6106 7268 9236

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:30/03/24

DAY - NALLANERAM SERIES Dr No:232
1st Prize Rs.50000/- 534194
2nd Prize Rs.7000/- 37748
3rd Prize Rs.3500/-
13993 22633 39387 51465 66158
71615 82175 84848 85847 86463
4th Prize Rs.200/-
1943 2266 4052 4374 4843 6071 6169
7228 8041 8504
5th Prize Rs.100/-
0633 1827 3873 5572 6019 6944 8279
8987 9370 9725
6th Prize Rs.50/-
0029 1576 3381 4591 5774 7883 9315
0117 2305 3407 4599 6029 7948 9363
0166 2591 3421 4806 6213 7988 9445
0183 2695 3517 4812 6268 8101 9491
0246 2715 3522 4842 6432 8185 9509
0271 2805 3530 4876 6485 8284 9517
0294 2807 3647 5017 6517 8397 9555
0335 2980 3786 5056 6731 8495 9620
0836 3044 3859 5335 6825 8551 9636
0863 3157 3897 5363 6993 8583 9889
1061 3206 4076 5449 7040 8625
1102 3282 4193 5570 7055 8630
1103 3340 4217 5608 7553 8764
1250 3346 4297 5631 7815 8921
1569 3375 4323 5635 7830 9231

DAY - MANI SERIES Dr No:91
1st Prize Rs.50000/- 948438
2nd Prize Rs.7000/- 45693
3rd Prize Rs.3500/-
06578 08951 14684 22309 35555
50189 58529 72987 78611 84172
4th Prize Rs.200/-
0926 1240 1571 1736 3101 3466 5109
5270 7947 8971
5th Prize Rs.100/-
1682 1842 2382 5452 5505 5847 7663
8261 8584 8743
6th Prize Rs.50/-
0037 1888 2911 4040 6218 7544 8833
0055 1988 3026 4069 6401 7546 8851
0172 1993 3033 4157 6430 7589 9089
0251 2004 3197 4202 6439 7648 9244
0500 2035 3398 4545 6452 7751 9400
0638 2214 3503 4974 6461 7815 9438
0834 2293 3517 5216 6518 8028 9473
0984 2326 3653 5458 6693 8084 9522
1235 2348 3704 5530 6832 8102 9573
1336 2361 3719 5566 7115 8141 9729
1428 2489 3742 5953 7236 8234
1478 2570 3852 5961 7308 8372
1622 2697 3917 6134 7343 8537
1648 2808 3929 6175 7346 8641
1758 2878 3937 6212 7464 8676

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:30/03/24

DAY - KUMARAN SERIES Dr No:232
1st Prize Rs.50000/- 945505
2nd Prize Rs.7000/- 66238
3rd Prize Rs.3500/-
02235 05176 29076 32335 39913
51287 65051 66041 77000 78775
4th Prize Rs.200/-
0549 1274 1846 3790 7112 7372 8048
8391 9030 9102
5th Prize Rs.100/-
0732 1230 2869 3281 4173 6778 7615
8624 8996 9965
6th Prize Rs.50/-
0000 1622 3713 5496 6684 7944 9326
0540 1707 3721 5558 6740 8219 9408
0683 1760 3866 5570 6793 8375 9529
0699 1796 3922 5587 7156 8483 9594
0795 1943 3950 5805 7167 8546 9595
0857 1965 4160 5918 7317 8619 9704
0909 2102 4232 5922 7340 8671 9905
0977 2323 4238 5987 7366 8716 9929
0992 2559 4319 6068 7374 8760 9971
1345 2633 4320 6114 7475 8803 9996
1372 2729 4615 6202 7542 8928
1396 2984 4669 6235 7577 9001
1445 3073 5073 6258 7724 9026
1472 3270 5086 6310 7730 9079
1565 3429 5092 6314 7789 9106

DAY - VISHNU SERIES Dr No:232
1st Prize Rs.50000/- 743302
2nd Prize Rs.7000/- 84867
3rd Prize Rs.3500/-
03490 06403 27691 43120 47238
51625 54182 55011 97443 99242
4th Prize Rs.200/-
1155 2094 3155 4544 5352 5836 7093
7293 7876 8680
5th Prize Rs.100/-
1613 2956 3126 3437 4316 5217 6296
9025 9718 9901
6th Prize Rs.50/-
0075 1573 2787 4273 5503 7404 8884
0103 1585 2793 4311 5727 7551 8920
0226 1661 2860 4341 5939 7638 8949
0329 1845 2912 4382 6074 7673 9342
0334 1916 3098 4564 6192 7723 9677
0349 2038 3223 4735 6218 7729 9692
0497 2148 3290 4745 6299 7852 9820
0516 2212 3303 4782 6405 7961 9867
1169 2214 3400 4798 6659 8033 9899
1170 2244 3560 4853 6811 8096 9999
1177 2427 3744 5014 6882 8114
1204 2545 3798 5061 6912 8123
1313 2557 4141 5242 7011 8346
1410 2569 4198 5266 7380 8478
1518 2695 4239 5282 7393 8648

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:30/03/24

SWARNALAXMI SERIES Dr No:232
1st Prize Rs.50000/- 262132
2nd Prize Rs.7000/- 73361
3rd Prize Rs.3500/-
16720 27706 38663 49393 51387
62967 73876 84232 84920 95138
4th Prize Rs.200/-
1504 2589 2806 3837 4435 6241 7173
7308 8591 9284
5th Prize Rs.100/-
1935 2696 4040 4414 4621 6913 8747
9085 9901 9992
6th Prize Rs.50/-
0052 1536 3008 4729 6351 7654 9211
0254 1840 3057 4839 6653 7709 9240
0281 2032 3085 5051 6714 7894 9283
0367 2054 3286 5074 6725 7973 9406
0389 2078 3461 5085 6958 8200 9614
0645 2079 3473 5221 7005 8217 9666
0738 2206 3591 5261 7026 8254 9793
0823 2257 3711 5282 7074 8489 9883
0828 2288 3748 5376 7178 8610 9914
0937 2292 3785 5454 7315 8742 9917
1000 2343 3874 5529 7376 8746
1017 2404 4066 5916 7385 8753
1099 2446 4075 5956 7399 8856
1115 2721 4246 6150 7491 8890
1241 2748 4391 6341 7549 9069

DAY - LION SERIES Dr No:91
1st Prize Rs.50000/- 237105
2nd Prize Rs.7000/- 59823
3rd Prize Rs.3500/-
15823 26961 37891 48406 48714
59416 61265 72171 83788 94852
4th Prize Rs.200/-
0187 1611 2069 3684 3966 4568 5561
6335 9106 9492
5th Prize Rs.100/-
0330 3220 3633 4437 5296 6188 6320
8676 9270 9847
6th Prize Rs.50/-
0030 1288 2852 4326 5604 7251 8861
0042 1470 2886 4356 5708 7294 8935
0161 1530 3070 4754 5762 7423 9146
0195 1597 3267 4901 5887 7559 9243
0253 1620 3411 4912 6036 7597 9394
0362 1651 3557 5144 6047 7913 9411
0587 1755 3617 5145 6343 7926 9500
0724 1849 3700 5151 6491 8006 9872
0784 2180 3863 5236 6509 8154 9940
0926 2242 3881 5259 6607 8291 9996
0945 2380 3928 5320 6624 8323
0971 2557 3986 5342 6892 8393
1138 2592 4183 5430 6928 8468
1179 2694 4277 5491 7150 8592
1200 2739 4297 5512 7219 8850



శనివారం జమ్ములో ఎంపి అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి ఊరేగింపుగా వెళ్తున్న కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

# మచిలీపట్టణం జనసేన ఎంపి అభ్యర్థిగా శౌరి

>> బ్యాక్ టు ద పెవిలియన్ అన్నట్లు వైకాపా నుంచి గెలిచి తిరిగి చేరేందుకు సన్నద్ధమవుతున్నారనే కథనాలు వెలుగులోకి వచ్చాయి,ఎంపీ సీటును కేటాయిస్తానే తాను జనసేనలో ఉంటానని ఆయన పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌ఛార్జి నాదెండ్ల మనోహర్‌కు తెల్చి చెప్పారంటున్నారు.శుక్రవారం సాయంత్రానికి పవన్ అనుమ్యూహం తన నిర్ణయాన్ని మార్చుకుని మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారు. ఇది బందరు పార్లమెంటు జనసేన కార్యకర్తల్లో ఉత్సాహాన్ని కలిగించింది.అయితే కొందరు శౌరి అభ్యర్థిత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.ఈ నేపథ్యంలో విశాఖ సౌత్ అభ్యర్థిగా వైకాపా నుంచి వలస వచ్చిన మాజీ ఎంఎల్‌సీ వంశీకృష్ణయాదవ్‌ను దాదాపు పవన్ ఖరారు చేసేరంటున్నారు.ఈ అభ్యర్థిత్వంపైన తీవ్ర వ్యతిరేకత అక్కడి జనసేన కార్యకర్తల నుంచి వ్యక్తమ వుతుంది.అయినప్పటికీ అక్కడ నుంచే వంశీకృష్ణయాదవ్‌ను పోటీకి నింపాలనే దిశలో పవన్ గట్టి పట్టుదలతో ఉన్నారు.పాలకొండ, అవనిగడ్డ అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను పవన్ కళ్యాణ్ ఫోన్ సర్వే ద్వారా నిర్ణయించనున్నారు.ఇక విజయవాడ వెస్ట్ సీటు విషయంలో పోటాపోటీ చేసిన జనసేన పార్టీ అధికార ప్రతినిధి పోతిన మహేష్ పార్టీపై అసంతృప్తితో ఉన్నారు.ఆ దిశలో పోటాపోటీ చేస్తున్నారు.అయితే ఆయన పార్టీలో కొనసాగే అవకాశాలున్నాయంటున్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే కిచెన్ వ్యాఖ్యలపై సైనా నెహ్వాల్ ఆగ్రహం

**న్యూఢిల్లీ,మార్చి 30:**లోక్‌సభ ఎన్నికల్లో మహిళా అభ్యర్థిని ఉద్దేశిస్తూ కర్ణాటక ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను బ్యాడ్మింటన్ స్టార్ సైనా నెహ్వాల్ తీవ్రంగా తప్పు పట్టారు. ఇది నారీశక్తికి అవమానమని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ ప్రచారం చేశాయి. ప్రత్యేర్థుల పరస్పర మిమర్శలతో వేడెక్కింది. ఈ క్రమంలో కర్ణాటలో కాంగ్రెస్ సీనియర్ నేత,ఎమ్మెల్యే శివశంకరప్ప మహిళలపై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. బీజేపీ అభ్యర్థి గాయిత్రి సిద్ధేశ్వరను ఉద్దేశిస్తూ ఆయన అనుచిత వ్యాఖ్యలుచేశారు.'ఆమె వంటగదికి మాత్రమే సరిపోతారు' అంటూ కించపర్చారు.ఈ వ్యాఖ్యలపై తాజాగా బ్యాండ్మింటన్ స్టార్ సైనా నెహ్వాల్ సోషల్ మీడియా వేదికగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.'మహిళలు వంటగదికే పరిమితం అవ్వాలంట- కాంగ్రెస్ సీనియర్ నేత శివశంకరప్ప చేసిన వ్యాఖ్యలివి.అమ్మాయిలు పోరాడగలరు.అని చెప్పే పార్టీ నుంచి ఇలాంటివి ఊహించలేదు. నేను మైదానంలో ఆడి భారత్‌కు పతకాలు సాధించినప్పుడు కాంగ్రెస్ పార్టీ ఏం ఆలోచించింది? నేను ఎలా ఉంటే బాగుండేది అనుకుంది? ఓవైపు నారీశక్తికి వందనం చెబుతూనే ..మహిళలు పలు రంగాల్లో పెద్దకలలు కంటున్నప్పుడు ఇలా ఎందుకు కించపరుస్తున్నారు. ప్రధాని మోడీ నేతృత్వంలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందింది. మరోవైపు, స్త్రీ ద్వేష వ్యక్తుల నుంచి మహిళకు అవమానం జరుగుతోంది. ఇది నిజంగా చాలా బాధాకర్మం అని సైనా రాసుకొచ్చారు. కర్ణాటకలోని దేవనగరి లోక్‌సభ స్థానానికి ప్రస్తుతం బీజేపీ ఎంపీ జీఎం సిద్ధేశ్వర ప్రాతినిధ్యం వహిస్తున్నారు.తాజా ఎన్నికల్లో కమలం పార్టీ ఈ సీటును సిద్ధేశ్వర సతీమణి గాయిత్రికి కేటాయించింది. ఇదే స్థానం నుంచి కాంగ్రెస్ శివశంకరప్ప కోడలు ప్రభా మల్లిఖార్జున్‌ను నిలబెట్టింది. ఈ క్రమంలోనే కోడలి తరఫున ప్రచారం చేపట్టిన శివశంకరప్ప .. బీజేపీ నాయకురాలిని ఉద్దేశిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. 'ఆమెకు సరిగా మాట్లాడటం కూడా రాదు. కేవలం కిచెన్‌లో వంట ఎలా చేయాలో మాత్రమే తెలుసు. ఆమె దానికే సరిపోతారు. అని అన్నారు. ఇది కాస్తా తీవ్ర దుమారానికి దారి తీసింది.

కాంగ్రెస్ నేత వ్యాఖ్యలపై కేంద్ర ఎన్నికల సంఘానికి బీజేపీ ఫిర్యాదు చేసింఇ. 92 ఏళ్ల శివశంకరప్ప హస్తం పార్టీలో అత్యంత వృద్ధ నేత ఆయన దేవనగరి దక్షిణం నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు.

# తమిళ నటుడు డేనియల్ బాలాజీ మృతి

**చెన్నై, మార్చి 30:** తమిళ చలనచిత్ర నటుడు డానియెల్ బాలజీ 48 ఏళ్ల వయసులోనే గుండె పోటుతో మృతిచెందారు. చెన్నైలో శుక్రవారం ఆయనకు ఛాతిలోనొప్పి రావడంతో ఆసుపత్రికి వెంటనే తరలించారు. చికిత్సలో ఉండగానే ఆయన మరణించారు. డానియెల్‌బాలాజీ ఆకస్మికమరణంతో తమిళసినీరంగం విస్మయానికి గురయింది. కమల్‌హసన్ చిత్రం మరుదనయగమ్‌తో ప్రొడక్షన్‌మేనేజర్‌గా డేనియల్ బాలాజీ తన కెరీర్‌నుప్రారంభించారు. ఆచిత్ర నిర్మాణంమధ్యలోనే నిలిచిపోయింది. అనంతరం రాధిక శరత్‌కుమార్ ఛిత్తీ టివిసీరియల్‌లో డేనియల్‌పాత్ర ఆయనకు మంచిపేరు తెచ్చిపెట్టింది. దీనితో డేనియల్‌బాలాజీగా ఆయన పాపులర్ అయ్యారు.

## వారం - వర్జ్యం

**తేది: 31-03-2024,ఆదివారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం,**
**శిశిర ఋతువు, బహుళ పక్షం**
షష్ఠి రా 9:32 , జేష్ఠ రా 10:56,
వ,తె 03:51 -5:31,
దు:సా 04:46 - 05:35,
శుభసమయం ఉ.7:00-8:00,
రాహుకాలం - సా . 04:30-6:00 వరకు.

## వార్తాఫలం

**మేషం**:ఇతరుల నుండి సహాయం అందుకుంటారు. ముఖ్య విషయాలు గ్రహిస్తారు.

**వృషభ**:ధన, వస్తు లాభాలు అందుతాయి. కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**మిథునం**: సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. ధన లాభం.

**కర్కాటకం**: ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. నూతన వస్తు, వస్త్ర కొనుగోలు చేస్తారు.

**సింహం**: ముఖ్యమైన వ్యవహారాల్లో ఎదురైనా ఆటంకాలు తొలగుతాయి.ధన లాభం.

**కన్య**: ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**తుల** : ఋణవత్తిడుల నుండి బయటపడతారు.స్వల్ప ధనలాభం పొందుతారు.

**వృశ్చికం**:క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. ఆరోగ్యం మందగిస్తుంది.

**ధనుస్సు**: బంధువులతో ఏర్పడిన విరోధాలు తొలగుతాయి. కీలక నిర్ణయాలలో తొందరపాటు వద్దు.

**మకరం** :జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కుంభం**:నూతన మిత్రుల నుండి సహాయ సహకారాలు అందుతాయి.ధన లాభం.

**మీనం** : జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. నూతన మిత్రుల పరిచయాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విశాఖలో కరోనాతో ఒకరు మృతి!

>> కేంద్రానికి అవసరమైన ఏర్పాట్లు చేయడం, కరోనా నిరోదానికి మాస్కులు వేసుకోవాలన్న సందేశాన్ని ఆసుపత్రి అంతా ప్రాచారం చేసింది. ఇదిలా ఉండగా అదే రోజు సాయంత్రం బాలుడు మృతి చెందినట్టు ఆసుపత్రి వర్గాలు ధృవీకరించాయి. దీనితో కరోనా మృతి విశాఖలో నమోదైనట్టు బావించారు. ఇదిలా ఉండగా జిల్లా వైద్యశాఖ అధికారి (డిఎంహెచ్‌ఒ) డాక్టర్ జగదీశ్వరరావు 14 ఏళ్ళ బాలుడు కోవిడ్ లక్షణాలతో మరణించలేదని చెబుతున్నారు. ఈ విషయం బయటకు వచ్చిన తర్వాత జిల్లా వైద్యశాఖ ఈ నెల 30వ తేదీ మధ్యాహ్నం కెజిహెచ్‌ను సందర్శించి పూర్తి స్థాయిలో పర్యవేక్షణ నిర్వహించినట్టు ఆయన తెలిపారు. బాలుడు జూనియల్ ఆర్థ్రోరైటిస్ మల్టీ ఆర్గాన్ ఫైయిల్యూర్‌తో మృతి చెందినట్టు నిర్ధారణకు వచ్చినట్టు ఆయన తెలిపారు. మృతి చెందిన బాలుడు తూర్పు గోదావరి జిల్లాలకు చెందిన వానిగా గుర్తించారు.

# జనసేన శంఖారావం

>> రూరల్ జనసేన అభ్యర్థి పంతం నానాజీ, పెద్దాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మల బాబు తదితరులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి పిఠాపురం మండలంలోని దొంతమూరుకు రోడ్‌షోలో పవన్ కళ్యాణ్ వెళ్లారు. దొంతమూరులో మాజీ ఎమ్మెల్యే వర్మ నివాసానికి చేరుకోగానే టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పవన్ కళ్యాణ్‌కు అఖండ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ఆత్మీయంగా వర్మను పలకరించి పూల బుకే ఇచ్చి అభినందించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఎన్నికల ఇంచార్జి సుజాయ కృష్ణ రంగారావు, వర్మతో కలిసి పవన్ కళ్యాణ్ గంటకు పైగా ఎన్నికల ప్రచార అంశాలు వ్యూహంపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా అక్కడికి భారీ సంఖ్యలో చేరుకున్న వర్మ అభిమానులకు, టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలకు పవన్ కళ్యాణ్ అభినం దనలు తెలియజేశారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తన కోసం మాజీ ఎమ్మెల్యే మీ అందరి ఆదరాభిమానాలు చూరగొన్న వర్మ తన కోసం అసెంబ్లీ సీటును త్యాగం చేశారని, ఆ త్యాగాన్ని తాను ఎప్పుడు మర్చిపోలేనని, వర్మకు తాను అదే స్థాయిలో ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. వర్మ మాట్లాడుతూ పిఠాపురంలో పవన్ కళ్యాణ్ అత్యధిక మెజారిటీతో గెలిపిస్తానని అన్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ ఆయన బస చేసే ప్రాంతానికి వెళ్లారు. తదుపరి ఆలయాల దర్శనం అనంతరం సాయంత్రం చేబ్రోలులో వారాహి విజయభేరి సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగించనున్నారు.

# పివికి'భారతరత్న' ప్రదానం

>> జై,శంకర్,కిషన్ రెడ్డి, బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే తదితరులు హాజరయ్యారు.పలు రంగాల్లో దేశానికి సేవలందించిన ఐదుగురు ప్రముఖులకు ఈ ఏడాది మూడు విడుదలల్లో 'భారత రత్న ప్రకటించిన సంగతి తెలిసిందే. భీహార్ మాజీ మంత్రి కర్పూరీ ఠాకూర్, బీజేపీ అగ్రనేత ఎల్.కే.అద్వాణీ మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరీ చరణ్ సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌ను ఈ అత్యున్నత పురస్కారంతో గౌరవించారు. ఇందులో నలుగురుకి మరణాంతరం ఈ అవార్డు లభించగా.. నేడు వారి కుటుంబ సభ్యులకు పురస్కారాన్ని ప్రదానం చేశారు. కర్పూరి ఠాకూర్ తరఫున ఆయన కుమారుడు రామ్‌నాథ్, చౌదరీ చరణ్ సింగ్ తరఫున ఆయన మనవడు జయంత్ సింగ్, స్వామినాథన్ తరఫున అవార్డును కుమార్తె నిత్యారావు స్వీకరించారు. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము,ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం ఆడ్వానీ ఇంటికెళ్లి 'భారతరత్న ప్రదానం చేయనున్నారు.

31-3Pg3exHMNWJQE.qxd:31-3Pg3exHMNWJQE.qxd 1/1/02 6:04 AM Page 1



# గుత్తిలో సిఎం జగన్ బస్సుయాత్రకు అనూహ్య స్పందన

## అడుగడుగునా జన నీరాజనం


ముఖ్యమంత్రి జగన్ ప్రజలకు అభివాదం చేస్తున్న దృశ్యం

**గుత్తి, మార్చి 30 ప్రభాతవార్త** ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన "మీరంతా సిద్ధమా" అన్న కార్యక్రమం మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సుయాత్రకు అనూహ్య స్పందన కానవచ్చింది. కర్నూల్ పర్యటన ముగించుకుని శనివారం ఆయన అనంతపురం జిల్లా గుత్తి మండలం బసినేపల్లితాండా శివారు ప్రాంతానికి చేరుకోగానే ప్రజలు పూలవర్షంతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన బసినేపల్లి, గుత్తిఆర్ఎస్, కేంద్రీయ విద్యాలయం మీదుగా ఎన్‌టిఆర్ సర్కిల్‌కు చేరుచున్నారు. అక్కడి నుండి గాంధీచౌక్, రాజీవ్‌సర్కిల్, బిసి కాలనీ, పట్టణ శివారు ప్రాంతం వరకు దాదాపు 9 కిలోమీటర్ల మేర బస్సుయాత్ర కొనసాగింది. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ప్రజలు కమర్షియల్ కాంప్లెక్స్ ఎక్కి ఆయన రాకకోసం ఎదురుచూశారు. పెద్దఎత్తున జై జగన్ మరో దఫా సిఎం అంటూ నినాదాలు చేశారు. తొలుత సిఎం జగన్ గాంధీచౌక్ వద్ద ప్రసంగిస్తారని ఏర్పాట్లు గావించినప్పటికి ఆయన కేవలం రోడ్డుషోతోనే కార్యక్రమం ముగించారు. ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకు వెళ్లారు. ఆయన రాకను పురస్కరించుకుని అనంతపురం, కర్నూల్, చిత్తూరు, నెల్లూరు, తదితర జిల్లాల నుండి రప్పించిన పోలీసులతో పెద్దఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసుల భారీ భద్రత, రోప్ పార్టీల నడుమ జగన్ బస్సుయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఆయనకు ప్రజల నుండి అడుగడుగునా స్పందన కానవచ్చింది. ఈ బస్సుయాత్ర గుత్తి పట్టణంతో పాటు పామిడి, కల్లూరు, తపోవనం, రాప్తాడు మీదుగా ఎస్కె యూనివర్సిటీ సమీపంలోని కృష్ణంరెడ్డిపల్లి వరకు కొనసాగింది. రాత్రి పొద్దుపోయే వరకు జరిగిన బస్సుయాత్రకు ఎక్కడ చూసినా మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వై.వెంకటరామిరెడ్డి, మాలగుండ్ల శంకర్ నారాయణ, కంగనా శ్రీదేవిరెడ్డి, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య,

మాజీ ఏడిసిసి బ్యాంకు చైర్మన్ వీరాంజనేయులు, గుంతకల్లు మున్సిపల్‌వైస్‌చైర్మన్ నైరుతిరెడ్డి, వైకాపా మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్, ఎంపిపిలు మురళీరెడ్డి, విశాలాక్షి, కో ఆప్షన్ సభ్యులు మైనుద్దీన్, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, సర్పంచులు, పార్టీ నేతలు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# పథకాలేవీ రద్దు కావు, విద్యే ప్రధాన లక్ష్యం

**– మొదటి సంతకం మెగా డిఎస్సీఫైల్ మీదనే – ఆడబిడ్డ నిధి జీవితాంతం 15 వేలు, ఇంకా పెంచుతాం – శ్రీకాళహస్తి ప్రజాగళం యాత్రలో చంద్రబాబునాయుడు**


బహిరంగ సభలో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు,


బహిరంగసభకు హాజరైన అశేష జనం

**శ్రీకాళహస్తి,మార్చి30 ప్రభాతవార్త** రాష్ట్రంలో గాడితప్పిన పాలనను గాట్లో పెట్టడమే లక్ష్యంతో తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుందని విపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అన్నారు. శనివారం రాత్రి శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని బేరివారి మండపం వద్ద జరిగిన ప్రజాగళం బహిరంగ సభలో ఆయన సుదీర్ఘంగా ప్రసంగిస్తూ ప్రభుత్వ విధానాలను నిశితంగా విమర్శిస్తూ తాను చేపట్టే సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి వివరిస్తూ తన ప్రసంగాన్ని సాగించారు. తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో మొదటి రాజకీయ బహిరంగ సభను చంద్రబాబునాయుడు నిర్వహించారు. నేడు దేశంలోని మిగిలిన రాష్ట్రాలు అభివృద్ధి పథకంలో జెట్ స్పీడ్‌తో దూసుకుపోతుంటే మన రాష్ట్రం రివర్స్ టెండర్స్‌లా మారిందన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపటమే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

**స్కీంలు స్కాంలే లక్ష్యంగా పరిపాలన:** నేడు రాష్ట్రంలో స్కీంలు తమ స్కాంలకోసమే పథకాలు రూపొందించి పేదలను ఆదుకుంటున్నట్లు ఫోజులు కొడుతున్నారని విమర్శించారు. ఇసుక నుంచి కూడా తైలం (సొమ్ములు) పిండుకునే సమర్థులు.జలగమోహన్‌రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి 'బాదుడే బాదుడు అన్నట్లు' పరిపాలన సాగిస్తున్నారు. పెట్రోల్ దరలు పెంచారు. మద్యం పేరుతో జే టాక్సులను వసూలు చేసుకుంటున్నారు. చెత్త పన్నులను వేసి చెత్త పాలన అందిస్తున్నారు. రిజిస్ట్రేషన్లలో దోపిడి, నిత్యావసర సరకుల ధరలు పెంచుకుంటూపోతున్నారు.

**మద్యంపై రూ.25కోట్లు అప్పు తెచ్చి పేదల జీవితాలను తాకట్టు:** మద్యపాననిషేధం చేసిన తరువాతనే మీ వద్దకు ఓట్లు అడుగుతామని జగన్‌రెడ్డి ప్రకటించారు. పేదల వ్యసనాన్ని పెట్టుబడిగా అప్పులు తెచ్చుకుంటున్నారు. అంటే వారి జీవితాలను తాకట్టు పెట్టారు.రూ.25వేల కోట్లు అప్పుతెచ్చారు.అంటే మద్యపాననిషేధం అంటే ప్రతి ఇంటింటికి తాగుబోతులను తయారు చేస్తున్న ఘనత జగన్‌కు దక్కిందన్నారు. రూ.13లక్షల కోట్లు అప్పులు తెచ్చారు. దాని మీద వడ్డీలు చెల్లించాలి. జగన్‌మోహన్‌రెడ్డి నువ్వు వెళతావు. అప్పులు ఎవరు చెల్లించాలని ప్రశ్నించారు. నిత్యం పేదల సంక్షేమ జపం చేస్తున్నారు. కానీ పేదల ఆదాయ వనరులను పెంచకుండా నవరత్నాలంటే సరిపోతుందా?అని చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. సంక్షేమం అంటే పేదల ఉద్ధరణే అని అన్నారు. తాము బడ్జెట్‌లో 14.1శాతం బడ్జెట్‌లో కేటాయిస్తే ఐదేళ్ళలో జగనరెడ్డి కేటాయించింది 15.08శాతం మాత్రమే అన్నారు.'మాది సంక్షేమం.వారిది సంక్షోభ పాలన'అని విమర్శించారు.

**గట్టిగా అడిగితే పోలీసుల కేసులు:** నేడు రాష్ట్రంలో దళిత, పేదలపై దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయి. ఎవరైనా వాస్తవాలు అడిగితే పోలీసులు సిద్ధమౌతారు.ఇంకా గట్టిగా నిలదీస్తే సిబిసిఐడిలు అదుపులో తీసుకుంటారు.సామాన్యుల్లే కాదు. నన్ను కూడా పోలీసు స్టేషన్లో పెట్టారు.అయితే తాను భయపడేది లేదు.2003లో కీమోర్లు పెట్టినప్పుడే వెంకన్న నన్ను కాపాడారు.అప్పుడే భయపడలేదు. సిబిసిఐడి కేసులు జగన్ కేసులకు భయపడతానా? అని ప్రశ్నించారు.

**అమరావతి అభివృద్ధికి చేసిన కృషి అంతా వృధా:** విభజన రాష్ట్రంలో అమరావతి అభివృద్ధికి తాను ఊరూర తిరిగి రూ.16లక్షల కోట్లు పెట్టుబడులు తెస్తే ఐదేళ్ళలో మూడు ముక్కల రాజధాని ఆటలో అమరావతిని నిరామయం చేసిన ఘనత జగన్ దక్కించుకున్నారన్నారు.

అభివృద్ధి అంటే పేదల తలసరి ఆదాయాలను,జీవన ప్రమాణాలను పెంచాలని చంద్రబాబు అన్నారు. 2014లో రాష్ట్రంలో తలసరి ఆదాయాన్ని పెంచితే జగన్ ప్రభుత్వంలో దానిని 17శాతం తగ్గించారన్నారు.

**పేదలకు రూ.10లు:జేబుల్లోంచి రూ.100 ఖాళీ:** నేడు రాష్ట్ర ప్రభుత్వం తీరు గమనిస్తే పేదలకు తాయిలాల పేరుతో రూ.10లు ఇస్తూ వారి జేబుల్లోంచి మద్యం ద్వారా, నిత్యావసర సరకుల ధరలు పెరుగుదల ద్వారా రూ.100 గుంజుకుంటున్నారని ధ్వజమెత్తారు.

# రాష్ట్రంలో మోడల్ స్కూల్స్‌లో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడిగింపు

**విజయవాడ,మార్చి30,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో మోడల్స్ స్కూల్స్(ఆదర్శ పాఠశాలల్లో)లో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడిగించారు.ఏపీలో మొత్తం 164 ఆదర్శ పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశాలకు ఏప్రిల్ 21 ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ కమీషనర్ సురేష్‌కుమార్ తెలిపారు.ఆయా మండలాల్లోని ఆదర్శ పాఠశాలల్లో ఆదివారం ఉదయం 10గంటల నుంచి 12గంటలకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.ఈ ప్రవేశ పరీక్షకు విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. విద్యార్థుల సౌకర్యార్ధం దరఖాస్తు గడువును గతంలో ప్రకటించినట్లుగా కాకుండా వచ్చే నెల 6 వరకు పొడిగించామని తెలిపారు. ప్రవేశపరీక్షను 5వ తరగతి స్థాయిలో తెలుగు/ఇంగ్లీష్ మీడియంలో రాయొచ్చని,విద్యాభ్యాసం అంతా ఆంగ్లంలోనే ఉంటుందన్నారు. సంబందింత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.మరో వైపున ఏపీలో 10వ తరగతి సిలబస్ మారిన నేపథ్యంలో నూతన పుస్తకాలను సిద్ధం పాఠశాల విద్యాశాఖ సిద్ధం చేస్తోంది.ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా స్టేజ్‌ల పరీక్షలకు అన్ని సిద్ధం చేసింది.మొత్తం అన్ని తరగతుల పరీక్షలతో పాటు మూడవ తరగతి నుంచి తోపెల్ పరీక్షల నిర్వాహణకు చర్యలు చేపట్టింది.ఇప్పటికే ముగిసిన టెన్త్ పరీక్షల నేపథ్యంలో ఆ జవాబు పత్రాల మూల్యాంకనను ప్రారంభించింది.రికార్డు స్థాయిలో టెన్త్ మూల్యాంకన ముగించి ఫలితాలు వెల్లడించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.



# కాకినాడ తీరంలో భారత్, అమెరికా టైగర్ ట్రాయాంప్ విన్యాసాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కాకినాడ రూరల్, మార్చి 30, ప్రభాతవార్త :** కాకినాడ సూర్యారావుపేట సముద్ర తీరంలో నేవీ ఎన్ క్లావ్‌లో భారత్ అమెరికా త్రివిధ నౌక దళాలు సంయుక్తంగా నిర్వహించిన నావికదళ విన్యాసాలు శనివారం ఘనంగా ముగిశాయి. యుద్ధ సమయంలో శత్రువులపై ఎదురుగాడి సమయంలో జరిపే దాడులు, ఆయుధాల పనితీరు, యుద్ధ ట్యాంకులు, నౌకలు, సైనిక హెలికాప్ట ర్లు , జెట్ విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భారత్‌కు చెందిన యుద్ధ విమానాలు ఆకాశంలో చక్కర్లు కొట్టాయి. ఈ విన్యాసంలో భారత్ నుంచి 700 మంది, అమెరికన్ నుంచి 400 మ ంది సిబ్బంది తమ పోరాటం ప్రతిమను ప్రదర్శించారు. సైనిక సిబ్బంది ఏరియల్ వ్యూ నిర్వహించారు. కాకినాడ రూరల్ సిఐ వైఆర్‌కే శ్రీనివాస్, తిమ్మాపురం ఎస్సై రవీంద్రబాబు ఆధ్వర్యంలో బీచ్ రోడ్‌లో రాకపోకలను నిషేధించి బందోబస్తు నిర్వహించారు.



# మొదటి ఘాట్‌లో లోయలోకెళ్లిన కారు

## బెంగుళూరు భక్తురాలు మృతి

**తిరుమల,మార్చి 30ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం ముగించుకుని శనివారం రాత్రి తిరుగుప్రయాణంలో మొదటిఘాట్‌లో తిరుపతికి కారులో వెళ్తున్న భక్తులు ప్రమాదానికి గురయ్యారు. బెంగుళూరు నగరవాసులు మురళి కుటుంబం తిరుమలకు వచ్చారు. స్వామివారి దర్శనం ముగించుకుని తిరిగి వెళ్తుండగా మొదటి ఘాట్‌లో కారు వేగంగా నడపడంతో ఏనుగుల ఆర్చి వద్ద అదుపుతప్పి పక్కన డివైడర్‌ను ఢీ కొని, కొద్దిపాటి లోయలోకి వెళ్ళి చెట్టును ఈకొంది. ఈ సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబంలోని మహిళ భవానీ ప్రాణాలు కోల్పోయింది. కారు నడుపుతున్న భర్త మురళి, ఇద్దరు పిల్లలు క్షతగాత్రులయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే భద్రత సిబ్బంది సంఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను తిరుమల అశ్వనీకి తరలించారు. మార్గమధ్యలో భవానీ మృతి చెందింది. క్షతగాత్రులకు అశ్వనీ వైద్యులు వైద్యచికిత్స అందించారు. ప్రమాదం జరిగిన సమాచారం తెలుసుకున్న టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, విఎస్ఒ నందకిశోర్ అశ్వనీకి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. కారు వేగంగా నడపడం, డ్రైవింగ్ చేస్తూ ఆదమరచడంతో ఈ ప్రమాదం జరిగిఉంటుందని భావిస్తున్నారు. కాగా తల్లిని కోల్పోయిన పిల్లలు బోరున విలపించారు.

# తిరుమల సమాచారం

## ఏప్రిల్ 17న వెంకన్న ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం -18న పట్టాభిషేకం



**తిరుమల.మార్చి 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏప్రిల్ 17వతేదీ బుధవారం శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా రామనవమి ఆస్థానం, 18వతేదీ గురువారం శ్రీరామ పట్టాభిషేకం వేడుకలు జరగనున్నాయి. శ్రీరామనవమి సందర్భంగా ఆలయంలో ఆ రోజు ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు రంగనాయకుల మండపంలో సీతారామలక్ష్మణ సమేత హనుమంతుల ఉత్సవర్లకు విశేష స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు,చందనంతో అభిషేకం చేస్తారు. సాయంత్రం 6.30గంటల నుండి రాత్రి 8గంటల వరకు హనుమంతవాహనసేవ జరుగుతుంది. ఆ తరువాత రాత్రి 9గంటల నుండి 10గంటల వరకు బంగారువాకిలిలో శ్రీరామనవమి ఆస్థానాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఈ కారణంగా సహస్రదీపాలంకార సేవను టిటిడి రద్దు చేసింది. కాగా మరుసటిరోజు ఏప్రిల్ 18వతేదీ రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు బంగారువాకిలిలో ఆలయ అర్చకులు రామపట్టాభిషేక మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు.

## శ్రీవారి దర్శనంతో సకల శుభాలు

### అయోధ్యరామభూమి తీర్థట్రస్ట్ సభ్యులు



**తిరుమల,మార్చి 30ప్రభాతవార్తప్రతినిధి:** యుగంలో భగవంతుని నామస్మరణ తోనే శుభాలు కలుగు తాయని, ప్రతి ఒక్కరూ దైవదర్శనం, నామ ఉచ్చరణ చేయాలని ఉత్తరాఖండ్ అయోధ్య రామభూమి తీర్థట్రస్ట్ సభ్యులు జగద్గురు శంకరాచార్యస్వామి, వాసుదేవా నందసరస్వతి స్వామి తెలిపారు. స్వామివారిని కన్నులారా వీక్షించడం జీవితంలో గొప్ప అనుభూతిగా మిగిలిపోతుందని అన్నారు. శనివారం ఉదయం ట్రస్ట్ సభ్యులతో కలసి స్వామీజీలు ఆలయం వద్దకు చేరుకున్నారు. విఐపి బ్రేక్‌దర్శనంలో శ్రీవారిని దర్శించుకుని, కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నడక మార్గాల్లో 'చిరుత'...'ఎలుగుబంటి'

**తిరుమల,మార్చి 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు అలిపిరి కాలినడక మార్గాల్లో మళ్ళీ చిరుతపులి, ఎలుగుబంటి సంచారంతో టిటిడి అటవీశాఖ, విజిలెన్స్ అప్రమత్తమయ్యారు. గత కొన్ని రోజులుగా నడకమార్గానికి సమీపంలో ఎలుగుబంటి, చిరుత పులి సంచరిస్తున్నట్లు ట్రాప్ కెమెరాల్లో గుర్తించారు. దీంతో భక్తులను అప్రమత్తంచేసి, భద్రతను పెంచారు. అంతేగాక నడకదారి భక్తులు ఎవరూ మెట్లను వదలి పక్కకు వెళ్ళొద్దని హెచ్చరికలు చేస్తున్నారు. కొండకు నడచి వచ్చే భక్తులకు పూర్తిరక్షణ కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ పటిష్టం చేసింది. గాలిగోపురం వద్ద నుంచి ఏడవమైలు మీదుగా లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు మెట్లమార్గంలో వందమంది వరకు భక్తులను గుంపుగా పూర్తి రక్షణవలయంలో కొండకు పంపుతున్నారు. ఇదే సమయంలో అడవిలో నడకమార్గాల సమీపంలో సంచరిస్తూ భక్తులను భయపెడుతున్న క్రూరమృగాలు చిరుతపులులు, ఎలుగుబంట్లు పట్టివేతకు టిటిడి ,పోలీసు, అటవీశాఖ అధికారులు సంయుక్తంగా చర్యలు తీసుకుంటున్నారు. నడక మార్గంలో గతంలో ఆరుచిరుతలను బంధించారు. అయితే చిరుతల భయం వీడిందని భక్తులు భావిస్తున్న సమయంలో మళ్ళీ కొన్నిరోజులుగా ఎలుగుబంటి ,చిరుతపులి సంచారంతో భయం వణికిస్తోంది.

## శ్రీవారి ఆశీస్సులందరిపై ఉండాలి

### - విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సంఘ్వీ




**తిరుమల.మార్చి 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, స్వామివారి అనుగ్రహంతో ప్రజలకు మంచి జరగాలని కోరుకున్నట్లు సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జిఎస్ సంఘ్వీ చెప్పారు. శనివారం ఉదయం ఆయన కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రైల్వే భద్రతా పనులు-తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే రైళ్ల నిర్వహణకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే, మార్చి 30 ప్రభాతవార్త** నైరుతి రైల్వే బెంగుళూరు డివిజన్ యలహాకం-ధర్మవరం సెక్షన్, దేవరపల్లి-హిందూపురం స్టేషన్ మధ్యగల లెవెల్ క్రాసింగ్ గేట్ నెంబర్ 54కు సంబంధజంచిన రైల్వే భద్రతా పనుల కారణంగా తెలుగు రాష్ట్రాల మీదుగా బెంగుళూరు వైపు వెళ్లే రైళ్ల నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. బెంగుళూర-ధర్మవరం-బెంగుళూరుల మధ్య తిరిగే నెంబర్06595/96 మెమో ప్రత్యేక రైళ్లతోపాటు, యశ్వంతపూర్-హిందూపురం-యశ్వంతపూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 065178 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఏప్రిల్ 03, 10 తేదీల్లో బుధవారాల్లో రద్దు చేశారు. ఏప్రిల్ 01, 08 తేదీల్లో సోమవారాల్లో జైపూర్ నుంచి మైసూర్‌కు బయల్దేరే నెంబర్ 12976 జైపూర్ ఎక్స్‌ప్రెస్ రైలును గుంతకల్లు, బళ్లారి, రాయదుర్గం, అరిసికెర, హాసన్‌ల మీదుగా మళ్లించారు. బెంగుళూరు-సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)-బెంగుళూరుల మధ్య తిరిగే నెంబర్ 06515/16 మెమో ప్రత్యేక రైలు సర్వీసులను ఏప్రిల్ 03, 10 తేదీల్లో బుధవారాల్లో గౌరిబిదనూరు పుట్టపర్తిల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. బెంగుళూరు-ధర్మవరం-బెంగళూరుల మధ్య తిరిగే నెంబర్ 06595/96 మెగా ప్రత్యేక రైళ్లను ఏప్రిల్ 07, 08 తేదీల్లో గౌరిబిదనూరు-ధర్మవరం-గౌరిబిదనూరుల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. అలాగే ఏప్రిల్ 03, 10 తేదీల్లో బుధవారాల్లో గుల్బర్గా నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 22231వందేభారత్ హై స్పీడ్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్,గుల్బర్గా నుంచినిర్ణీత సమయం కంటే ఐదు గంటల ఇరవై నిమిషాలు ఆలస్యంగా బయల్దేరుతుందని, తిరుగు ప్రయాణంలో బెంగుళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 22232 వందే భారత్ హై స్పీడ్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ తేదీలలోనే నిర్ణీత సమయం కంటే గంట ఆలస్యంగా బెంగుళూరు నుంచి బయల్దేరుతుంది.

# శనీశ్వరునికి విశేషాభిషేకాలు:అభయ వెంకటేశ్వరునికి ప్రత్యేకాలంకారాలు!


శనీశ్వరస్వామివారికి అభిషేకాలు దృశ్యం

**శ్రీకాళహస్తి,మార్చి 30 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారాంతంలో భక్తుల రద్దీ పెరుగుతుంది. నాలుగైదు రోజులుగా భక్తుల్లేక వెల వెల లాడిన ఆలయానికి భక్తుల కళ వచ్చింది.ఈ నేపథ్యంలో శనివారం ఆలయంలో విపరీతమైన రద్దీ ఏర్పడింది. ముఖ్యంగా శనీశ్వరాభిషేకాలకు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.శనివారం ఉదయం నుంచి ఆలయంలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. కాలసర్పదోష నివారణ పూజలకు భక్తులు క్యూకట్టారు.ఉదయం నుంచి భక్తుల రద్దీ తో పాటు రాహుకాల సమయంలో శనీశ్వరాభిషేకాలకు కదలి వచ్చారు. సాధారణంగా ఏ ఆలయంలో కూడా శనీశ్వరునికి విగ్రహం లేదు.కానీ దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరునికి విగ్రహాన్ని ఏర్పాటు చేయటమే కాకుండా బంగారు, వెండి ఉరువులు తయారు చేయించారు. శనివారం నాడు ఇక్కడ రాహుకాల సమయంలో అభిషేకాలు జరిపించుకోవటానికి హాజరౌతున్నారు. తమిళనాడు, అటు కర్నాటకల నుంచి భక్తులు సునామిలా వచ్చారు. శనివారం ఉదయం నుంచి ఇసుకేస్తే రాలనంత రద్దీ ఏర్పడింది. తిరుమలేశుని దర్శనానికి వస్తున్న భక్తులు అక్కడ ఇబ్బందులు ఎదుర్కొనటంతో సమీపంలోని శైవక్షేత్రంలో వెలసిన వాయు లింగేశ్వరుని దర్శించుకుంటే మంచిదని భక్తులు కదలి వచ్చారు. రాష్ట్ర నలువ ూలల నుంచే కాకుండా చుట్టు పక్కల రాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్రల నుంచి విశేష సంఖ్యలో భక్తులు కదలి వచ్చి హర హర మహాదేవుని దర్శించుకున్నారు. జిల్లాలోని పుణ్య క్షేత్రాలుగా తిరుమల, శ్రీకాళహస్తి, కాణిపాకం ప్రసిద్ధి చెందాయి. ఈ ఆలయాలకు దేశ నలుమూలల నుంచే కాకుండి విదేశీ భక్తులూ వస్తున్నా పొరుగున ఉన్న తమిళనాడు, కర్నాటకల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. శనివారం శివయ్య సన్నిధి భక్తులతో కిట కిట లాడింది. కలియుగ దైవం వెంకటేశ్వరస్వామిని దర్శనం కష్టంగా మారుతుంది.


ధర్మపదం వేదికపై చిన్నారుల కూచిపూడి నృత్యహేల

# దుర్గమ్మకు బంగారు పగడాల మాల

**ఇంద్రకీలాద్రి, మార్చి 30, ప్రభాత'వార్త' :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన దుర్గమ్మకు అలంకార నిమిత్తం హైదరాబాద్ భర్కత్‌పురకు చెందిన చెరువు ఆంజనేయ శాస్త్రి 25 గ్రాముల బరువు గల బంగారు పూసల పగడాల దండను ఆలయాధికారులకు అంద చేశారు. దాతలకు దర్శన ఏర్పాట్లను చేసి. అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేద పండి తులు వేదాశీర్వచనాలు పలి కారు. శనివారం పెద్ద ఎత్తున భక్తులు దర్శించు కున్నారు. నిర్ణీత ఆర్జిత సేవలైన శ్రీ స్వామివారి అభిషేకం, శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్షకుంకుమార్చన, శ్రీచక్ర నవణార్చన, చండీహోమం, శాంతి కళ్యాణం, ఇతర సేవల్లో భక్తులు విరివిగా పాల్గొన్నారు.

# ప్రజల భవిష్యత్‌ను మార్చేది ఓటు మాత్రమే : ఎన్‌టిఆర్ జిల్లాకలెక్టర్ ఢిల్లీరావు


2కె రన్ ను ప్రారంభిస్తున్న కలెక్టర్ డిల్లీరావు, సిపి కాంతిరాణా టాటా తదితరులు

**విజయవాడ, మార్చి 30, ప్రభాతవార్త :** దేశభవిష్యత్‌ను మార్చేది ఓటు అని ప్రతిఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగించు కోవాలని ఎన్‌టిఆర్ జిల్లాకలెక్టర్ ఎస్.డిల్లీరావు ఓటర్లకు పిలుపునిచ్చారు. విజయవాడలోని అంబేద్కర్ సామాజికన్యాయ మహాశిల్పం వద్ద శనివారం సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమంలో భాగంగా విజయవాడ నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో 2కెరన్ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ డిల్లీరావు, విజయవాడ సిపి కాంతిరాణా టాటా, జేసి డాక్టర్ పి.సంపత్‌కుమార్, విజయవాడ నగరపాలకసంస్థ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండార్కర్‌లతో కలిసి 2కె రన్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయవాడ అర్బన్ పరిధిలో గత ఎన్నికల్లో 66శాతం ఓటింగ్ నమోదయ్యిందని, ఈసారి 85శాతం ఓటింగ్ నమోదు అయ్యేలా కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకునేలా ఓటర్ల చైతన్య పరచే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఏప్రిల్ 15వతేదీ వరకు కొత్తగా ఓటుహక్కు నమోదు చేసుకునేందుకు ఫారం-6లు తీసుకుని వాటిని సత్వరమే పరిష్కరించనున్నట్లు తెలిపారు. సిపి కాంతిరాణా టాటా మాట్లాడుతూ ఓటు ఎంతో విలువైందని ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ద్వారా మనదేశంలో ప్రజాస్వామ్యం ఏర్పడిందని గుర్తుచేసారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రజలందరూ స్వేచ్ఛగా తమ ఓటుహక్కు వినియోగించుకునేలా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో స్వీప్ జిల్లా నోడల్ అధికారి యు.శ్రీనివాసరావు, కేఆర్‌సి స్పెషల్ డిప్యూటి కలెక్టర్ కిరణ్మయి తదితర అధికారులతోపాటు సచివాలయ సిబ్బంది, విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, పోలీసులు పాల్గొన్నారు.

# అప్పుడు కెసిఆర్.. ఇప్పుడు రేవంత్.. సీన్ రివర్స్

డాక్టర్ వై.నాగేశ్వర్‌రావు

పదేళ్ల పాటు అధికార బిఆర్‌ఎస్‌లో రాజకీయనేతలు ప్రజా ప్రతినిధులుగా, పార్టీ నాయకులుగా, కార్యకర్తలుగా ఉంటూ గ్రామాలు, పట్టణాలు అన్న తేడాలు లేకుండా తమ ఆధిపత్యాన్ని చాటుకుంటూ వచ్చారు. మళ్లీ అధికారం తమ పార్టీకే వస్తుందని బిఆర్‌ఎస్ శ్రేణులు ఆశించారు. కానీ, అందరి అంచనాలను తారుమారు చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రాజకీయ సమీకరణాలన్నీ ఒక్కసారిగా మార్పులు చెందుతున్నాయి. పార్టీలో పదవులు అనుభవించిన వారు అనుభవించని వారు అనే తేడాలు లేకుండా గులాబీ పార్టీని వీడితేనే రాజకీయ భవిష్యత్తు బాగుంటుందని నిర్ణయాలకు వచ్చికారు దిగుతున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో ఓటమిపాలైన తర్వాత వెంటనే నిర్ణయం తీసుకోలేకపోయినా బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పరిస్థితులను బట్టి పార్టీ మారితేనే తమకు మేలు జరుగుతుందన్న ఆలోచనలు చేస్తున్నారు. కొంతమంది ప్రజా ప్రతినిధు, నాయకులు, కార్యకర్తలు కేసులకు భయపడి పార్టీ మారాలన్న నిర్ణయానికి వచేశ్చారు. మరి కొంతమంది తమ రాజకీయ భవిష్యత్తు కోసం పార్టీమారే అంశంపై తమ అనుచరులతో చర్చలు జరిపి నిర్ణయాలు తీసుకుంటున్నారు. స్థానిక సంస్థల్లో బిఆర్‌ఎస్ మరింత బలహీనపడుతోంది. అన్ని స్థానిక సంస్థల్లోనూ బిఆర్‌ఎస్ నేతృత్వాలపై అవిశ్వాసం పెట్టి వారిని దించేసి కాంగ్రెస్ ప్రతినిధులు పగ్గాలను చేతుల్లోకి తీసుకుంటున్నారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పార్టీ మారి పనిచేస్తే గుర్తింపు వస్తుందని కాంగ్రెస్‌లోకి క్యూ కడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ రాగానే బిఆర్‌ఎస్ ఎంపీ రంజిత్‌రెడ్డి, బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను కాంగ్రెస్‌లో చేర్చుకుని ఇతర పార్టీల వారు కాంగ్రెస్‌లో వచ్చేం దుకు గేట్లు తెరిచినట్లుగా సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తర్వాత వరుసగా కాంగ్రెస్‌లో చేరేందుకు నేతలు క్యూ కడుతు న్నారు. సిఎం రేవంత్ రాజకీయంగా తానేంటో చూపించడం ప్రారంభించారు. బిఆర్‌ఎస్ నుంచి వరుసగా వలసలు కంటిన్యూ అవుతుండటంతో ఆ పార్టీ కేడర్‌లో ఆందోళన మొదలైంది. వలసలు ఇలాగే కొనసాగితే పార్టీ భవిష్యత్ ఏంటీ, పార్టీ ఖాళీ అవుతుందని అనే అందోళన చెందుతున్నారు. బిఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధికారంలో ఉన్నప్పుడు ఆయన వ్యూహాలకు విపక్షాలు గిలగిల కొట్టుకున్నాయి. కెసిఆర్ ఎప్పుడు ఏ పార్టీని అటాక్ చేస్తాడనే విషయం చివరి నిమిషం వరకు ఎవరికీ తెలిసేది కాదు. 2014లో అధికారంలోకి రాగానే టిడిపిని టార్గెట్ చేయగా, 2018లో అధికారంలోకి వచ్చి కాంగ్రెస్‌ను టార్కెట్ చేసి విపక్షాలను దెబ్బకొట్టారు. ఆయన రాజకీయ చతురత కారణంగా టిడిపి కనుమరుగవగా,




కాంగ్రెస్ పార్టీ బలహీనపడింది. సరిగ్గా ఇప్పుడు టిపిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం అలాంటి వ్యూహాలనే అమలు చేస్తుండటంతో కెసిఆర్ విలవిలాడుతున్నారు. గులాబీబాస్‌కు సన్నిహితంగా ఉన్న నాయకులు సైతం పార్టీ మారే పరిస్థితి తీసుకొచ్చారు. భవిష్యత్తులో ఈ వలసలు ఇలాగే కొనసాగితే బిఆర్‌ఎస్ పూర్తిగా ఖాళీ అవుతుందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. బిఆర్‌ఎస్ పవర్‌లో ఉన్నప్పుడు కాంగ్రెస్, టిడిపి పార్టీలనున బలహీన పరిచేందుకు కెసిఆర్ అమలు చేసిన వ్యూహాలనే ఇప్పుడు రేవంత్ ఇంప్లిమెంట్ చేస్తున్నారు. నాడు విపక్ష లీడర్ల బలహీనతలను గుర్తించి. వాటిపై కెసిఆర్ గురి పెట్టడంతో ఆయా పార్టీల నేతలు గులాబీ కండువాలను కప్పుకున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ సైతం బిఆర్‌ఎస్ లీడర్ల బలహీనతలను గుర్తించి, సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. పార్టీలో చేరితే వచ్చే రాజకీయ ప్రయోజనాలపై స్పష్టమైన హామీలు ఇస్తున్నట్లు టాక్. దీనితో ఘర్ వాపస్ పేరుతో కొందరు, గులాబీ పార్టీలో ఇమడలేమని కారణంతో ఇంకొందరు కాంగ్రెస్‌లో చేరేందుకు క్యూ కడుతున్నారు. అప్పుడు కెసిఆర్... ఇప్పుడు రేవంత్...సీన్ రివర్స్ అవుతుంది. నాడు కెసిఆర్ వదిలిన విపక్ష విధ్వంస భాణం... నేడు తిరిగి బిఆర్‌ఎస్ మెడకు చుట్టుకుంది.

లోక్‌సభ ఎన్నికలు పూర్తయ్యే నాటికి బిఆర్‌ఎస్ లీడర్లను లాగేయ్యాలని కాంగ్రెస్ ప్లాన్ చేస్తున్నది. ఇందుకోసం ప్రస్తుతం గులాబీ పార్టీ ఎమ్మెల్యేలతో మంతనాలు జరుపుతూ, పార్టీలో చేరితే ఉండే రాజకీయ భవిష్యత్‌పై హామీలు ఇస్తున్నది. దాదాపు 30 మంది బిఆర్ ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు కుదిరితే బిఆర్‌ఎస్‌ఎల్పీగా ఏర్పడి సాంకేతికంగా కాంగ్రెస్‌లో విలీనం అయ్యేందుకు సిద్ధమవుతున్నారు. ఇదే జరిగితే అసెంబ్లీలో బిఆర్‌ఎస్ ప్రతిపక్ష హోదా కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ మేరకు బిఆర్‌ఎస్ నాయకులతో చర్చలు పూర్తయ్యే వరకూ విషయం బయటకు పొక్కకుండా, సొంత పార్టీలోని లీడర్లకు సైతం తెలియకుండా సైలెంట్‌గ కాంగ్రెస్ అపరేషన్ ఆకర్ష్ అజెండాను పూర్తి చేస్తున్నది. ముందుగా విషయం బయటకు వస్తే, కెసిఆర్ అలర్ట్ అయ్యే చాన్స్ ఉంటుందని కారణంతో విషయాన్ని రహస్యంగా ఉంచుతున్నారు. ఈ మధ్యనే సిఎం రేవంత్ తాను చేస్తున్న ప్లాన్లు, తనను కలుస్తున్న వారి వివరాలు బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్‌కు లీక్ అవుతున్నట్లు గుర్తించి వెంటనే తన సెక్యూరిటీ పోలీసులను మార్చేశారు. ఆ తర్వాత పకడ్బందీగా వ్యూహ రచన చేసుకుని అమలు చేస్తున్నారు. కాంగ్రెస్ నుంచి సంకేతాలు అందడంతో రాజ్యసభ ఎంపీ కేశవరావు పావులు కదిపారు. వెంటనే ఆయన కుమార్తె జిహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మీని వెంట బెట్టుకుని ఎర్రవెల్లిలోని కెసిఆర్ ఫామ్ హౌజ్‌కు వెళ్లి ఆయన్ను కలిశారు. తమ ఫ్యామిలీ కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు సిద్ధమైందని చెప్పి బయటకు వచ్చారు. ఈ విషయాన్ని కెసిఆర్ జీర్ణించుకునేందుకు సమయం ఇవ్వకుండా అదే రోజు సాయంత్రం కాంగ్రెస్ మరో షాక్ ఇచ్చింది. వరంగల్ ఎంపీ అభ్యర్థిగా ఉన్న మాజీ మంత్రి కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యతో తాను పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు హస్తం పార్టీ ప్రకటన ఇప్పించింది. తర్వాత మరుసటి రోజు బిఆర్‌ఎస్ రాజ్యసభ సభ్యుడు కేశవరావు ఇంటికి రేవంత్‌రెడ్డి స్వయంగా వెళ్లి ఆయను, ఆయన కుమార్తెను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కడియం ఇంటికి కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ, రాష్ట్ర కాంగ్రెస్ అగ్రనేతలు వెళ్లి ఆయనను, ఆయన కుమార్తెను కాంగ్రెస్‌లోకి అహ్వానించారు. ఆ క్రమంలో కేకే కుమార్తె, జిహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి శనివారం నాడు సిఎం రేవంత్, దీపాదాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిపోయారు. కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కెసిఆర్‌ను మానసికంగా ఇబ్బంది పెట్టడానికే కాంగ్రెస్ పక్కా ప్లాన్‌తో వలసలను ఎంకరేజ్ చేస్తుందనే చర్చ జరుగుతున్నది. వెన్నంటే ఉంటున్న లీడర్లు పార్టీ మారితే ఏ నాయకుడైనా జీర్ణించుకోలేరు. అందుకే కెసిఆర్‌కు అత్యంత నమ్మకస్తులైన లీడర్లపైనే కాంగ్రెస్ గురిపెట్టి, ఒక్కొక్కరిని పార్టీలో చేర్చుకుంటున్నది. కెసిఆర్‌కు రాజ్యసభ సభ్యుడు కే.కేశవరావు, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ రంజిత్‌రెడ్డి అత్యంత సన్నిహితులనే ముద్ర వుంది. బిఆర్ ఎస్‌లోకి వచ్చిన కేకేకు ఆ పార్టీ అధినేత కెసిఆర్ సరైన ప్రాధాన్యత ఇచ్చారు. ఆయనకు పార్టీ సెక్రటరీ జనరల్ పోస్ట్ ఇవ్వడంతో పాటు రెండుసార్లు రాజ్యసభ ఎంపీగా చాన్స్ ఇచ్చారు. పార్లమెంట్‌లో పార్టీ పక్ష నాయకుడిని చేశారు. ఆయన కొడుకుకు నామినేటెడ్ పదవి ఇచ్చారు. కుమార్తెకు జిహెచ్‌ఎంసీ మేయర్ పదవిని కట్టబెట్టారు. 2018లో ఎంపీగా ఎన్నికైన కడియం శ్రీహరిని హఠాత్తుగా డిప్యూటీ సిఎం చేశారు. ఆ తర్వాత ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఎన్న రాజయ్యను పక్కనపెట్టి, కడియం శ్రీహరికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు. ఆయన కుమార్తెకు వరంగల్ ఎంపీ టికెట్ ప్రకటించన తర్వాతే పార్టీ మారడం పెద్ద అవమానంగా బిఆర్‌ఎస్ నాయకత్వం బాధపడుతోంది. ●

రెండు దువేల పంతొమ్మిదిలో ఎంపీ టికెట్ ఇచ్చి రాజకీయాలకు పరిచయం చేసిన బిఆర్‌ఎస్ పార్టీని ఎంపీ రంజిత్‌రెడ్డి పక్కన పెట్టారు. కెసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత లిక్కర్ కేసులో ఈడీ అరెస్ట్ చేసినరోజు రంజిత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరి ఆపార్టీ టికెట్‌పై పోటీ చేసేందుకు సన్నద్ధమయ్యారు. కాంగ్రెస్‌లోకి నేను పోతలేనంటే.. నేనూ పోతలేనని..నేను మంచోడినంటే..నేను మంచోడినన పరిగి సభలో పట్నం మహేందర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి నా ముందే లొల్లి పెట్టుకున్నారు. ఆస్కార్ అవార్డు గ్రహీతల కన్నా ఎక్కువగా నటించారు. ఇద్దరూ కలిసి నన్ను పిచ్చోణ్ని చేశారు. నేను కూడా వాళ్ల మాటలు నమ్మా..ఇక చేవెళ్ల సీట్లు గెలిచినమనే అనుకున్నా... కానీ సీన్ కట్ చేస్తే 15 రోజుల వ్యవధిలోనే కాంగ్రెస్‌లో చేరి ఒకరు మల్కాజిగిరి, మరొకరు చేవెళ్ల సీటు తెచ్చుకున్నారు అని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. బిఆర్‌ఎస్‌లో అధికారంలో ఉన్నప్పుడు లబ్దిపొందిన కొందరు నాయకులు, కష్టకాలంలో సొంత ప్రయోజనాల కోసం పార్టీ మారి ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇలా ద్రోహం చేసి వెళ్తున్న వారిని క్షమించబోమని భవిష్యత్తులో కెసిఆర్ కాళ్లు పట్టుకన్నా పార్టీలోకి రానివ్వబోమని తేల్చి చెప్పారు. కాంగ్రెస్‌తో 8మంది బిజెపి ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలకు బిజెపినేత ఈటల రాజేందర్ కౌంటర్ ఇచ్చారు. 60 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను టచ్‌లోకి తీసుకోవడం పెద్ద విషయం కాదన్నారు. కెసిఆర్ మాదిరిగానే రేవంత్ ప్రభుత్వం నాయకులను కొనుగోలుచేస్తోందని ఆరోపించారు. మా ఎమ్మెల్యేను ఒక్కరిని ముట్టుకున్నా 48గంటల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుంది జాగ్రత్త బిడ్డా అంటూ కోమటిరెడ్డిపై బిజెపి శాసనసభ పక్షనాయకుడు మహేశ్వర్‌రెడ్డి గట్టిగాబదులిచ్చారు. అధికారంలో ఉంటేనే పనులు అవుతాయన్న లక్ష్యంతో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, శ్రేణులుపార్టీమారుతున్నారు. బిఆర్‌ఎస్‌లో పొందిన పదవులకు రాజీనామాలు చేయకుండానేకాంగ్రెస్‌లో చేరుతున్నారు.

# పొసగని పొత్తు!

ఒడిశా

ఎ.వి.వి ప్రసాద్

రాజకీయ పొత్తులు కొన్ని సందర్భాల్లో అనుకూలిస్తాయి. మరి కొన్ని సందర్భాల్లో వికటిస్తుంటాయి. నిన్నటిదాకా ఎంతో సన్నిహిత మిత్రులనుకొన్న వారే ఇవాళ ఆగర్భ శత్రువుల్లా వ్యవహరించవచ్చు. అలాగే నిన్నటి దాకా ఎంతో శత్రుత్వంతో ఉన్న వారు ఇవాళ హఠాత్తుగా ఆప్తమిత్రులైపోవచ్చు. రాజకీయాల్లో రెండూ సహజమే. మహారాష్ట్ర, పంజాబ్, ఒడిశా వంటి రాష్ట్రాలలో ప్రస్తుతం ఇదే దృశ్యం కనిపిస్తోంది. ఒక వంక లోక్‌సభ, వివిధ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరవుతుండగా, మరోవంక పొత్తులు వికటించడం అందరిని ఆశ్చర్యపరుస్తోంది. ఒడిశాలో వరుసగా ఆరోసారి అసెంబ్లీ బరిలోకి దిగుతున్న బిజూజనతాదళ్ (బిజెడి) అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌తో పొత్తు కుదుర్చుకొనడానికి బిజెపి ఇటీవల ఎంతగానో యత్నించింది. బిజెపి విధానాలను ముఖ్యంగా ప్రధానిమోడీతో గల సానిహిత్యాన్ని తమ పార్టీకి అనుకూలంగా ఉపయోగించుకోవాలని పట్నాయక్ అనుకున్నట్లుగానే, ఆయనకు గల ప్రజాదరణను ఉపయోగించుకొని ఓట్ల శాతం పెంచుకోవాలని బిజెపిభావించింది. అయితే చివరిదాకా నాన్పుడు ధోరణితో వ్యవహరించిన బిజెడి దాదాపు అన్ని స్థానాలకు తమ అభ్యర్థులనే ప్రకటించే సరికి బిజెపి అవాక్కయింది. పార్లమెంటులో అవసరమైన ప్రతిసారి బిజెపిని ఆదుకొంటూ బిజెడి తనఅభిమానాన్ని ప్రదర్శిస్తోంది. ఆయా సందర్భాలలో బిల్లులకు మద్దతు అవసరమైనప్పుడు బిజెడి పూర్తిగా సహకరిస్తోంది. ఆ మైత్రిని ఉపయోగించుకోవడానికి బిజెపి ఈ ఎన్నికలలో ఎంతో ప్రయత్నించింది. కానీ పట్నాయక్, 'దేనికదే' తీరులో వ్యవహరించడంతో దిక్కుతోచని పరిస్థితిలోకి వెళ్లింది. పట్నాయక్‌కు వారసులెవరు? అనే ప్రశ్నకు సమాధానం దొరకని తరుణంలో బిజెపితో పొత్తు కుదుర్చుకొనడానికి ముందుకు రాలేకపోయిందని పరిశీలకులు భావిస్తున్నారు. బిజెపితో పది సంవత్సరాలుపైగా మైత్రినెరపిన బిజెడి మళ్లీ ఎన్డీయె కూటమిలోకి వెళ్లనున్నట్లుగా మూడువారాలక్రితం వార్తలు గుప్పుమన్నాయి. ఈ రెండు పార్టీలు జతకడితే కాంగ్రెస్‌కు రాష్ట్రంలో అడ్రస్ ఉండదనే అంతా భావించారు కూడా. అయితే ఈలోగా చర్చలు ఎక్కడ వికటించాయో, ఏమో! గత గురువారం (28, మార్చి) బిజెడి 15 లోక్‌సభ, 72 అసెంబ్లీ సీట్లకు తమ అభ్యర్థుల జాబితాను విడుదల చేయడంతో బిజెపి ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురైంది. రాష్ట్రంలో మొత్తం 147 అసెంబ్లీ సీట్లు, 21 లోక్‌సభ సీట్లు ఉన్నాయి. పట్నాయక్ పార్టీ తాజాగా విడుదల చేసిన జాబితాలో బిజెపి కోరుతున్న సీట్లుకూడా ఉన్నాయి. వాటిపై ఇంకా చర్చలు జరుగుతూనేఉన్నాయి. అయితే చర్చల మధ్యలోనే బిజెపి తమ జాబితాను విడుదల చేయడంతో రెండుపార్టీల మధ్య ఇక పొత్తు కుదరక పోవచ్చనే భావిస్తున్నారు.



నవీన్ పట్నాయక్

ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికలలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఒడిశా నుంచే గెలుపొందారు. ఆయన విజయానికి బిజెడి తనవంతు సహకరించింది కూడా. ఆ తరువాత నుంచి రెండు పార్టీల మధ్య అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల పొత్తు కూడా కుదురుతుందని అంతా భావించారు. పొత్తు కోసం బిజెపి వెంపర్లాడుతున్నదనీ, అందుకు పట్నాయక్ కూడా సుముఖంగానే ఉన్నారనీ మార్చి మొదటివారంలో వార్తలు వినిపించాయి. ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన తర్వాత రెండు పార్టీల మధ్యసీట్ల సర్దుబాటు కోసం విస్తృతంగానే చర్చలు జరిగాయి. చర్చలు కొలిక్కి వచ్చాయనుకొంటున్న తరుణంలో బిజెడి తమ జాబితాను ప్రకటించడంతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చినట్లయింది. లోక్‌సభలో 400 సీట్లు పైగా సాధించాలనే లక్ష్యంతో వివిధ రాష్ట్రాలలో ఆయా ప్రాంతీయ పార్టీలతో పొత్తులకు సిద్ధమవుతున్న బిజెపి ఆంధ్రప్రదేశ్‌లో టిడిపితో తిరిగి పొత్తు కుదుర్చుకొన్నట్లుగానే ఒడిశాలో బిజెడితో పొత్తుకు ప్రయత్నించింది. అటు రాజ్యసభలో సంఖ్యను పెంచుకొనడానికి చేసిన యత్నాలు ఫలించడంతో, లోక్‌సభ సీట్ల విషయంలో కూడా అదే విధానం కొనసాగించాలని భావించింది. హిందీ రాష్ట్రాలలో గట్టిపట్టు సాధించిన బిజెపి ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న హిందీయేతర రాష్ట్రాలలో బలం పెంచుకొనడానికి ఏదో ఒక విధంగ పొత్తులు కుదుర్చుకొనే యత్నాలు సాగిస్తోంది. 2019 ఎన్నికలలో బిజెడికి 12 సీట్లు రాగా, బిజెపికి 8, కాంగ్రెస్‌కు ఒకటి లభించాయి. బిజెపి తనకు గతంలోవచ్చిన సీట్లతోపాటు మరో నాలుగు సీట్లు కోరిందనీ, అందుకు బిజెడి అభ్యంతరం తెలిపిందనీ వినిపించింది. బిజెపికి ఆ సీట్లు కేటాయిస్తే, తను కచ్చితంగా గెలిచే స్థానాలు బిజెడి వదులుకోవలసి వస్తుంది. పొత్తు కుదిరితే ఆ సీట్లలో బిజెడి తనఅభ్యర్థులను నిలబెట్టకపోవచ్చు. కానీ బిజెడికి పెరిగిన గ్రాఫ్ దృష్ట్యా, బిజెపికి పోటీగా అభ్యర్థులను నిలబెడితే ఎన్డీయేకు అనుకొన్న స్థాయిలో సీట్లు పెరగకపోవచ్చు. ఆ భయం బిజెపిలో అధికంగానే ఉంది. ఇటీవల నిర్వహించిన కొన్ని సర్వేలలో బిజెపి గ్రాఫ్ పడిపోయినట్లుగా సమాచారం అందింది. ఆకారణంగానే బిజెడితో పొత్తుకు బిజెపిమొగ్గుచూపింది. 147అసెంబ్లీ సీట్లలో 100పైగా సాధించాలని కూడా బిజెడి భావిస్తోంది. లోక్‌సభ సీట్లు బిజెడికి పెరిగినా, పెరగకపోయినా అసెంబ్లీ బలంతగ్గకుండా చూసుకోవలసిన అవసరం ఉంది. లోక్‌సభకు బిజెపితో పొత్తు కుదుర్చుకుంటే, దాని ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై కూడా పడుతుంది. గనుక ఓటర్లు మధ్యలో కాంగ్రెస్ వైపు మొగ్గు చూపితే పరిస్థితి చేయిదాటిపోతుందనే అనుమానం కూడా బిజెడి నేతలలో వ్యక్తమైంది. బహుశా ఆకారణం వల్లనే పొత్తు ఎందుకని బిజెడి భావించి ఉండవచ్చునీ, అందుకే జాబితాను ఏకపక్షంగా విడుదల చేసిందనీ భావిస్తున్నారు. మిగిలిన కొద్ది సీట్లలోబిజెపికి కొన్నిఇచ్చినా ఫలితం మెరుగయ్యే అవకాశంలేదు. గనుక ఆ రెండు పార్టీలమధ్య ఇక పొత్తు కుదరకపోవచ్చనే భావిస్తున్నారు. పట్నాయక్‌సరైన విధానమే అవలంభిస్తున్నారని బిజెడినేతలు భావిస్తుంటే, దానిపై బిజెపినేతలు ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు. చివరికి బిజెడి ఏంచేస్తుందో చూడాలి. ●

# చట్టసభకు బేనజీర్ వారసురాలు!

పాకిస్థాన్

గన్ని మోహన్

పాకిస్థాన్ రాజకీయాల్లోకి మరో వారసురాలు వచ్చేసింది. ఇప్పటికే పాక్ అధ్యక్షుడు ఆమెకు ప్రథమ మహిళహోదాకల్పించారు. అంతేకాకుండా చట్టసభల్లోకి కూడా ఇప్పుడుప్రాతినిధ్యం వహిస్తున్నది. అసలు పోటీయే లేకుండా ఆమె తనతల్లిపేరిట ఉన్న నియోజకవర్గంనుంచి నేషనల్ అసెంబ్లీకి ఎన్నికయింది. పాక్ సంకీర్ణ ప్రభుత్వ ఎన్నికల్లో ఆమె కీలకపాత్రపోషించడంతోపాటు తన తల్లి స్థాపించిన పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ గెలుపుకోసం అహరహం శ్రమించింది. ఫలితంగానే ఇప్పుడు సంకీర్ణ ప్రభుత్వంలో పిపిపి కీలకపాత్ర పోషిస్తోంది. దీనివెనుక ఆమె తెరవెనుక కీలకభూమిక పోషించారన్నది పాక్ రాజకీయాల్లో ఇప్పటికీ వినిపిస్తుంటుంది. ఆమె పాక్ అధ్యక్షుడు ఆసిఫాలీ జర్దారీ కుమార్తె ఆసీఫా భుట్టో జర్దారి. నేషనల్ అసెంబ్లీకి ఆమె షహీద్ బేనజీరాబాద్ ఎన్‌ఎ207 నియోజకవర్గంనుంచి పోటీలేకుండా ఎన్నికయ్యారు. ఈనెల 17వ తేదీ ఆసీఫా తన నామినేషన్‌పత్రాలను ఎన్నికల అధికారికి సమర్పించారు. అక్కడ జరిగే ఉప ఎన్నికలో గెలిచి ఆమె జాతీయ పార్లమెంటులో ప్రవేశించాలన్నది ఆమె సంకల్పం. అందుకు తగినట్లుగానే పెద్దల ప్రోత్సాహం ఉంది. సంకీర్ణ కూటమి పాలకుల ఎత్తుగడలు కూడా అందుకు సహకరించాయి. దీనితో ఆమె తన తల్లిపేరిట ఉన్న నియోజకవర్గంనుంచే ఎన్నికయ్యేందుకు ముందుకువచ్చింది. వాస్తవానికి అక్కడినుంచి మరో ముగ్గురు అభ్యర్థులు పోటీకి నామినేషన్లు దాఖలుచేసారు. అబ్దుల్ రసూల్‌బ్రోహి, అమానుల్లా, మైరాజ్ అహ్మాద్‌లు పోటీచేయాలని నామినేషన్లు దాఖలు చేసారు. పరిశీలన తర్వాత వాటినిసైతం ఎన్నికల అధికారి ధృవీకరించారు. పాక్ రాజకీయాలకు అనుగుణంగానే వారు ముగ్గురు పోటీనుంచి తప్పుకున్నారు. దీనితో ఆసీఫా ఆ నియోజకవర్గం నుంచి ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ఆసీఫా భుట్టో జర్దారి ఎలాంటి పోటీలేకుండా షహీద్ బేనజీరాబాద్ ఒకటో నియోజకవర్గంనుంచి ఎన్నికయ్యారని ఆర్వో నోటిపైచేసారు. ఎలాంటి రాజకీయాలకు తావులేకుండా నియోజకవర్గంలో అందరి సంక్షేమం కోసం పనిచేస్తానని, నియో జకవర్గ అభివృద్ధికి కృషిచేస్తానని ఈసందర్భంగా ఆమె ప్రకటించారు. అయితే ఆమె క్రియాశీలక రాజకీయాల్లోకి ప్రవేశించడానికి ప్రధాన కారణాలే ఉన్నాయి. భుట్టోకుమార్తెగా బేనజీర్‌కు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రాధాన్యం అందరికి తెలిసిందే. అలాంటి ఉక్కుమహిళ మళ్లీ పాకిస్థాన్ రాజకీ యాల్లోకి రాలేదు. బేనజీర్ కుమారుడు బిలా వల్‌భుట్టో కేబినెట్‌మంత్రిగా కొనసాగుతున్నప్పటికీ ఆ కుటుంబం నుంచి ఆసీఫా జర్దారి భుట్టో జాతీయ రాజకీయాల్లోకి రావాలని ఎప్పటినుంచో భావిస్తోంది. అందుకోసమే అన్నట్లుగా ఆమెకు ప్రథమ మహిళ హోదాను కూడా కల్పించారు. జర్దారి భార్య గా బేనజీర్ హత్య తర్వా త భర్త ఆసిఫాలీ జర్దారీ ఆస్థానం భర్తీచేసుకోలేదు. అందువల్లనే తన కుమార్తె ఆసీఫా జర్దారి భుట్టోకు ఆ హోదాను కల్పించినట్లు ప్రకటించారు.



ఆసీఫా జర్దారీ

అంతేకాకుండా ఆమె క్రియాశీలక రాజకీయాల్లోకి వస్తుందని కూడా ప్రకటించారు. అనుకున్నట్లుగానే ఆమె తన తల్లి పేరిట ఉన్న పార్లమెంటు నియోజకవర్గంనుంచి పోటీచేసి అప్రతిహతంగా గెలిచారు. ఓపక్క తన సోదరుడు పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ ఛైర్మన్ బిలావల్ భుట్టో జర్దారి, భక్తవార్‌భుట్టో జర్దారిలు ఆమె విజయాన్ని పెద్ద వేడుకలా నిర్వహించారు. గ్లోబల్ హెల్త్ అండ్ డెవలప్‌మెంట్‌లో మాస్టర్స్ డిగ్రీ ఉన్న ఆసీపా రాజనీతిశాస్త్రంలో పట్టాపొందారు. పోలియో నిర్మూలనకు 2012లో గుడ్‌విల్ అంబాసిడర్‌గా కూడా పనిచేసారు. గత ఫిబ్రవరి 8న జరిగిన ఎన్నికల్లో ఆమె అత్యంత కీలకంగా పనిచేసారు. పిపిపిఛైర్మన్‌తన సోదరుడు బిలావాల్ భుట్టో జర్దారి ఇతర పార్టీ అభ్యర్థులు విజయం కోసం నిరంతరం విసుగు విరామం లేకుండా పనిచేసారు. సంఘార్, షహీద్ బేనజీరాబాద్ ఒకటో నియోజకవర్గం, నౌషాహ్రో ఫిరోజ్ జిల్లాల్లో ఆమె పార్టీ విజయానికి క్రియాశీలకంగా వ్యవహరించారు. అందువల్లనే ఎన్నికల అనంతరం అధ్యక్షుడు ఆసిఫాలీ జర్దారి ఆమెకుప్రథమ మహిళ హోదానిస్తు న్నట్లు ప్రకటించారు. సహజంగా అధ్యక్షుడి సతీమణికి సాంప్రదాయంగా ప్రథమ మహిళ హోదా లభిస్తుంది. అందుకు విరుద్ధంగా జర్దారి తన కుమార్తెకు ప్రథమ మహిళ హోదాను కల్పించారు. బేనజీర్ భుట్టోను 2007వ సంవత్సరంలో నగరంలో జరిగిన భారీ ర్యాలీలో ఆమెపై దుండగులు దాడిచేసి హత్యచేసారు. తదనంతరం జర్దారి పునిర్వివాహం చేసుకోలేదు. అలాగే పాక్ రాజకీయాల్లో కొనసాగుతూ ఉన్నారు. పాకిస్థాన్ 14వ అధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆయనతోపాటే ఆసీఫా కూడా వచ్చింది. అప్పుడే అందరూ ఆసీఫా జర్దారిని పాక్‌ప్రథమ మహిళగా ప్రకటి స్తారని భావించారు. అనుకున్నట్లుగానే ఆమెకు ప్రథమ మహిళ హోదా లభించింది. పాకిస్థాన్‌లో కొనసాగుతున్న సాంప్రదాయాలను అధిగమించి ఈసారి తన తండ్రి జర్దారి తన కుమార్తెకు ప్రథమ మహిళ హోదాను కల్పించారు. ఈ ప్రకారం ప్రథమ మహిళ హోదాలో ప్రభుత్వపరంగా అన్ని గౌరవమర్యాదలు ఆమెకు అందుతాయి. అయితే ఇప్పుడు జాతీయ అసెంబ్లీకి ఎన్నికయి నందున ఆమెకు ఈప్రథమ మహిళ హోదా కొనసాగించవచ్చా అన్నది ఇప్పుడు నలుగుతున్న ప్రశ్న. జోడు పదవుల్లో కొనసాగడం సబబేనా అని పీపుల్స్ పార్టీలోనే నేతల మధ్య చర్చనడు స్తోంది. అందరూ ఊహిం చినట్లుగానే ఆసీఫా అతిపిన్న వయసులో జాతీయ అసెంబ్లీకి ఏక గ్రీవంగా ఎన్నికయింది. ప్రథమ మహిళ హోదా రావాలంటే పార్లమెంటుకు ఎన్నిక అవ్వాలన్న నిర్బంధనిబంధనలేమీ లేవు. మరి ఇపుడు ప్రథమ మహిళహోదా కొనసాగిస్తారా లేక ఆసీఫా స్వచ్ఛందంగానే ఉపసంహరించుకుంటారా అన్నది తేలాల్సి ఉంది. ●

# ఎన్నికల ప్రచారంలో సోషల్ మీడియా

మోటె చిరంజీవి

గతంలో ఎన్నికలు అంటే ప్రచార సభలు, పాదయాత్రలు, సమావేశాలు ఏర్పాటు చేసేవారు. ఇంటింటికి తిరిగే కార్యక్రమాలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చేవారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటును అభ్యర్థించేవారు. మారుతున్న కాలానుగుణంగా ఇది వరకు లాగా రోడ్ల మీద ఊర్లలో కంటే సోషల్ మీడియాలోనే ఎక్కువ ప్రచారం చేసి ఓటరుకు దగ్గర కావడానికి ప్రధాన మార్గాలుగా సామాజిక మాధ్యమాలను ఎంచుకున్నాయి రాజకీయ పార్టీలు. ప్రతిపక్షాలపై విమర్శలు కురిపించడానికి, సొంత డబ్బా కొట్టుకోవడానికి ప్రత్యర్థులు చేసే ఆరోపణలు తిప్పికొట్టడానికి అభ్యర్థులు సోషల్ మీడియాను వాడుతున్నారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్, టెలిగ్రామ్, స్కైపులాంటి అనేక యాప్‌లను డౌన్లోడ్ చేసి వినియోగిస్తున్నారు. తమ తరఫున పని చేయడానికి సోషల్ మీడియాను క్యాంపెనర్లుగా వినియోగిస్తున్నారు. పార్టీల పరంగా వార్ రూమ్‌లను ఏర్పాటు చేసి, అన్ని మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల్లో ఎట్లైనా గెలవాలన్న లక్ష్యంతో తమ ప్రత్యర్థులపై నేతలు నిరాధార ఆరోపణలు సోషల్ మీడియా వేదికగా చెప్పడానికి వీలుంటుంది. అదే విధంగా ఎన్నికల్లో ఎట్లా అయినా గెలవాలి అన్న లక్ష్యంతో ఫొటోలు, వీడియోలను మార్ఫింగ్ చేయడం, ఫేక్ పత్రాలు సృష్టించడం వంటి వాటిని వివిధ గ్రూపులకు పంపుతున్నారు. సోషల్ మీడియా ఇప్పుడు రాజకీయ పార్టీల ప్రచారంలో కీలకంగా మారింది. అభ్యర్థుల గెలుపోటములను శాసించే స్థాయికి ఎదిగింది. సమాచారం సెకన్లలో లక్షలాది మందిని చేరుతుండటంతో ఇప్పుడు పార్టీలన్నీ సామాజిక మాధ్యామాల వైపు చూస్తున్నాయి. ముఖ్యంగా ఆశావాహులు ప్రత్యేకంగా వారి ప్రచారానికి సంబంధించిన సోషల్ మీడియా డెస్క్‌లు ఏర్పాటు చేసుకొని, రోజువారీ ప్రచార వివరాలు ప్రజలతో మమేకమయ్యే సందర్భాలను సోషల్ మీడియాలో అప్‌డేట్ చేయడానికి అవగాహన ఉన్నవారిని ఉద్యోగాల్లో చేర్చుకుంటున్నారు. అభ్యర్థికి పాజిటివ్ అంశాలను జత చేస్తూ, సోషల్ మీడియాలో వీడియోలను రూపొందించి షేర్ చేయడానికి వీడియో ఎడిటర్లు, ప్రతిపక్షాల విమర్శలకు కౌంటర్లు, కంటెంట్ రైటర్లను నియమించుకుంటున్నారు. డిజిటల్ మీడియా అనేది ఎలక్ట్రానిక్ డిజిటల్ మెషీన్లు లేదా పరికరాల ద్వారా ప్రాసెస్ చేయగల, విశ్లేషించబడిన, నిల్వ చేయగల, పంపిణీ చేయగల ఏ రకమైన మీడియా అయినా డిజిటల్ మీడియా అంటారు. డిజిటల్ మీడియా అనేది ఎలక్ట్రానిక్ మీడియా, మొబైల్ ఫోన్‌లు, కంప్యూటర్‌లు, పాడ్ క్యాస్ట్‌లు, అప్లికేషన్‌లు మొదలైన డిజిటల్ ఫ్లాట్ ఫారమ్‌ల ద్వారా అందించబడే కంటెంట్ ప్రమోషన్‌లను కవర్ చేసే ఒక రకమైన మీడియా, కంపెనీలు, వ్యక్తులు, సమాచార మూలం, వినోదం, ఆటలు, వ్యాపారం మొదలైన వివిధ ప్రయోజనాల కోసం డిజిటల్ మీడియాను ఉపయోగిస్తున్నారు. ఇది వ్యాపార దృక్కోణం నుండి చాలా ఉపయోగకరమైన ఫ్లాట్‌ఫారమ్‌ను అందిస్తుంది. మెజారిటీ కస్టమర్లు ఇప్పుడు డిజిటల్ మీడియాను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. కొన్ని పరిశ్రమ రంగాలలో, ఈ సంఖ్య వ్యాపార దృక్కోణం నుండి చాలా ఎక్కువగా ఉంటుంది, డిజిటల్ మీడియాను అర్థం చేసుకోవడం, ఉపయోగించడం చాలా ముఖ్యమైనది. డిజిటల్ యుగంలో మీడియా కీలక పాత్ర పోషిస్తున్నది. ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో కూడా సోషల్ మీడియా కొత్త ట్రెండ్ సెట్ చేస్తోంది. ప్రతి పార్టీ, వారి అభ్యర్థి సోషల్ టీంలను ఏర్పాటు చేసుకోవాల్సిన అనివార్యత ఏర్పడింది. ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ప్రచారంలో యాక్టివ్‌గా



ఉండగానికి పార్టీలు అభ్యర్థులు ప్రయత్నిస్తున్నారు. ఓటర్లను ప్రభావితం చేయడానికి క్రియేటివ్ కంటెంట్‌తో ప్రచారం చేస్తున్నారు. ప్రధానంగా ఒక పార్టీ అభ్యర్థి తన ప్రచారంలో భాగంగా ఒక గ్రామంలో వెళ్లి మాట్లాడితే, కేవలం ఆ గ్రామ ప్రజలే కాకుండా యూట్యూబ్, ఫేస్‌బుక్‌ల లైవ్ స్ట్రీమింగ్ ద్వారా డిజిటల్ ప్రచారం సాగిస్తున్నారు. అధికార పార్టీ అభ్యర్థులు తాము చేసిన అభివృద్ధి, కేవలం ఆ గ్రామ ప్రజలే కాకుండా యూట్యూబ్, ఫేస్‌బుక్‌ల లైవ్ స్ట్రీమింగ్ ద్వారా డిజిటల్ ప్రచారం సాగిస్తున్నారు. అధికార పార్టీ అభ్యర్థులు తాము చేసిన అభివృద్ధి, సంక్షేమ డాక్యుమెంటరీ రూపంలో ప్రజలకు చేరవేయడానికి ప్రయత్నిస్తుంటే, ప్రతి పక్ష పార్టీ నేతలు తమ పార్టీ మ్యానిఫెస్టోను, తాను గెలిస్తే ఏం చేస్తానో సోషల్ మీడియా వేదికద్వారా పబ్లిసిటీచేస్తున్నారు. ప్రత్యర్థులు ఏమైనా మాటలు తప్పుగా మాట్లా డినప్పుడు, చేయరాని హావభావాలను వ్యక్తపరిచినపుడు నిమిషాల్లో ఈ వీడియోను ఎడిట్ చేసి సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తూ తిప్పుతున్నారు. దీంతో గతంలో మాదిరిగా కాకుండా అభ్యర్థులు చాలా జాగ్రత్తగా మాట్లాడాల్సిన అవసరాన్ని సోషల్ మీడియా తీసుకువచ్చింది. పెరుగుతున్న సాంకేతిక, యంత్రాలపై ఆధారపడటం వలన యంత్రాలతో మన పరస్పర చర్య పెరుగుతోంది, అందువల్ల ప్రతి ఒక్కరి జీవితంలో డిజిటల్ మీడియా పాత్ర కూడా పెరుగుతోంది. ప్రతి నిమిషానికి డిజిటల్ సోర్సెస్‌లో కొత్తదనం జోడిస్తుంది, ఈ సమాచారాన్ని అన్వేషించే యూజర్ బేస్ కూడా పెరుగుతోంది. గత దశాబ్దంలో రాబోయే రేడియో స్టేషన్‌లు, రీటైల్ వెబ్‌సైట్‌లు, లాజిస్టిక్ కంపెనీలు, సెర్చ్ ఇంజన్‌లు మొదలైన డిజిటల్ ఫ్లాట్ ఫారమ్‌ల ఆధారంగా వ్యాపారాలు గణనీయంగా పెరిగాయి, డిజిటల్ ఫ్లాట్ ఫారమ్‌లలో మార్కెటింగ్ వినియోగం పెరుగుతోంది. అనేక సామాజిక మాధ్యమాల వేదికగా ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే అందరూ ఎమ్మెల్యే టికెట్ పొందిన వారు సోషల్ మీడియాలో తమకు టికెట్ ఇచ్చిన పార్టీలకు మద్దతు ఇవ్వాలని పోస్టులు వైరల్ చేసుకుంటున్నారు. అభ్యర్థులు తమకు మద్దతుగా ప్రచారం చేయాలని అత్యధికంగా ఫాలోవర్స్ ఉన్న పేజీ నిర్వాహకులను సంప్రదిస్తున్నారు. లక్ష సబ్‌స్క్రైబర్స్ ఉన్న యూట్యూబ్ పేజీకి ఒక ధర, ఆపై ఉన్న పేజీలకు ఓ ధరను నిర్ణయిస్తూ వారి మద్దతు కూడగట్టుకుంటున్నారు. ఇప్పటికే వార్త కంటెంట్‌తో సబ్‌స్క్రైబర్స్ ఉన్న యూట్యూబ్ పేజీలకు మరింత డిమాండ్ పెరిగింది. అభ్యర్థిప్రచారం నుంచి ఎన్నికలు పూర్తయ్యేవరకు కంటెంట్ సృష్టించి వీడియోలు ప్రసారంచేసి అభ్యర్థికి ఆదరణవచ్చేలా యాక్టివిటీ అంతా సోషల్‌మీడియా నిర్వాహకులే చూసుకుంటున్నారు. మొత్తంగా ఎన్నికలప్రచారం సోషల్ మీడియాలో కౌంటర్ ఎటాక్‌లతో జోరందుకోనుంది. చాలామంది టీనేజర్లు రోజూ (పేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్, యూట్యూబ్, వైన్, స్నాప్ చాట్, వీడియో గేమ్‌లలో సహా) ఏదో ఒక రకమైన ఆన్‌లైన్ మీడియాలో నిమగ్నమైపోతున్నారు. టీమ్ సోషల్ మీడియా వ్యసనం వల్ల అధిక మీడియా వినియోగం మొదలైంది. పెరుగుతున్న మంచి అనుభూతి నిచ్చే మార్గంగా సోషల్ మీడియాపై అందరూ ఆధారపడటం వల్ల వేగంగా దుష్ప్రభావం మొదలైంది. చెడు పరిణామాలకు తావివ్వకుండా మంచి వాటికే సోషల్ మీడియాను, డిజిటల్ మీడియాను వాడాలని ఆశిద్దాం. ●

# గుజరాత్‌లోనూ అభ్యర్థులకు తప్పని అసమ్మతిపోరు

## ఐదు నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చాలని డిమాండ్

**అహ్మదాబాద్, మార్చి 30:** గుజరాత్‌లోని ఐదు నియోజకవర్గాల్లో బిజెపి అంతర్గత వివాదాలతో సతమతమవుతోంది. మొత్తం 26లోక్ సభ స్థానాలకుగాను ఐదు స్థానాల్లో బిజెపి లుకలుకలు బయటపడుతున్నాయి. గడచిన 22 ఏళ్లలో మొట్టమొదటిసారి బిజెపి తన సొంతపార్టీ కేడర్ నుంచే నిరసనలు ఎదుర్కొంటున్నది. ఒక నియోజకవర్గంలో నిరసన ఎదురయితే ఆప్రభావం మరో ఆరు నియోజకవర్గాలపై చూపిస్తోందని హైకమాండ్ ఆందోళన పడుతోంది. సబర్‌కాంత, రాజ్‌కోట్, వదోదర, వల్సాద్ జిల్లాల్లో ఈ పరిస్థితులు ఎక్కువ ఉన్నాయి. ప్రత్యేకించి జునాగఢ్ నియోజకవర్గానికి సంబంధించి వెంటనే అభ్యర్థిని మార్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బిజెపి చీఫ్ సిఆర్‌పాటిల్‌కు లేఖరాసినట్లు తెలుస్తోంది. జనసంఘ్ కార్యకర్త పేరిట వచ్చిన ఆ లేఖలో బిజెపి అభ్యర్థి రాజేష్ చుదాస్మాకు సం బంధించి అనేక అంశాలను ప్రస్తావించినట్లు సమాచారం. నియోజకవర్గంలో ఒక్క చిన్నపని



కూడా చేయలేదని, లబ్దిదారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను కూడా చేరవేయలేక పోయారని వివరించారు. అభ్యర్థిపరంగా ఇతరత్రా అనేక సమస్యలుకూడాప్రస్తావించారు. అలాగే వదోదరలో స్థానికులు రంజన్‌భట్ అభ్యర్థిత్వాన్నిమార్చడంపై తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కొత్త అభ్యర్థిని ప్రకటించాలని కోరుతున్నారు. డాక్టర్ హేమంగ్‌జోషి స్థానికేతరుడని ఆతనికి ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. వదోదరలో మొదటిసారి మహిళా శక్తిని అవమానించారని, మొదటిసారి టికెట్ ఇచ్చి ఆపై ఉపసంహరింపచేసారని పార్టీకి ఇపుడున్న అభ్యర్థి ఏం చేసారని వారుప్రశ్నించారు. అదేవిధంగా సబర్‌కాంతలో కూడా ఇలాగే నిరసన వ్యక్తం అవుతోంది. ముఖ్యమంత్రి నివాసంలో సమావేశం అయి ఈ నియోజకవర్గ అభ్యర్థిని ఖరారు చేయనున్నారు. ముందురోజు హోంమంత్రి హర్ష్‌సంఘ్వి సబర్‌కాంత ప్రాంత సందర్శనకు వెళ్లగా తీవ్రనిరసన ఎదురయింది. బిజెపి నామినేట్‌చేసిన శోబనా బెన్ బరైయ్య అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇందుకు సంబంధించి హోంమంత్రి రాష్ట్ర అధ్యక్షుడు, ముఖ్యమంత్రికిసైతం నివేదిక ఇచ్చినట్లు తెలుస్తోంది. మరో బిజెపి అభ్యర్థి రూపాలా రాజ్‌కోట్‌నుంచి పోటీలో ఉన్నారు. కొందరు పార్టీ కార్యకర్తలు రాజ్‌పుట్ తెగపై అనవసర వ్యాఖ్యలుచేయడంతో తీవ్ర నిరసనలు ఎదురవుతున్నాయి. రూపాలా రెండుసార్లు క్షమాపణలు చెప్పినా ఆతెగ ఓటర్లు ఆయన్ను వెంటనే మార్చాలని పట్టుబడుతున్నారు. గాంధీనగర్ కలెక్టర్‌కు రాజ్‌పుత్ సంఘం ఒక వినతిపత్రం ఇస్తూ తమ డిమాండ్ పరిశీలించాలని కోరారు. కర్ణిసేన నాయకుడు రాజ్‌షెకావత్ ఈమేరకు బిజెపికి రాజీనామా చేసారు. క్షత్రియ ఓట్లు గుజరాత్ ఓటుబ్యాంకులో 17శాతం వరకూ ఉంటాయి. రాజ్‌కోట్ నియోజకవర్గంలోనే వీరంతా ఎక్కువమంది ఉన్నారు. సుమారు మూడులక్షల మందికిపైగా ఓటర్లు ఇక్కడ ఉన్నట్లు అంచనా. మరో కేసులో సిఆర్ పాటిల్, ప్రధానిమోడీలకు అనేక సోషల్‌మీడియా సందేశాలు పంపిస్తూ వల్సాద్ అభ్యర్థి ధావల్ పటేల్‌ను మార్చాలన్న డిమాండ్‌లు వెళ్లాయి. బిజెపి మాత్రం ఈలేఖలన్నీ ప్రతిపక్షం కుట్ర లేనని, వీరంతా కాంగ్రెస్ కార్యకర్తలని చెపుతూ వాటన్నింటిని కొట్టిపారేసింది.

# రాజ్‌నాథ్ అధ్యక్షతన బిజెపి మేనిఫెస్టో కమిటీ


### కన్వీనర్‌గా నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, మార్చి 30:** సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దేశంలో అన్ని పార్టీలు కృషి చేస్తున్నాయి. ఈ తరుణంలో భారతీయ జనతాపార్టీ రాజ్‌న్ సింగ్ అధ్యక్షుడిగా ఎన్నికల మేనిఫెస్టో కమిటీ ఏర్పాటు చేసింది. దీనికి సంబంధించిన జాబితా నెట్టింట్లో వైరల్ అవుతుంది. బీజేపీ మూడసారి అధికారంలోకి రావాలని ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఎన్నికల మేనిఫెస్టో ప్యానెల్ కన్వీనర్‌గా ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను నియమించగా, వాణిజ్యమంత్రి పీయూష్ గోయల్ కో-కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. 27మంది సభ్యుల ఎన్నికల మేనిఫెస్టో కమిటీలో కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, అశ్విన్ వైష్ణవ్, స్మృతి ఇరానీ, రాజీవ్‌చంద్రశేఖర్, కిరణ్ రిజిజు, అర్జున్ ముండా



తదితరులు సభ్యులుగా ఉన్నారు. ఈ జాబితాలో అర్జున్ రామ్‌మేఘ్వాల్, భూపేందర్ పటేల్, శివరాజ్‌సింగ్ చౌహాన్, మోహన్‌యాదవ్, వసుంధర రాజే, రవిశంకర్ ప్రసాద్‌లు ఎన్నికల మేనిఫెస్టో కమిటీలో సభ్యులుగా ఉన్నారు. వీరితో పాటు అస్సాంముఖ్యమంత్రి హింతబిస్వా శర్మ కూడా జాబితాలో స్థానం సంపాదించుకున్నారు.

# ఇజ్రాయెల్‌కు అమెరికా రెండు వేల బాంబులు



**న్యూయర్క్, మార్చి 30:** ఇజ్రాయెల్ దళాలు గాజాలోని రఫాపై సైనిక దాడులతో విరుచుకు పడుతున్న సమయంలో అమెరికా కొత్త ఆయుధ ప్యాకెజీలో భాగంగా ఇజ్రాయెల్‌కు రెండు వేలకు పైగా బాంబులు, ఫైటర్ జెట్‌లను సరఫరా చేసినట్లుగా అంతర్జాతీయ నివేదికలు వెల్లడిస్తున్నాయి. ప్రపంచ దేశాలతో సహా అమెరికా ఆందోళన వ్యక్తం చేసింది. అయినప్పటికీ తన మిత్రదేశమైన ఇజ్రాయెల్‌కు యుద్ధంలో సహాయ సహకారాలు అందిస్తూనే ఉంది. తాజాగా కొత్త ఆయుధ ప్యాకేజీలో భాగంగా ఇజ్రాయెల్‌కు రెండువేలకుప పైగా బాంబులు, ఫైటర్ జెట్‌లను సరఫరా చేసినట్లు అంతర్జాతీయ నివేదికలు వెల్లడిస్తున్నాయి. అంతేకాకుండా వార్షిక సైనిక సహాయంగా 3.8 బిలియన్ డాలర్లను అందజేసింది. కాగా ఇజ్రాయెల్‌కు ఆయుధాల బదిలీపై వైట్‌హౌస్ స్పందించలేదు. వాషింగ్టన్‌లోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం కూడా ఈ విషయంపై ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. గతేడాది అక్టోబరు 7న దక్షిణ ఇజ్రాయెల్‌పై హమాస్ దాడికి ప్రతీకారంగా గాజాలో ఇజ్రాయెల్ సైనికులు చేపట్టిన అవమానవీయ దాడులపై అంతర్జాతీయంగా విమర్శలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో అమెరికా ఇజ్రాయెల్‌కు ఆయుధాలు సరఫరా చేయడం విమర్శలకు దారి తీసింది. గాజాపై జరిగిన దాడుల్లో ఇప్పటి వరకూ 32,000మంది వ్యక్తులు మరణించినట్లు పాలస్తీనా ఆరోగ్యమంత్రిత్వశాఖ పేర్కొంది. గాజా తక్షణ కాల్పుల విరమణను కోరే తీర్మాణంపై ఓటింగ్‌కు అమెరికా దూరంగా ఉంది. ఇజ్రాయెల్‌కు సైనిక నిధులు నిలిపి వేయాలని డెమొక్రటిక్ పార్టీలోని కొందరు సభ్యులు జో బైడైన్‌ను కోరిన ప్రభుత్వం వాటిని పెడచెవిన పెట్టింది. గాజలో కొనసాగుతున్న సంఘర్షణ. ఇజ్రాయెల్ సైనిక దాడికి అమెరికా మద్దతివ్వడంతో అనేక మంది అరబ్ మంది అరబ్ అమెరకన్లు బాధ పడుతున్నారని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ బైడైన్ అంగీకరించారు.

# రాజీనామాలు ఆమోదించాలంటూ స్వతంత్ర ఎమ్మెల్యేల నిరసన



**సిమ్లా, మార్చి 30:** మా రాజీనామాలను ఆమోదించకుండా కావాలనే జాప్యం చేస్తున్నారని హిమాచల్‌ప్రదేశ్ ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. దేహ్‌రా ఎమ్మెల్యే హోషియార్‌సింగ్, నలగరా ఎమ్మెల్యే కెఎల్ ఠాకూర్, హమీర్‌పూర్ ఎమ్మెల్యే ఆశీష్ శర్మలు అసెంబ్లీనుంచి రాజీనామాచేసారు. విధాన సభ ఎదుట శనివారం ధర్నా నిర్వహిస్తూ వారి రాజీనామాలను వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేసారు. ముగ్గురు ఎమ్మెల్యేలు విధానసభకు వచ్చి ప్లకార్డులను చేతపట్టుకుని నిరసన ప్రదర్శనచేసారు. ఎలాంటి వత్తిళ్లకు తలొగ్గకుండా మేం అసెంబ్లీనుంచి ఎమ్మెల్యేలుగా రాజీనామాలుచేసామని, మా రాజీనామా పత్రాలను వ్యక్తిగతంగా స్పీకర్‌కు కూడా అందచేసామని ఇప్పటివరకూ ఆమోదం లభించలేదని వారు ఆరోపించారు. జాప్యానికి గల కారణాలను చెప్పాలని, ఈ జాప్యం నివారించి తమ రాజీనామాలు ఆమోదింప చేసుకునేవిధంగా తాము కోర్టుకు వెళతామని స్పష్టంచేసారు. ఈనెల 22వ తేదీనే తాము రాజీనామాచేసామని ఇప్పటివరకూ తమ రాజీనామాలను ఆమోదించలేదని వారు విమర్శించారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతో పాటే తమ స్థానాలకు కూడా అసెంబ్లీ ఉప ఎన్నికలు జరుగుతాయని, అదినివారించేందుకే తమ రాజీనామాలను కావాలని జాప్యం చేస్తున్నారన్నారు. ఇటీవలే ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడంతో ఆ స్థానాలకు లోక్‌సభతోపాటే అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతున్నాయి. ఇపుడు తమ రాజీనామాలను కూడా ఆమోదిస్తే ఉప ఎన్నికలు సార్వత్రిక ఎన్నికలతోపాటే జరుగుతాయని అందుకే స్పీకర్ కావాలనే జాప్యం చేస్తున్నారని పదేపదే విజ్ఞప్తులు చేసినా స్పీకర్ స్పందించడంలేదని వారు ఆరోపించారు. తమకు నోటీసు ఇస్తూ ఒత్తిడిమేరకు రాజీనామా చేస్తున్నారా అని అడుగుతున్నారని, రాజ్యాంగబద్దమైన పదవిలో ఉంటూ స్పీకర్ ఇలా వ్యవహరించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని హోషియాం సింగ్ ఆరోపించారు.

# కాలేజీ విద్యార్థికి రూ.46కోట్ల పన్ను నోటీసులు

**గ్వాలియర్, మార్చి 30:** మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ విద్యార్థికి రూ. 46కోట్ల పన్ను నోటీసులు రావడం కలకలం రేపింది దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాలేజీ చదువుకునే విద్యార్థి బ్యాంకు ఖాతా నుంచి 46కోట్ల లావాదేవీలు జరిగాయి. దీంతో ఆదాయపు పన్ను అధికారులు నోటీసులు పంపారు. కంగుతిన్న ఆ విద్యార్థి లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించారు. మధ్యప్రదేశ్‌లో వెలుగు చూసిందీ ఘటన వివరాల్లోకి వెళితే. గ్వాలియర్‌కు చెందని ప్రమోద్ కుమార్ దండోటియా స్థానిక కళాశాలలో చదువుకుంటున్నాడు. ఇటీ,జీఎస్టీ నుంచి పన్ను నోటీసులు వచ్చాయి. అతడి బ్యాంక్ ఖాతా నుంచి 46కోట్లలో లావాదేవీలు జరిగాయని అందు పన్ను చెల్లించాలని వారి సారంశం. వెంటనే అతడు అధికారులను సంప్రదించగా తన పాన్‌కార్డుపై ఓ కంపెనీ రిజిస్టర్‌అయినట్లు తెలిసింది. ఈ కంపెనీ 2021నుంచి ముంబయి, ఢిల్లీ వేదికగా కార్యకలాపాలు సాగించిందని తెలుసుకున్న అతడు వెంటే పోలీసుకు ఫిర్యాదుచేశాడు. లావాదేవీలకు తనకు ఎలాంటి సంబంధం లేదని ఆ కంపెనీ గూర్చి తనకు తెలియదని పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఆ విద్యార్థి పాన్ కార్డును గుర్తుతెలియని వ్యక్తులు దుర్వినియోగం చేసి కంపెనీని రిజస్టర్ చేశారు. ఆ తర్వాత బ్యాంక్ అకౌంట్‌నుంచి కోట్లలో లావాదేవీలు జరిగాయి' దీనిపై దర్యాప్తు కొనసాగుతుందని పోలీసులు తెలిపారు.

# మోడీ కళ్లు కూడా ఆయన కన్నీళ్లను నమ్మవు..

## ప్రధానిపై తీవ్ర విమర్శలు చేసిన తమిళనాడు సిఎం స్టాలిన్

**చెన్నై, మార్చి 30:** బిజెపి నేతృత్వంలోని ఎన్డీఎ కూటమిని మరోసారి గెలపించుకుని కేంద్రంలో హ్యాట్రిక్ కొట్టాలని ప్రధాని నరేంద్రమోడీ, కాషాయ దళం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగానే ఈసారి బిజెపి 370కిపైగా సీట్లు, ఎన్డీఎ 400పైగా స్థానాలు దక్కించుకుటుందని ధీమా వ్యకతం చేస్తున్నారు. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో సుదీర్ఘ పర్యటనలు చేస్తున్న ప్రధాని మోడీ ఎన్డీఎ కూటమి ప్రచార బాధ్యతలను తన భుజాలపై వేసుకుని విస్తృతంగా ఓటర్ల వద్దకు వెళు తున్నారు. తన ప్రసంగాల్లో కాంగ్రెస్ సహా దేశంలోని ప్రతిపక్ష పార్టీలన్నింటినీ తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రధాని మోడీ విమర్శలకు ఆ పార్టీలు కూడా గట్టిగానే కౌంటర్ ఇస్తున్నాయి. ఈ క్రమంలోనే ప్రధాని మోడీపై తాజాగా తమిళనాడు సిఎం, డిఎంకె అధినేత ఎంకెస్టాలిన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. నరేంద్రమోడీ కళ్లు ఆయన కన్నీళ్లను నమ్మవు అంటూ ఎంకె స్టాలిన్ ప్రధానిపై విరుచుకుపడ్డారు. తమిళబాషను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఈ సందర్భంగా స్టాలిన్ తీవ్ర ఆరోపణలు చేశారు.



గతంలో తమిళనాడు పర్యటనకు వచ్చిన సమయంలో ఇంగ్లీష్‌లో మాట్లాడే ప్రధాని ఇప్పుడు ఎందుకు హిందీలో మాట్లాడారని స్టాలిన్ ప్రశ్నించారు. తనకు తమిళం ఎలా మాట్లాడాలో తెలియనందుకు తాను పశ్చాత్తాపపడుతున్నానని ప్రధాని మోడీ అన్నారని ట్విటర్‌లో స్టాలిన్ పేర్కొన్నారు. ఇక్కడి అందమైన తమిళపదం వనోలిని హిందీ పదం ఆకాశవాణిగా మార్చుతున్నట్లు నిన్నటి వార్తలు చెబుతున్నాయని తెలిపారు. ప్రధాని కన్నీటిని కూడా మోడీ కళ్లు నమ్మవని, అలాంటి తమిళనాడు ప్రజలు ఎలా నమ్ముతారన్నారు. మీరు మీ ఒక కంటిని పొడుచుకుంటూ మరో కంటితో కన్నీరు కారుస్తున్నారని ఇది ఎలాంటి తమిళ ప్రేమ అంటూ స్టాలిన్ ట్వీట్ చేశారు. దక్షిణాదిపై హిందీ భాషను కేంద్రం, ప్రధాని నరేంద్ర మోడీ రుద్దుతోందని ఇప్పటికే ఎన్నోసార్లు డిఎంకె పార్టీ, స్టాలిన్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రతిచోట హిందీ, ఎందులోనైనా హిందీ అనే దాన్ని నరేంద్ర మోడీ సర్కార్ అవలంభించడం దురదృష్టకరమని ఆరోపించారు.

2019లో తమిళనాడు నుంచి వచ్చే విమానాల్లో ప్రకటనల కోసం తమిళ భాషను వాడుతామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రధానిని స్టాలిన్ ప్రశ్నించారు. విమానాలు పక్కన పెడితే తమిళనాడులోని ఎయిర్‌పోర్టుల్లో భద్రతా సిబ్బందికి కూడా తమిళం, ఇంగ్లీష్ తెలియడంలేదని తన ట్వీట్‌లో ఆరోపించారు. కులం, మతం, భాష ఆధారంగా ప్రజలను విభజించాలని బిజెపి, ప్రధాని మోడీ చూస్తున్నారని సిఎం మండిపడ్డారు. దేశంలో ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం రావాలంటే ఇండియా కూటమికి ఓటేసి గెలిపించాలని ఈ సందర్భంగా స్టాలిన్ పిలుపునిచ్చారు.

# మద్యం కేసు: మరో ఆప్ మంత్రిని ప్రశ్నించిన ఇడి

**న్యూఢిల్లీ:** ఢిల్లీ మద్యం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన మరో మంత్రి అశోక్‌గెహ్లోత్‌ను ఈడీ శనివారం విచారించింది. దేశరాజధానిలో మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తును మరింత వేగవంతం చేసింది. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ కేజ్రీవాల్‌ను కస్టడీలోకి తీసుకోగా.. తాజాగా మరోమంత్రికి సమన్లు జారీ అయ్యాయి. ఢిల్లీ మంత్రి కైలాశ్ గహ్లోత్‌కు ఈడీ శనివారం నోటీసులిచ్చింది. విచారణ నిమిత్తం ఈ రోజే దర్యాప్తు ఎదుట హాజరు కవాలని ఆదేశించింది. దీంతో ఆయన ఈడీ కార్యాలయానికి వెల్లారు. కేసుకు సంబంధించిన సంస్థ ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. దీంతో ఆయన ఈడీ కార్యాలయానికి వెళ్లారు. కసుకు సంబంధించిన మంత్రి ప్రశ్నించిన ఈడీ అధికారులు. ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేసినట్లు తెలుస్తోంది. గహ్లోత్ ప్రస్తుతం కేజ్రీవాల్ కేబినెట్‌లో హోం, రవాణా, న్యాయశాఖ మంత్రిగా ఉన్నారు. మద్యం విదానంపై ముసాయిదాను తయారు చేసే సమయంలో అప్పటి ఆప్ కమ్యూనికేషన్ ఇంఛార్జ్ విజయ్ నాయర్ గహ్లోత్ అధికారిక నివాసాన్ని వినియోగించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో



మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషం తెలిసిందే. ఏప్రిల్ 1 తో ఆయన కస్టడీ ముగియనుంది. ఇటీవల కోర్టు విచారణ సందర్భంగా జడ్జి అనుమతితో సీఎం స్వయంగా తన వాదనలు వినిపించారు. కేవలం నాలుగు వాంగ్మూలాలతోనే తనను అరెస్టు చేశారని పేర్కొన్నానరు. ఈ కేసులు ఇప్పటికే పలువురు ఆప్ నేతల ఇళ్లల్లో దర్యాప్తు అధికారులు సోదాలు జరిపారు. కస్టడీలోఉన్నప్పటికీ సీంఎం అక్కడి నుంచే పాలన సాగిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల తన సహచర మంత్రులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అయితే, కేజ్రీవాల్‌ను తొలగించాలని తాజాగా ఢిల్లీ హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. ఇదే విషయంపై కూడా పిటిషన్ దాఖలవ్వగా న్యాయస్థానం దాన్ని కొట్టివేసింది.

### అప్పు రూ.205 లక్షల కోట్లకు

# పెంచేశారు..

## ప్రియాంక గాంధీ నిశిత విమర్శ

**న్యూఢిల్లీ,మార్చి 30:** దేశ ప్రజలను ఎందుకు అప్పుల ఊబిలోకి నెట్టివేస్తున్నారని ప్రియాంకా గాంధీ ప్రశ్నించారు. నిరుద్యోగం,ద్రవ్యోల్బణం, ఆర్థిక సంక్షోభం పెరుగుతున్నట్లు ఆమె చెప్పారు. 2014 వరకు దేశం చేసిన అప్పు 55 లక్షల కోట్లు మాత్రమే అని, కానీ గడిచిన పదేళ్లలో మోడీ సర్కారు ఆ రుణాన్ని 205 లక్షల కోట్లకు చేర్చినట్లు ప్రియాంకా ఆరోపించారు. బీజేపీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం 14 లక్షల కోట్ల రుణం తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తోందని, ఆ ప్రతిపాదనలను కాంగ్రెస్ నేత ప్రియాంకా



గాంధీ వద్రా తప్పు పట్టారు.దేశ ప్రజలను ఎందుకు అప్పుల ఊబిలోకి నెట్టివేస్తున్నారని ఆమె ప్రశ్నించారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక సంక్షోభం పెరుగుతున్నట్లు ఆమె చెప్పారు. ఆర్థిక లోటును పూడ్చేందుకు సెక్యూర్టీలను జారీచేసి రాబోయే ఆర్థిక సంవత్సరానికి సుమారు 14.13లక్షల కోట్ల రుణం తీసుకోనున్నట్లు ఆమె చెప్పారు. ఆర్థిక లోటును పూడ్చేందుకు సెక్యూరిలను జారీ చేసి రాబోయే ఆర్థిక సంవత్సరానికి సుమారు 14.13 లక్షల కోట్ల రుణం తీసుకోనున్నట్లు ఇటీవల బడ్జెట్ ప్రసంగంలో మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఆ విషయాన్ని ప్రియాంకా గాంధీ తన ఎక్స్‌అకౌంట్‌లో ప్రశ్నించారు. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరానికి 14 లక్షల అప్పు తీసుకోవాలని ఆర్థికశాఖ ప్రతిపాదించిందని, ఎందుకోసం ఆ డబ్బు అని ప్రియాంక ప్రశ్నించారు. స్వతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 2014 వరకు దేశం చేసిన అప్పు 55 లక్షల కోట్లు మాత్రమే అని, కానీ గడిచిన పదేళ్లలో మోడీ సర్కారు ఆ రుణాన్ని 205 లక్షల కోట్లకు చేర్చినట్లు ప్రియాంకా ఆరోపించారు. అంటే మోడీ సర్కారు గత పదేళ్లలో సుమారు 150 లక్షల కోట్లుఅప్పు చేసినట్లు తెలిపారు. దేశంలోని ప్రతి పౌరుడిపై 1.5 లక్షల అప్పు ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు.

# లోక్‌సభ బరిలో 15 మంది మాజీ సిఎంలు

### ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా!


**న్యూఢిల్లీ, మార్చి 30:** ప్రస్తుతం దేశంలో లోక్‌సభ ఎన్నికల హడావుడి నెలకొంది. అత్యధిక సీట్లు సాధించాలని పార్టీలన్నీ విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే గెలుపు గుర్రాలకే సీట్లు కేటాయిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కీలకమైన స్థానాల్లో గట్టి అభ్యర్థులను బరిలోకి దింపుతున్నాయి. ఇందులో భాగంగానే ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రులను జాతీయ పార్టీలు రంగంలోకి దించుతున్నాయి. ఈ క్రమంలోనే మొత్తం 15 మంది మాజీ సిఎంలు ఈసారి లోక్‌సభకు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. వీరిలో 12 మంది ఎన్డీఎ కూటమి నుంచి ఉండగా ఇండియా కూటమి నుంచి ముగ్గురు మాజీ ముఖ్యమంత్రులు ఉన్నారు. ఎన్డీఎ కూటమి నుంచి పోటీలో ఉన్న వారిలో ఉమ్మడి రాష్ట్రానికి చెందిన సిఎం కూడా ఉండటం గమనార్హం. వీరిలో అత్యధిక కాలం సిఎంగా పనిచేసిన మధ్యప్రదేశ్ మాజీ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్, అతి తక్కువగా ఒక్కరోజు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఉత్తరప్రదేశ్ సిఎం జగదాంబికా పాల్ ఉన్నారు. బిజెపి సీనియర్‌నేత, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, విదిషా లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఈయనే కాకుండా అస్సాం మాజీ సిఎం సర్బానంద సోనోవాల్



కూడా లోక్‌సభ బరిలో ఉన్నారు. త్రిపుర మాజీ ముఖ్యమంత్రి బిప్లవ్‌దేవ్, ఉత్తరాఖండ్ మాజీ సిఎం త్రివేంద్రసింగ్ రావత్, హర్యానా మాజీ ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, జార్ఖండ్ మాజీ సిఎంగా అర్జున్‌ముండా, ఉత్తర్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. గతంలో కర్ణాటక ముఖ్యమంత్రులుగా పనిచేసిన జగదీష్‌శెట్టర్, బసవరాజ్ బొమ్మైలు కూడా ఈసారి ఎంపిలుగా పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ముఖ్యమంత్రులుగా పనిచేసిన మధ్యప్రదేశ్ మాజీ సిఎం దిగ్విజయ్‌సింగ్, చత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్‌లు కూడా ఈసారి లోక్‌సభకు పోటీ పడుతున్నారు. అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన నబంతుకి కూడా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. కర్ణాటక మాజీ సిఎం కుమారస్వామి, ఆ రాష్ట్రంలో ఒకసారి బిజెపి, మరోసారి కాంగ్రెస్ మద్దతుతో సిఎంగా పనిచేశారు. ప్రస్తుతం కర్ణాటకలో బిజెపి, జెడిఎస్ పొత్తులో భాగంగా ఆయన మండ్య నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. దీంతో బిజెపి సిటింగ్ ఎంపి సుమలతకు హైకమాండ్ మొండిచేయి ఇచ్చింది. ప్రస్తుతం సర్బానంద సోనోవాల్, బిప్లబ్‌కు మార్‌దేవ్, దిగ్విజ్‌సింగ్‌లు రాజ్యసభ ఎంపిలుగా ఉన్నారు. అయినప్పటికీ ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వారి పార్టీలు, వారిని లోక్‌సభ బరిలోకి దింపాయి. ఇక రాజ్‌నాథ్‌సింగ్, జగదాంబికా పాల్, అర్జున్‌ముండా ప్రస్తుతం లోక్‌సభ సభ్యులుగా ఉండగా మరోసారి ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. మిగిలినవారంతా కొత్తగా ఈసారి ఎన్నికల్లో తలపడుతున్నారు. ఇక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ తరఫున పని చేసిన నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి కూడా బిజెపిలో చేరి ప్రస్తుతం లోక్‌సభకు పోటీ చేస్తున్నారు. రాష్ట్ర విభజన కారణంగా కాంగ్రెస్ పార్టీతో పాటు, ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి జైసమైక్యాంధ్ర పేరుతో సొంత పార్టీ పెట్టిన కిరణ్ కుమార్‌డ్డి 2014 ఎన్నికల్లో ఆ పార్టీ ఘోర పరాజయం పాలయింది. అనంతరం 2018లో తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేశారు. ఆ తర్వాత గతేడాది ఏప్రిల్‌లో బిజెపిలో చేరారు.

# నాగాలాండ్‌లో ఎన్నికల బహిష్కరణ?

**కొహిమా, మార్చి 30:** లోక్‌సభ ఎన్నికలను నాగాలాండ్‌లోని ఒక వర్గం బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. తూర్పు నాగాలాండ్ పీపుల్స్ ఆర్గనైజేషన్ (ఇఎన్‌పిఒ) రాష్ట్రంలోని ఆరు జిల్లాలను కలిపి ప్రత్యేక పరిపాలన కేంద్రం లేదా రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తూ వస్తోంది. వీటిని నెరవేర్చని పక్షంలో రాష్ట్రంలోని ఏకైక లోక్‌సభ స్థానానికి జరిగే ఎన్నికల్లో పాల్గొనబోమని తేల్చి చెప్పింది. ఇఎన్‌పిఒతో పాటు అపెక్స్ నాగా బాడీ, ఆరు జిల్లాల్లోని దాని అనుబంధ సంస్థలు ప్రత్యేక రాష్ట్రం కోరుతూ గత సంవత్సరం (ఫిబ్రవరి 27) అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిచ్చాయి. అయితే ఆ తరువాత ఈ విషయమై ప్రభుత్వం నుంచి హామీ వచ్చింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సలహాదారు ఎకె మిశ్రా అధ్యక్షతన ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు



నాగాలాంగ్‌ను అనేకసార్లు సందర్శించి, అక్కడి ప్రజలు అభిప్రాయాలను సేకరించారు. మరో వైపు నాగాలాండ్‌లోని తూర్పు ప్రాంత ప్రజలకు స్వయంప్రతిపత్తి ప్రాంతాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్రానికి సిఫార్సు చేసిందని నాగాలాండ్ ముఖ్యమంత్రి నీఫియు రియో ఇటీవల తెలిపారు. కాగా ఇఎన్‌పిఒ ఇప్పటికే పబ్లిక్ ఎమర్జెన్సీని ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి ఏ పార్టీకి అనుమతి ఇవ్వబోమని తేల్చిచెప్పింది.

# సునీతా కేజ్రీవాల్‌కు కల్పనా సోరెన్ సంఘీభావం

## ఇండియా కూటమి ర్యాలీకి వస్తానన్న కల్పన

**న్యూఢిల్లీ, మార్చి 30:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి గనుల కేసులో అరెస్టు అయిన హేమంత్‌సోరెన్ భార్య కల్పనా సోరెన్ ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్‌తో భేటీ అయ్యారు. ఆనాడు జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్‌ను ఎలా అరెస్టు చేసారో ఇపుడు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్‌ను కూడా అదే రీతిలో అరెస్టు చేసారని ఆమె పేర్కొన్నారు. డిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో ఇండియా కూటమి నిర్వహించే మెగార్యాలీకి తాను హాజరవుతానని ఆమె ఈసందర్భంగా స్పష్టంచేసారు. తనభర్త హేమంత్‌సోరెన్‌ను జైలుకు పంపించారని, ఇపుడు అరవింద్‌కేజ్రీవాల్‌ను అరెస్టుచేసి జైలుకు పంపించారని ఆమె పేర్కొన్నారు. మా బాధను పరస్పరంపంచుకునేందుకే తాను సునీతాను కలుసుకున్నానని, ఇపుడు ఇద్దరం సమిష్టిగా పోరాటంచేస్తామని, న్యాయం జరిగేంతవరకూ కొనసాగిస్తామని, జార్ఖండ్‌పరంగా సునీతమేడమ్ మాకు సహకారం అందిస్తారని,



జార్ఖండ్ మొత్తం కేజ్రీవాల్‌కు అండగా నిలుస్తుందని కల్పానా సోరెన్ వివరించారు. హేమంత్ సోరెన్‌ను జనవరి 31వ తేదీ అరెస్టుచేసారు. భూకుంభకోణానికి సంబం ధించి ఈడీ అధికారులు అరెస్టులు చేసారు. ఈడీఅరెస్టులు తర్వాత కల్పనాసోరెన్ ముఖ్యమంత్రి అవుతా రని ఊహాగానాలు వచ్చాయి. అయితే అనూ హ్యంగా జార్ఖండ్‌ముక్తిమోర్చా సీనియర్‌నాయకుడు చెంపైసోరెన్ తెరపైకి వచ్చారు. అదేవిధంగా ఇపుడు ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను కూడా ఈడీ అధికారులు అరెస్టులు చేసారు. కేజ్రీవాల్‌గత ఏడాది నవంబరునుంచి ఈడీజారీచేస్తున్నసమన్లను తిరస్కరిస్తూ వచ్చారు. ఈనెల 21వ తేదీ ఈడీ కేజ్రీవాల్‌ను అరెస్టు చేసారు.

# అరుణాచల్‌ప్రదేశ్‌లో 10 మంది ఎన్నిక ఏకగ్రీవం

**ఇటానగర్, మార్చి 30:** అరుణాచల్ ప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగక ముందే 10 మంది ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల నామినేషన్‌ల ఉపసంహరణ గడువు ఇవాళ్టితో ముగిసింది. నామినేషన్‌ల గడువు ముగిసిన తర్వాత రాష్ట్రంలోని మొత్తం 60 స్థానాలకు గాను 10 స్థానాల్లో కేవలం ఒక్కొక్క నామినేషన్ మాత్రమే ఉన్నాయి. ఆ పది మందిలో అందరూ బిజెపి అభ్యర్థులే ఉన్నారు. దాంతో ఆయా నియోజకవర్గాలో వారు ఎమ్మెల్యేలుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. ఇలా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎమ్మెల్యేల్లో అరు



ణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ, ఉప ముఖ్యమంత్రి చౌనా మెయిన్ కూడా ఉన్నారు.

సీఎం ఖండూ ముక్తో అసెంబ్లీ స్థానం నుంచి, డిప్యూటీసీఎం చౌనా మెయిన్ చౌఖామ్ అసెంబ్లీ స్థానం నుంచి నామినేషన్‌లు వేశారు.
ఇక ఏకగ్రీవంగా ఎన్నికైన మిగతా 8 మందిలో సగలీ అసెంబ్లీ స్థానం నుంచి రతుటెకీ, తాలీ నుంచి జిక్కీ టకో, తలిహా నుంచి న్యాటో రుకమ్, రోయింగ్ నుంచి ముట్చు మితి, జిరో హపోలీ నుంచి హేగ్ అప్పా, ఇటానగర్ నుంచి టెకీ కసో, బొండిలా నుంచి డోంగ్రు సియోంగియూ, హయులియాంగ్ నుంచి దసంగ్లూ పుల్ ఉన్నారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో తొలి విడత లోక్‌సభ ఎన్నికలతో పాటే ఏప్రిల్ 19న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుంది.

31-3pg6exHMNWJQE.qxd:31-3pg6exHMNWJQE.qxd 1/1/02 6:46 AM Page 1



# కన్నుల పండువగా అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుని బ్రహ్మరథోత్సవం

**- గోవిందనామస్మరణతో మార్మోగిన తిరుమాడ వీధులు - శ్రీదేవి, భూదేవి సమేతుడైన నరసింహుడి రథోత్సవానికి తరలి వచ్చిన లక్షలాది భక్తులు**



కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల దృశ్యాలు

**కదిరి, మార్చి 30 ప్రభాతవార్త** ప్రముఖ ప్రసిద్ధి గాంచిన ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మరథోత్సవం (తేరు) శనివారం అఖిలాండ లోకాలు దద్దరిల్లేలా బ్రహ్మరథోత్సవం అంగరంగ వైభవంగా భక్తులకు కన్నుల పండువగా జరిగింది. శ్రీ లక్ష్మీనర సింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అత్యంత ముఖ్య ఘట్టమైన బ్రహ్మరథోత్సవం అత్యంత శాస్త్రోక్తంగా ప్రధాన అర్చకులు, రుత్వికులు రథానికి ఉదయం ఖాద్రీషుని నిత్య కైంకర్యములతోపాటు తిరువీధుల ఉత్సవం రథరోహణ గావించారు. తేరు వద్ద పుణ్య అవసనం, బలిహరణ, మహాకుంభ హారతి, శ్రీవారి ఆరాధన, అంకుతోరణం, యువతోరణం జరిపి తదుపరి రథచలనం గావించి ప్రారంభించారు. ఆనవాయితీగా కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి మోకును లాగి ప్రారంభించారు. పూజలు నిర్వహించి అశేష భక్తులతోపాటు తేరుమోకును లాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడు కూడా బ్రహ్మోత్సవాలు ఆనవాయితీ ప్రకారం ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. అధికారుల సహకారంతో విశేష ఉత్సవాలు నిర్వహించుకున్నామన్నారు. తెలంగాణ ఏపిలతోపాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి అశేష జనభక్తులు విచ్చేశారని, వారందరికీ లక్ష్మి నరసింహస్వామి కరుణ క టాక్షాలు ఉండాలని అలాగే కదిరి ప్రాంత ప్రజలంతా సశ్యశ్యామలంగా పాడి పంటలతో రైతులు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని మొక్కుకున్నారు. తేరు మోకును లక్షలాది మంది భక్తులు తీసుకోగా మూర్తిపల్లి, కుటాగుల, దేవిపల్లి, నాగిరెడ్డిపల్లికి చెందిన నరసింహస్వామి కాపులైన యువకులు తెడ్లు కట్లు వేసి రథగమనానికి దిశ నిర్దేశం చేశారు. ఉదయం 8:15కు తేరును ప్రారంభించగా అక్కడి నుంచి తిరుమడ వీధుల గుండా తూర్పు రాజగోపురం, దక్షిణ రాజగోపురం, పడమర రాజగోపురం, ఉత్తర రాజగోపురం దిశగా లక్షలాది మంది భక్తుల గోవిందనామ స్మరణాల మధ్య ఆద్యాంతరం అడుగడుగునా అఖిల కోటి బ్రహ్మండ నాయకునికి నీరాజనాలు పట్టి ర థాన్ని ముందుకు లాక్కుంటూ వెళ్లారు. ఎక్కడ చూసినా మహిళా భక్తులు నరసింహస్వామి భక్తులు దవనం, మిరియాలు జల్లి తమ మొక్కులను తీర్చుకున్నారు.

తిరుమడ వీధుల్లో బ్రహ్మరథోత్సవ రథ చక్రాలు ఒకింత కూడా ముందుకువేయకుండా ఆకాశమే హద్దుగా ముందుకు సాగింది. తమ బాధ్యతగా బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎ ఎస్.పార్థసారధి, మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ తెడ్లు వేసే భక్తులకు ఎప్పటికప్పుడు ఉత్సాహ పరుస్తూ తెడ్లను యువకులకు అందజేస్తూ చైతన్యం కలగజేస్తూ ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా ఏ మాత్రం ప్రమాదాలకు తావు లేకుండా తేరును గమ్యస్థానానికి మధ్యాహ్నం 12:45కి చేరుకుంది.



జగన్ సమక్షంలో మాజీ ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు అధ్వర్యంలో ఎంస్సార్సీలో చేరుతున్న టిడిపి సీనియర్ నేత దొడగట్ట నారాయణ

# టిడిపికి షాక్-జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో చేరిన ఉమామహేశ్వరనాయుడు

**-ఉమాతో పాటు ఆయన సహచర సీనియర్ నాయకులు చేరిక**

**కళ్యాణదుర్గం, మార్చి 30 ప్రభాతవార్త ప్రతినిధి :** అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థి, ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు తన సహచరులతో కలసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో వైకాపాలో చేరారు. ఈ పరిణామం టిడిపికి భారీ షాక్ ఇస్తోందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీలో 40 సంవత్సరాల పాటు క్రమశిక్షణ కల్గిన నేతగా వివిధ హోదాల్లో పదవులు నిర్వహించిన కళ్యాణదుర్గం టిడిపి ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు 2019లో కళ్యాణదుర్గం అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం పార్టీ ఇన్‌ఛార్జిగా కొనసాగారు. ప్రతిపక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌ని ధీటుగా ఎదుర్కొంటూనే పార్టీ క్యాడర్‌తో కలసి అలుపెరగని పోరాటమే చేసారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్యక్రమాలను సమర్ధవంతంగా నిలిచి 10 లోపు ర్యాంకుస్థాయిలో నిలిచారు. తప్పకుండా టిక్కెట్టు వచ్చితీరుతుందని గట్టి నమ్మకంతో ఉండేవారు. అయితే మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయచౌదరితో ఉన్న వర్గ విభేదాల నేపథ్యంలో కళ్యాణదుర్గం టిక్కెట్టును అధినేత చంద్రబాబునాయుడు అనూహ్యంగా పేరుమోసిన కాం ట్రాక్టర్ అమిలినేని సురేంద్రబాబుకు ఇచ్చేశారు. దీంతో షాక్‌కు గురైన ఉమమహేశ్వరనాయుడు కొంతకాలం మౌనంగా ఉన్నా అనంతరం స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసి, తన వెంట నడచిన పార్టీ క్యాడర్‌కు అండగా నిలవాలని అనుకున్నారు. అయితే ఒంటరిగా కాకుండా ఒక పార్టీ మద్దతుంటే రాజకీయంగా బలంగా ఉంటుందని అనుకున్నారో ఏమో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి నుండి వచ్చిన అహ్వానాన్ని అందుకుని శనివారం కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా తుగ్గలి బస్సు యాత్రలో ఉన్న జగన్మోహన్‌రెడ్డిని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య,కళ్యాణదుర్గం సమన్వయకర్త,ఎంపి తలారి రంగయ్య, రాష్ట్ర కార్యదర్శి బోయతిప్పేస్వామిల సహకారంతో జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరడంతో పాటు తన వెంట నడచిన సహచరులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడగట్ట నారాయణ,మాజీ ఎంపిపి కొల్లప్ప,క్లస్టర్ ఇన్‌చార్జి తలారి సత్యప్పలతో పాటు ఇంకా పలువురు పార్టీలో చేరారు. ఈ రాజకీయ పరిణామం కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీలో ఎలాంటి మార్పులు తీసుకువస్తుందోనని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నారు. అయితే స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసి ఉంటే సానుబూతి ఓట్లు వచ్చేవని, పార్టీ మారడంతో పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చని కూడా టిడిపి వర్గాలు భావిస్తున్నాయి. ఏదిఏమైనా ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి స్థాయి నాయకుడు వైకాపాలో చేరిన సంఘటన ఎలాంటి రాజకీయ మలుపులకు దారి తీస్తుందో వేచి చూడాలి మరి.



## లోకేష్‌ను కలిసిన సుజనా చౌదరి

**అమరావతి, మార్చి 30, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను బిజెపి నాయకుడు, విజయవాడ వెస్ట్ 'ఉమ్మడి' బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి కలిశారు. విజయవాడ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గంలో పరిస్థితుల గురించి ఇద్దరి మధ్య చర్చ జరిగిందని తెలిసింది.


## ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పింఛన్లు పంపిణీ చేయాలి

**- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు**

**అమరావతి, మార్చి 30, ప్రభాతవార్త ప్రతినిధి:** సచివాలయ సిబ్బంది, ఇతర ప్రభుత్వ ఉద్యోగుదలద్వారా ఫింఛన్లు ఒకటో తారీఖున వారి ఇంటికి చేర్చేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రతిపదికన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.. జగన్‌రెడ్డి వలంటీర్లను ప్రజా సేవా కార్యక్రమాలకు కాకుండా వైకాపా కార్యక్రమాలకు వాడుకుంటూ దుర్వినియోగం చేశారని మండిపడ్డారు.. వలంటీర్లు ఎన్నికల కమిషన్ నిబంధనావలి ఉల్లంఘించే విధంగా చేసివందల మందిని సస్పెన్షన్లకు, వారిపై క్రిమినల్ కేసుల నమోదుకు జగన్‌రెడ్డి కారకురయ్యారన్నారు. జగన్‌రెడ్డి వలంటీర్లను ప్రజా సేవకులుగా కాక తన పార్టీ కార్యకర్తల్లా ఉపయోగించుకున్నందుకే కేంద్ర ఎన్నికల సంఘం వారిని ఎన్నికల విధులకు దూరంగా పెట్టిందని తెలిపారు. ఈమేరకు అచ్చెన్నాయుడు శనివారం రాత్రి పత్రికా ప్రకటన చేశారు. ఒకటో తారీఖున పెన్షన్లను ఇవ్వాల్సిన డబ్బును జగన్‌రెడ్డి, తన అనుకూల కాంట్రాకర్టకు మొత్తం ఊడ్చిపెట్టారని తెలిపారు.పెన్షన్ దారులక రాబోయే ఉమ్మడి పొత్తు ప్రభుత్వం నెలకు రూ.4వేల పెన్షన్‌ను ఇంటి వద్దకే పంపిణీ చేస్తుందని అచ్చెన్నాయుడు తెలిపారు.

# హోటల్స్‌లో నియమ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు

**- రాజమండ్రి రివర్‌బే హోటల్‌పై పలు కేసులు నమోదు - విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పి కెఎస్ఎస్‌వి సుబ్బారెడ్డి**



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 30, ప్రభాతవార్త :** జిల్లాలో హోటల్స్ రెస్టారెంట్లల్లో కిచెన్లు పరిశుభ్రంగా ఉంచాలని రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు సూచనల మేరకు వినియోగదారులకు నాణ్యమైన పరిశుభ్రమైన ఆహార పదార్థాలు అందించాలని లేనిచో సంబంధిత రెస్టారెంట్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పి కెఎస్ఎస్‌వి సుబ్బారెడ్డి అన్నారు. శనివారం రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పి కెఎస్ఎస్‌వి సుబ్బారెడ్డి రాజమహేంద్రవరం పట్టణంలోని కేఈఐ రాజమహేంద్రి రిస్టార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన రివర్‌బే హోటల్‌ను విజిలెన్స్ ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ, రెవెన్యూ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రివర్‌బే హోటల్ నుండి ఫుడ్ సేఫ్టీ అధికారులు చికెన్ ఫ్రై నమూనాలను సేకరించి విశ్లేషణ నిమిత్తం నాచారంలోని ఫుడ్ ల్యాబొరేటరికి పంపడం జరిగిందన్నారు. హోటల్ నందు ఉపయోగిస్తున్న ఎడిబుల్ అయిల్స్‌లో టోటల్ పోలార్ కాంపౌండ్స్ మీటర్ రీడింగ్ 25శాతం లోపు ఉండవల్సి ఉండగా దానికన్నా ఎక్కువగా ఉన్నందున ఫుడ్ సేఫ్టీ అధికారులు జాయింట్ కలెక్టర్ కోర్టు నందు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. రివర్‌బే హోటల్ రూ. 13,77,220 మున్సిపల్ కార్పొరేషన్ డిమాండ్ నోటీసు ప్రకారం ట్రేడ్ లైసెన్సు ఫీజు బకాయి ఉన్నట్లుగా గురి ్తంచడమైందని తెలిపారు. రివర్‌బే హోటల్ నందు స్టాంఫ్ లేని తూకం యంత్రం కలిగియుండుట చేత లీగల్ మెట్రాలజీ అధికారులు సదరు వేయింగ్ మిషన్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. రివర్‌బే హోటల్ జిఎస్‌టి రిటర్న్ ్స సెప్టెంబర్ -2023 నుండి ఫైల్ చేయకపోవుడ గుర్తించడమైందని విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పి కెఎస్ఎస్‌వి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోటల్స్, రెస్టారెంట్లలో ఉపయోగిసు ్తన్న ఎడిబుల్ అయిల్స్‌లో టోటల్ పోలార్ కాంపౌండ్స్ మీటర్ రీడింగ్ 25శాతం లోపు ఉండాల్సి ఉండగా దానికన్నా ఎక్కువగా ఉంటున్నాయని దానివల్ల ప్రజల ఆరోగ్యానికి హానికరం కావున టోటల్ పోలార్ కాంపౌండ్స్ మీటర్ రీడింగ్ 25శాతం లోపున ఉండేలా రెస్టారెంట్ల యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలన్నారు. హోటల్స్, రెస్టారెంట్లు, బార్లను నిర్వహిస్తున్న యాజమాన్యం కిచెన్లు పరిశుభ్రంగా ఉంచాలని, రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు సూచనల మేరకు వినియోగదారులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారపదార్థం అందించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే సంబంధిత రెస్టారెంట్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ అధికారులు ముత్యాలు నాయుడు, శ్రీనివాసరెడ్డి. నాగవెంకట రాజు, భార్గవ్ మహేష్, ఫుడ్ ఇన్స్పెక్టర్ రుక్కయ్య, లీగల్ మెట్రాలజీ అధికారి సాల్మాన్ రాజు, వలి, శివ పాల్గొన్నారు.

# నెల్లూరు ఎస్పీని వెంటనే విధుల్లోంచి తొలగించాలి

**- ముగ్గురు అధికారులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు**

**- మీడియాతో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య**



**అమరావతి, మార్చి 30, ప్రభాతవార్త ప్రతినిధి:** నెల్లూరు ఎస్పీ డాక్టర్ కె.తిరుమేళ్వర్‌రెడ్డిపై టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు.. ఎస్పీ మామ అయిన దుగ్గిరెడ్డి గురువారెడ్డి వైసిపి నాయకుడు అని తెలిపారు.. గతంలో ఆయన నెల్లూరు జిల్లాలో జడ్పీటిసిగా పనిచేశారని, వైసిపిలో చాలా ప్రధానమైన వ్యక్తి అని పేర్కొన్నారు.. సీనియర్ నాయకుడు అని తెలిపారు. నెల్లూరు జిల్లాలో వైసిపిని గెలిపించాలని కంకణం కట్టుకుని ఉన్నారని, 10కి 10 సీట్లు గెలిపించుకోవాలని తాపత్రయపడుతున్నారని తెలిపారు.. ఆయకు అల్లుడు నెల్లూరు జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వర్‌రెడ్డి సహకరిస్తున్నారని పేర్కొన్నారు. వారి మామ ప్రధాన నాయకుడు అని, మామ దుగ్గిరెడ్డి గురవారెడ్డి నెల్లూరుకు వచ్చినపుడల్లా ఆయన వెంట వైసిపి గణం వస్తుందన్నారు.. ఎస్పీ ఇల్లు ఒక క్యాంప్ కార్యాలయంగా తయారైందని ఫిర్యాదు చేశారు. ఎస్పీ ఆఫీసు వైసిపి నేతలకు ఒక చిన్న అడ్డాగా మారిందని పేర్కొన్నారు. ఎస్పీ అన్ని పార్టీల నాయకులను సమానంగా చూడాలని, అన్ని రాజకీయ పార్టీలకు సమన్యాయం చేయాలన్నారు. తప్పుచేసిన వారిని శిక్షించాలని, కానీ వైకాపా వారు తప్పుచేస్తే మామగారి పార్టీ అని మనవాళ్లే అని వదిలేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొనానరు.విజయసాయిరెడ్డి ని గెలిపించాలని ఈయనేస్వయంగా అరుస్తున్నారని అన్నారు. వైసిపి నాయకులకు ఎస్పీ నివాసంలో భోజనాలు ఎక్కడా ఉండకూడదన్నారు. ఎలక్షన్ కమిషన్ ఎన్నికల విధుల నుంచి తొలగించాలని పేర్కొన్నారు. ఆయనే స్వయంగా తప్పుకోవాలన్నారు. ఎస్పీకి నైతిక విలువలుంటే ఆయన వెంటనే రాజీనామా చేయాలన్నారు. వెంటనే నెల్లూరు ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డిని తొలగించాలన్నారు. తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర మండలం మున్నంగిలో ఇసుక తవ్వకాలు ఆపాలని హైకోర్టు తీర్పు ఇచ్చిందని, ప్రభుత్వం కూడా ఇల్లీగల్ మైనింగ్ ఆపాలని పేర్కొందని తెలిపారు. అయితే మున్నంగిలో ఇల్లీగల్ మైనింగ్ బాహాటంగా జరుగుతోందని అన్నారు .బాపట్ల జిల్లా వేమూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వి.అశోక్‌బాబు అనే వ్యక్తి వైసిపి నుంచి పోటీచేస్తున్నారని,ఆయన డబ్బుతో బాగా మదించి ఉన్నారని, ఆయన పబ్లిక్ మీటింగ్‌లో ప్రెస్‌లో అలా మాట్లాడుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే ఆయన్ని అరెస్టు చేయాలని, అతనిపై చర్యలు తీసుకోవాలన్నారు.

# వైభవంగా కంచి కామకోటి పీఠం పర్యవేక్షణలో మఠం శివాలయ పునర్నిర్మాణ శంకుస్థాపన



మఠం శివాలయ పునర్నిర్మాణ శంకుస్థాపనలో అర్చకులు.

**జగ్గయ్యపేట, మార్చి 30, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని పాలేటి ఒడ్డునగల ప్రాచీన అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ (మఠం శివాలయం) పునర్నిర్మాణ పనులను ప్రారంభిస్తూ శనివారం ఉదయం గం.9.35లకు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ శంకుస్థాపన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీకంచి కామకోటి మూలామ్నాయ సర్వజ్ఞ పీఠమ్ జగద్గురు శంకరాచార్య శ్రీశంకర విజయేంద్ర సరస్వతీ మహాస్వామి వారి ఆదేశాలతో పీఠం ఆస్థాన సిద్ధాంతి లక్కావఝుల విజయ సుబ్రహ్మణ్యం వారి ఆగమ, వైదిక పర్యవేక్షణలో, ప్రముఖ తాత్వికులు, శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు గెంటేల వెంకటరమణల ఆశీస్సులతో మఠం శివాలయ పునర్నిర్మాణ పంచ శిలేష్టికా న్యాస పూర్వకంగా శంకుస్థాపన పనులు శుభప్రధంచేశారు. వేకువఝాము నుండే అర్చకులు గణపతి పూజ, పుణ్యాహవాచనమ్, రక్షాబంధనం, దీక్షాధారణ, అగ్ని ప్రతిష్ట, నందాది హోమాలు, పంచాయతన హోమ కార్యక్రమాలలో ప్రముఖ వస్త్రవ్యాపారి, ఆలయ భక్తులు నీలిశెట్టి శ్రీనివాస్ దంపతులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు. శంకుస్థాపనలో ఉపయోగించే శంకులు, నందాభద్రా జయ పూర్ణ కూర్మ అనే పంచ శిలలకు భక్తులందరూ స్వయంగా పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. సుముహూర్తానికి ముందుగా గర్తన్యాసం, 96 రకాలలైన సుగంధ ద్రవ్యములతో గర ్భన్యాసం, పంచలోహములు, నవరత్నాలతో రత్న న్యాసం చేసి సుముహూర్తానికి పంచ శిలేష్టికా న్యాస శంకుస్థాపన నిర్వహించారు. పూర్ణాహుతి అనంతరం దేవాలయ నిర్మాణ విషయమై సిద్ధాంతి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ చేసి అవగాహన కలిగించారు. ఈబృహత్ కార్యక్రమంలో భక్తులు, పట్టణ-పరిసర ప్రాంతవాసులు ఇతోధికంగా ఆర్థికసాయం అందించి స్వామివారి సేవలో భాగస్వాములు కావాలని దేవాలయ అభివృద్ధి కమిటి ప్రతినిధులు విజ్ఞప్తిచేశారు.

# దివాళా తీసిన రాష్ట్రానికి తిరిగి జవసత్వాలు అందించటమే టిడిపి బిజెపి జనసేన కూటమి లక్ష్యం

**- టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**



విలేకరులతో మాట్లాడుతున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, బిజెపి, జనసేన నాయకులు.

**జగ్గయ్యపేట, మార్చి 30, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లో అవినీతి, అవకతవకల పరిపాలనతో అన్ని వ్యవస్థలు దెబ్బతిన్నాయని, నిత్యావసర వస్తువుల ధరలను కూడా నియంత్రించలేని అరాచకం రాజ్యమేలుతోందని, దివాళా తీసిన ఆంధ్రరాష్ట్రానికి తిరిగి జవసత్వాలు అందించటమే టిడిపి బిజెపి జనసేన కూటమి లక్ష్యమని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ, కూటమి జగ్గయ్యపేట అసెంబ్లీ అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో బిజెపి, జనసేన నాయకులతో కలిసి శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజగోపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు చాలా దారుణంగా ఉన్నాయని, వ్యవస్థలన్నీ పూర్తిగా భ్రష్టుపట్టి పోయాయని, తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి రావటం ద్వారా ఉద్యోగులకు సకాలంలో వేతనాలు, పింఛన్‌దారులకు ప్రతినెలా ఒకటవ తేదీనే పెన్షన్ అందుతుందన్నారు. జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ఏడు సార్లు కరెంటు ఛార్జీలు పెంచారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక కరెంటు ఛార్జీల పెంపు ఉండదన్నారు. పేదవాని కడుపు నింపే అన్నక్యాంటీన్లను తెరుస్తామన్నారు. అంతేకాకుండా నాసిరకం మద్యంను నిర్మూలిస్తామని, గంజాయి, డ్రగ్స్‌లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను ఉన్నతంగా నిలబెట్టే బాధ్యతను తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందన్నారు. అలాగే అధికారంలోకి వచ్చాక ఐదేండ్ల కాలంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, ప్రతినెలా నిరుద్యోగ భృతి రూ.3 వేలు చెల్లిస్తామన్నారు. ఇంకా తెలుగుదేశం పార్టీ చేపట్టే ఆరు పథకాల గురించి వివరించారు. సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు కీసర రాంబాబు, అన్నెపాగ ప్రపుల్లశ్రీకాంత్, టిడిపి, జనసేన నేతలు కర్రి శేషగిరిరావు, గొట్టే నాగరాజు, ఈమని కిషోర్, తిమ్మసర్తి రామారావు, మన్నే నారాయణరావు, సిమ్మసర్తి వెంకటేశ్వరరావు, మొగిలి శ్రీనివాసరావు, సూరా సతీష్, మూలకారపు నవీన్, బాబు, మొగిలి సైదులు తదితరులు పాల్గొన్నారు.



## అబద్ధాలు చెప్పటంలో జగన్‌కు పిహెచ్‌డి ఇవ్వొచ్చు: దేవినేని

**అమరావతి, మార్చి 30, ప్రభాతవార్త ప్రతినిధి:** అబద్ధాలు చెప్పటంతో జగన్‌రెడ్డిపిహెచ్‌డి సాధించారని టిడిపి సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ఓటమి భయంతోనే జగన్‌రెడ్డి చెప్పిన అబద్ధాలనే పదేపదే చెబుతున్నారని అన్నారు.

ఒక్కఛాన్స్ అంటూ పాదయాత్రలో ముద్దులు పెట్టి ఇపుడు గుద్దులు గుద్దుతున్నారన్నారు. జగన్‌రెడ్డి బస్సుయాత్ర తుస్సు అయ్యిందని అన్నారు. ఓటమి భయంతోనే చెప్పిన అబద్ధానే చెబుతున్నారని, ఇంకా ప్రజల్ని మోసం చేయాలనుకుంటున్నారని అనారు. జగన్‌రెడ్డి అబద్ధాలు చెప్పటంలో పిహెచ్‌పి సాధించారని అన్నారు.

# సామాజిక న్యాయంపై మాట్లాడే అర్హత జగన్‌కు లేదు

## ప్రొద్దుటూరు ప్రజా సంకల్ప సభలో చంద్రబాబు

**.కడప , మార్చి 30 ప్రభాతవార్త బ్యూరో :** ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని క్విట్‌చేసి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. రాయలసీమ అభివద్ధి, సామాజిక న్యాయంపై మాట్లాడే అర్హత సీఎంకు లేదని బాబు అభిప్రాయపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ప్రొద్దుటూరులో జరిగిన ప్రజా సంకల్ప సభలో చంద్రబాబు మాట్లాడుతూ రెండుసార్లు శిలాఫలకం వేసిన స్టీలు ప్లాంటు నిర్మాణం ఏమైందని ప్రశ్నించారు. ఈపరిశ్రమ పూర్తిచేసి ఉంటే లక్షమందికి పైగా ఉద్యోగాలు దొరికేవని తెలిపారు. సీమ అంటే జగన్‌కు హత్యా రాజకీయాలు, పెత్తందారి పోకడలు, సహజ వనరుల దోపిడీ, వంటివని అదే తెదేపాకు మాత్రం తాగు, సాగునీరు, ప్రాజెక్టులు, పరిశ్రమలు, యవతకు ఉద్యోగాల కల్పనతో పాటు రైతును రాజును చేయడమేనని స్పష్టం చేశారు. జగన్‌కు కప్పం కట్టలేక కియా, అమరరాజ పరిశ్రమలు వంటి పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు పారిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. సీమలో లభ్యమయ్యే ఖనిజసంపదను వినియోగించుకుని అన్ని విధాల అభివద్ధి చేస్తే మరో కోనసీమ అవుతుందని చెప్పారు. గత ఎన్నికల్లో ఇక్కడ ప్రజలు వైసీపీకి 52కు గాను 45 సీట్లు గెలిపిస్తే ఈప్రాంతానికి సీఎం ఏమీ చేయలేదని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం తాను 12వేల కోట్లు రూపాయలు ఖర్చు చేస్తే, ఈప్రభుత్వం కేవలం 2వేలు కోట్లు రూపాయలు ఖర్చుపెట్టిందని ఆరోపించారు. కష్ణాజలాలు రాయలసీమకు తేవాలనేది ఎన్టీ రామారావు కళ కాగా, గోదావరి జలాలు రాయలసీమకు తీసుకురావాలని, పోలవరం పూర్తిచేయాలనేది తన కళ అని బాబు పేర్కొన్నారు. నేను రాయలసీమ బిడ్డనే అని సీమను రతనాల సీమగా చేసే బాధ్యత తీసుకుని మీ రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. రాష్ట్రం గంజాయికి, డ్రగ్సుకు అడ్డాగా మారిందని, మత్తుకు అలవాటు పడి యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాబాయిని చంపిన వ్యక్తికి ఎంపీ సీటు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. వివేకా కేసు విషయంలో ఆయన కుమార్తె సునీత పైనే కేసులు బనాయించి వారిని వేధిస్తున్నారని అన్నారు. తాను ఎన్డీయేలో ఉన్నప్పటికి ముస్లీం మైనారిటీల 4 శాతం రిజర్వేషన్‌ను కాపాడానని అన్నారు. తాము అధికారంలోకి వస్తే పెన్షన్ 4వేలు రూపాయలు ఇస్తామని మాదిగలకు ఏ,బీ,సీ,డీ వర్గీకరణ చేసేందుకు మద్దతు ఇస్తామని తెలిపారు. రాష్ట్రాన్ని రాతియుగం వైపు కాకుండా స్వర్ణయుగం వైపు తీసుకువస్తామని భరోసా ఇచ్చారు. హామీలు ఎలా అమలు చేస్తారని ప్రశ్నిస్తున్నారని,సంపద సష్టించి హామీలు అమలు చేస్తామని సమాధానం ఇచ్చారు. ఐదేళ్లలో 25వేల ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగులకు హామీ ఇచ్చారు. తాను అభివద్ధికి బ్రాండ్ అని జగన్ పుట్టకముందునుంచే రాజకీయాలు చేస్తున్నానని పునరుద్ఘాటించారు. తన హయాంలోనే హైదరాబాదు అభివద్ధి జరిగిందని అన్నారు. పేదలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్‌లను తీసివేసిన సీఎం పేదల పక్షమని ఎలా అంటాడని నిలదీశారు. సామాజిక న్యాయం తెదేపాతోనే సాధ్యమని అన్నారు. ఎన్నికల్లో వైసీపీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

కడప ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజులు రెడ్డి ఆపార్టీ ఇతర నేతలు ఈసభలో పాల్గొన్నారు.

# అరకు పార్లమెంటుకు సిపిఎం అభ్యర్థిగా పాసిపెంట అప్పల వర్షు

**విజయవాడ,మార్చి30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీపీఎం రాష్ట్రంలో అసెంబ్లీ,పార్లమెంటుకు పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి జాబితాను సిద్ధం చేసుకుంది.ఇప్పటికే ఆ పార్టీ అరకు పార్లమెంటు స్థానానికి అభ్యర్థిగా పాసిపెంట అప్పల వర్షను నిర్ణయించింది.రాష్ట్రంలో ఎన్డీఏ కూటమిలో బిజెపీ,టీడీపీ,జనసేన కూటమికి, మరో పక్క వైకాంగ్రెస్‌పార్టీకి వ్యతిరేకంగా సీపీఎం అభ్యర్థును పోటీకి నిలపాలని సీపీఎం గట్టిగా భావిస్తోంది.పార్టీ బలీయంగా ఉన్న చోట్ల అభ్యర్థులను కచ్చితంగా నిలపాలన్నది సీపీఎం ఆలోచన చేస్తోంది.ఇందులో భాగంగా సీపీఎం ఇండియా కూటమిలో భాగస్వామ్య పక్షాలతో కలిసి పోటీ చేయాలనే ఆలోచన ఉంది.ఆ దిశలో ఇప్పటికే కాంగ్రెస్ అధినాయకులతో చర్చించింది.ఇండియా కూటమిలో పొత్తుగా వెళ్ళేటట్లయితే సీపీఎం ఒక పార్లమెంటు స్థానం(అరకు),10అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయాలని ఆ పార్టీ పట్టుబడుతుంది.నిన్న ఇండియా కూటమి పక్షాలతో జరిగిన సమావేశంలో సీపీఎం నేతలు వి.శ్రీనివాసరావు,ఎంఎ గఫూర్,వై.వెంకటేశ్వరరావు ఇదే విషయాన్ని స్పష్టం చేసారు.ఈ ప్రతిపాదనలో సీపీఎంకు అరకు పార్లమెంటు స్థానంతో పాటు ఆరు అసెంబ్లీ స్థానాలు ఇవ్వడానికి కూటమిలో కీలక పక్షమైన కాంగ్రెస్ అంగీకరించింది.

# ఎస్సీలకి ప్రభుత్వం చేసింది శూన్యం..



## ఎస్సీ యువత సదస్సులో ఎం.శ్రీభరత్

విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త

ఎస్‌సిల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్‌లు ఏర్పాటు చేయడం తప్ప చేసింది శూన్యమని పైగా ఎస్సీలపై జరుగుతున్న దమనకాండలను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లుగా ఉందని తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ అభ్యర్థి ఎమ్. శ్రీభరత్ పేర్కొన్నారు. కమాలమ మిగతా 8లో

# సమస్యలు విన్నారు.. పరిష్కారానికి హామీ ఇచ్చారు


9లో

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి అదారి

# ధనబలమా, జనబలమా? ప్రజలే నిర్ణయిస్తారు

## ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు వెల్లడి


8లో

# విశాఖలో ఐపీఎల్ టికెట్ల లొల్లి..!


8లో

ఎన్నికల కోడ్ కారణంతో రాజకీయ ప్రముఖులకు మొండి చేయి -ఈసారి టికెట్ల పంపకాల్లో పోలీసుల వాటా డబుల్ అంటూ ఆరోపణలు -చెన్నై సూపర్‌కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ టికెట్లు ఆన్‌లైన్ విక్రయాలు -ధోని ఆడనుండడంతో చెన్నై సూపర్‌కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్‌కు మంచి క్రేజ్

### వైవీ సబ్బారెడ్డి చేతుల మీదుగా

# గాజువాక వైసీపీ ప్రధాన కార్యాలయం ప్రారంభం

## అమర్నాధ్ భారీ మెజార్టితో గెలిపించాలని విజ్ఞప్తి -జనసేన నుంచి వైసీపీలోకి 500 మంది చేరికలు


8లో

# టీడీపీ, జనసేనల నుంచి వైసీపీలోకి భారీగా వలసలు

## యలమంచిలిలో జనసేనకు భారీ షాక్


8లో

# ఎక్కడికి వెళ్ళినా ముత్తంశెట్టికి అడుగడుగునా అపూర్వ స్వాగతం

## భీమిలిలో అవంతిదే విజయం అంటున్న అశేష జనం -13వ రోజు కూడా ఎన్నికల ప్రచారంలో అలుపెరగని బాటసారి : భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి


8లో

# ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న వంశీకృష్ణ


8లో

# సీఎం రమేష్‌తో అనకాపల్లి దశ తిరిగేనా..



## విశాఖకు ధీటుగా అనకాపల్లి..?

అనకాపల్లి, మార్చి 30, ప్రభాతవార్త

అనకాపల్లికి చాలామంది ఎంపీలు వచ్చారు.? వెళ్ళారు? ఎందుకు గెలిచారో? ఏం సాధించారో ఎవ్వరికీ తెలియదు అందుకేనేమో అనకాపల్లి జిల్లా ప్రజలు ఎంపీ ఎవడైతే మనకేంటి అనేభావనతో ఉన్నారు. అయితే కొత్తగా ఏర్పడిని ఈ జిల్లా అభివృద్ధి పరంగా చూస్తే అమడ దూరంలో ఉంది. అద్దె భవనాల్లో ప్రభుత్వ కార్యాలయాలు మూతపడుతున్న సహకార చక్కెర కర్మాగారులు అధ్వాన్యంగా రహదారులు ఏదీ సక్రమంగా లేదనే చెప్పాలి. ఈనేపధ్యంలో బీజేపీ ఎంపిటీ కూటమి మద్దతుతో రాజ్యసభ సభ్యులు సీఎంరమేష్ బరిలోకి దిగుతుండడంతో అందరిలో ఆశలు చిగురిస్తున్నాయి. మోడీ అమిత్‌షాతో ఎదురుగా కూర్చొని మాట్లాడే చొరవ రమేష్‌కు ఉంది ఢీల్లి స్థాయిలో మిగతా 8లో

# చంద్రబాబు నుంచి బండారుకు పిలుపు!


8లో

వైసీపీ నుంచి ఆయనకు బంపరాఫర్లు -నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో సమావేశం -పార్టీని వీడేది లేదని తేల్చి చెప్పారు

### టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి

# విజయం సాధించబోతుంది..

## నర్సీపట్నం మండలంలో శంఖారావం


8లో

# రాబోయే ఎన్నికల్లో విజయం సాధించేది టీడీపీ ప్రభుత్వమే

## నాతవరం మండలం వెదురుపల్లిలో శంఖారావం -ముఖ్యఅతిథిగా చింతకాయల విజయ్


8లో

### గంటాకు సీటు కేటాయించడంపై

# స్వంత పార్టీ తీవ్ర అభ్యంతరం

## భీమిలి ఇన్‌చార్జ్‌గా ఉన్న రాజబాబుని కాదని ఆయనకు సీటు ఇవ్వడంపై మండిపాటు

విశాఖపట్నం,మార్చి 30, ప్రభాతవార్త

రాజబాబు స్వగహానికి చేరుకొని రాజబాబుకి సీటివ్వలని రాజబాబు భ్రస్తు పట్టించారని కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెదేపా కంచుకోటగా ఉన్న భీమిలిలో గంటా వల్లే గతంలో టీడీపీ ఓటమి పాలైందని ఆరోపణ. భీమిలిలో గంటాకు సీటిస్తే పని చేయబోమని తేల్చి చెప్పిన కార్యకర్తలు అధిష్టానం తక్షణమే స్పందించి రాజబాబుకి సీటు కేటాయించాలని భీమిలి నియోజక వర్గం నాయకులు, కార్యకర్తలు అభిమానులు పత్రిక, సభాముఖంగా తెలిచజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో నియోజకవర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


# మీరు వేసే ఓటు -మీ భవిష్యత్‌ను మారుస్తుంది

## మీకు మంచి చేసిన వారినే ఆశీర్వదించండి -12వ వార్డు ఆరిలోవ టిఐసి పాయింట్ వద్ద మేము సిద్ధం-మా బూత్ సిద్ధం సభలో పాల్గొన్న విశాఖ తూర్పు నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు


8లో

# విశాఖ కేజీహెచ్‌లో కరోనా కలకలం

## జువెనియల్ ఆర్థ్రైటిస్ విత్ మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్‌తో మృతి చెందిన బాలుడు -డిఎంహెచ్ఒ వెల్లడి


8లో

# వార్డు స్థాయిలో కేడర్‌ను బలోపేతం చేయాలి

## 45, 55 వార్డు ఎన్నికల కార్యాలయం ప్రారంభ సభలో కెకె రాజు


9లో

# మాకవరపాలెం మండలం బయ్యవరం పంచాయితీలో శంఖారావం

ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న 8లో

## విశాఖ కెజిహెచ్‌లో కరోనా కలకలం...

జ్ఞానాపురం,మార్చి 30, ప్రభాతవార్త

విశాఖలో కరోనా కలకలం భయందోళనలకు గురిచేస్తోంది. కెజిహెచ్‌లో మృతి చెందిన 14 ఏళ్ళ బాలుడు కరోనాతో మృతి చెందినట్టు వైద్య వర్గాలు చెబుతుండగా జిల్లా వైద్యశాఖ మాత్రం బాలుడు ' జూనియల్ ఆర్థోరైటీస్ విత్ మల్టీ ఆర్గాన్స్ ఫైయిల్యూర్‌తో' మృతి చెందినట్టు చెబుతున్నారు. బాలునికి కరోనా సోకడంతో మృతి చెందిన వార్త వైద్య వర్గాలు విస్మయానికి గురి అవుతున్నాయి. కీళ్ళ సమస్యతో 14 సంవత్సరాల బాలుడు కెజిహెచ్ ఆసుపత్రిలో చేరినట్టు ఆసుపత్రి వర్గాలు చెబుతున్నాయి. బాలున్ని పరీక్షించిన వైద్యులు బాలుని లక్షణాలను గుర్తించి ఎందుకైనా మంచిదన్న ఉద్దేశ్యంతో బాలుని సేంపిల్స్ సేకరించి కరోనా చికిత్సకు పంపించినట్టు పలువురు చెబుతున్నారు. ఈ నెల 29వ తేదీన కోవిడ్ పరీక్షలు నిర్వహించగా పాజిటివ్‌గా రిపోర్టు వచ్చిందన్న ప్రచారం ముమ్మరం అయింది. దీంతో బాలుడు కోవిడ్‌తో మరణించినట్టు వార్తలు ప్రచారం అయ్యాయి. దీంతో ఒక్కసారిగా విశాఖ కెజిహెచ్‌లో ఆందోళనలు మొదలయ్యాయి. వెంటనే అప్రమత్తమైన కెజిహెచ్ యాజమాన్యం ఆసుపత్రి కరోనా కేంద్రానికి అవసరమైన ఏర్పాట్లు చేయడం, కరోనా నిరోదానికి మాస్కులు వేసుకోవాలన్న సందేశాన్ని ఆసుపత్రి అంతా ప్రాచారం చేసింది. ఇదిలా ఉండగా అదే రోజు సాయంత్రం బాలుడు మృతి చెందినట్టు ఆసుపత్రి వర్గాలు ధృవీకరించాయి. దీనితో కరోనా మృతి విశాఖలో నమోదైనట్టు బావించారు. ఇదిలా ఉండగా జిల్లా వైద్యశాఖ అధికారి (డిఎంహెచ్ఒ) డాక్టర్ జగదీశ్వరరావు 14 ఏళ్ళ బాలుడు కోవిడ్ లక్షణాలతో మరణించలేదని చెబుతున్నారు. ఈ విషయం బయటకు వచ్చిన తర్వాత జిల్లా వైద్యశాఖ ఈ నెల 30వ తేదీ మద్యాహ్నం కెజిహెచ్‌ను సందర్శించి పూర్తి స్థాయిలో పర్యవేక్షణ నిర్వహించినట్టు ఆయన తెలిపారు. బాలుడు జూనియల్ ఆర్థోరైటీస్ మల్టీ ఆర్గాన్ ఫైయిల్యూర్‌తో మృతి చెందినట్టు నిర్ధారణకు వచ్చినట్టు ఆయన తెలిపారు. మృతి చెందిన బాలుడు తూర్పు గోదావరి జిల్లాలకు చెందిన వానిగా గుర్తించారు.

## వై వి సబ్బారెడ్డి చేతుల మీదుగా గాజువాక వైసీపీ ప్రధాన కార్యాలయం ప్రారంభం



విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త

స్థానిక చెట్టివాని పాలం లో ఏర్పాటు చేసిన గాజువాక అసెంబ్లీ నియో జకవర్గం వైయస్సార్సీపీ ఎన్నికల ప్రధాన కార్యాల యాన్ని వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినే టర్ వై వి సుబ్బారెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా బలిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 500 మంది జనసేన పార్టీకి చెందిన కార్యకర్తలు నాయకులు వై వి సుబ్బారెడ్డి మంత్రి అమర్నాథ్ సమక్షంలో వైయస్సార్సీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బలిరెడ్డి నాగేశ్వరరావు మాట్లాడుతూ తాను ఎటువంటి షరతులు లేకుండా పార్టీలో చేరానని అగనంపూడి ప్రాంతం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ తీసుకువస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి, అమరు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి చాలా మంది వైసీపీలో చేరుతున్నారని, వీరి సంఖ్య మరింతగా పెరగనుందని చెప్పారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి చేసినంత అభివృద్ధి మరి ఇతర ముఖ్యమంత్రి చేయలేదని ఆయన అన్నారు. జగన్మోహన్‌రెడ్డిని రెండవసారి కూడా ముఖ్యమంత్రి చేయాలన్న దీక్షతో రాష్ట్రంలో ప్రజలు ఉన్యారని చెప్పారు. 2019 ఎన్నికల్లో తిప్పల నాగిరెడ్డిని ఏ విధంగా గెలిపించారో అంతకు రెట్టింపు మెజార్టీతో అమర్నాథ్‌ని కూడా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అమర్నాథ్ విజయం సాధిస్తే గాజువాకలో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. అలాగే దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తామనీ హామీ ఇచ్చారు అంతకుముందు మంత్రి గుడివాడ అమర్నాథ్ దంపతులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి గృహ ప్రవేశం చేశారు., ఈ కార్యక్రమానికి గుడివాడ కుటుంబ సభ్యులు మింది గ్రామస్తులు గాజువాక నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు గుడివాడ అభిమానులు హాజరయ్యారు. ఈకార్యక్రమం లో ఎమ్మెల్యే నాగిరెడ్డి, మాజీఎమ్మెల్యేలు తిప్పల గురుమూర్తిరెడ్డి, చింతలపూడి వెంకట్రామయ్య గాజువాక మున్సిపల్ కార్పొ రేషన్ మాజీ చైర్మన్ రాజా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉరుకూటి అప్పారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి, వంశీరెడ్డి, కార్పొరేటర్ గాజవాక నియోజక వర్గం మాజీ ఇంచార్జి ఉరుకూటి రామచంద్రరావు, ఇంటక్ నాయకులు మంత్రి రాజశేఖర్ దామా సుబ్బారావు, రొంగలి జగన్నాధం, రెడ్డి జగన్నాధం, పల లచినతల్లి, భోగాది సన్నీ, ఇమ్రాన్, రాజనా రామారావు, మహాలక్ష్మీనాయుడు, బోని శివరామకృష్ణ ఈగలపాటి యువశ్రీ, కొయ్యి భారతి రెడ్డి కొయ్యి నిర్మల రెడ్డి, ఉమ, సంతోషి మెడికలబాబు, చిట్టిబాబు, సురేష్, బ్రాహ్మయ్య పూర్ణానం ద శర్మ, ఎల్లపు ప్రసాద్, బొద్దపు గోవింద్, రమణ, కోమటి శ్రీనివాసరావు, సీరాట్ల వాసు, రెడ్డిపల్లి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడికి వెళ్ళినా ముత్తంశెట్టికి అడుగడుగునా అపూర్వ స్వాగతం

విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 89వ వార్డు ఎల్లపువాని పాలెంలో 13వ రోజు ఎన్నికల ప్రచారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి స్థానికులు నాయకులు కార్యకర్తలు సాదర స్వాగతం పలికారు కార్యక్రమంలో భాగంగా అవంతి రాబోయే ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గంలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను మూడోసారి విశాఖ జిల్లా యంపి అభ్యర్థి బొత్స ఝాన్సీని గెలిపించి జగనన్నను ముఖ్యమంత్రిని చేయడానికి మీరంతా సిద్ధమా అని అడగ్గానే మేమంతా సిద్ధం అంటూ మహిళా అక్కాచెల్లెళ్ళు నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమంను ఉద్దేశించి ముత్తంశెట్టి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పాలనలో వైసీపీ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాలతో పాటు యస్సి యస్టి, బిసి, మైనార్టీలకు అన్నింటా పెద్ద పీట వేయడమేకాక, రాష్ట్ర ప్రజలు అందరూ సుభిక్షంగా సంతోషంగా ఉండాలనే ఆలోచనతో రాష్ట్రం అంతటా సంక్షేమ దిశగా అడుగులు వేసారని గత ప్రభుత్వాలు గత పాలకులు బడుగు బలహీన వర్గాల ప్రజల వారిని కేవలం ఎలక్షన్‌లో అధికారం పొందేందుకు ఓటు బ్యాంకు గానే చూస్తే జగన్మోహన్‌రెడ్డి మాత్రం సామాజిక న్యాయం చేసి సమానత్వం సౌభ్రాతృత్వం అనే విషయాన్ని చేతుల్లో చేసి చూపారని మాటలతో కోటలు కట్టడం జగనన్నకు రాదు చేతలతో చేసి చూపించడమే ఆయనకు తెలిసిన పాలన ఆయన పార్టీలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా ఎన్ని ఆరోపణలు చేసినా రాబోయేది వైసీపీ ప్రభుత్వం అని సమయం ఎక్కువ లేనందున ఎన్నికలు కాలం కార్యకర్తలు బాధ్యత వహించి రాబోయే ఎన్నికల్లో వైసీపీ పార్టీ విజయమే లక్ష్యంగా పని చేయాలని అలాగే ఇదే భీమిలిలో మీ అందరి వల్లనే దీవెనలతో గతంలో భీమిలి అభివృద్ధికి వృతి అభివృద్ధికి తేడా ఉందో మీకు తెలుసు కనుక నిత్యం మీ మధ్య ఉండి మీ సమస్యలు అడిగి తెలుసుకున్న నేను కావాలో ఎలక్షన్ రోజు కనిపించి తరువాత ఏనాడు కనబడని వాళ్ళు కావాలో మీకు మీరుగా ఆలోచించుకొని ఫ్యాన్ గుర్తు పై ఓటేసి ముచ్చటగా మూడోసారి నన్ను యంపి అభ్యర్థి బొత్స ఝాన్సీని అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈప్రచార కార్యక్రమంలో 89వ వార్డు వైసీపీ శ్రేణులు ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్‌సిల అభివృద్ధికి ప్రభుత్వం చేసింది శూన్యం...

7వ పేజీ తరువాయి..

హనాదు దళితసేన సంయుక్తంగా శనివారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు హక్కుల సాధన కోసం పోరాడాలన్నారు. ఎస్సీ ఐక్యత అవసరమని ముఖ్యంగా సామాజికంగా ఆర్థికంగా ఎదిగిన వారు అట్టడుగున ఉన్న వారిని పైకి తేవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. విశాఖలో కోవిడ్ సేవలలో లోపాల ప్రశ్నించిన డాక్టర్ సుధాకర్ నుమతిస్థితిని లేనిదానిగా చిత్రించి చివరకు ప్రాణాలు కోల్పోయేలా చేశారని తూర్పు గోదావరి జిల్లాలో దళిత యువకుడిని హత్యచేసి డోర్ డెలివరీ చేసిన వ్యక్తి స్వేచ్ఛగా తిరుగుతున్నారని శ్రీభరత్ ఆవేదన వ్యక్తం చేశారు వీటికి తోడు ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లించి చదం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ నాయకులు అప్పారావు, జాన్ తదితరులు ఎస్సీలకు జరుగుతున్న అన్యాయాలపై ప్రసంగించారు.

## ధనబలమా...జనబలమా అనేది ప్రజలే నిర్ణయిస్తారు

విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త

ఎంతటి వారికైనా మాయమాటలతో మహా కూటమి మభ్యపెడుతుందని అందులో భాగంగానే ఎక్కడి నుండో దిగుమతి చేసుకుని వచ్చి జిల్లాలో సీఎం రమేష్‌ను మహాకూటమి నిలబెట్టిందని వారికి తగిన గుణపాఠం చెప్పాలని వైసీపీఎంపి అభ్యర్థి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అలాగే తనని గెలిపించాలని తిరుమల ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో రావికమతం మండల పార్టీ శ్రేణులను ఉద్దేశించి చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ మాట్లాడారు. అనంతరం ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ పెత్తందారులకి పేదవాడికి జరిగే యుద్ధానికి శ్రేణులు సిద్ధంగా ఉండాలని కూటమి ధన బలంతో సీఎం రమేష్ ను దిగుమతి చేసి బరిలో నిల్పిందని జనబలం ముందు ధనబలం నిలబడదని, వైసీపీ ప్రభుత్వం ప్రతి ఇంటికి అందించిన సంక్షేమాభివృద్ధి ప్రతి పేదవానికి చేరువయ్యాయని చేసిన మంచే కొలమానంగా ఎన్నికలకు సిద్ధం అవ్వాలని ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులను మంజూరు చేయగా కొందరు ప్రతిపక్ష పార్టీ గుత్తేదారులు టెండరు వేసి పనులు జరగకుండా అడ్డుపడుతూ అభివృద్ధికి ఆటంకాలు తయారయ్యారని ఎద్దేవా చేశారు. తనను వార్డు సభ్యుని నుంచిఇప్పటి వరకు ఆదరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీటా గెలిచిన తర్వాత నిరంతరం అందరిలో ఒక్కడిగా అందుబాటులో ఉంటానని జిల్లా వ్యాప్తంగా పరిష్కరించని సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు ఈ సమావేశంలో రావికమతం మండల గ్రామ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం రమేష్‌తో అనకాపల్లి దశ తిరిగేనా...

7వ పేజీ తరువాయి..

జరగాల్సిన ఏ పనినైనా చెయ్యగలిగే సమర్ధుడైన నాయకుడనే చెప్పాలి, కొంతమంది పార్లమెంటు సభ్యుల్లా ఉత్సవ విగ్రహంలా కూర్చోనే బాపతు కాదు అనాదుసమైఖ్య ఆంధ్రా కోసం రాజ్యసభ లో గొంతెత్తారు అలాగే కడప ఉక్కు కోసం రాజ్యసభలో గొంతెత్తి ప్రశ్నించడమే కాకుండా 11రోజులు అమరణనిరాహార దీక్ష చేసి మొండి పట్టుదలతో చంద్రబాబుతో శంకుస్థాపన చేయించగలిగారు కానీ జగన్మోహన్‌రెడ్డి సొంత జిల్లాలో స్థాపించిన ఉక్కు పరిశ్రమతో సీఎం రమేష్‌కి పేరు వస్తుందని నీరు గార్చిన విషయం తెలసిందే రమేష్‌కు కార్యసాధకుడనే పేరు రాజకీయ వర్గాల్లో ఉంది ఇప్పుడు అనకాపల్లి బరిలోకి దిగి విజయం సాధిస్తే విశాఖపట్నానికి దీటుగా అనకాపల్లి జిల్లా అభివృద్ధి సాధిస్తుందని మెజారిటీ శాతం ప్రజలు అభిప్రాయడుతున్నారు. నియోజకవర్గాలలో విశాలమైన రోడ్లు పారిశ్రమికి అభివృద్ధి ఐటీ కారిడర్ లాంటివ ప్రాజెక్టులు రావాలంటే బలమైన కొత్తగా ఏర్పడిన ఈ జిల్లాకు సమర్ధుడైన నాయకుడు అవసరం అలాగే ఉత్తరాంధ్రా సుజల స్రవంతి అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో రహదారులు నిర్మాణం రైతులకు చెఱుకు మద్దతు, ధర, షుగర్ ఫ్యాక్టరీలు ఆధునీకరణ డిపీఆర్ తోనే అగిపోయినా సబ్బవరం మాల్కాన్ గిరి 6లైన్లు హైవే చోడవరం, మాడుగులకు అనువుగా ఏపీఐఐసీ సెజ్ వంటి ప్రధాన సమస్యలపై సత్వరం దృష్టి సారిస్తామని సీఎం రమేష్ చెబుతుండటం స్వాగతించాల్సిన విషయం ఇక్కడ గెలుపు సాధిస్తే ఓట్లు వేసిన ప్రజలకు రుణం తీర్చుకుంటాడని చెప్పడంలో సందేహం లేదు చాలా మందికి చాలా సార్లు అవకాశం ఇచ్చిన అనకాపల్లి ప్రజలు ఈ సారి ఒక్క అవకాశం రమేష్ కు ఇస్తే అనకాపల్లి దశ దిశా మారుతుందని ఆశిద్దాం.

## తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షునిగా గండిబాబ్జీ






### శనివారం అధ్యక్ష స్థానంలో కూర్చున బాబ్జీ..-భరత్, గంటా, పల్లా తదితరులు ప్రశంశలు...

జ్ఞానాపురం,మార్చి 30, ప్రభాతవార్త

ఎట్టకేలకు గండిబాబ్జీ తాను అనుకున్నది సాందించారు. ఎంఎల్ఏ సీటు లేకున్నా అంతకంటే పవర్‌ఫుల్ పోస్టును చేజిక్కించుకున్నారు. పార్లమెంట్ అధ్యక్షునిగా శనివారం సాయంత్రం అట్టహాసంగా నియమితులయ్యారు. శనివారం సాయంత్రం పార్టీ పెద్దల సమక్షంలో గండిబాబ్జీ అధ్యక్షుని సీటులో ఆశీనులయ్యారు. ఇప్పటి వరకు ఆ పదివిలో కొనసాగిన పల్లా శ్రీనివాసరావు నుంచి గండిబాబ్జీ అధ్యక్ష సీటును, బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉండగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖ పార్టమెంట్ అధ్యక్ష బాధ్యతలు తనకు కేటాయించినట్టు తెలిపారు. అనంతరం తాను పార్టీ బలోపేతానికి చేసిన కృషిలో గండి బాబ్జీ కూడా తోడు కావడంతో దక్షిణ నియోజకవర్గాన్ని టిడిపి కేడర్‌తో బలోపేతం చేసినట్టు ఆయన తెలిపారు. అలాగే పార్లమెంట్ అభ్యర్థి భరత్ మాట్లాడుతూ గండి బాబ్జి పార్టీ కోసం విశిష్ట సేవలు అందించారని తెలిపారు. పార్టీల పొత్తుతో గండి బాబ్జీ ఎంఎల్ఏ స్థానాన్ని వదులుకుని గొప్ప త్యాగం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఎంఎల్ఏ పోటీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు మాట్లాడు తూ విశాఖ పార్లమెంట్ అధ్యక్షునిగా గండి బాబ్జీ నియామకం ప్రస్తుత పరిస్థితిలో అత్యవసరమన్నారు. పార్లమెంట్ స్థాయిలో ఉన్న ఏడు నియోజకవర్గాలు తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన అన్నారు. గండిబాబ్జీ పార్లమెంట్ అధ్యక్షునిగా నియమితులయ్యే కార్యక్రమానికి బారీ స్థాయిలో తెలుగుదేశం నాయకులు హాజరయ్యారు. పోటీపడి గండిబాబ్జీని పూలమాలలతో ముంచెత్తారు. దక్షిణ నియెజకవర్గం పార్టీ కేడర్ అంతా మమేకమై గండిబాబ్జీకి సంఘీబావంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో అనేక మంది టిడిపి నేతలు పాల్గొన్నారు.

## విశాఖలో ఐపీఎల్ టికెట్ల లొల్లి..

విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త

విశాఖ నగరంలో ఈనెల 31న ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో చెన్నై సూపర్‌కింగ్స్ ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరగబోయే ఐపీఎల్ మ్యాచ్ టికెట్స్ విక్రయాల్లోప్లి అవకతవకలు జరిగాయంటూ ఫ్యాన్స్ నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ మా ్యచో ధోనీ ఆడనుండడంతో ఏ మ్యాచ్ కు మంచి క్రేజ్‌పెరగడంతో టికెట్స్ వ్యవహారంలో లొల్లి చోటుచేసుకొంది ఐపీఎల్ మ్యాచ్‌ల నిర్వహణలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నామమాత్రపు పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో కొందరు తమ తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నిక కోడ్ నేపథ్యంలో రాజకీయ ప్రముఖులకు మెండి చేయి చూపించారని తెలుస్తుంది విశాఖలో జరగబోయే చెన్నై సూపర్‌కింగ్స్ ఢిల్లీ క్యాపిటల్స్ ఐపీఎల్ మ్యాచ్ టికెట్స్ పోలీసుల వద్దే ఎక్కువగా ఉన్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి రాజకీయ నాయకులకు మోడీ చేయి చూపించడంతో వారి వాటా కూడా విశాఖ పోలీసులకే దక్కిందంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బుధవారం ఉదయం పది గంటలకు ఆన్‌లైన్‌లో పేటీఎం ఇన్‌సైడర్ ద్వారా టికెట్ల అమ్మకం ప్రారంభించి కేవలం రెండు గంటల్లోనే కొన్ని తరగతుల టికెట్లు సోటల్డ్ అవుట్ అని ప్రకటించడం విస్మయానికి గురిచేసింది. ఇక రూ. 2,000 రూ. 3,500ధర గల టికెట్ల్ విషయంలో స్పష్టత లేదనీ ఫ్యాన్స్ ఆరోపిస్తున్నారు టికెట్లను బ్లాక్ లో అధిక ధరలకు విక్రయించారనే ఆరోపణలతో పాటుగా పోలీసులకు రెండితులగా టికెట్స్ వెళ్లినట్లు వినికిడి ఇకపోతే రూ. 2వేలు రూ. 3,500 టికెట్ల ప్రస్తావన లేకపోవడం ఆ ధరల టికెట్లు ఏమయ్యాయని ప్రశ్నలు తలెత్తుతున్నాయి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఈ టికెట్స్ వ్యవహారంలో చేతులెత్తేయడంతో క్లబ్ క్రికెటర్లు అంప్లైర్లతో పాటు ఏసీఏ వీడీసీఏ కార్యకలాపాలలో పాలుపంచుకునే వారికి నిరాశ ఎదురైంది. అన్నిటికన్నా టికెట్స్ విక్రయాలు పాదర్శకతతో జరగలేదనే విమర్శల నేపథ్యంలో క్రికెట్ ఫ్యాన్స్ రగిలిపోతున్నారు.

## చంద్రబాబు నుంచి బండారుకు పిలుపు...

విశాఖపట్నం, మార్చి 30 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారిపోతు న్నాయి. టికెట్లు రాని సీనియర్‌నాయకులు కూడా తమకు సీటు కేటాయించపోతే మరో పార్టీలోకైనా చేరి టికెట్లు దక్కించుకొనేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. దీంతో ఆ పార్టీలోలో అసంతృప్తి నాయకులను బుజ్జగించడానికి ఆయా పార్టీల అగ్రనేతలు సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా టీడీపీ విషయానికొస్తే సీనియర్‌నేత, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి తీవ్ర అసంతృప్తి తో ఉన్నారు. తాను టీడీపీ పార్టీ ఆవిర్భవంనుండి పార్టీకోసం పనిచేసి పార్టీ కష్టాలల్లో ఉన్నప్పుడు ఆయనపై అధికార పార్టీ ఎన్నికేసులు పెట్టినా ఎవరికీ వెన్ను చూపకుండా ధైర్యంగా ముందుకు సాగారు. ఒకానొక సందర్భంలో సైకిల్‌దిగేసి ఫ్యాన్ పార్టీలో చేరిపోతారని కూడా ప్రచారం జరిగింది. టీడీపీ మొదటి జాబితా విడుదల చేసినప్పటి నుండి ఆయన బయటకు రావటం గాని టీడీపీ పార్టీ నాయకులతో మాట్లాడటం గాని లేదని సమాచారం. ఆయన ఇంటిలోనే బాధతో ఉండటంతో కొంత ఆరోగ్యసమస్యలు కూడా వచ్చాయి. దీంతో మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రిలో కూడా చేరడం జరిగింది.

### ఎందుకీ ఇంత అసంతృప్తి.....

ఉమ్మడి విశాఖపట్నంలో కీలక నియోజవర్గమైన పెందుర్తి ఎమ్మెల్యే సీటు ఆశించి సత్యనారాయణ భంగపడ్డారు. కూటమి భాగంగా ఈ స్థానాన్ని జనసేనకు కేటాయించారు. దీంతో మరోస్థానం నుంచి బండారును పోటీ చేయించాలని టీడీపీ భావించనప్పటికీ అవకాశం కుదరలేదు. దోంతో అసంతృప్తికి లోనైన ఆయన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తూన్నారు. అంతేకాదు కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత తగిన ప్రాధాన్యత ఇస్తామని కూడా చంద్రబాబు హామీ ఇవ్వడం జరిగింది. అయినప్పటికీ ఆయన మాత్రం అసంతృపితోనే ఉండిపోయారు. ఇప్పుడు చంద్రబాబు నుంచి పిలుపు రావడంతో కాసంత కూల్ అయ్యారని తెలుస్తోంది. అయితే చంద్రబాబుతో భేటీలో ఏం జరుగుతుందా అని పెందూర్తి టీడీపీ శ్రేణుల్లో సర్వత్రా ఆసక్తి నెలకొంది...

### టీడీపీ అధినేత చంద్రబాబు నుండి పిలుపు....


అసంతృప్తితో ఉన్న బండారుకు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు వద్ద నుండి ఫోన్ వచ్చినట్లు తెలుస్తూంది. ఆయనకు అమరావతి వచ్చి తనను కలవాలని బండారుకు బాబు కబురు పంపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సీనియర్‌నేత ఒకట్రెండు రోజుల్లో చంద్రబాబును కలవడానికి సిద్ధమైనట్లుగా తెలియచేశారు.

### టీడీపీలోనే ఉంటా ....

మరోవైపు... శనివారం నాలుగు మండలాల కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, శ్రేయోభిలాషు లతో పరవాడలో బండారు సమావేశం ఆయ్యారు. భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తారని అందరూ భావించారు. అభిమానుల సమక్షంలో తనకు సీటు రాలేదని తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీ నుంచి వచ్చిన ఆఫర్లను తిరస్కరించిన విషయం కూడా ప్రస్తావించారు. చివరికి తెలుగుదేశం పార్టీలో నే ఉండాలని నిర్ణయించుకున్నాట్లు తెలిపారు. నాకు ఏ రోజూ పదవులు ఇవ్వలేదని పార్టీని నేను అడగలేదని పార్టీకి ఎప్పుడు విధేయుడుగా మాత్రమే ఉన్నానని వారికి చెప్పారు. అంతే తప్ప పార్టీకి ఎన్నడూ ద్రోహం చేయలేదని నా కట్టే కాలేంతవరకు పసుపు జెండా వేసి కాల్చాలి అని అభిమానులు నేతలతో ఆయన చెప్పారు.

## ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త



ఉత్తర నియోజకవర్గం కూటమి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు దక్షిణ నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి, జనసేన నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్‌ని శివాజీపాలెం క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వంశీకృష్ణ శ్రీనివాస్ విష్ణుకుమార్‌రాజుకి శాలువా వేసి బోకే అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని ఆయా పార్టీల మధ్య సంబంధాన్ని మరింత బలోపేతం చేసి జనసేన తెలుగుదేశం, బీజేపీ ఉమ్మడి అభ్యర్థులు గెలుపుకు అహర్నిశలు శ్రమించాలని అన్నారు.



అనకాపల్లి మాజీ ఎంపీ పప్పల చలపతిరావుని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్టీయే కూటమి తరుపున అనకాపల్లి ఎంపీ అభ్యర్ధిగా పోటీ చేస్తున్న సీఎం రమేష్, ఈ నేపథ్యంలో వారి సూచనలు, సలహాలు తీసుకోవడం జరిగింది. విశాఖపట్నం, ప్రభాతవార్త

## తెలుగుదేశం, జనసేన పార్టీల నుంచి వైసీపీలోకి భారీగా వలసలు

విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త

ఎలమంచిలి పార్టీ కార్యాలయం నందు శనివారం అచ్చుతాపురం మండలం చోడపల్లి పంచాయి తలీ లోగల ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ జనసేన, పార్టీల నుంచి సుమారు 50కుటుం బాలు ఎలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు యు వి కన్నబాబురాజు సమక్షంలో చొడపల్లి గ్రామ సర్పంచ్ గండి బోయిన వెంకట్, మాజీ సర్పంచ్ కర్రీ అప్పారావు, వైస్ సర్పంచ్ చొప్ప గురునాథ్ చొడమాంబిక టెంపుల్ చైర్మన్ పితాని చిరంజీవి క్యాషియర్ వడిసెల్ నాగేశ్వరరావు, ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిం చారు వీరిలో తెలుగుదేశం పార్టీకి చెందిన 10వ వార్డు మెంబర్ పట్నాల రాజు, 4వ వార్డుమెంబర్ కాకి లక్ష్మి కల్లుగీత కార్మికులు మండల సెక్రటరీ కాకి రమణ, పితాని లక్ష్మీకాంతం పోలవరపు గోవిందు దమ్ము శివ, కాకి దుర్గాప్రసాద్, ఎంద్ర అప్పారావు, తదితరులు, వారి కుటుంబ సభ్యులు జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే కన్నబాబు రాజు పరిపాలన విధానం నచ్చి పార్టీలో చేరుతున్నామని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేని జగన్మోహన్‌రెడ్డి గెలిపిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో అచ్చుతాపురం ఎలమంచిలి మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో విజయం సాధించేది టీడీపీ ప్రభుత్వమే

విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త

గత ఐదు ఏళ్ల ఈ వైసీపీఆరాచక పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు గుర్తు చేస్తూ నాతవరం మండలం నెదురుపల్లి పంచాయితీలో ఏర్పాటు చేసిన శంఖారావం కార్యక్రమానికి చింతకాయల విజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు సభలో భాగంగా విజయ్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ఈ ఐదేళ్ళగా అభివృద్ధి కుంటూపడిందన్నారు. రాష్ట్రంలోని యువత ఉద్యోగాలు లేక తమ ఐదేళ్ళ భవిష్యత్తును కోల్పోయారంటూ వారి భవిష్యత్తుకు భరోసాని ఇవ్వాల్సిన ఈ ముఖ్యమంత్రి చేతకాని వ్యక్తిగా ప్రజల్లో నిలిచిపోతాడు అని అన్నారు. అంతేకాక వృద్ధులకు ఇవ్వాల్సిన పెన్షన్ కూడా దఫాలుగా ఇస్తూ ఒక్కొక్కరి పై దాదాపు 27500 నొక్కేసారని తొమ్మిది సార్లు కరెంటు బిల్లులు పెంచి ప్రజల నడ్డి విరిచాడనితెలి పారు. యువతకు ప్రజలకు మహిళలకు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ద్వారా ప్రతి ఒక్కరిని అభివృద్ధి పథంలో నడిపే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని అన్నారు. అదేవిధంగా నర్సీపట్నంలో అభివృద్ధి న గురించి పట్టించుకోలేని ఎమ్మెల్యేను మనం ఎన్నుకున్నామని ప్రజలు ఎన్నో రకాల ఇబ్బందులు పడుతున్న కనీసం వారి వైపు చూడలేని దుస్థితిలో ఉన్నాడు. ఈ ఎమ్మెల్యేని అని చెప్పారు. నర్సీపట్నంలోని ఆసుపత్రులు కాలేజీలు రోడ్లు మరెన్నో అభివృద్ధి జరిగి మరల వాటికి పున: వైభవం తెచ్చుకోవాలని అంటే అయ్యన్నకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈకార్యక్రమంలో భాగంగా మండల పార్టీ ప్రెసిడెంట్ రమణ, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ పారుపల్లి దివానం ఎక్స సర్పంచ్ పారుపల్లి వెంకటరమణ, స్టేట్ ప్రొఫషనల్ వింగ్ రాజబాబుతో పాటుగా తెలుగుదేశం పార్టీ నాయకులు పారుపల్లి రమణి చిన్నబాబు చిన్నబాబు, బొడ్డు శివ, సతీష్, విజయ్ కుమార్, సత్యనారాయణ జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి

విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం అప్పన్నపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు ఎంతో ఘణంగా ఏర్పాటు చేసిన శంఖారావం సభకు ముఖ్య అతిథులుగా చింతకాయల పద్మావతి పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా పద్మావతి మాట్లాడుతూ అయ్యన్నపాత్రుడు తాను అధికారంలో ఉన్నప్పుడు నర్సీపట్నంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ప్రజలు ఇబ్బంది పడే విద్య వైద్యం మరెన్నో సదుపాయాలను ప్రజలకు అందుబాటులో ఉంచారని ప్రస్తుతం మన ఎమ్మెల్యే అభివృద్ధి అంటేనే ఏంటో తెలియకుండా కాలం గడిపారని తెలియజేశారు. నర్సీపట్నం లోని ప్రజలంద రూ అభివృద్ధి చేసిన వారికే పట్టం కట్టాలని మన అయ్యన్న భారీ మెజారిటీతో గెలిపించుకోని మన నర్సీపట్నంకు పున: వైభవం తెచ్చుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా మండల పార్టీ ప్రెసిడెంట్ స్వామి ఎక్స్ ఎంపిపి రమణమ్మ ఎంపిటీసీ చిన్నబాబు, అప్పన్నపాలెం ఇంచార్జి ఆదినారా యణ,మెట్టపాలెం సర్పంచ్ అర్జున్‌తో పాటుగా జనసేన బిజెపి నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.


## మీరు వేసే ఓటు మీ భవిష్యత్‌ను మారుస్తుంది

విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గంలో మేము సిద్దం-మా బూత్ సిద్దం'సభ కార్యాక్ర స్థానిక జివిఎంసి 12వ వార్డు ఆరిలోవ సూర్యతేజ సాయిబాబా ఆలయం వద్ద శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి విశాఖపార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారా యణ, రాజ్యసభ సభ్యులు గొల్లబాబురావు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపి ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ ఎపి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచి ఈ వార్డులో కోట్ల రూపాయలు నిధులతో అభివృదిధ పనులు చేసామన్నారు. ముఖ్యంగా రోడ్లు, ఈ యొక్క ప్రాంతంలో కొండవాలు ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందేది అన్నారు. మహిళను లక్షాధికారిగా చేసిన ఘనత సిఎం జగనన్నకే దక్కిందన్నారు. ముఖ్యంగా కొండవాలు ప్రాంతాల్లోని డ్రైనేజీలు మంచినీటి వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసామన్నారు. సార్వత్రిక ఎన్నికలల్పోతి ఒక్కరు పెత్తందార్లతో యుద్దానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చా రు.చంద్రబాబునాయుడు తన తోక పార్టీ జనసేన, పచ్చమీడి యాతోకలిసి వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావడం కోసం కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నా రన్నారు. కులమత తారతమ్యం లేకుండా అర్హులకు సంక్షేమపథకాలు అందించిన ఘనత జగనన్నకే సాధ్యమన్నా రు.తూర్పు నియోజకవర్గంలో రామకృష్ణబాబు మూడు పర్యాయాలు గెలిచి తన మద్యం షాపులు వ్యాపార అభివృద్ధికి దోహదపడి ప్రజలకు ఏ విధమైన అభివృద్ధి చేయలేదన్నా రు. కార్యక్రమం అనంతరం కాలనీవాసులు,గ్రామస్తులు ఎంవివికి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి పూలమాలతో అభినందిం చారు. రాజ్యసభ సభ్యులు గొల్లబాబురావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కన్నా ఈరోజు ఆరిలోవ ప్రాంతము ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. దళిత కుటుంబంలో పుట్టిన నాకు రాజ్యసభ సభ్యులుగా ఎపి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గుర్తించారని, రాజ్యసభ సభ్యులుగా వచ్చిన నిధిని మొట్టమొదటిసారిగా తూర్పు నియోజవర్గంలో ఆరిలోవ ప్రాంత అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. అన్ని సామాజిక వర్గాలను సమతుల్యంగా సామాజికంగా రాజకీయంగా సమన్యాయం చేస్తున్న ఎపి ముఖ్యమంత్రి జగనన్నని మరలా సిఎంగా చేసేందుకు ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమం లో వైఎస్సార్సీపి రాష్ట్రకార్యదర్శి పి.వెంకటనారాయణ, వార్డు కార్పొరేటర అక్కరమని రోహిణిరామన్, అల్లంపల్లి రాజుబాబు, ఇన్‌చార్జిలు, డైరెక్టర్లు, చైర్మన్లు, మండలాధ్యక్షులు, మండల ఇన్‌చార్జిలు, కార్యకర్త లు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాకవరపాలెం మండలం బయ్యవరం పంచాయితీలో శంఖారావం

విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం బయ్యవరం పంచాయితీలో ఏర్పాటు చేసిన శంఖారావం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ఈవైసీపీ పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మూడు రాజధానుల పేరుతో ఏపీకు రాజధాని లేని రాష్ట్రాంగా మార్చారని తెలియజేశారు. ప్రతి ఏటా జాబ్ కేలండర అని చెప్పి మోసపూరిత మాటలతో యవతను మభ్యపెట్టి వారి బంగారు భవిష్యత్తు నాశనం చేశాడని నిత్యవసర ధరలు పెంచేసి ప్రజల నడ్డి విరిచాడని తెలియజేశారు. మరల ఈ జగన్మోహన్‌రెడ్డి కనుక అదికారంలోకి వస్తే ఏపీను వదిలి ప్రజలు పక్క రాష్ట్రాలకు వెళ్లి బ్రతకాల్సిన ఖర్మ పడుతుందని తెలియజేశారు. దీనితోపాటు నర్సీపట్నం అభివృద్ధి గురించి మాట్లాడుతూ నర్సీపట్నం అభివృద్ధి గురించి మాట్లాడుతూ ఐదేళ్లు వెనక్కి తీసుకువెళ్లాడని తెలియజేశారు. గవర్నమెంట్ హాస్పిటల్ కనీస సదుపాయాలు కూడా చూడలేని దుస్థితిలో ఈ ఎమ్మెల్యే ఉన్నాడని తెలియజేశారు. ఈకార్యక్రమంలో భాగంగా పార్టీ ప్రెసిడెంట్ శ్రీరామ మూర్తి ఎక్స సర్పంచ్ రమణ, బూతు కన్వీనర్ అప్పలనాయుడు శివ, పారీ టసీనియర్ నాయకులు రాజు లాలం గోవిందు నాగభూషణంతో పాటుగా జనసేన బిజెపి నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సమస్యలు విన్నారు...పరిష్కారానికి హామీ ఇచ్చారు

**ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి**

విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సాయంత్రం 89వ వార్డు లో వార్డు అధ్యక్షులు ఐతంశెట్టి గోపి ఇన్చార్జ్ దొడ్డి కిరణ్ ఆధ్వర్యంలో విశాఖ వైసీపీ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈమేరకు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి కొత్తపాలెం ఆదర్శనగర్ నుంచి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా ఆనంద్‌కుమార్ కి వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు సాలువతో సత్కరించి స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరి నుంచి సమస్యలు వింటూ ఆ సమస్యలు పరిష్కారానికి హామీ ఇస్తూ ఆడారి ఆనంద్‌కుమార్ ప్రచారం ఆద్యంతం కొనసాగింది. అనంతరం ఆయన ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుని ఆ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో చేసినఅభివృద్ధి ని చూసి మీరుఓటు వేయాలనేదన్నది మీరే నిర్ణయించుకోవాలని ప్రజలను కోరారు. ఈసందర్భంగా వీరు ప్రతి ఒక్కరికి కరపత్రాలు పంచి వైసీపీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మరల ముఖ్యమంత్రిగా ఎందుకు రావాలా అన్న విషయాన్ని ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన యువకులను ఆయన పార్టీ కండువా వేసి వైసీపీ లోకి ఆహ్వానించారు.



ఈకార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం కోఆర్డినేటర్ పేడాడ రమణకుమారి పిఎసిఎస్ చైర్మన్ ఆళ్ళ పైడి రాజు గేదెల మురళీకృష్ణ ఐతం శెట్టి కోటి, మల్ల శ్రీను, వివిధ వార్డుల కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు ఇన్చార్జులు మండల పార్టీ అధ్యక్షులు ఇన్చార్జులు మండల పార్టీ అధ్యక్షులు జెసిఎస్ కన్వీనర్ సచివాలయం కన్వీనర్లు పార్టీ సీనియర్ నాయకులు, ఆర్పీలు వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు వైఎస్ఆర్సీపీ కుటుంబ సభ్యులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులతో ముచ్చటించిన ఆడారి ఆనంద్‌కుమార్



విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త

వైసీపీ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారిఆనంద్‌కుమార్ పాఠశాల విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. 89వ వార్డు కొత్తపాలెంలోనిర్వహించిన ఎన్నికల పచారంలో భాగంగా ఆయన అటువైపుగా వచ్చిన పాఠశాల విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. విద్యార్థులతో మాట్లాడి ట్యాబులు పరిశీలించి దాన్ని ఏ విధంగా వినియోగిస్తున్నారు. విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో డిజిటల్ తరగతి బోర్డులు ఉన్నాయా లేవా అదేవిధంగా వినియోగిస్తున్నారు.,విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు పాఠశాలల్లో డిజిటల్ తరగతి బోర్డులు ఉన్నాయా లేవా అదేవిధంగా మధ్యాహ్న భోజన సదుపాయం గురించి ఆరా తీసారు. గతంలో పాఠశాలలో ఉన్న సదుపాయాలు ప్రస్తుతం ఉన్న సదుపాయాలను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.బాగా చదివి మంచి స్థాయికి చేరుకోవాలని ఆయన సూచించారు.

# వార్డు స్థాయిలో కేడర్‌ను బలోపేతం చేయాలి...

**45,55 వార్డు ఎన్నికల కార్యాలయం ప్రారంభ సభలో కెకె రాజు**

విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వార్డుస్థాయి వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ క్యాడర్‌ను బలోపేతం చేయాలని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యేఅభ్యర్థి కెకెరాజు సూచించారు.ఈ మేరకు జీవిఎంసి తాటిచెట్ల పాలెం 80 అడుగుల రహదారి వద్ద 45వ వార్డు కార్పొరేటర్ కంపా హానోక్, 55వ వార్డు కార్పొరేటర్ కెవిఎన్ శశికళ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 45,55 వార్డు ఉమ్మడి వార్డుకార్యాలయాన్ని కెకెరాజు శనివారం ప్రారంభించారు. అంతకుముందు పార్టీకార్యాలయంలో ఏర్పాటుచేసిన వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ జెండాను కెకెరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెకెరాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఉత్తరాంధ్ర ప్రజల సత్తాను చూపించాలని పిలుపునిచ్చారు. మహిళా సాధికారత స్వావలంబనకు పెద్దపీటవేసిన ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎన్నికల నేపథ్యంలో బిజెపి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్‌రాజుకునక ఎజెండా లేకుండా దా వ్యవహరిస్తున్నారని 2014లో విజయం సాధించిన విష్ణుకుమార్‌రాజు ప్రజల సమస్యలను గాలికి వదిలేసి 2019లో ఓటమి చవిచూసి కనుమరుగయ్యారన్నారు. గడిచిన ఐదేళ్లలో దర్శనం ఇవ్వని విష్ణు కుమార్‌రాజు ప్రజల సమస్యలను గాలికి వదిలేసి 2019లో ఓటమి చవిచూసి కనుమరుగయ్యారన్నారు. గడిచిన ఐదేళ్లలో దర్శనం ఇవ్వని విష్ణుకుమార్‌రాజు కరోనా వంటి కష్టకాలంలో సైతం ప్రజలను పట్టించు కోలేని విష్ణుకుమార్‌రాజు ప్రస్తుతం ఎన్నికలను పురస్కరించుకుని ప్రజలపై దొంగప్రేమ వెలగబోస్తున్నారని విమర్శించారు. ఉమ్మడి పార్టీల దత్తపుత్రడిగా విష్ణుకుమార్‌రాజు నిలుస్తారని ఎద్దేవా చేసారు.1982నాటి నుండి పరిస్కారం కాలేని సమస్యలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో పరిష్కరిం చగలిగామని అందుకు సంబంధించి చర్చకు సిద్ధమని కెకెరాజు స్పష్టం చేసారు. ఐక్యతతో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ జెండా రెపరెపలాడుతుందని అన్నారు. 75 సంవత్సరాల వయస్సు, 40ఏళ్ళ అనుభవం ఉందంటున్న చంద్రబాబు టిడిపి 14 ఏళ్ళపాలనలో పారిశ్రామిక రంగాన్ని విస్మరించారని ఆరోపించారు. చంద్రబాబు నాటి నాయకులూలోచన చేయలేని నూతన విధానాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టడంతో పాటుగా చేసి చూపించారన్నారు. తీరప్రాంతాన్ని సద్వినియోగ ంచేసుకుని ఎకనామిక్ సృష్టికర్తగా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహనరెడ్డి 937 కిలోమీటర్ల తీర ప్రారంతాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి 150కిలోమీటర్లకిఒక పోర్టు, 50 కిలోమీటర్లకి ఒక ఫిషి ంగ్ హార్బర్, 23 వేల ఐదువందల ఎకరాలు సడలించి ఇచ్ఛాపురంనుంచిచిత్తూరు నుంచి అనంతపురంవరకు ప్రభుత్వ భూములు సేకరించి కొత్తపారిశ్రామిక విధానాన్ని ప్రవేశపెట్టిన విషయాన్ని ఆయన గుర్తుచేసారు. చంద్రబాబుకు అమరావతి పై ఉన్న ప్రేమ విశాఖపై లేదని ప్రజలు వాసతవ పరిస్థితులను తెల్సు కునేస్థితిలోనేఉన్నారని రానున్న ఎన్నికల్లో టిడిపి ప్రజలు తగిన గుణపాఠం చెపుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు బాణాలశ్రీనివాసరావు,చొక్కాకుల వెంకట రావులు ప్రసంగించారు.కార్పొరేటర్లు ఆళ్ళలీలావతి, పెద్దింటి ఉషశ్రీ,వార్డు అధ్యక్షులు పైడిరమన,దుప్పలపూడి శ్రీనివాసరావు, రత్నాకర్,నాయకులు ఆళ్ళశివగణేష్, శ్రీను, హరిపట్నాయక్,పైడినాగరాజు,దుర్గా,నాయుడు గంగామహేష్ పాల్గొన్నారు.

# ర్యాలీ ఫర్ జీసస్ కార్యక్రమంలో పాల్గొన్న ఆడారి ఆనంద్‌కుమార్

విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త




గుడ్ ఫ్రైడే సందర్భంగా శనివారం స్పిరిట్ ఆఫ్ యూనిటీ పాస్టర్స్, ఇవంగ లిస్ట్ రివ్యూ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వ ర్యంలో 62 వార్డులో నిర్వహించిన ర్యాలీ ఫర్ జీసస్ కార్యక్రమంలో వైఎస్ ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఆయన జెండా ఊపి ర్యాలీ ఫర్ జీసస్ ర్యాలీని ప్రారంభిం చారు.ఆయన మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే సందర్భంగా ఈ ర్యాలీ చేపట్టి సమాజానికి మంచి సందేశాన్ని ఇవ్వడం ఆనంద దాయకమన్నారు. ప్రతి ఒక్కరు శాంతి మార్గాన్ని అనుసరించాలని అభిప్రాయపడ్డారు. అనంతరం వారితో పాటుగా బైక్‌పై ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ పారిశ్రామిక ప్రాంతంలో ని ఏడువార్డుల్లో సాగింది.వార్డు కార్పొరేటర్ బలలక్ష్మణరావు పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎస్‌బి సింగ్ చింత ప్రభాకర్ కె ఇస్రాయిల్ రాజు వివిధ చర్చిల క్రైస్తవలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆనంద్‌కుమార్‌ని గెలిపించుకుంటే మీ భవిష్యత్తు బాగుంటుంది

**ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్ల రమాకుమారి**

విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త



వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమ న్వయకర్త ఆడారిఆనంద్‌కుమార్‌కి మద్దతుగా ఆయన సోదరి ఎలమంచిలి మున్సి పల్ చైర్మన్ పిల్ల రమాకుమారి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈమేరకు 62వ వార్డు పరిధి ప్రకాష్ నగర్ లో వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు కలిసి గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె ప్రతి ఇంటికి వెళ్ళి ఆరాధన కుమార్ ని గెలిపించుకుంటేన మీ భవిష్యత్తు బాగుంటుందని తెలియజేశారు. అదేవిధంగా ఆనంద్‌కుమార్ ని ఎందుకు గెలిపించుకోవాలని విషయాన్ని ప్రజలకు ప్రతి గడపకి వెళ్లి వారితో మాట్లాడి పథకాలు అన్ని వస్తున్నాయా లేవా అని ఆరా తీసారు. ఈసందర్భంగా కరపత్రాలు పంచిపెట్టి జగన్మోహన్‌రెడ్డిని మరల మనం ముఖ్యమంత్రి చేసుకోవాలని తెలియజేశారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలోని కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు జెసిఎస్ కన్వీనర్లు సచివాలయం కన్వీనర్లు, పార్టీ సీనియర్ నాయకులు ఆర్పీలు వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు వైఎస్ఆర్సీపీ కుటుంబ సభ్యులు ప్రజలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాలంటీర్ల వ్యవస్థపై స్పందించిన సీఈసీ ఏపీ ప్రభుత్వానికి కీలక ఆదేశాలు

విశాఖపట్నం, మార్చి 30 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో వాలంటీర్లపై కేంద్ర ఎన్నికల సంఘం ఆంక్షలు విధించింది. ఎలాంటి సంక్షేమ పథకాలకు వాలంటీర్ల చేత డబ్బు పంపిణీ చేయించవద్దని ఆదేశాలు జారి చేసింది. దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన క్రమంలో దేశ వ్యాప్తంగా కోడ్ ఆమల్లో ఉంది. ఈకోడ్ ప్రభావం ఏపీలోని సచివాలయ వ్యవస్థలో పనిచేసే వాలంటీర్లపై పండింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా ఆందజేసేందుకు ఈ వ్యవస్థను రూపొందించారు. ఈ తరుణంలో ఓటర్లపై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతారని టీడీపీ నేత వర్ల రామయ్య నిమ్మగడ్డరమేష్ ఎన్నికల కమిషన్ వద్ద పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై స్పందిచిన రాష్ట ఎన్నికల కమిషన్ పిటిషన్ ను స్వీకరించిన ఈ అంశాన్ని కేంద్ర ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపింది.

### ఏపీ ప్రభుత్వానికి కీలక ఆదేశాలు...

ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ వాంటీర్లపై కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల కోడ్ ఉన్నంతవరకు వాలంటీర్లకు ఇచ్చిన మొబైల్ ఫోన్లు ఇతర పరికరాలు స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ రూల్స్ ఈ క్షణం నుంచే అమలు కానున్నట్లు తెలిపింది. అందుకే సంక్షేమ పథకాలు అమలుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఏపీ ప్రభుత్వానికి సూచించింది. సీటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈసీఐ కీలక ఆదేశాలు జారీచేసింది. పెన్షన్ల పంపిణీకీ కూడా వాంటీర్లకు ఉపయోగించవద్దని ఆదేశాలు ప్రత్యేకంగా తెలిపింది. అవసరం అయితే ప్రభుత్వ సిబ్బంది ని వాడుకోవాలని సూచించారు. దీంతో ఏపీలో జూన్ 4 ఎన్నికల ఫలితాలు విడుదల అయి కొత్త ప్రభుత్వం ఏఆర్పటు అయ్యేవరకు వాలంటీర్లు ఎలాంటి సేవలు అందించేందుకు వీలులేదని స్పష్టం చేశారు.

# అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన

అనకాపల్లి, మార్చి 30, ప్రభాతవార్త

అనకాపల్లి జీవీఎంసీ 81వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య రాంబాబు ఆధ్వర్యంలో శనివారం దాసరిగడ్డ రోడ్‌లో అనకాపల్లి ఎంపీ అభ్యర్థి డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, అనకాపల్లి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల కుమార్, అనకాపల్లి ఎంపీ డా.సత్యవతమ్మ గడపగడపకు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారలో భాగంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి మమ్మల్ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బూడీ ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుపేదలకి సొంతింటి కళ నెరవేర్చారని, ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. మళ్లీ సీఎం జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకే వేసి మమ్మల్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, అనకాపల్లి నియోజకవర్గ జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, 81వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. అనంతరం అనకాపల్లి ఆరాధ్య దైవం ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ నూకంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి ఘనంగా సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# రాజకీయాలకు గుడ్ బై



**కార్యకర్తగా కొనసాగుతా పార్టీమారే ప్రసక్తి లేదు .. ఇదే నా చివరి సమావేశం మాజీ మంత్రి బండారు**

అనకాపల్లి, మార్చి 30 ప్రభాతవార్త

రాజకీయాలకు వీడ్కోలు పలుకుతున్నానని ఇదే తన చివరి సమావేశం అని మాజీమంత్రి బండారు సత్యనారాయణమూర్తి ప్రకటించారు. పరవాడలో శనివారం పార్టీ కేడర్ తో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఆవేదనతో మాట్లాడారు. తెలుగు దేశం పార్టీ తో రాజకీయ రంగ ప్రవేశం చేసానని చివరి వరకూ ఇందులోనే ఉంటానని పార్టీ మారే ప్రసక్తి లేదని అన్నారు. ప్రస్తు రాజకీయాలను చూస్తే ఆవేదన కలుగుతుందని అన్నారు. పార్టీ ఆదేశాలను ఏనాడూ ఉల్లంఘించలేదని అపుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో ఇప్పుడు వైఎస్ జగన్ తో పోరాటం పచేసానని చెప్పారు. నా రాజకీయ రంగ ప్రవేశం నాటి నన్ను వెన్నంటి ఉన్న కార్యకర్తలను వదులుకోనని అందుకే వారిలో ఒకడిగా ఒక సామాన కార్యకర్తగా ఉంటానని అన్నారు. ప్రతి కార్యకర్తకు కష్టసుఖాలలో తోడుగా ఉంటానని తన భవిష్యత్తు కార్యాచరణ పై వారి సూచనలు, సలహాలు తీసుకుంటానని అన్నారు. పార్టీ పొత్తులు ఖరారు అయిన నాటి నుండి తనకు ఏరోజు నిద్రలేదని అందుకే న ఆరోగ్యం కూడా దెబ్బతిందని 12 మంది వైద్యులు, కార్యకర్తల ఆశీస్సులు తనను బ్రతికించాయని అన్నారు. ఇదే తన చివరి సమావేశం అని ఉద్వేగానికి లోనయ్యారు.

# పాలుగోలుపు ఉత్సవం యాదవుల సంస్కృతికి ప్రతీక



**విశాఖ పార్లమెంట్ : విశాఖ పార్లమెంట్ అభ్యర్థి ఎం.శ్రీభరత్ అభ్యర్థి ఎం.శ్రీభరత్**

విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త

యాదవుల సంస్కృతి సంప్రదాయాలకు పాలుగొలుపు ఉత్సవం ప్రతీక అని తెలుగుదేశం విశాఖ పార్లమెంట్ అభ్యర్థి ఎం.శ్రీభరత్ పేర్కొన్నారు. స్థానిక సీతంపేటలో యాదవుల ఆధ్వర్యంలో 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే పాలగొలుపు ఉత్సవంలో శనివారం 30న ఆయన పాల్గొన్నారు. శ్రీకృష్ణుని వారసులుగా భావించే యాదవులు తమ సంస్కృతి సంప్రదాయాలను కొనసాగిస్తూ ఉండటం అభినందనీయమన్నారు. కాగా ఈ ఉత్సవంలో 12 రకాల పశు జాతులను ప్రదర్శనగా ఉంచి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విష్ణుకుమార్‌రాజు, గండిబాబ్జి తదితర నాయకులు పాల్గొన్నారు.

# పని చేసే అవంతి వైపు నిలబడతాం.. భీమిలిలో గెలిపిస్తాం నినాదించిన చిన్నాపురం వాసులు

విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం –భీమిలి మండలం (చిన్నాపురం) 13వ రోజు కూడా ఎన్నికల ప్రచారంలో అలుపెరగని బాటసారిగా అవంతి దూసుకుపోతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 13వ రోజు ఎన్నికల ప్రచారం చిన్నాపురం పంచాయితీలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పంచాయితీలో యువకులు, మహిళలు, పెద్దలు అంతా ఈలలతో జై జగన్ జై అవంతి అంటూ నినాదాలతో హోరెత్తించి అవంతి నాయకత్వాన్ని బలపరిచారు. ఎన్నో ఏళ్ళ నుంచి టిడిపి కంచుకోట అయిన చిన్నాపురం పంచాయితీలో దీర్ఘకాలిక సమస్య అయిన రైతులు భూసమస్యను టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎళ్ళ తరబడి గంటా ఇంటి చుట్టూ పార్టీ కార్యాలయం చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగినా పట్టించుకునే పరిస్థితి లేదు. వైసిపి ప్రభుత్వంలో అవంతి శ్రీనివాసరావు దగ్గరకు సమస్య తీసుకుని వెళ్ళగానే పైసా తీసుకోకుండా మా రైతులు భూ సమస్య పరిష్కారం చేసారనే సంతోషంతో అవంతి పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మునుపెన్నడూ లేని విధంగా భీమిలి ప్రజా నేత అవంతికి చిన్నాపురం వాసులు అంతులేని అభిమానం చూపించారు. 13వ రోజు ప్రచారంకి విచ్చేసిన అవంతి శ్రీనివాసరావుకి చిన్నాపురం పంచాయితీలో నాయకులు కార్యకర్తలు ప్రజలు సాంప్రదాయ సాంస్కృతిక నృత్యాలతో, డీజే మోతలతో, తప్పెడు గుళ్ళు ఆట పాటలతో, పూలవర్షంతో దారిపొడుగునా అడుగడుగునా ఘన స్వాగతం పలకడం చేశారు. ప్రచారంలో భాగంగా ఈ 5ఏళ్ళలో వైసిపి ప్రభుత్వం పాలనపై మీ అభిప్రాయం తెలుపమని అవంతి ప్రజలను అడగగా గత ప్రభుత్వాలు పాలనలో మేమంతా లంచాలు తో దళారీ వ్యవస్థతో నరకం చూశామని వైసిపి ప్రభుత్వం జగనన్న పాలనలో వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా మా వద్దకే ప్రతీ పథకం ప్రతీ సేవలు అందుతున్నాయని మా పంచాయితీలో మీరు మున్నెన్నడూ లేని విధంగా అభివృద్ధి చేశారని మళ్ళీ ముఖ్యమంత్రిగా జగనన్న మా భీమిలికి మీరే రావాలని కోరుకుంటున్నామని ముక్త కంఠంతో అవంతి పాలనా నాయకత్వంని బలపరిచారు. అనంతరం ప్రజలతో అవంతి మాట్లాడుతూ తన తండ్రి అయిన దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనను తన ఊపిరిగా చేసుకొని పేద బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధి శ్రేయస్సే ధ్యేయంగా ప్రజలు పక్షాన ఓ సైనికుడు లా పాలనతో పని చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని, వివక్ష చూపకుండా సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాకుండా అర్హత ఉండి కూడా ఏ ఒక్కరు ఏ కారణం చేతనైనా వివిధ సంక్షేమ పథకాలు పొందని అర్హులను జల్లెడ పట్టి మరీ ఏటా రెండు దఫాలుగా ఎలాంటి అవినీతి లంచం లేకుండా నేరుగా వారి ఖాతాల్లో కే జమ చేసే విధానం రాజకీయ చరిత్రలో ఒక్క వైసిపి పాలనలో నే చూస్తున్నాం అని, ప్రజలకు ఉచిత మెరుగైన వైద్యం, కార్పోరేట్ స్కూల్‌కి ధీటుగా ఉండే



విద్య, లంచం లేని వాలంటీర్లు ద్వారా నేరుగా అందే పాలన, మెండుగా పండే రైతన్నల పంట పండాలన్నా, ఇలా ప్రతీ సంక్షేమంతో కూడిన పాలన కావాలంటే ఆంధ్రప్రదేశ్‌కి మళ్ళీ జగనే రావాలి అంటూ ఈరోజుల్లో రాజకీయ పాలనలో వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టడంతో పాటు మాట ఇచ్చి మాట తప్పని నాయకత్వం ఒక్క జగనన్నలోనే చూసామని, ఓట్లు కోసం పని చేసే మనసు జగనన్న ది కాదని ప్రజలకు మంచి సేవలు అందించడమే ఆయన నాయకత్వంకి నిదర్శనం అని, మానవత్వం ఆయన కులం ప్రజాసేవ నాయకత్వం ఆయన పాలన ప్రస్థానం అని, నేను మీకు మంచి చేశాను అని మీకు అనిపిస్తే నాకు ఓటు వేసి గెలిపించండి అనే నాయకుడు దేశంలో ఎవరైనా ఉన్నారా అంటే అది కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని ఆయన పాలనలో ప్రతీ ఒక్కరు సంతోషంగా ఉన్నారని ఇది మరువకుండా రాబోయే ఎన్నికల్లో వైసిపి పార్టీ నా గెలిపించేలా ఫ్యాన్ గుర్తుపై ఓటేసి భీమిలిలో నన్ను ముచ్చటగా మూడోసారి– విశాఖ జిల్లా యంపి అభ్యర్థి బొత్సా ఝాన్సీని అఖండ మెజారిటీతో గెలిపించాలని అలాగే గెలుపుపు కై నాయకులు కార్యకర్తలు బాధ్యతతో పని చేయాలని పిలుపునిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం మండలం వైసిపి శ్రేణులు, ఆయా పదవుల్లో ఉన్న వారు, సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దాడి మాకు రాజకీయ గురువర్యులు

**కూటమి ఉమ్మడి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్**

అనకాపల్లి, మార్చి 30, ప్రభాతవార్త



తనకు రాజకీయ గురువు దాడి వీరభద్రరావు అని అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం తెదేపా, భాజపా జనసేన పార్టీల ఉమ్మడి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ అన్నారు టీడీపీ పార్టీ మాజీ మంత్రి దాడి వీరభద్రరావును ఆయన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈసందర్భంగా జరిగిన సమావేశంలో సీఎం రమేష్ మాట్లాడుతూ ముప్పైఏళ్లకిందట తాను రాజకీయల్లోకి ప్రవేశించేనాటికి వీరభద్ర రావు ఒకపెద్ద రాజకీయవేత్తగా ఉండేవారని అన్నారు. అశోక్ గజపతిరాజు రాష్ట్రంలో పెద్ద నాయకులుగా ఉండేవారని వారిని చూసి తాను ఎంతో నేర్చుకున్నానని అన్నారు. కూటమి అభ్యర్థిగా నిలుచున్న తనకు అందరి ఆశీర్వచనాలు అందజేయాలని కోరేందుకు తాను ఇక్కడికి వచ్చానన్నారు. తాను ఎంపీగా గెలిస్తే వీరభద్రరావు సలహాలు సూచనలు మేరకు తాను ముందుకు వెళతానని అన్నారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మాట్లాడుతూ రమేష్ రావడం ఉమ్మడి అభ్యర్థిగా నిల్చున్నారని మన మనిషి అని గెలిచిన తరువాత ఎంపిగా మనతోనే ఉంటారని ఎప్పుడు రమ్మంటే అప్పుడు వస్తారని అన్నారు తెదెపా భాజపా, జనసేన పార్టీలకు వేరువేరు ఎన్నికల కార్యాలయాలు ఉండరాదని అన్నింటికి కలిపి ఒకటే ఉమ్మడి కార్యాలయంలో ఏర్పాటు చేసు కోవాలని అన్నారు. అది కూడా తెదెపా, నియోజకవర్గం ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ, అధ్యక్షతన ఉండాలని చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ పి వి మాధవ్ మాట్లాడుతూ దాడి వీరభద్రరావు రాష్ట్రంలో పేరుపొందిన నాయకుడు నీతి నిజాయితి కలిగివన రాజకీయాలు చేశారన్నారు. తాను కూడా రాజకీయాల్లోకి ప్రవేశించిన తరువాత ఆయన్ని చూసి ఎంతో నేరు ్చకున్నానని చెప్పారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తెదేపా ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ జిల్లా భాజపా అధ యక్షులు ద్వారపూడి పరమేశ్వరరావు, కర్రి దివాకరరావు, కొణతాల సత్యనారాయణ మళ్ల సీతారాం కాండ్రేగుల కృష్ణ అప్పారావు,న వామాల కాశీ శిలపరశెట్టి బాబీ, కర్రి శివుడు కోట్ని ఉమ, భీశెట్టి హేమ ,విల్లూరి రాము దాడి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తా

విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త

శనివారం 52వ వార్డ్ ఎన్ ఏడి కొత్త రోడ్డులోని అంబేద్కర్ కాలనీలోని వైఎస్సార్సీపి కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశంలో వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ యలమంచిలి మున్సిపల్ చైర్మన్ పీలా రమాకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సమస్య నా సమస్యగా భావించి పరిష్కార ధ్యేయంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంలో అభివృద్ధి ఎలా ఉంటుందో చూపిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆల్ఫా కృష్ణ, వార్డు అధ్యక్షులు జియ్యాని మారుతి, విజయ్, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.



# టిడిపి విశాఖ జిల్లా పార్టీ కార్యాలయం బకాయిల చెల్లింపు

జగదాంబ, మార్చి 30, ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ జిల్లా పార్టీ కార్యాలయం నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస్తిపన్ను మొత్తం రూ.4,10,972 నగదు మొత్తాన్ని ఈనెల 30న శనివారం చెల్లించింది. క్రమశిక్షణ గల పార్టీగా ఈ బకాయి మొత్తాలను నగరపాలక సంస్థకు చెల్లించినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

## సంకు వెంకటేశ్వరరావును కలిసిన జనసేన బీజేపీ టిడిపి ఉమ్మడి అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు



మాధవధార, మార్చి 30, ప్రభాతవార్త

జనసేన పార్టీ సీనియర్ నాయకుడు మెగా కుటుంబానికి అత్యంత సన్నిహితులు సంకు వెంకటేశ్వరరావు స్వగృహంలో జనసేన బీజేపీ, టీడీపీ ఉమ్మడి అభ్యర్థి విష్ణు కుమార్ రాజు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వారికి వెంకటేశ్వరరావు పూర్తి మద్దతు తెలిపారు. వారి విజయానికే కృషి చేస్తానని వారికి మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నేత డా.బొడ్డేపల్లి రఘు, టీడీపీ 50వ వార్డు ప్రెసిడెంట్ సనపల వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు పార్టీ పేరిట కరపత్రం కలకలం..

ఏటపాక, మార్చి 30, ప్రభాతవార్త



మావోయిస్టు పార్టీ పేరిట కరపత్రాలు కలకలం రేపాయి. ఆంధ్ర, తెలంగాణ సరిహద్దు కన్నాయిగూడెం వద్ద శనివారం నడిరోడ్డుపై మావోయిస్టుల కరపత్రాలు లభ్యమయ్యాయి. కరపత్రాల్లో ఆదివాసీలను విధ్వంసం చేసే విధ్వంస దేశ, విదేశీ బహుళజాతి కార్పొరేట్, కంపెనీల మైనింగ్స్, ప్లాంట్లు, రోడ్లు, డ్యాంలు, టైగర్ జోన్‌లు, అభయారణ్యాలు వంటి ప్రాజెక్టులను నిలిపి వేయాలని మావోయిస్టులు హెచ్చరించారు. భద్రాద్రి కొత్తగూడెం, అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ మావోయిస్టు పార్టీ పేరుతో కరపత్రాల్లో డిమాండ్ చేశారు. ఆదివాసీల స్వయం ప్రతిపత్తి, చట్టాలకు భంగం కలిగించే, ఉద్యమాలను అణచివేసే కార్పొరేట్ సెక్యూరిటీ పోలీస్ క్యాంపులను, పారామిలటరీ, స్పెషల్ బలగాలను ఎత్తివేయాలని, లేని పక్షంలో ప్రతీకార చర్యలు తప్పవని మావోల కరపత్రాలలో హెచ్చరించారు.

## జనసేన, తెదేపా సంబంధించిన నాయకులు వైఎస్సార్సీపీ పార్టీలోకి వలసలు



యలమంచిలి, మార్చి 30, ప్రభాతవార్త

యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు సమక్షంలో అచ్యుతాపురం మండలం బోడపల్లి పంచాయితీలో ప్రతిష్ఠ తెలుగుదేశం జనసేన పార్టీల నుండి సుమారు 50కుటుంబాలు వైఎస్ఆర్సీపీ పార్టీలోని జాయిన్ అయ్యారు. ఎమ్మెల్యే న్యూ వి.రమణమూర్తి రాజు సమక్షంలో బోడేపల్లి గ్రామ సర్పంచ్ గండి బోయిన వెంకట్, మాజీ సర్పంచ్ కర్రీ అప్పారావు, వైస్ సర్పంచ్ చొప్ప గురునాథ్, చూడమాంబిక టెంపుల్ చైర్మన్ పితాని చిరంజీవి, క్యాషియర్ వడిసెల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. వీరందరికీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు వీరిలో తెలుగుదేశం పార్టీకి చెందిన పదవ వార్డ్ మెంబర్ పట్నాల రాజు నాలుగో వార్డ్ మెంబర్ కాకి లక్ష్మీ కల్లుగీత కార్మికుల మండల సెక్రెటరీ కాకి రమణ పితాని లక్ష్మీకాంతం పోలవరపు గోవింద్, అప్పారావు వారి కుటుంబ సభ్యులు జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే యువి రమణ మూర్తిరాజు పరిపాలన విధానం నచ్చి పార్టీలో చేరుతున్నామని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో యువి రమణమూర్తి రాజును గెలిపించుకుంటామని అన్నారు. అచ్యుతాపురం యలమంచిలి మండలాల ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## కళ్యాణ వెంకటేశ్వరుడిని కనులారా గాంచే... పోటెత్తిన భక్తులు



నక్కపల్లి, మార్చి 30, ప్రభాతవార్త

ఉపమాక క్షేత్రంలో కళ్యాణ వెంకటేశ్వరుడిని దర్శించుకోవడానికి శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ భక్తులు ఉపమాక తరలివచ్చారు. కొండపై వున్న స్వామి నిజరూపానికి ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనేక మంది భక్తులు గరుడాద్రిపై వెలసిన స్వామి నిజరూపాన్ని దర్శించుకున్నారు. కింద ఆలయంలో ఉభయ దేవేరులతో కూడిన కళ్యాణ వెంకటేశ్వరుడిని కనులారా చూసేందుకు భక్తులు తరలివచ్చారు. కింద ఆలయంలో భక్తులు క్యూ లైన్లన్నీ భక్తులతో నిండిపోగా, ఆలయ అస్థానమండపం చుట్టూ భక్తులు క్యూలో వేచి వుండాల్సివచ్చింది. భక్తుల గోవింద నామస్మరణతో ఆలయం మార్మోగింది. ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాద చార్యులు, అర్చకులు పీసపాటి శేషాచార్యులు, భాగవతం సాయి గోపాలాచార్యులు పూజా కార్యక్రమాలు చేశారు.

## రామాలయ ప్రతిష్ట కార్యక్రమంలో వంగలపూడి అనిత

నక్కపల్లి, మార్చి 30, ప్రభాతవార్త



మండలంలోని డిఎల్ పురం గ్రామంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన రామాలయ ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమం శనివారం వేలాది మంది భక్తుల నడుమ ఘనంగా జరిగింది. ఈ ఆలయ ప్రతిష్ఠ సందర్భంగా రాష్ట్ర టిడిపి తెలుగు మహిళా అధ్యక్షురాలు, ప్రస్తుత పాయకరావుపేట టిడిపి అభ్యర్థి వంగలపూడి అనిత పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి పరిశీలకులు యనమల కృష్ణుడు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వీరికి ఆలయ నిర్వాహకులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ నిర్వాహకులు అనితమ్మ, కృష్ణుడు, మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్‌లను సత్కరించారు. అనంతరం స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

## రామాలయ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కంబాల



నక్కపల్లి, మార్చి 30, ప్రభాతవార్త

మండలంలోని డిఎల్ పురం గ్రామంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన రామాలయ ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమం శనివారం వేలాది మంది భక్తుల నడుమ ఘనంగా జరిగింది. ఈ ఆలయ ప్రతిష్ఠ సందర్భంగా రాజం శాసనసభ్యులు ప్రస్తుత పాయకరావుపేట వైకాపా అభ్యర్థి కంబాల జోగులు రాష్ట్ర రావు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణతోపాటు పలువురు వైకాపా నాయకులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ నిర్వాహకులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ నిర్వాహకులు కంబాల జోగులతోపాటు రామకృష్ణలను సత్కరించారు. అనంతరం స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

## టిడిపిలోకి ఇందుకూరి నాగమణి రాజు

నక్కపల్లి, మార్చి 30, ప్రభాతవార్త



మండలంలోని నెల్లిపూడి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఇందుకూరి నాగమణి రాజు టిడిపిలో చేరారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో శనివారం పాయకరావుపేటలో జరిగిన కార్యక్రమంలో నాగమణి రాజును పార్టీలోకి రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు, పాయకరావుపేట నియోజకవర్గ అభ్యర్థి వంగలపూడి అనిత అభినందించి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

## నేడు విద్యుత్ బిల్లులు చెల్లించుకోవచ్చు : ట్రాన్స్‌కో అధికారులు

నక్కపల్లి, మార్చి 30, ప్రభాతవార్త

డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఏపి లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 31న ఆదివారం విద్యుత్ చార్జీలు వసూలు కేంద్రాలు యథావిధిగా పనిచేస్తాయని దీన్ని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశం వినియోగించుకొని తమ కరెంటు బిల్లులు చెల్లించుకోగలరని కె.రాజశేఖర్ అనకాపల్లి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆపరేషన్ కె.రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి ఏఈ కృష్ణ ఉన్నారు.

## గాజువాక అభివృద్ధికి మరింత కృషి



గాజువాక, మార్చి 30, ప్రభాతవార్త

జీవీఎంసీ 74వ వార్డు విశాఖ జిల్లా వైఎస్ఆర్ టీయూసీ సి.ప్రధాన కార్యదర్శి నక్క వెంకట రమణ స్వగృహం వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో శనివారం ఆత్మీయ కలయిక ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ మా కుటుంబంతో ఎల్లగాకే ఇంతవరకు సత్సం సంబంధాలు కలిగిఉన్నారో అదే ఆదరణ తనపై చూపాలని అన్నారు. నక్క వెంకటరమణతో పాటు పలువురు సీనియర్ నాయకులు పాత పరిచయాలని కూడా ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అభివృద్ధిలో నాగిరెడ్డి సలహా సూచనల మేరకు గాజువాక ను మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. నక్క వెంకటరమణ, 71వ వార్డు కార్పొరేటర్ రాజన రామారావు, గొంచేశ సత్యారావు, దల్లి పైడికొండ, సంపంగి ఈశ్వరరావు, తోకల అప్పారావు, పిల్లా రెడ్డి, ములకలపల్లి వెంకటేష్, కాకినాడ పెంటారావు, రెడ్డి జగన్నాథం, మాడ్సి రాము, నమ్మి నూకరాజు, కురందాస్ వంశీ, వియ్యపు చంద్రరావు, మొల్లి ఈశ్వరరావు, నక్క అప్పారావు, నక్క ముత్యాలు, గొలగాని అప్పారావు, మొల్లి రాజు, గొలగాని శ్రీను, డి.నాయుడు, అంకడాల రవి, ఎస్ రాముకృష్ణ, మొల్లి అత్తా రావు, పంచదార సింహాద్రి, ఒలేటి నూకరాజు, సమ్మిడి ఆనంద్, నక్క తాతారావు, గోకాడ తాతారావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు అరికట్టేందుకు పూర్తి సహకారం : సీఐ



నక్కపల్లి, మార్చి 30, ప్రభాతవార్త

ఆడపిల్లలకు వివాహ వయసు రాకుండా బాల్య వివాహాలు చేసేటట్లు ప్రయత్నిస్తే వాటిని కలిసి కట్టుగా నివారించేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని అవసరమైతే తల్లిదండ్రులకు పూర్తిస్థాయిలో కౌన్సిలింగ్ ఇద్దామని, శనివారం ఆయనను స్థానిక పోలీస్ స్టేషన్లో కలిసిన ఐసిడిఎస్ ఉద్యోగులతో నక్కపల్లి సిఐ విజయ్ కుమార్ అన్నారు. ఐసిడిఎస్ పరిపాలన అధికారిని కే.లలిత ఆధ్వర్యంలో విఆర్ఓ రాజు, ఎన్జీవో ఉద్యోగిని అమ్మాజీలు కలసి నక్కపల్లి మండలం చేరిక కొత్తూరు గ్రామంలో ఒక బాల్య వివాహం జరుగుతుందనే సమాచారం మేరకు సీఐ విజయ్ కుమార్‌ను కలసి మాట్లాడారు. పరిస్థితిని వివరించారు. తల్లిదండ్రులు కౌన్సిలింగ్ ఇచ్చినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆయన దృష్టిలోకి తీసుకొచ్చారు. మా సహకారం ఉంటుందని నిబంధనలను అతిక్రమించిన వారిపై చర్యలు తప్పని హెచ్చరించారు. కే.లలిత, సెక్రటరీ రాజు, ఎన్జీవో అమ్మాజీలు కలిసి ఇటీవల జరిగిన ఐదు వివాహాల విషయంలో కౌన్సిలింగ్ ఇచ్చిన మేరకు వారు అంగీకరించి వివాహాలు రద్దు చేసుకున్న పరిస్థితులను సిఐ వివరించారు. మధ్యాహ్నం సీఐని కలిశారు. బాల్య వివాహాన్ని ఆపేందుకు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని నిర్ణయించి నక్కపల్లి సిఐ విజయకుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది కొత్తూరు గ్రామానికి వెళ్లారు. అనంతరం గుడిచర్ల ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాల నిర్మూలనపై కే.లలిత ఆధ్వర్యంలో ఎస్సై గఫూర్ పలు సూచనలు జరిగే పరిణామాలు తెలిపారు.

## ఏప్రిల్ 1 నుండి పది మూల్యాంకనం

### జిల్లా కలెక్టర్ చొరవతో తొలిసారిగా పది మూల్యాంకన : డి.ఇ.ఓ పి.బ్రహ్మాజీ

పాడేరు, మార్చి 30, ప్రభాతవార్త



ఈ నెల ఒకటవ తేదీ నుంచి జిల్లా కేంద్రంలో పది పరీక్షా పత్రాల మూల్యాంకనం ప్రారంభమవుతుందని జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీ అన్నారు. స్థానిక తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. పది మూల్యంకన ఏర్పాట్లను సహాయ సంచాలకులు వినయ్ మోహన్, ప్రభుత్వ పరీక్షల సహాయ కమీషనర్ శశి కుమార్ కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పి.బ్రహ్మాజీ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత వారి చొరవతో మొట్టమొదటి సారిగా జిల్లాలో పది మూల్యాంకన జరుగుతోందని చెప్పారు. రాష్ట్రంలో 25 జిల్లాలలో మూల్యంకన ప్రక్రియ నిర్వహించడానికి ప్రభుత్వం నిర్దేశించిందని జిల్లా కలెక్టర్ అల్లూరి సీతారామ రాజు జిల్లాలో పది మూల్యాంకన చేపట్టాలని కోరగా స్థానిక తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఏప్రిల్ 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఐదు సబ్జెక్టుల పది జవాబు పత్రాల మూల్యాంకన చేయడం జరుగుతుందన్నారు. ఇక్కడ మూల్యాంకన నిర్వహించడానికి రెగ్యులర్ విద్యార్థులు, ప్రైవేటు విద్యార్థులకు సంబంధించిన 90వేల జవాబు పత్రాలను కేటాయించారని చెప్పారు. మూల్యాంకునకు 520 మంది ఉపాధ్యాయులను, సిబ్బందిని కేటాయించారని పేర్కొన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు వారి ఆదేశాల మేరకు మూల్యాంకన కేంద్రంలో తాగునీరు సదుపాయాలు, వైద్య సౌకర్యం ఏర్పాటు చేసామని స్పష్టం చేసారు. మూల్యాంకన కేంద్రం వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసామని చెప్పారు. పారదర్శకంగా మూల్యాంకన నిర్వహిస్తామని అన్నారు.

నేడు విద్యుత్ బిల్లులు కట్టించుకునే కేంద్రాలు తెరిచి ఉంటాయి

## నేడు తెరిచి ఉంచనున్న కరెంట్ బిల్లుల కేంద్రాలు: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎవిఎన్ఎం అప్పారావు

పాడేరు, మార్చి30, ప్రభాతవార్త

ఏ.పీ.ఈ.పీ.డీ.సీ.ఎల్. పాడేరు డివిజన్ పరిధిలో గల అన్ని కార్యాలయాలు, కరెంట్ బిల్లులు కట్టించుకునే కేంద్రాలు ఈ నెల 31న (ఆదివారం) కూడా తెరిచి ఉంచనున్నామని దీనిని వినియోగదారులు సద్వినియోగం చేసుకోగలరని ఏ.పీ.ఈ.పీ.డీ.సీ.ఎల్ పాడేరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎవిఎన్ ఎం.అప్పారావు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు అందరూ గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.

## వైసీపీ కార్యాలయాన్ని ప్రారంభించిన వైవీ సుబ్బారెడ్డి



గాజువాక, మార్చి 30,ప్రభాతవార్త

గాజువాక చెట్టివానిపాలెంలో ఏర్పాటు చేసిన గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ ఎన్నికల ప్రధాన కార్యాలయాన్ని, ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు 500 మంది జనసేన పార్టీకి చెందిన కార్యకర్తలు, నాయకులు వైవీ. సుబ్బారెడ్డి, మంత్రి అమర్నాథ్ సమక్షంలో వైసీపీలో చేరారు. అనంతరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. గాజువాక అభ్యర్థి గుడివాడ అమర్నాథ్. గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, మాజీ శాసనసభ్యులు తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకటరామయ్య, నాయకులు మొల్లి చిన్నయాదవ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్నబాబు కక్ష సాధింపులే విజయకుమార్ విజయాన్ని చేకూరుస్తాయి


### మండల జనసేన పార్టీ అధ్యక్షులు పరుశురాం

మునగపాక, మార్చి 30, ప్రభాతవార్త



ఎమ్మెల్యే కన్నబాబురాజు జనసేన పార్టీ జన సైనికులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పై చేపడుతున్న కక్ష సాధింపు చర్యలే కూటమి పొత్తులో భాగంగా అసెంబ్లీకి పోటీ చేస్తున్న యలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ అధ్యక్షులు సుందరపు విజయ్‌కుమార్‌కు మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో అఖండ విజయాన్ని చేకూరుస్తాయని మునగపాక మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం ఇవ్వమన్న జగన్ ఆంధ్ర రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని అన్నారు. తల్లి చెల్లెళ్లపై కక్ష సాధింపు చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి జగన్‌ను రాష్ట్ర ప్రజలు ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మండలంలో జనసేన పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక స్థానిక ఎమ్మెల్యే కన్నబాబురాజు జన సైనికులను బెదిరింపులకు గురిచేస్తున్నారన్నారు. పల్లపు ఆనందపురం మాజీ ఉప సర్పంచ్ అల్లవరపు రమణబాబుపై ఆగ్రహంతో అమూల్ పాలకేంద్రాన్ని గత మూడు రోజులగా మూసి వేసి పాడి రైతులకు తీవ్రనష్టాన్ని చేకూర్చారన్నారు. రానున్న ఎన్నికల్లో ఒక్క మునగపాక మండలం నుండే సుమారు జనసేన పార్టీకి 10,000 ఓట్ల మెజార్టీ వస్తుందని మండల జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కాళ్ళ చంద్రమోహన్ అన్నారు. మహిళలను అన్ని రంగాల్లో అణచివేసిన జగన్ ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారని మండల జనసేన వీర మహిళ సరోజినీ అన్నారు.

## సుందరపు సమీక్షంలో వైకాపా నుండి జనసేనలో 30 మంది చేరిక



మునగపాక, మార్చి 30, ప్రభాతవార్త

మండలంలో నాగులపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన వైసీపీ కార్యకర్తలు 30 మంది యలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి సుందరపు విజయకుమార్ సమక్షంలో వీర మహిళ కె.సరోజినీ, డొక్కా మురళి ఆధ్వర్యంలో మునగపాక జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం చేరారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని రోడ్డు ఇరువైపులా గోతులు తవ్వేసి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జనపరెడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరుశురాం,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏవి సత్యనారాయణ, కాళ్ల చంద్రమోహన్, ఆడారి శ్రీకాంత్, అల్లవరపు రమణబాబు, మాజీ సర్పంచ్ బాబ్జి,మాజీ సర్పంచ్ కారెడ్ల ప్రకాష్, మునగపాక గ్రామ అధ్యక్షులు సూరిశెట్టి అప్పలనాయుడు, వీర మహిళ సరస్వతి అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

## లింగంపేట నూకాలమ్మ తల్లి గరగల ఊరేగింపు

గొలుగొండ, మార్చి 30, ప్రభాతవార్త



లింగంపేట శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారి గరగల ఊరేగింపు లింగంపేట నుండి శనివారం ప్రారంభమైంది. స్థానిక నాయకులు పాల్గొని గరగల ఊరేగింపు ప్రారంభించారు. లింగంపేటలో ప్రారంభమై చోద్యం కూడలి మీదుగా కొత్తమల్లంపేట, చిన్నయ్యపాలెం మీదుగా గొలుగొండ చేరుకున్నాయి. మహిళలు పెద్దఎత్తున హారతులు పట్టి అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించారు. నీళ్ల దారులతో రోడ్డంతా అమ్మవారికి శాంతి చేస్తూ రోడ్డు పొడవునా నడిపించారు. కొత్త అమావాస్యకు ముందు గరగల ఊరేగింపు ప్రారంభం కావడం ఆనవాయితీగా వస్తుంది. కుంత్సం కుటుంబీకులకు ఇలవేల్పుగా ఉన్న నూకాలమ్మ తల్లి ప్రతి ఏడాది లింగంపేట నుంచి గొలుగొండ చేరుకుంటుంది. అమ్మవారి జాతర గరగలు ఊరేగింపు అన్ని గ్రామాలను కలుపుకుంటూ తిరిగి అమ్మవారి ఆలయానికి కొత్త అమావాస్య నాటికి చేరుకుంటాయి. వైసిపి నాయకులు, గ్రామ గ్రామాన అమ్మవారి భక్తులు ఊరేగింపులో పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి ముఖ ద్వారం స్థాపన



అనకాపల్లి, మార్చి 30, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఇలవేల్పు కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో శనివారం శోభకృత్ నామ సంవత్సర ఉత్తరాయణం శిశిర ఋతువు పాల్గొనమాసం బహుళపక్షం పంచమి నాడు అమ్మవారి ముఖ ద్వారం స్థాపన కార్యక్రమం చేపట్టారు. దేవాలయం పునర్నిర్మాణంలో ఘట్టం శ్రీ అమ్మవారి ముఖద్వారం స్థాపన చేయడం కార్యక్రమంలో అలయ సహాయ కమిషనర్ బండార్ ప్రసాద్, అర్చకులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో ఓటు వేసేందుకు దివ్యాంగులు, వృద్ధులకు తగిన సౌలభ్యం



### జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, మార్చి 30, ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికలలో అర్హులందరూ వోటు హక్కు వినియోగించు కునేందుకు అవసరమైన సౌకర్యాలు, సౌలభ్యం కల్పించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి తెలిపారు. శనివారం కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటువంటి సౌలభ్యం తప్పక వినియోగించుకునే విధంగా వృద్ధులు, దివ్యాంగులకు క్షుణ్ణమైన అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆయా వర్గాలకు చెందిన అధికారులు, సంస్థల ప్రతినిధులు ఎన్నికల యంత్రాంగానికి తమవంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. 85 సం.లు నిండిన వృద్ధులు, పోలింగ్ బూత్‌నకు వచ్చేందుకు వీలుకాని దివ్యాంగులు వారి ఇంటివద్దే వోటుహక్కు వినియోగించుకునే సౌకర్యాన్ని వినియోగించుకు నేలా చూడాలన్నారు. ఈ ప్రక్రియకు ముందుగా ఫారం-20లో బిఎల్వో ద్వారా దరఖాస్తు చేసి అనుమతి తీసుకోవాలన్నారు. మొబైల్ యాప్ ద్వారా కూడా ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అయితే ఒకసారి అనుమతి పొందినట్లయితే ఇంటివద్దే వోటు చేయవలసి వుంటుందన్నారు. దివ్యాంగులకు సహాయకుల విషయంలో కుడా ఇవే షరతులు వర్తిస్తాయని తెలిపారు. అయితే ఈ వోటింగ్ ప్రక్రియ వలన రహస్య వోటింగ్‌కు భంగం కలుగదని వివరించారు. అంధుల సౌకర్యం కొరకు బ్రెయిలీ లిపిలో వుండే మోడల్ బ్యాలట్ పేపరు, ఒరిజనల్ బ్యాలట్ పేపరు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. సహాయకుల విషయంలో రాజకీయ పార్టీల ప్రమేయం ఏమాత్రం వుండదన్నారు. ఈ విషయమై పి.వో.లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. డిఎంఅండ్ హెచ్‌వో డా.ఎ.హేమంత్, డి.ఈ.వో. ఎం.వెంకట లక్ష్మమ్మ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి అజయ్‌బాబు, దివ్యాంగ శాఖ ఎ.డి. జివిబి జగదీష్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, ఎమ్.వి.ఎస్.ఎస్. అధ్యక్షులు పి.ఎస్.టి. పట్నాయక్, బిసిటి కార్యదర్శి బి.శ్రీరామమూర్తి, వి.సి.ఎ.పి.అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియలో జోనల్ అధికారులు అప్రమత్తం : జిల్లా కలెక్టర్ ఎం.విజయసునీత

పాడేరు, మార్చి30, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికలను విజయవతంగా నిర్వహించడానికి సెక్టోరల్ అధికారులు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత స్పష్టం చేశారు. కలక్టరేట్ సమావేశం మందిరంలో పాడేరు అసెంబ్లీ నియోజక వర్గం సెక్టోరల్ అధికారులకు ఎన్నికల ప్రక్రియపై ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులు నిర్వహించవలసిన విధి విధానాలపై తగుసూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి ఎన్నికల సామగ్రి, ఓటింగ్ యంత్రాలు, ఎన్నికల సిబ్బందిని సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేర్చవలసిన బాధ్యత సెక్టార్ అధికారులపైన ఉందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ అదనపు పోలీసు బలగాలను నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలను చేపట్టాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, త్రాగునీటి సదుపాయాలు సమకూర్చాలన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలుచేయలన్నారు. ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. సెక్టోరల్ అధికారులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి సమస్యాత్మక ప్రాంతాలు, సమస్యలు సృష్టించే వారిని ముందుగానే గుర్తించి నివేదించాలన్నారు. సెక్టోరల్ అధికారులకు మేజిస్ట్రీరియల్ వి.వి.పాట్‌లు, కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్ మార్చవలసి వస్తే తప్పనిసరిగా మాక్ పోలింగ్ నిర్వహించాల్సిందేనని కలక్టర్ స్పష్టం చేశారు. పాడేరు రిటర్నింగ్ అధికారి భావన వశిష్ట్ మాట్లాడుతూ, రిసెప్షన్ కేంద్రం మార్గం ఇరుకుగా ఉన్నందున పోలింగ్ అనంతర సామగ్రిని ప్రవేశ ద్వారం వరకు తీసుకు వచ్చి వెంటనే సంబంధిత వాహనాన్ని పార్కింగ్ ప్లేస్‌కు తరలించాలని, సామగ్రి తీసుకోవటానికి ఏర్పాటు చేసిన కౌంటర్లలో దేనికి సంబంధించిన కౌంటర్లలో వాటిని అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.పద్మావతి, స్పెషల్ డిప్యూటీ కలక్టర్లు వివిఎస్. శర్మ, పి.అంబేద్కర్, పాడేరు నియోజకవర్గం సెక్టార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు విధేయత చూపుతూ.. ప్రజలకు మభ్యపెడుతున్న ప్రజా ప్రతినిధులు

### గిరిజన హక్కులకై నోరు మెదపకుండా మౌనం దాల్చడం సమంజసమేనా?

### -గిరి జనజాగృతి సమన్వయ సమితి అధ్యక్షుడు ముర్ల వెంకటరమణ



గూడెంకొత్తవీధి, మార్చి 30, ప్రభాతవార్త

ఆదివాసీల హక్కులను కాపాడాల్సిన ప్రజా ప్రతినిధులు పార్టీలకు విధేయత చూపుతూ గిరిజన ఓటర్లకు మభ్యపెడుతూ నిలువెత్తు మోసానికి పాల్పడుతున్నారని గిరి జనజాగృతి సమన్వయ అధ్యక్షుడు ముర్ల వెంకటరమణ అన్నారు. పార్టీలలో పదవుల కోసం పాకులాడే నాయకులు తీరా గెలిచిన తర్వాత ఓట్లు వేసి గెలిపించిన ప్రజా సమస్యలను గాలికొదిలేయడం సమంజసమేనా అంటూ గిరిజన ప్రజా ప్రతినిధులను ఆయన ప్రశ్నించారు. గిరిజన ప్రాంతాలలో గిరిజన హక్కులు పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో గిరిజన ప్రజానికం తీవ్రంగా నష్టపోతున్నారని ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగులు అధికమవుతున్నారని వాపోయారు. చట్టసభలలో తమ హక్కుల రక్షణకై గొంతు విప్పాల్సిన ప్రజా ప్రతినిధులు మౌనం దాల్చడం సబబు కాదని ప్రజా ప్రతినిధుల మౌనం భావితరాల భవిష్యత్తుకు తీరని నష్టాన్ని కలిగించే అవకాశం ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసి స్వప్రయోజనాల కోసం రాజకీయ పార్టీలకు విధేయులుగా ఉంటూ గిరిజన హక్కుల రక్షణకు భంగం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలకు ప్రభుత్వాలకు వారధులుగా పిలువబడే ప్రజా ప్రతినిధులు మౌనం వీడి హక్కుల రక్షణకై గొంతు విప్పాలని పూర్తిస్థాయి చట్టాలు అమలుకై తమవంతు కృషి చేసి భావితరాల బంగారు భవిష్యత్తుకు వారధులు కావాలని ఆయన కోరారు.


## సమైక్యతను చాటిన ఇఫ్తార్ విందు

గాజువాక, మార్చి 30, ప్రభాతవార్త



ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం సందర్భంగా గాజువాకలోని మసీదులు ప్రత్యేక ప్రార్థనలు, ఇఫ్తార్ విందులతో కళకళలాడు తున్నాయి. గాజువాక కణితి రోడ్డులో మదీనా మసీదు, మదీనా యూత్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. సౌత్ ఏసీపీ టి.త్రినాథ్ ముఖ్య అతిథిగా హాజరై ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సమైఖ్యను చాటుతూ ముస్లింలు రంజాన్ మాసంను ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని చెప్పారు. తరలివచ్చిన ముస్లిం సోదరులు ప్రార్థనలు చేసి ఇఫ్తార్ విందును స్వీకరించారు.

## అనకాపల్లి విద్యార్థినులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి




నర్సీపట్నం, మార్చి 30, ప్రభాతవార్త

విద్యార్థినులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జీ.గీతాకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద విశాఖలో రూపశ్రీ ఆత్మహత్య చేసుకోవడాన్ని నిరశిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గీతాకృష్ణ మాట్లాడుతూ విశాఖలోని చైతన్య విద్యాసంస్థలు వేధింపులు వల్లే రూపశ్రీ ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులపై అక్కడ ఉన్న విద్యా సంస్థలు ఇంత దారుణానికి దిగజారారన్నారు. రూపశ్రీ కుటుంబాన్ని అదునకొని న్యాయం చేయాలని, అలాగే విద్యాసంస్థలపై, అలాగే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల సెక్రెటరీ రాజు, మహిళా కన్వీనర్లు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 1 నుంచి పాలీసెట్ ఉచిత కోచింగ్

నర్సీపట్నం, మార్చి 30, ప్రభాతవార్త

రాష్ట్రంలో గల ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ నందు ప్రవేశాల కొరకు జరుగుతున్న పాలీసెట్ 2024 ప్రవేశ పరీక్షలో భాగంగా నర్సీపట్నం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏప్రిల్ 1వ తేదీ నుడి పాలీసెట్ ఉచిత కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ జివి.రామచంద్రరావు తెలిపారు. కావున 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వివరాలకు 7993320634, 9494420962, 8106846727, 9912043417 సూచించారు.

# ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలి




**తహాశీల్ధారు డి.వి.సత్యనారాయణ**

రాజవొమ్మంగి, మార్చి 30, ప్రభాతవార్త

ఓటుహక్కును ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి తహాశీల్ధారు డి.వి.సత్యనారాయణ ఓటర్లకు తెలిపారు. శనివారం రాజవొమ్మంగి మండలం తంటికొండ పంచాయతీ వట్టిగడ్డ, తంటికొండ గ్రామాల్లో ఓటుహక్కుపై కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా తహాశీల్ధారు మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, పోలింగ్ కేంద్రాలు వద్ద ఓటర్లకు కావాల్సిన త్రాగునీరు, దివ్యాంగులకు వీల్‌చైర్లు, ర్యాంపులు వంటి సౌకర్యాలు ఉన్నాయన్నారు. కొత్త ఓటు నమోదు, ఓటర్ల పేర్లులో తప్పులు ఉంటే సరి చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. సాక్ష్యం అనే యాప్‌పై తహాశీల్ధారు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో తహాశీల్ధారు డి.వి.సత్యనారాయణ, విఆర్వో భారతి, బియల్‌ఓలు బాలురెడ్డి, వెంకటేష్, మహిళా పోలీసు శిరీష, ఓటర్లు పాల్గొన్నారు.

# వాహనాలపై పార్టీలు స్టిక్కర్లు లేకుండా చర్యలు చేపట్టండి

**యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు**

రాజవొమ్మంగి, మార్చి 30, ప్రభాతవార్త



ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపద్యంలో అన్ని వాహనాలపై పార్టీల గుర్తులుతో ఉన్న స్టిక్కర్లు లేకుండా తగు చర్యలు చేపట్టాలని అల్లూరి జిల్లారాజవొమ్మంగి యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు అన్ని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ గ్రేడ్.5 కార్యదర్శులను ఆదేశించారు. శనివారం రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో ఎన్నికల కోడ్‌పై సమావేశం జరిగింది. ఈసందర్భంగా యంపిడిఓ మాట్లాడుతూ గ్రామాల్లోఎక్కడా పోస్టర్లు, బ్యానర్లు ఉండకుండా చూడాలన్నారు. ప్రతీ గ్రామంలో త్రాగునీటి సమస్య రాకుండా ముందుగా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎండలు పెరుగుతున్న రీత్యా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు మల్లేశ్వరరావు,కోటేశ్వరరావు,వంశీ,రొంగల కిషోర్,పావని,నాగూర్‌వల్లీ, కృష్ణ మూర్తి, కోనేటి రాంబాబు, సూరిబాబు శ్రీనివాస సుబ్రమణ్యం,సచివాలయ గ్రేడ్.5కార్యదర్శులు వెంకట రమణ,గోవిందరాజులు,శ్రీనివాస్,బాలురెడ్డి,ప్రసాద్,అన్ని సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# దోమలు మందు పిచికారీపై ముందుగా గ్రామాల్లో తెలుపండి

**మలేరియా సబ్ యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్**



రాజవొమ్మంగి, మార్చి 30, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పిహెచ్‌సిలో డా.ఎన్.యామిని ప్రియ, డా.జి.నాగార్జున అధ్యక్షతన దోమలు మందు పిచికారీపై సమావేశం జరిగింది. శనివారం జెడ్డంగి పిహెచ్‌సిలో జరిగిన వైద్యసిబ్బందితో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్ మాట్లాడుతూ రాబోయే సీజనులో కురిసే వర్షాలు వలనదోమలు పెరిగే అవకాశం ఉందన్నారు. జెడ్డంగి పిహెచ్‌సి పరిధిలో ఎంపిక చేసిన ఆరు గ్రామాల్లో జరిగే పిచికారీపై గ్రామాల్లో ఇంటింటా ముందుగా తెలుపాలన్నారు. దోమలు వలన వచ్చే వ్యాధులుపై మరింత అవగాహన కల్పించాలన్నారు. నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. పిచికారీ జరిగే గ్రామాల వివరాలను ప్రసాద్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో డా.ఎన్.యామినిప్రియ, డా.జి.నాగార్జున, యంపిహెచ్ఇఓ లక్ష్మణరావు, హెల్త్ విజిటర్లు డి.చిన్నయ్యమ్మ, బి.వి.రమణ, యం.టియస్. పల్లాల సోమరాజురెడ్డి, హెల్త్‌అసిస్టెంట్లు కంచెం శ్యామూల్, సింగిరెడ్డి పద్ధరాజు, కోండ్ల రాజబాబు, ఎఎన్ఎమ్‌లు కొప్పు శేషారత్నం, జి.నూకరత్నం, యం.యల్.హెచ్‌పిలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు. లాగరాయి పిహెచ్‌సిలో డా.కె.ఉషశ్రీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ పల్లాల సోమరాజురెడ్డి మాట్లాడుతూ మలేరియా వ్యాధి నిర్మూలనలో ప్రతీ ఒక్కరూ దోమతెరలను వినియోగించాలన్నారు. ఎంపిక చేసిన గ్రామాల్లో జరిగే దోమలు పిచికారీపై వివరించారు. మలేరియా నిర్ధారణకు జరిగే రెండు రకాలు రక్తపరీక్షల్లో మందులను ఎన్ని రోజులు పాటు వాడే పద్ధతిని తెలిపారు. వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు తెలుపాలని డా.కె.ఉషశ్రీవైద్యసిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో సిహెచ్ఓ దైవకృపాచార్యులు, రామిరెడ్డి, ఎఎన్ఎమ్‌లు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

# చీడిపాలెంలో వైద్యశిబిరం

రాజవొమ్మంగి, మార్చి 30, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం లాగరాయి పిహెచ్‌సి పరిధిలో గల గదుఓకుర్తి పంచాయతీ చీడిపాలెం గ్రామంలో శనివారం పిహెచ్‌సి డా.కె.ఉషశ్రీ ఆద్వర్యంలో వైద్యశిబిరం జరిగింది. యం.యల్.హెచ్.పి సుష్మ 32 మంది రోగులకు వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. గర్భవతులు, బాలింతలు వేసవి కాలంలో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలుపై సుష్మ వివరించారు. ఈకార్యక్రమంలో యం.యల్.హెచ్.పి. సుష్మ, ఎఎన్ఎమ్ కృష్ణవేణి, ఆశవర్కర్లు దేవి, రాఘవ, వెంకటలక్ష్మి, సుబ్రద, వెంకటలక్ష్మి,సత్యవతి, అంగన్‌వాడీ వర్కరు సుందరమ్మ, 104 పైలెట్ శివకనకరాజు పాల్గొని వైద్యసేవలను అందించారు.

# రాష్ట్రభవిష్యత్‌కై పొత్తుకు కట్టుబడతాం!

**'జనసేన'కిస్తే మరింత మంచిది-మండలజనసైనికులు**

కొయ్యూరు, మార్చి30, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీకి పాడేరు టికెట్ కేటాయించినా రాష్ట్రభవిష్యత్ దృష్ట్యా టిడిపి, జనసేన,బిజెపిల పొత్తుకు కట్టుబడిఉన్నామని జనసేన చెప్పుకోదగ్గక్యాడర్, డైనమిక్ లీడర్ వంపూరుగంగులయ్య అభ్యర్థిగాగల జనసేనకే టికెట్ఇస్తే మరింతమంచిదని మండలజనసేన అధ్యక్షుడు గూడెంబాలక్రిష్ణ, బూత్‌కమిటి అధ్యక్షుడు సాగినబుజ్జిబాబు అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ-ఏజన్సీలో గిరిజనసమస్యలపైనా, వారి హక్కులను పరిరక్షించేవ్యక్తులను కాపాడేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహనగల నేతను చట్టసభలకు పంపించాల్సిన అవశ్యకత ఎంతైనాఉందని, అటువంటినేత జనసేనలోఉన్న వంపూరుగంగులయ్య ఒక్కరేనన్నారు. వంపూరుగంగులయ్య జిఓనెం.3, 1/70చట్టం తదితర చట్టాలపై పూర్తి అవగాహన ఉందని, అలాగే చట్టసభల్లో గిరిజనసమస్యలను ప్రస్తావించగలరన్నారు. అయితే పొత్తులోభాగంగా ఉమ్మడి అభ్యర్థి ఎవరైనా వారిగెలుపుకు జనసైనికులు అహర్నిశలు కష్టపడతారన్నారు. తాము జనసేనపార్టీ నుండి అభ్యర్థిని కోరుకుంటున్నామని, అయితే ఉమ్మడి అభ్యర్థి గెలుపుకు కృషిచేయాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. టిడిపినుండి ఉమ్మడి అభ్యర్థిగా ఎంపికచేసినట్టు ప్రకటించినవెంటనే అతని గెలుపుకు తమ మండలక్యాడర్ అంతా కృషిచేయాలని కోరుతున్నట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో క్రియాశీలసభ్యుడు గూడెపుకేశు, సిహెచ్‌నిద్దూ, జర్రానూర్యప్రకాష్, పీతాసుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# అధిష్టానంతీరుతో 'టిడిపి'భవితవ్యం'కిల్లు'..!

**కష్టానికంటే కరెన్సీకే విలువక్కువా?-మండలటిడిపినేతల ధ్వజం**

కొయ్యూరు, మార్చి30, ప్రభాతవార్త



అధిష్టానంతీరుతో పాడేరులో టిడిపి భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని, పార్టీకోసం కష్టపడ్డ వారికంటే, కరెన్సీ ఉన్నవారికే ప్రాధాన్యతిస్తున్నట్టు కనపడుతోందని మండలటిడిపి ప్రధానకార్యదర్శి తోటబోరబాబు ధ్వజమెత్తారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ-ఏనాడూ పార్టీక్యాడర్ కష్టాల్లో పాలుపంచుకోనటువంటి,పార్టీకార్యకర్తలతో ఎటువంటి సంభంధాలు లేనటువంటి సొమ్ములున్నవారికి, ఇష్టులకైతే ఉద్యోగాలకు రాజీనామాచేసి, టికెట్‌కోసమే పార్టీలోకి వచ్చినవారికి టికెట్లు అమ్ముకోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. పార్టీని కాపాడుకోవాల్సిన అగ్రనేతలు చంద్రబాబు,లోకేష్‌లే ఇలా పార్టీని 'కిల్లు'చేసేస్తే ఎలాగని ఎద్దేవాచేసారు. ఇప్పటికైనా ప్రజాభిప్రాయాలను,క్యాడర్ మనోభావాలను పరిగణలోనికి పార్టీఅభ్యర్ధినిమార్చి, ప్రజాబలం, క్యాడర్‌లందగల నేతను అభ్యర్థిగా ఎంపికచేస్తే, నియోజకవర్గంలో టిడిపి బతుకుతుందని, లేదంటే ఇక భూస్థాపితమేనని ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో టిడిపినేతలు జంపావెంకటరమణ, వజ్రపురమణ, లోతాసింహాచలం, పాంగిభీమరాజు, పల్లెలక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# కిరాణాదుకాణంలో చోరీ.. రూ॥150000వేలు అపహరణ

చింతూరు డిశంబర్ 30ప్రభాతవార్త



చింతూరులోని సినిమాహాల్ రోడ్డులో ఉన్న శ్రైనల్ కిరాణాలో షాపులో శనివారం తెల్లవారుజామున చోరీ జరిగింది.షట్టర్ తాళాలు పగలగొట్టి షాపులో దాచి ఉంచిన రూ॥150000 వేల నగదును మాత్రమే ఎత్తుకెళ్లారు.తెల్లారి ఉదయం విషయం తెలుసుకున్న షాపు యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయటంతో చోరి జరిగిన ప్రదేశాన్ని చింతూరు సిఐ గజేంద్రకుమార్,యస్.ఐ.శ్రీనివాసులు పరిశీలించి సమీపంలోని సిసి పుటేజులను పరిశీలించారు.దొంగ స్థానిక మెకానిక్ షెడ్ నుండి రాడ్డు,స్క్రూడ్రైవర్ దొంగిలించి ,దూరంగా ఉన్న కిరాణా షాపులో చొరికి పాలుపడ్డాడు.పోలీసులకు సిసి పుటేజ్‌లో దొంగను గుర్తించగా ,దొంగలను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నం చేస్తున్నారు.

# ఓటువేయటం ప్రతి పౌరుడి భాధ్యత - వి.ఆర్.పురం తాశీల్దార్ మౌలానా ఫాజిల్

చింతూరు డిశంబర్ 30ప్రభాతవార్త



ఓటువేయటం ప్రతి పౌరుడి భాధ్యత అని ,ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని వి.ఆర్.పురం తాశీల్దార్ మౌలానా ఫాజిల్ ప్రజలకు వివరించారు. శనివారం ఆయన వి.ఆర్.పురం మండలంలోని చిన్నమట్ట పల్లి తదితర గ్రామాల్లో పర్యటించి ఓటర్లతో మాట్లాడారు.ఓటు హక్కు యొక్క ప్రత్యేకతను వివరించటంతో పాటు ప్రతి ఒక్కరు తప్పకుండా ఓటు వేయాలని సూచించారు.

# బిజెపి ఆధ్వర్యంలో అగ్ని భాధితులకు వితరణ



చింతూరు డిశంబర్ 30ప్రభాతవార్త

మల్లెతోట అగ్ని భాధిత కుటుంబాలకు బిజెపి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు,వంట పాత్రలను అందజేశారు.మండల అధ్యక్షులు డివి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ,కార్యకర్తలు మల్లెతోట గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాలను ఓదార్చటంతో పాటు వితరణ అందజేసి మానవత్వం చాటుకున్నారు.ఈకార్యక్రమములో మిడియం కన్నారావు, సవలం వీర్రాజు,కట్ట బోయిన క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సాలెబుడప అగ్ని బాధితులకు డా॥జమాల్‌ఖాన్ వితరణ

చింతూరు డిశంబర్ 30ప్రభాతవార్త



ఎటపాక మండలంలోని మారుమూల గిరిజన గ్రామము అయిన సాలెబుడపలో రెండు వారాల క్రితం కొవ్వాసి రామయ్య-సోమిడి దంపతులు ఇల్లు కాలిపోయింది.దాంతో ఆ కుటుంబం నీడను కోల్పోయింది.విషయం తెలుసుకున్న జమాల్‌ఖాన్ స్వయంగా ఆ గ్రామానికి వెళ్ళి భాధిత కుటుంబాన్ని పరమర్శించటంతో పాటు నేనున్నా మీకు అండగా అంటూ మానవత్వాన్ని చాటుకొని భాధిత కుటుంబ ఇంటి నిర్మాణానికి కావలసిన రేకులు,పైపులతో పాటు నిత్యవసర సరుకులను అందజేశారు.ఈ కార్యక్రమములో ఆయనతో పాటు జేకె ట్రస్ట్ ఇన్‌చార్జ్ సుభాని,గ్రామస్తులు పర్శిక ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ నిబంధనలు పాటించాలి

**ఏప్రియల్ 3వ తేదీ నుండి పింఛన్ల పంపిణీ**

కూనవరం, మార్చి 30, ప్రభాతవార్త

ఎన్నికల కోడ్ నిబంధనలు పాటిస్తూ ఏప్రియల్ 3వ తేదీ నుండి పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని కూనవరం ఎంపిడిఓ ప్రేమ్‌సాగర్ తెలిపారు. ఏప్రియల్ నెలకు సంబంధించి వృద్ధులకు వితంతువులకు తదితర పింఛన్లు వాలంటీర్లు పంపిణీ చేస్తారని అన్నారు. వాలంటీర్లు విధిగా ఎన్నికల కోడ్ పాటిస్తూ పింఛన్ల పంపిణీ జరుగుతుందని అన్నారు. ఎంపిడిఓ మరియు గ్రామకార్యదర్సులు ఆథరైజేషన్ లెటర్ (ధృవీకరణ పత్రం) పొందిన వాలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీ జరుగుతుందని అన్నారు. వాలంటీర్లు పింఛన్లు పంపిణీ చేసే సమయంలో ఎటువంటి ఫోటోలు, వీడియోలు తీయకూడదని అన్నారు.ఇందుకు సంబంధించిన గైడ్‌లైన్స్ రానున్నట్లు తెలిపారు.

# ఘనంగా ప్రారంభమైన విశాఖ కళాకారుల క్రికెట్ టోర్నమెంట్




జగదాంబ, మార్చి 30, ప్రభాతవార్త

ఫ్రెండ్సి‌ప్‌కప్-2024 కోసం విశాఖ కళాకారులు క్రికెట్ టోర్నమెంట్ స్థానిక రైల్వేగ్రౌండ్స్‌లో ఘనంగా ప్రారంభమయ్యింది. ముఖ్యఅతిధిగా విచ్చేసిన వియంఆర్‌డిఎ ఛైర్మన్ సనపల చంద్రమౌళి టోర్నమెంట్ ప్రారంభించిన అనంతరం మాట్లాడుతు సాలుగు సంవత్సరాల నుంచి నిర్విఘ్నంగా కొనసాగిస్తున్న ఈ టోర్నమెంట్ నిర్వాహకులు రాఘోగణేష్, రెడ్డెం యాద్‌కుమార్‌లను అభినందిస్తూ నిత్యంకళలతోను, సాంస్కృతిక కార్యక్రమాలతో బిజిగా ఉన్న కళాకారులుకు ఇది ఆటవిడుపుగా ఉంటుందని ఇలాంటికార్యక్రమాలు కళాకారులకు మరింత ఉత్తేజాన్నిస్తుందని అభినందించారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా విచ్చేసిన ఆంధ్రవిశ్వవిద్యాలయం విజయమోహన్ ఫిజికల్ ఎడు య్కేషన్ డైరెక్టర్,సీనియర్ బిజెపి నాయకులు చెరువురామకోటయ్య, విశాఖ మాజీ డిప్యూటీమేయర్ దాడి సత్యనారాయణ, శ్రీబాలాజీ నిర్మాన్ సిఇఒ తాడికొండ రవికుమార్‌లు మాట్లాడుతూ కళాకారులను క్రీడాకారులుగా మార్చుతున్న నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 24క్రాఫ్ట్స్‌కి చెందిన కళాకారులు కళాసంస్థల అధినేతలు మేడామస్తాన్‌రెడ్డి,వేముల భాష్కరాచారి, కోరుకొండ.రంగారావు,పైడిశంకర్రావు,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, ఎంఎస్ మాధవ్, జివి.త్రినాద్,గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి ప్రత్యేకహోదా గాలికి వదిలేసి కాలక్షేపం చేసిన జగన్‌రెడ్డి

మాకవరపాలెం మార్చి 30 ప్రభాతవార్త




రాష్ట్రానికి ప్రత్యేక హోదా విస్మరించి మోడి మోకాళ్ల మొక్కుతూ కాలయాపనచేసి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ద్రోహంచేసాడని మాజీమంత్రి చింతకాలయ అయ్యన్నపాత్రుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తాడు. ఈమేరకు శనివారం మండలం లోనిబయ్యవరంలో ఎన్నికల శంఖారావం భాగంగా బయ్యవరం మాజీసర్పంచ్ లాలం వెంకటరమణ శ్రీరామూర్తి అధ్వర్యంలో అయ్యన్న ప్రచారం చేసారు.ఈసందర్భంగా ప్రచారానికి వచ్చిన అయ్యన్నపాత్రుడుకి బయ్యవరం మహిళలు చిన్నారులు హారతులతో ఎదురేగి స్వాగతం పలికారు. ఈసందర్భంగా జరిగిన సభలో అయ్యన్నపాత్రుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలతో విరుచుపడ్డారు.రాష్ట్ర భవిషత్ ధృష్ట్యా టిడిపి జనసేన బిజెపి పార్టీలు కలిసి ఎన్నికల్లో పోటీచేసి నిరంకుస పాలనకు సమరగీతం పాడాలి పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో బయ్యవరం టిడిపి సీనియర్ నాయకుల మాజీ సర్పంచ్ లాలం వెంకటరమణ మాట్లాడుతూ 1983 టిడిపి అవిర్భాం నుంచి అయ్యన్నపాద్రుతోనే అద్వర్యంలోనే పనిచేస్తూ గ్రామానికి అవసరమైన అన ఇన రకాల అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.జనసేన నాయకులు సూర్యచంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై మాట్లాడారు.మండల టిడిపి అధ్యక్షులు అర్.వై.పాత్రుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు అల్లురామునాయుడు వబ్బలరెడ్డి గోవింద రుత్తలశేషుకుమార్ కేతిరెడ్డి చిరంజీవి పోతలరాం బాబు సిద్దాబత్తులశ్రీను జనసేన నాయకులు బిజెపి నాయకులు అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# దివ్యాంగ ఓటర్లుకు పోలింగ్ స్టేషన్లులో ప్రత్యేక సదుపాయాలు



మాకవరపాలెం మార్చి 30 ప్రభాతవార్త

ప్రత్యేక అవసరాలు కలిగిన అర్హులైన దివ్యాంగుల ఓటర్లుకు ఎన్నికల కమీషన్ ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని తహశీల్ధార్ బి.మురళీమోహన్‌రావు తెలిపారు.ఈమేరకు శనివారం రెవిన్యూ కార్యాలయంలో మాకవరపాలెంమండలంలోని దివ్యాంగుల ఓటర్లుకు అవగాహన సమావేశం ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా తహశీల్ధార్ దివ్యాంగ ఓటర్లు సౌకర్యార్ధం ఎటువంటి అసౌకర్యం కలుగ కుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రతీ ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని మురళీమోహన్‌రావు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్ధార్ కె.శంకర్‌రావు మండల దివ్యాంగుల సంక్షేమ సంఘం సభ్యులు కన్నూరి గంగరావు తమనార సతీష్ అధ్వర్యంలో పలువురు దివ్యాంగ ఓటర్లు పాల్గొన్నారు.

# కిల్లు వెంకట రమేష్‌నాయుడును అధిష్టాణం మార్చాలి

**పాడేరు టిక్కెట్‌పై పునరాలోచన చేయాలి:లేదంటే పాడేరు నియోజకవర్గంలో టిడిపి నష్టం తప్పదు:పాడేరు టిక్కెట్ విషయంలో చంద్రబాబుకు తప్పుడు సమాచారం:కార్యకర్తల మనోబావాలు దెబ్బతీసేలా అధిష్టాణం నిర్ణయం:టిడిపి సీనియర్లు మణికుమారి,ప్రసాద్,సుబ్బారావు. నాగరాజు, కాంతమ్మ,విజయరాణిలు:అభ్యర్ధిని మార్చితే పాడేరులో టిడిపి విజయం ఖాయం:కిల్లుకు టిక్కెట్ కేటాయింపుపై భగ్గుమన్న సీనియర్లు:**




పాడేరు,మార్చి30,ప్రభాతవార్త

పాడేరు అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధిగా కిల్లు వెంకటరమేష్‌నాయుడు పేరు ఖరారు చేస్తూ టిడిపి అధిష్టాణం ప్రకటించడంతో పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న టిడిపి సీనియర్లు,నియోజకవర్గ పార్టీ శ్రేణులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.అంతేకాకుండా అధిష్టాణం తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచించాలని లేదంటే లేదంటే తీవ్ర పరిణామాలు తప్పవని టిడిపి శ్రేణులు ఆగ్రహాం వ్యక్తం చేస్తున్నారు.పార్టీకి ఎన్నో ఏళ్లుగా కష్టపడుతూ పార్టీని బలోపేతం చేస్తూ కార్యకర్తలు నాయకులు ఎన్ని సమస్యలు,కష్టాలు పడిని పార్టీ కోసం అహర్నిశలూ శ్రమిస్తూ వస్తున్నామని పార్టీకి ఎటువంటి సంబందంలేని వ్యక్తి పాడేరు టిక్కెట్ ఇవ్వడంపై పార్టీ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కిల్లు వె ంకటరమేష్‌నాయుడు అభ్యర్ధిత్వాన్ని మార్చి నియోజకరవ్గంలో ఉన్న సీనియర్లకు ఎవరికీ టిక్కెట్ కేటాయించినా పాడేరులో టిడిపి జెండా ఎగురవేస్తామని సీనియర్లు మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి,సీనియర్ నాయకులు కొట్టగుల్లి సుబ్బారావు,ఎంవివి ప్రసాద్,బొర్రా నాగరాజు,బొర్రా విజయరాణి,జిల్లా పరిషత్ మాజీ ఛైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ స్పష్టం చేసారు.పాడేరు టిడిపి అసెంబ్లీ ఎమ్మెల్యే టిక్కెట్ కిల్లురమేష్ నాయుడుకు కేటాయించడం పట్ల నియోజకవర్గంలో ఉన్న టిడిపి సీనియర్లు,అటు మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇన్‌చారి జ గిడ్డి ఈశ్వరి వర్గాయులు భగ్గుమన్నారు.పార్టీ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.పాడేరు అభ్యర్ధిపై అధిష్టాణం పునరాలోచించాలని లేదంటే ఓడిస్తామంటూ హెచ్చరికలు జారీ చేసారు.శనివారం పాడేరు మణికంఠ లాడ్జీ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి మాట్లాడుతూ పాడేరు టిడిపి అసెంబ్లీ టిక్కెట్ పార్టీకి సంబందంలేని కొత్తవ్యక్తిని తీసుకువచ్చి టిక్కెట్ ఇవ్వడం చాలా బాధాకరమన్నారు.చివరి నిమిషం వరకూ టిక్కెట్ నీకే నీకే అంటూ ఖటశ చూపించి ఇబ్బంది పెట్టారన్నాను.పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అందరంకలిసి పనిచేసామన్నారు .కష్టానికి ఫలితంలేకుండా పోయిందన్నారు.గతంలో చంద్రబాబునాయుడును చంపుతామని అన్నా పార్టీలోకి తీసుకువచ్చి టిక్కెట్ ఇచ్చినా కాదనలేదని అయితేచంద్రబాబును సిఎం చేయాలనే లక్ష్యంతో అప్పుడు పనిచేసామన్నారు.తాను ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆర్థికంగా సరిపోమనే ఉద్దేశ్యంతో ఎంపిపి ప్రసాద్,కొట్టగుల్లి సుబ్బారావులకు ఎన్నికల బరిలో ఉండాలని నిర్ణయించడం జరిగిందన్నారు.ప్రభుత్వం వస్తే తనకు ఏదో ప్రాధాన్యత ఇస్తారనే నమ్మకంతో ఉన్నానని అయితే ప్రస్తుత పరిస్థితిలు చూస్తుంటే ఆనమ్మకం కూడా పోతుందన్నారు.పార్టీలో సీనియర్లుగా ఉన్నామని పార్టీ ఏ పని చెప్పినా విధేయతగా చేస్తూ పార్టీని బలోపేతం చేస్తువచ్చామన్నారు.పాడేరు టిక్కెట్ విషయంలో అందరితో మాట్లాడకుండా ఎందుకు పార్టీకి సంబందంలేని వ్యక్తికి ఇచ్చారని దీనిపై అధిష్టాణం పునరాలోచించాలని లేదంటే పాడేరులో పార్టీ నష్టపెయే ప్రమాదం ఉందని మాజీ మంత్రి మణికుమారి స్పష్టం చేసారు.మాజీ జిసిసి ఛైర్మన్,సీనియర్ నాయకులు ఎంవివి ప్రసాద్ మాట్లాడుతూ పాడేరు అభ్యర్ధిగా కొత్తవ్యక్తిని ప్రకటించారని సీనియర్లంతా కలిసి సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.టిడిపి కార్యకర్తల మనోబావాలను దెబ్బతీసే విధంగా అధిష్టాణం కొత్త అభ్యర్ధిని ఎంపిక చేసిందన్నారు.తన తండ్రి రెండు సార్లు చింతపల్లి ఎమ్మెల్యేగా పనిచేసారని అయితే పాడేరు నియోజకవర్గం పునర్విభజనలో పాడేరు సీటు ఒక సారి సిపిఐకి,ఒక సారి బిజెపికి ఒక సారి వేరే పార్టీలో ఉన్న వ్యక్తికి టిక్కెట్ ఇచ్చి టిడిపి నాయకులకు అన్యాయం చేసిందన్నారు.అయినా ఎక్కడా కూడా బాధపడకుండా తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా చంద్రబాబును సిఎం చేయడం కోసం ఎంతో కష్టపడ్డామని రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో ఎన్నో కష్టాలు పడిన కుటుంబాలు మావన్నారు.జగన్ పరిపాలనలో కూడా ఎన్నో ఇబ్బందులు పడ్డామన్నారు.మూడు దఫాలుగా టిక్కెట్ కోస ం ప్రయత్నిస్తూ వస్తున్నామన్నారు.అయితేనిన్నకాక మొన్న పార్టీలోకి వచ్చిన టీచర్‌కు పాడేరు టిక్కెట్ ఇవ్వడం చాలాబాధగా ఉందన్నారు.కొత్తవ్యక్తి తీసుకొని ప్రభుత్వం వచ్చినతర్వాత అనేక విధాలుగా ప్రోత్సా యించవచ్చని అయితే అలా కాకుండా టిక్కెట్ ఇవ్వడం చాలా అన్యాయమన్నారు.ఇలా కొత్త వ్యక్తిని తీసుకుని టిక్కెట్ ఇవ్వడం ఎంతవరకూ సమంజసమని ప్రసాద్ ప్రశ్నించారు.పాడేరు పంచాయితీ ఎన్నికల్లో ఈ అభ్యర్ధి తల్లి పాడేరు టిడిపి టిక్కెట్‌పై సర్పంచ్ అభ్యర్ధిగా పోటీ చేస్తే రెబల్ అభ్యర్ధిగా కొట్టగుల్లి ఉషారాణి చేతిలో నాల్గవ స్థానంలో వెళ్లిన అభ్యర్ధి కి పాడేరు సీటు ఇవ్వడం ఎంతవరకూ న్యాయమన్నారు.సర్వేలు ఏమయ్యాయి లేదంటే దొడ్డిదారిన తీసుకువచ్చారా అంటూ టిడిపిని ఆయన ప్రశ్నించారు.పార్టీకి ప్రశ్నించే హక్కు నాకుందని 40 సంవత్సరాలుగా పార్టీ కోసంఅనేక త్యాగాలు చేసామని కష్టపడుతున్నామని మా కుటుంబాలు అన్యాయంగా రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు.పార్టీలో కష్టపడుతున్న యువకుడు సుబ్బారావు,మాజీ మంత్రి మణికుమారి,బొర్రా నాగరాజు,మాజీ ఛైర్‌పర్సన్ కాంతమ్మ పార్టీ కోసం శ్రమిస్తున్నామని సీనియర్లు ఎవరూ పార్టీకి కనిపించలేదా అంటూ ప్రసాద్ ప్రశ్నించారు.పాడేరు టిక్కెట్ కేటాయింపు విషయంలో చంద్రబాబునాయుడు ను ఎక్కడో తప్పిదోవ పట్టించారని ఆయన ఆరోపించారు.సర్వేలు ఏమయ్యాయని ఆయన అన్నారు.పాడేరు టిక్కెట్ పై అధిష్టాణం పునరాలోచించాలని ఖచ్చితంగా పాడేరులో తాము గెలిచి తీరుతామని ప్రసాద్ డిమాండ్ చేసారు.ప్రజల్లోకి వెళతామని ప్రజల నిర్ణయానికి కట్టుబడి ఉంటామని పార్టీ కార్యకర్తలు మాకు ముఖ్యమన్నారు.చంద్రబాబు పునరాలోచించాలని సీనియర్లు కోరారు. టిడిపి సీనియర్ నాయకులు కొట్టగుల్లి సుబ్బారావు మాట్లాడుతూ పాడేరు టిక్కెట్ విషయమై సరైన సమాచారం వెళ్లలేదనేది నా అభిప్రాయం ఆయన అన్నారు.గత 30-40 సంవత్సరాలుగా పదవి ఉన్నాలేక పోయినా కరుడుగట్టిన టిడిపి తీవ్రవాదులుగా పార్టీ కోసం పనిచేస్తూ వస్తున్నామన్నారు.( పొత్తుల్లో భాగంగా పాడేరు సీటు బిజెపికి వచ్చిందని అయితే ఈ సీటు అరకు వెళ్లడానికి పాడేరు సీటు టిడిపికి రావడానికి సీనియర్లమంతా ఎంతో కష్టపడ్డామన్నారు.పాడేరు టిక్కెట్ ఈ ఎన్నికల్లో నాకు కొట్టగుల్లి సుబ్బారావుకు,లేదా ఎంపిపి ప్రసాద్‌కు కేటాయిస్తే విజయంతో వస్తామని పార్టీ అధినేత చంద్రబాబు,యువనాయకులు నారా లోకేష్,రాష్ట్ర అధ్యక్షులు అచ్చెంనాయుడును ఐదారు సార్లు కలిసి పాడేరు టిక్కెట్ విషయమై అభ్యర్ధించడం జరిగిందన్నారు.తామంతా ఇంతకష్టపడు తున్నామని అయితే చంద్రబాబుకు ఎవరో రాంగ్ డైరెక్షన్ ఇచ్చారని సుబ్బారావు అభిప్రాయ వ్యక్తం చేసారు,టిడిపిలోకి వచ్చి కిల్లురమేష్ నాయుడువచ్చి మూడు నెలలు అయిందని ఆయన స్థితిగతులపై చంద్రబాబుకు సరైన సమాచారం రమేష్ నాయుడు కోసం వెళ్లలేదని సుబ్బారావు అన్నారు.పాడేరు సర్పంచ్‌గా నా చెల్లి పై పోటీ చేస్తే నాల్గవ స్థానంలో వెళ్లిన కిల్లురమేష్‌నాయుడుకు ఎమ్మెల్యే టిక్కెట్ ఎలా వచ్చిదని సుబ్బారావు ప్రశ్నించారు. తామంతా చివరి నిమిషం వరకూ భిఫామ్ వచ్చే వరకూ మేమంతా పోరాడుతామని ఎందుకంటే అరకులో కుంభా రవిబాబుకి ఇచ్చి తర్వాత సివేరి సోమకు బిఫాం ఇచ్చినదాఖలాలు ఉన్నాయని కాబట్టీ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, న్రారాలోకేష్, అచ్చెంనాయుడు ఒక్కసారి పునరాలోచించాలని 2014, 2019, 2024లో పాడేరు టిక్కెట్ కోసం ప్రయత్నించామని ఎన్నాళ్లు ఇలా మూగ జీవుల్లో బ్రతకాలని సుబ్బారావు అన్నారు.టిడిపి అభ్యర్ధికి నియోజవర్గంలో ఎన్ని పంచాయితీలు ఉన్నాయి,ఎన్నిబూతులు ఉన్నాయని అడగండి అలా అని ఆయన్ను,పార్టీని వ్యతిరేకించటంలే దన్నారు. చంద్రబాబు పునరాలోచించి అభ్యర్ధిని మార్చా లని దీన ఇప్ర భావం పార్టీపై ఎంపి అభ్యర్ధిపై కూడా పడుతుందని కొట్టగుల్లి సుబ్బారావు స్పష్టం చేసారు,టిడిపి సీని యర్ నాయకులు బొర్రా నాగరాజు,బొర్రా విజయరాణి,వంజంగి కాంతమ్మ మాట్లాడుతూ పాడేరు టిక్కె ట్ విషయమై పార్టీ పునరాలోచించాలని లేదంటే పార్టీకి తీరని నష్టం వస్తుందని వారు స్పష్టం చేసారు.ఈ సమావేశంలో పాడేరు నియోజకవర్గంలో ఉన్న వివిద మండలాల దేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాడేరు టిడిపి టిక్కెట్ కేటాయింపుపై పునరాలోచించాలి

**లేదంటే ఓడించి తీరుతాం:మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి స్పష్టీకరణ**

పాడేరు,మార్చి30,ప్రభాతవార్త



ఏళ్ల తరబడి తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడితే ఏ సర్వే ప్రకారం కిల్లురమేష్ నాయుడుకు పాడేరు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్ధిగా ప్రకటించారని పార్టీ అధిష్టాణంను తెలుగుదేశం పార్టీ పాడేరు ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి ఆవేధన వ్యక్తం చేసారు.అంతేకాకుండా మీడియా సమావేశంలో తనకు టిక్కెట్ కేటాయించకుండా కొత్తగా పార్టీలోకి వచ్చిన రమేష్ నాయుడుకు కేటాయించడంపై గిడ్డి ఈశ్వరి కన్నీటి పర్వమయ్యా రు.పాడేరు టిక్కెట్ కేటాయింపుపై పార్టీ అధినేత చంద్రబాబునాయుడు సమాదానం చెప్పాలని గిడ్డి ఈశ్వరి డిమాండ్ చేసారు.పార్టీలో సభ్యత్వం లేని వ్యక్తి లాబింగ్‌చేసి కిల్లు రమేష్‌నాయుడు టిక్కెట్ సాదించారని అయితే టిక్కెట్ ఇచ్చే ముందు పాడేరు స్థితిగతులు,పార్టీ కోసం శ్రమిస్తున్న తనను గుర్తించుకోకపోవడం చాలా దారుణ అన్యాయం అన్నారు. అధిష్టాణం పాడేరు టిక్కెట్‌పై పునరాలోచించి టిక్కెట్ తనకు కేటాయించాలని లేదంటే కిల్లురమేష్‌నాయుడును ఓడించి తీరుతామని పాడేరు మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి స్పష్టం చేసారు.

# కిండంగి ఆదివాసీయులతో పోలీసుల జనమైత్రి : చీకటి పడితే అందకారం మంటూ గోడు

**ఓటు హక్కును వినియోగించుకోండి : సి.ఐ. సన్యాసినాయుడు**



రాజవొమ్మంగి, మార్చి 30, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండల కేంద్రానికి 50 కి.మీ దూరంలో నాగులకొండ ప్రాంతంలో ఉన్న కిండంగి గ్రామాన్ని రాజవొమ్మంఇగ సి.ఐ.సన్యాసి నాయుడు, జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు శనివారం సందర్శించా రు.పోలీసు జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు .ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ వినియోగించు కోవాలని సిఐ సన్యాసినాయుడు తెలిపారు.సారా,గంజాయి జోలికి పోవద్ధని సూచించారు. విద్యుత్ సౌకర్యం లేకసోలార్ బ్యాటరీలు పాడవడంతో రాత్రి అయితే చీకట్లోనే జీవనాన్ని సాగిస్తున్నా మని ఆదివాసీయులు పోలీసులు ముందు తమ గోడుని చెప్పుకున్నారు.6 కి.మీ. కొండప్రాంత రహదారిపై ప్రయాణిస్తే లోదొడ్డి పంచాయతీ కేంద్రానికి చేరుకుంటున్నామని గిరిజనులు సిఐకు మొరపెట్టుకున్నారు. ఈకార్యక్రమంలో సిఐ సన్యాసినాయుడు, జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు, హెడ్‌కానిస్టేబుల్ సుబ్బారావు, కానిస్టేబుల్ ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఫోన్‌పే యూజర్లకు ఇకపై యుఏఈ లోనూ నియోపే టెర్మినల్

## యూపీఐ పేమెంట్లు చేసే సౌలభ్యం



విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త

యుఏఈ కు వెళ్లే ఫోన్‌పే యాప్ యూజర్లు ఎవరైనా ఇకపై వారు యూపీఐ ని ఉపయోగించి మాష్రెక్ సహాయంతో నియోపే టెర్మినల్స్లో పేమెంట్లు చేయవచ్చు, ఇది అనేక రకాల రిటైల్ స్టోర్లు డైవింగ్ అవుట్లెట్లు అలాగే పర్యాటక విరామ స్థలాలలో అందుబాటులో ఉంది ఎలాంటి అవాంతరాలు లేకుండా వేగవంతంగా పేమెంట్ చేసేందుకు అక్కడ వారు కేవలం క్యూఆర్ కోడ్ను స్కాన్ చేస్తే సరిపోతుంది ఈ లావాదేవీలు చేసుకునే సౌకర్యాన్ని యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ కల్పిస్తోంది అంతేకాక యుఏఈ మొబైల్ నంబర్లు ఉన్న ఎన్ఆర్ఐ లు ఫోన్‌పే యాప్ను డౌన్లోడ్ చేసుకుని పేమెంట్లు చేయవచ్చు. యుఏఈలోని ప్రవాస భారతీయల కోసం లావాదేవీల సౌకర్యాన్ని సౌలభ్యాన్ని మెరుగుపరచ్చడమే దీని లక్ష్యం ఎన్‌పిసిఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్ తో మాస్‌క్యూబా ్యంక్ భాగస్వామ్యం కారణంగా నియోపే టెర్మినల్స్లో యుపిఐ యాప్లను పేమెంట్ సాధనంగా అంగీకరించడానికి వీలైంది. దీంతో భారతీయ ప్రయాణీకులు లావాదేవీలు చేసేటప్పుడు యుపిఐ సౌకర్యాన్ని సులభంగా ఉపయోగించుకు నేందుకుఅవకాశం లభిసుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆర్ధిక సంస్థలతో చురుగ్గా కలిసి పనిచేయాలన్నదే మా లక్ష్యం ఈ భాగస్వామ్మం ఫెన్టెక్ సహకారాన్ని ప్రోత్సహిస్తుంది. అలాగే యుఏఈకి వచ్చే భారతీయ ప్రయాణీకుల పేమెంట్ ప్రాసెస్ను క్రమబద్ధీకరించడానికి అవసరమైన వ్యవస్థనుఏకీకృతం చేస్తుంది. దీంతో యుపిఐ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను ఉపయోగించుకొని డబ్బు బదిలీ ప్రక్రియను సులభతరం చేస్తుంది. తద్వారా బ్యాంక్ అకౌంట నంబర్లు ఐఎఫ్ఎస్ కోడ్లు వంటి వివరాల అవసరాన్ని తొలగిస్తుంది.

# వైసిపిలో జనసేన నాయకుల చేరిక

## విశాఖ తూర్పు నియోజకవర్గంలో కొనసాగుతున్న చేరికలు



జగదాంబ, మార్చి 30, ప్రభాతవార్త

విశాఖ తూర్పు వైసిపిలో చేరికలు కొనసాగుతున్నాయి. విశాఖ తూర్పు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ,ఎంపి ఎంవివి సత్యనారాయణ ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి. ఆరిలోవకుచెందిన యువతతో పాటు జనసేన పార్టీకి చెందినసుమారు 100 మంది కార్యకర్తలు అక్కడి స్థానిక నేత గంపలరామచంద్రరావు ఆధ్వర్యంలో అధికార వైసిపిలో చేరారు. వీరందరికి లాసెన్స్‌బే కాలనీలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఎంవివిసత్యనారాయణ పార్టీకండువాలుకప్పి సాదరంగా ఆహ్వానించారు.కార్యక్రమంలో గోపాలపురం పరిశీలకులు గన్నమని వెంకటేశ్వరరావు (జివి) పాల్గొన్నారు.

# జిల్లాలో నేడు మన పోలింగ్‌బూత్-మన ఓటు కార్యక్రమం

## జిల్లాకలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున

జగదాంబ, మారిచ 30, ప్రభాతవార్త



ఓటర్లను మరింత చతన్యవంతం చేసేందుకు,వారి పోలింగ్‌బూత్, ఇతర వివరాలు తెలియచేసినందుకు జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద లేదా జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో మనపో లింగ్ బూత్-మన ఓటు అనే పేరుతో ఆదివారం (మార్చి31) ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు జిల్లాకలెక్టర , జిల్లా ఎన్నికల అధికారి డా.ఎ.మల్లిఖార్జున శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బిఎల్వోలు (బూత్ లెవెల్ అధికారులు) అందుబాటులో ఉంటారని,ఓటర్లకు అన్ని రకాల వివరాలు తెలియచేస్తారని చెప్పారు. ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని తద్వారా ఓటింగ్ శాతం పెంపుదలకు సహకరించాలని సూచించారు.

# జీవీ.రామచంద్రరావు చేరికతో వైసీపీ కి మరెంత పెరిగిన బలం

## తూర్పు నియోజకవర్గంలో వైసీపీ గెలుపు నల్లేరుమీద నడకే రామచంద్రరావు తోపాటు ఆయన కేడర్ అంతా వైసీపీ కే జై

విశాఖపట్నం, మార్చి 30 ప్రభాతవార్త



తూర్పు నియోజవర్గంలో టీడీపీకి కంచు కోటగా మారింది. అయితే ఇప్పుడు జరగనున్న సార్వత్రిక ఎన్నికలల్లో ఆ కంచుకోట పగలగొ ట్టేటందుకు రంగం సిద్ధం అయింది. టీడీపీ నుండి జీవి.రామచంద్రరావు తూర్పు నియోజ కవర్గం ఎమ్మెల్యే అభ్యర్ధి ఎంవివి సత్యనారా యణ ఆధ్వర్యంలో వైసీపీ కండువా కప్పుకు న్నారు. రామచంద్రరావు తోపాటు జనసేన ,టీడీపీ నుండి కూడా సుమారు 150 మంది చేరారు. రామచంద్రరావు గతంలో



జెఆర్‌యుసిసి రైల్వే బోర్డు మెంబర్‌గా. ఫిల్మ్ సెన్సార్ బోర్డు మెంబర్‌గా,పీసీసీ జాయింట్ సెక్రటరీగా కూడా ఆయన పనిచేశారు. ఆయన అనేక పదవులు చేసిన ఎక్కడా కూడా తొనకకుండా ఉండటమే ఆయన సైజం. ఎంతపైకి ఎదిగినా క్రిందస్థాయి నాయకులతో ఉండటం ఆయన స్వభావం దీంతో ఆయనను ప్రజలు గుండెల్లో పెట్టుకు న్నారు.ఆయన ఏ పార్టీలో ఉంటే ఆపార్టీకే జై కొట్టడానికి కూడా వెనుకాడరు. అయితే జీవి.రామచంద్ర రావు వైసీపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్ధి ఎంవివి.సత్యనారాయణ ఆధ్వర్యంలో కొద్ది రోజుల క్రితం ఆయన పార్టీలో చేరారు.దీంతో ఆయన కేడర్ అంతా ఈ సారి వైసీపీ తూర్పులో విజయం సాధిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# గాయిత్రి లో ఆస్రా జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ విద్యార్థుల సమావేశం ప్రారంభం



విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త

గాయిత్రీ విద్యాపరిషత్ డిగ్రీ పీజీ కళాశాల రుషికొండ ప్రాంగణం లో జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ స్టూడెంట్స్ మీట్ ఆస్రా 2024 ను శనివారం ప్రారంభించింది.దేశవ్యాప్తంగా మేనేజ్మె ంట్ విద్యార్థుల భారీ సమ్మేళనం ఏర్పా టు చేయబడింది.ఈసమావేశం నేర్చుకోవడం నెట్వ ర్కింగ్ ఆవిష్కరణలకు వేదికగా రూపొందిం చారు.మేనేజ్మెంట్ మీట్ కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇసాయి ఫార్మాస్యుటికల్ ఇండియా ప్రేవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హెడ్ ఆఫ్ సైట్ లోకేషన్ డా గిరీష్ దీక్షిత మాట్లాడుతూ ఫార్మస్యూటిక వల పరిశ్రమ యొక్క గతిశీలత విజయానికి కీలకమైన నిర్వహణ వ్యూహాలపై అవగాహన కల్పించారు. పరిశ్రమలో తన అనుభవం ప్రయాణం నుంచి ఉదాహరణలను ఉటంకిస్తూ విజయవంతమైన వృత్తి పరమైన ప్రయాణం కోసం క్రమశిక్షణ మానసిక ఆరోగ్యం గాయి త్రీ విద్యాపరిషత్ సభ్యులు ప్రొ.పివి శర్మ, మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ లో అకడమిక్ ఎక్సలెన్సు పెంపొందించడం భవిష్యత్తు నాయకులను ప్రోత్సహించడంలో సంస్థలో నిబద్ధతను హైలెట్ చేశారు. ప్రిన్సిపల్ ప్రొ.ఎస్ రజిని అకడమిక్ ప్రాముఖ్యత ఆచారణాత్మక అంశాలు పై ప్రసంగించారు. ఎంబీఏ విభాగ హెచ్ఒడీ ప్రొఫెసర్ ఎవి జోగారావు ఆస్రా 2024 ఆలోచనల మెల్డింగ్ పాట్ పనిచేయడం లక్ష్యంగా పెట్టుకుంది. రేపటి మేనేజ్‌మెంట్ లీడర్ ల స్ఫూర్తి క్రమంలో రెండు రోజుల జాతీయ స్థాయి మేనేజ్మెంట్ స్టూడెంట్స్ మీట్ లో మేనేజ్‌మెంట్ కోర్సులను అందిస్తున్న వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగుల పాఠశాలకు ప్రభుత్వం స్థలం కేటాయించాలి

## సన్‌ఫ్లవర్ సొసైటీ కార్యదర్శి కుమారి




విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త

దివ్యాంగుల పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించాలని సన్ ఫ్లవర్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి ఎం ఎస్ కుమారి విజ్ఞప్తి చేశా రు.శనివారం ఉదయం నగరంలో ని విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో సన్ ఫ్లవర్ ఎడ్యుకేషన్ చారిట బుల్ సొసైటీ 1986లో స్థాపించామని తెలిపారు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ పదో తరగతి నిర్వహణకు గుర్తింపు ఇచ్చారని ఆమె వెల్లడించారు.డ్రాప్ ఐటీస నివారణ కోసం కృషి చేస్తామని తమ విద్యార్థులకు పాలిటెక్నిక్ ఇంటర్ విద్యకు అర్హత వుంటుందని వివరించారు. వోకేషనల్ కోర్సుల్లో శిక్షణ కింద కంప్యూటర్ కోవ్వొత్తులు అంగరబత్తి తయారీలో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. అలాగే ఫిజియో థెరిఫీ, వంటి కోర్సుల్లో కూడా శిక్షణ ఇవ్వడంతో వారి పునరావాసం కోసం కృషి చేస్తున్నా మన్నారు.దాతల సాయంతో 37ఏళ్లగా విద్యా సంస్థని నిర్వహిస్తున్నామని పెదవాల్తేరులో పాఠశాల నడుపుతున్నామని తెలిపారువ మధురవాడ మిధిలాపురి వుడా కాలనీలో అనాధ ఆశ్రమం ఉందిని ప్రస్తుతం ఇక్కడ 126మంది విద్యార్థులు ఉన్నారని వివరించారు.విద్యార్థులకు రూ.రెండు వేలు స్టైఫెండ్ అందజేస్తున్నామన్నారు.ఇంత వరకు ప్రభుత్వం స్థలం కేటాయించలేదని విచారం వ్యక్తం చేశారు. స్వచ్ఛంద సేవా సంస్థలకు ప్రభుత్వం భూమి కేటాయించాలని ప్రభుత్వ జీఓ కూడా ఉందని ఆమె గుర్తు చేసారు. సమావేశంలో సొసైటీ సలహాదారులు రాజశేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ వేణి పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా డిఎస్సీ ప్రకటించి నిరుద్యోగ యువకుల ఆశలపై నీళ్ళుచల్లిన జగన్



అనకాపల్లి, మార్చి, 30, ప్రభాతవార్త

ప్రతిసంవత్సరం జనవరినెలలో నిరుద్యోగ యువకులకు జాబ్‌క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మాయమాటలు , నంగనాచి మాటలు చెప్పి వైసిపిప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి 57నెలలు తర్వాత తూ తూ మంత్రంగా డిఎస్సీ ప్రకటించి నిరుద్యోగ యువకులు ఆశలపై నీళ్ళు చల్లారని తెలుగుదేశంపార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బుద్ద నాగజగదీశ్వరరావు జగన్‌రెడ్డి ప్రభుత్వంపై విరుచుకుపడాడరు. ఉమ్మడి విశాఖజిల్లాలో ఇప్పటికే టెట్ పరీక్షలలో అర్హతపొంది ఉన్నారని అధేవిధంగా గత ఐదు సంవత్సరాల కాలంగా ఉద్యోగాల కోసం ఎదురుచూసి కోచింగ్ెంటర్‌లో కోచింగ్ తీసుకుని సెంట్రల్ వాళ్ళకి వేలాది రూపాయలు చెల్లించారని ఆరాప్రభుత్వం నోటిఫికేషన్ విషయంలో లోపాలు తెల్సుకునే నిరుదోయగులను నమ్మించడానికి నోటిఫికేషన్ ఇచ్చారని వారు ఎంతోనమ్మకంతో ఆశలుపెట్టుకున్న దానికి నిరాశ మిగిలిందని నాగజగదాష్ అన్నారు. డిఎస్సీ నిర్వాహణలోప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యిందని మొదట ప్రకటించిన షెడ్యూల్ మార్చి రెండవ షెడ్యూల్ విడుదల చేసిన పరీక్షలు నిర్వహణలో చేతులెత్తేసారని దీనికి ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వలేదని పాఠశాల విద్యాశాఖ సాకుగా చూపిస్తున్న అసలు డిఎస్సీ పై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనే విషయం తేలతెల్లమైందని నాగజగదీష్ అన్నారు.రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి ముద్దకాశీవిశ్వేశ్వరరావు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మెగా డిఎస్సీ నిర్వహించి తీరుతామని చెప్పిన పెదదలు ఈ ఐదు సంవత్సరాలకాలంలో ఒక్క టీచర్‌పోస్టు కూడా భర్తీచేయలేని అసమర్థత ప్రభుత్వం అని, గత సంవత్సరం 10416 పోస్టులను నోటిఫికేషన్ జారీచేసి వివిధ శాఖలకు సంబంధించిన పోస్టులను నేటికి భర్తీచేయలేని ప్రభుత్వం అని, అలాగే గ్రూప్ వన్ గ్రూప్‌టు 763 పోస్టులు గందరగోళం సృష్టించి అమ్మేసుకున్నారని ఈ విషయంలోనుకూడా నిరుద్యోగ యువతీ, యువకులను మోసం చేసారని మోసానికి మారుపేరు జగన్‌రెడ్డి అని నాగజగదీష్ మండి పడ్డారు. అనకాపల్లి జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కాండ్రేగుల సత్యనారాయణ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీరామారావు హయాంలో 1984, 86,89 సంవత్సరాలలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో కూడా 1996,98,2000,2001,2002,2003 ఉద్యోగాల కోసం నోటిఫికేషన్లు భర్తీచేసారని విభజిత ఎపిలోను 2014-2018లో ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచిచ భర్తీచేసారని అధేవిధంగా రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2006,2008లో నోటిఫికేసన్లు ఇచ్చి భర్తీచేసారని, ఏ ప్రభుతవంలోను సరిగ్గా మూడు నెలలకు ముందు ఎన్నికల సమయంలో నోటిఫికేసన్లు ఇవ్వలేదని, అన్నారు. అలాగే ఎన్నికలకు ముందు ఎపిలో మొట్టమొదటిసారిగా జగన్‌రెడ్డి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చి ఒక్క ఉద్యోగల ఇచ్చి ఒకక ఉద్యోగం కూడా భర్తీచేయలేదని తొలి ప్రభుత్వ ంగా జగన్‌రెడ్డి ప్రభుత్వం దేశంలోనే రికార్డులకు ఎక్కిందని నాగజగదీష్ ఎద్దేవా చేసారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి బుద్ద కాశీ విశ్వేశ్వరరావు,అనకాపల్లిజిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కాండ్రేగుల సతయనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 4వ రోజు దిగ్విజయంగా స్వామి వారి సుదర్శన నరసింహ మహాయజ్ఞం

## వేద మంత్రాలతో పులకించిన సింహగిరి పరవశించిన భక్తకోటి ఇఒ ఎస్ శ్రీనివాసుమూర్తి

జగదాంబ, మార్చి 30, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల ఆరాధ్యదైవం, భక్తకోటి ఇలవేల్పు సింహాచలం శ్రీవరాహలక్ష్మి నృసింహస్వామి ఆలయంలో నాల్గోరోజు శ్రీసుదర్శన నారసింహ మహాయజఞం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మేరకు స్వామివారి సుదర్శన నారసింహ మహాయజ్ఞమునకు వేలాది మంది భక్తులు యజ్ఞంలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.ఒకవైపు సర్వాభరణాలతో గోవిందరాజు స్వామి, మరోవైపు శ్రీసుదర్శన చక్రపెరుమాళ్‌ను వేద మత్రాలతో మృధుమధురమంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రోక్తంగా పూజాదికార్యక్రమాలు జరిపించారు. యజ్ఞంలో విశాఖపట్నం జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లిఖార్జు నరావు దంపతులు పూర్ణాహుతిలో పాల్గొన్నారు. భక్తులకు గోత్రనామాలతో పూజలు జరిపించి వారికి యజ్ఞప్రసాదం,భోజన సదుపాయం కల్పించారు.యజ్ఞంలో పాల్గొన్న భక్తులంతా స్వర్ణకవచ ఆలంక రణలో ఉన్న సింహాద్రినాధుడును దర్శించుకుని సేవించుకున్నారు.యజ్ఞం మహా పూర్ణాహుతిలో అడిష నల కమిషనర్ ప్రస్తుతం అన్నవరం దేవస్థానం ఇఒ రామచంద్రమోహన్ దంపతులు పాల్గొని పూజలు జరిపారు.ఆలయ ఇఒ ఎస్.శ్రీనివాసమూర్తి వ భక్తులకు ఎక్కడ ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉద్యోగులను అప్రమత్తం చేస్తూ యజ్ఞం ఎంతో ప్రతిష్టాత్మకంగా కనుల విందుగా జరిగేటట్టు భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించారు.అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు దశమంతుల రామలక్ష్మి ఆశకుమారి,దినేష్ రాజు,సంపంగి శ్రీనివాస్‌రావు తోపాటు అర్చక పరివారం, వేదపండితులు, అధ్యాపకులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

# హెడ్‌కానిస్టేబుల్ డి.శ్రీనివాసరాజు భౌతికకాయాన్ని సందర్శించిన -ఎస్పీ కె.వి.మురళీకృష్ణ

అనకాపల్లి, మార్చి, 30, ప్రభాతవార్త



లంకెలపాలెం జంక్షన వద్ద నిన్న జరిగిన రోడ్డుప్రమాదంలో హెడ్‌కానిస్టేబుల్ డి.శ్రీనివాస రాజు చికిత్సపొందుతూ మృతిచెందా రు. అతని భౌతికకాయాన్ని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ సందర్శించి నివాళులర్పించారు. విశాఖ పోర్టుట్రస్టు నుంచి బొగ్గులోడుతో ఓలారీ శుక్రవారం మధ్యాహ్నం గాజువాక నుంచి అనకాపల్లి వైపువెళు తూ లంకెలపాలెం కూడలి ట్రాఫిక్ సిగ్నల్‌వద్దఆగి ఉన్న ద్విచక్రవానంపైఉన్న వ్యక్తిని లారీ ఢీకొటిటన ప్రమాదంలో అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో డిసిఆర్బీలో విధులు నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ డి.శ్రీనివాసరాజుకు తీవ్ర గాయాలు కాగా, అతడిని నగరంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొదుతూ శనివారం మరణిం చారు.అతని భైతిక కాయాన్ని కింగ్‌జార్జిఆసుపత్రిలో మారుచరీవద్దజిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ సందర్శి ంచి నివాలులర్పించారు.వారి కుటుంబ సభ్యులకుప్రగాఢ సంతాపం తెలియచేసారు. మరణవార్త తెల్సుకున్న వెంటనే పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది భౌతికకాయాన్ని సందర్శించి నివాలులర్పించారు. శ్రీనివాసరాజు 1995 బ్యాచ్ కానిస్టేబుల్‌గా భర్తీ అయ్యారు. ఆయనకు భార్య రజిని, ఇంజనీరింగ్ చదువుతునన కూతురు అమీ,ఇంటర్మీడియేట్ చదువుతున్న కొడుకు అభిరామ్ ఉన్నారు. మాకవరపాలెం మండలం నగరం గ్రామం వీరి సొంత ఊరు.రేపుఉదయం వారి స్వగ్రామంలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తారని తెలిపారు.

# వైసీపీ మహిళా విభాగం విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగమల్లేశ్వరి

విశాఖపట్నం, మార్చి 30, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైసీపీ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ మహిళా విభాగం విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ మంచా నాగమల్లేశ్వరిని నియమిస్తూ పార్టీ కేంద్ర కమిటీ ఉత్తుర్వులు జారీ చేశింది ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా పాటిస్తూ మే నెలలో జరుగనున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ బాధ్యతను అప్పగించిన సీఎం జగన్మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి ఇతర నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. రూపాఇ అవినీతి లేకుండా సంక్షేమ ఫలాలు అందించిన ఘనత జగనన్నకే దక్కుతుంది అన్నారు. మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి వైసీపీ అఖండ మెజారిటీతో గెలిపించవలసినదిగా ప్రజలను కోరారు.

# అగ్ని భాధితులను పరమర్శించిన అనంతబాబు



## చింతూరులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

చింతూరు డిశంబర్ 30ప్రభాతవార్త

యంయల్‌సి అనంతబాబు శనివారం చింతూ రు మండలంలోని పొల్లూరు, పెద్దసీతన పల్లి, ముకునూరు,చూటూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.యంయల్ఎగా నాగుల పల్లి ధనలక్ష్మిని,యంపిగా తనుజారాణిని అత్య ధిక మెజారిటితో గెలిపించాలని కోరారు.వైసిపి ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను ఆయన ప్రజలకు వివరిం చారు.మల్లెతోటలో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన అగ్ని ప్రమాద భాధితు లను పరమర్శించి అండగా ఉంటామని హామి ఇచ్చారు.సాయంత్రం చింతూరులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో ఆయన వెంట మండల కన్వీ నర్ వై.రామలింగారెడ్డి,జెడ్‌పిటిసి మురళి,యంపిపి అమల,వైస్‌యంపిపి చిన్ని ,కోట్ల క్రిష్ణ పాల్గొన్నారు.

# జెడ్డంగి మండలస్థాయి సివిల్ సప్లయిస్ గోడౌన్‌ల్లో బియ్యం నిల్వలు నిల్

## పట్టించుకోని జిల్లా అధికారులు

రాజవొమ్మంగి, మార్చి 30, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో ఉన్న మండల స్థాయి సివిల్ సప్లయిస్ గోడౌన్‌లో 505 టన్ను లు బియ్యం గోడౌన్‌కు చేరి 30 తేదీ నాటికి జిసిసి డిపోలకు చేరాలి. ఇప్పటికీ జిల్లా బపర్ గొడౌన్ల నుండి నేటికీ గోడౌన్‌కు బియ్యం చేరలేదు. జిల్లా సివిల్ సప్లయిస్ అధికారులు ప్రతీ నెలా బియ్యం గోడౌన్‌కు చేరేలా ముందస్తుగా ప్రణాళికతో పనులు చేపట్టాల్సి ఉంది. ఈవిషయంపై రంపచో డవరం ఎఎస్ఓ శ్రీహరిని ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా సమస్యను ముందుగా ఉన్నతస్థాయి అధికారులకు తెలిపామన్నారు. శనివారం మండల తహాశీల్దారు డి.వి.సత్యనారాయణ తనిఖీ చేసారు. ఆదివారం బియ్యం గోడౌన్‌కు వస్తాయని తహాశీల్దారు ప్రభాతవార్తకు తెలిపారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గిరిజన సంక్షేమ వసతిగృహాలు, లబ్ధిదారులకు అందించడానికి నిర్ణీత సమయానికి బియ్యం గోడౌన్‌కు చేరాలి. ఆలస్యంగా వస్తున్న బియ్యంపై ఉన్నతస్థాయి అధికారులు దృష్టి సారించాలని గిరిజనులు కోరుతున్నారు. ఈకార్యక్రమంలోతహాశీల్దారు డి.వి.సత్యనారాయణ, గోడౌన్ సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావు, విఆర్వో సీతారపు నానాజీ పాల్గొన్నారు.

# అరకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్‌డిఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి



అరకులోయ, మార్చి 30, ప్రభాతవార్త

రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ, పార్ల మెంట్ ఎన్నికలకు సంబంధించి అరకు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేస్తున్న ఎన్‌డిఏ కూటమి అభ్యర్థులను బిజెపి, టిడిపి, జనసేన పార్టీ లకు చెందిన నాయకులు కార్యకర్తలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అరకు అసెంబ్లీ కూటమి అభ్యర్థి పాంగి రాజారావు విజ్ఞప్తి చేశారు. శనివారం మండలంలోని పద్మాపురం పంచాయతీ పరిధిలోకి వచ్చే ఓ ప్రైవేటు అతిథి గృహం సమావేశ మందిరంలో భారతీయ జనతా పార్టీ అరకు అసెంబ్లీ కన్వీనర్ ధర్మరాజు అధ్యక్షతన భార తీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాంగి రాజారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో అరకు అసెంబ్లీ స్థానం కు కూటమి అభ్యర్థిగా పోటీ చేసేది నేనే అంటూ భారతీయ జనతా పార్టీ నాయకుడు పాంగి రాజారావు స్పష్టం చేశారు. రానున్న ఎన్నికలలో అరకు అసెంబ్లీ ఎన్‌డిఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, అలాగే అరకు పార్లమెంట్ ఎన్‌డిఏ కూటమి అభ్యర్థినిగా పోటీ చేస్తున్న కొత్తపల్లి గీతను గెలిపించాలని కోరారు. అరకు అసెంబ్లీ కూటమి అభ్యర్థి ప్రకటన విషయంలో ఎటువంటి గందరగోల పరిస్థితులు లేవన్నారు. అరకు అసెంబ్లీ ఓటమి అభ్యర్థిగా తనను నియామకం చేసిన బిజెపి, టిడిపి, జనసేన పార్టీల అధినాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చెప్పారు. వైసిపి ప్రజా వ్యతిరేక పాలనకు ప్రజలు చమర గీతం పాడి, ఎన్డీఏ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చేనెల 4న అరకులోయలో పార్లమెంటు స్థాయిలో మూడు పార్టీల నాయకులు, కార్యకర్తల తో సమన్వయ సమావేశం జరుగుతుందని చెప్పారు. అదే విధంగా వచ్చే నెల 6న అరకులోయలో అసెంబ్లీ స్థాయి సమావేశం జరుగుతుందన్నారు. అరకులోయ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి మంచి క్యాడర్ ఉందన్నారు. క్షేత్ర స్థాయి నుండి మండలస్థాయి, నియోజకవర్గ స్థాయి వరకు సుమారు 2500 కు పైగా కమిటీలు ఉన్నాయని చెప్పారు. కాగా రాష్ట్రంలో వైసిపి పాలనలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని చెప్పారు. వచ్చే ఎన్నికలలో ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటును ఎన్‌డిఏ కూటమి అభ్యర్థులకు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి మఠం శాంత కుమారి, అరకు అసెంబ్లీ కో-కన్వీనర్ శెట్టిరాజు, జిల్లా ఉపాధ్యక్షులు మూర్తి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సత్యవతి, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు కొండబాబు, జిల్లా కిషన్ మోర్చా అధ్య క్షులు దేవదాసు, మండల అధ్యక్షులు రామ్ చందర్, తమన్నా, గాసన్న, కోటి తదితరులు పాల్గొన్నారు.

# జోన్-6 గాజువాక పరిధిలో మూడున్నర కోట్ల రూపాయల ఆస్తి పన్ను వసూల్

## రెవెన్యూ సిబ్బందిని అభినందించిన జోనల్ కమిషనర్ సన్యాసినాయుడు



గాజువాక, మార్చి 30, ప్రభాతవార్త

జీవీఎంసీ గాజువాక జోనల్ కార్యాలయం పరిధిలో రికార్డు స్థాయిలో మూడున్నర కోట్ల రూపాయల ఆస్తి పన్ను వసూలు చేశారు. గాజువాక జోన్ జోనల్ కమిషనర్ బి.సన్యాసి నాయుడు పర్యవేక్షణలో గాజువాక జోనల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రామనారాయణ, రెవెన్యూ అధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు రెడ్డి మోహన్, సుభాన్, శివ సిబ్బంది మార్చి 2024 సంబంధించిన ఆస్తి పన్నును ఒక్కరోజులోనే మూడున్నర కోట్ల రూపాయలను వసూలు చేసి రికార్డును సృష్టించారు. జీవీఎంసీ జోన్-6 పరిధిలోనున్న వివిధ సంస్థలు, వగైరా, షాపింగ్ మాల్స్ తదితరులు నుంచి పెద్ద ఎత్తున ఆస్తి పన్నును వసూలు చేసి కట్టించుకున్నారు. ఆస్తి పన్ను వసూళ్లు రూపంలో జీవీఎంసీకి ఆదాయాన్ని సమకూర్చిన గాజువాక జోనల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రామనారాయణ, రెవిన్యూ అధికారి శ్రీకాంత్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, రెడ్డి మోహన్, సుభాన్, శివలను గాజువాక జోనల్ కమిషనర్ బి.సన్యాసినాయుడు అభినందించారు.

# నర్సీపట్నంలో రన్‌ఫర్ జీసెస్ కార్యక్రమం

నర్సీపట్నం, మార్చి 30, ప్రభాతవార్త



ఈస్టర్, గుడ్ ఫ్రైడే సందర్భంగా నర్సీపట్నంలో శనివారం రన్‌ఫర్ జీసెస్ కార్యక్రమాన్ని శని వారం నిర్వహించారు. సిబిఎం కాంపౌండ్ నుండి ర్యాలీ ప్రారంభమైన అబీద్ సెంటర్, ఆర్టీసి కాంప్లెక్స్ మీదుగా పెదబొడ్డేపల్లి వరకు జరిగింది. అక్కడ మానవహారం నిర్వహిం చారు. ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ హాజరై క్రైస్తవ పెద్దలతో ముచ్చటించారు. గణేష్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎన్నికల్లో మంచి విజయం సాధించాలని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డికి, తనకు ఆశీర్వదం అందించాలని కోరారు.

# జిల్లా కలెక్టర్, ఎస్.పి. సుడిగాలి పర్యటన

## పోలింగ్ కేంద్రాలు, చెక్ పోస్టుల తనిఖీ

నర్సీపట్నం, మార్చి 30, ప్రభాతవార్త



జిల్లా కలెక్టరు రవిపట్టన్ శెట్టి పోలీసు సూపరిం టెండెంట్ కె.వి.మురళీకృష్ణతో కలసి గురువారం నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలో సుడిగాలి పర్యటన చేశారు. పోలింగ్ కేంద్రాలు, చెక్ పోస్టులు తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలలో మౌళిక వసతులను పరిశీలించారు. సార్వత్రిక ఎన్నికలలో పోలింగ్ ఏర్పాట్లపై అధికారులకు ఆదేశాలిచ్చారు. ముందుగా ఆయన గబ్బాడ ఎమ్.పి.పి. పాఠశాలలో వున్న 182, 183 పోలింగ్ కేంద్రాలను తరువాత ఎర్రన్నపాలెం చెక్ పోస్టును తనిఖీ చేశారు. అనంతరం గొలుగొండ మండలం జోగంపేటలో స్టైలింగ్ స్క్వాడ్‌ను తనిఖీచేశారు. ఆపై పాత కె.డి.పేట వద్దగల చెక్ పోస్టును, పోలింగ్ కేంద్రాలు నెం.1,2లను పరిశీలించారు. అధికారులను వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఎ.ఎల్.పురం లో గల పోలింగ్ కేంద్రాలు 7,8 పరిశీలించారు. ఈ పర్యటనలో నర్సీపట్నం ఆర్డీవో హెచ్.వి.జయరామ్, గొలుగొండ తహశీల్దార్ శ్రీరాములు, ఎంపిడివో తదితరులు పాల్గొన్నారు.

# సిఐఎస్ఎఫ్ ఫ్లాగ్ మార్చ్..



గొలుగొండ, మార్చి 30, ప్రభాతవార్త

శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా స్వతంత్రంగా వినియో గించుకోవాలని సిఐఎస్ఎఫ్ దళాల ఫ్లాగ్ మార్చ్‌లో నర్సీపట్నం డి.ఎస్. పిజివి ఆర్ మోహన్ అన్నారు. స్థానిక ఎస్సై బి.కృష్ణా రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు పలు సూచనలు చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇటువంటి ప్రలోభాలకు కానీ దాడులకు గాని ప్రయత్నిం చిన చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ఎన్నికల నియమావళి అనుసరించి ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా స్వతంత్రంగాంచుకునేలా అను అన్ని రకాలైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కవ్వింపు చర్యలు వద్దని వాటర్లను మభ్యపెట్టడం బెదిరింపులకు గురిచేయడం వంటి చర్యలకు ఎవ్వరు పాల్పడిన సమాచారం ఇవ్వాలని కోరారు. ఫ్లాగ్ మార్చ్ చీడిగుమ్మల, జోగుంపేట కూడలిలో నిర్వహించారు.

# టేకు తోటలను పరిశీలించిన క్షేత్రస్థాయి అధికారుల బృందం

## టేకు తోటల పరిరక్షణ బాధ్యత చర్యలను చేపట్టండి -టేకు తోటల పునరుద్ధరణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి : పీసీసీఎఫ్ చిరంజీవి చౌదరి

గూడెంకొత్తవీధి/కొయ్యూరు,మార్చి 30, ప్రభాతవార్త



టేకు తోటల పరిరక్షణకు స్థానిక అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆంధ్ర ప్రదేశ్ అటవీ సంరక్షణ ముఖ్య అధికారి చిరం జీవి చౌదరి అన్నారు. శనివారం జీకేవీధి కొయ్యూరు పరిసర ప్రాం తాలలో టేకు తోటలను సంద ర్శించి పరిశీలించారు. టేకు తోటల పునరుద్ధరణకు ప్రత్యేక శ్రద్ధ అవస రమని దాని బాధ్యతను స్థానిక అధికారులు తీసుకోవాలని ఆదేశించారు. నిరంతరం టేకుతోటలపై దృష్టి సారించి టేకు తోటల సంరక్షణ కు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆయనన్నారు. వేసవికాలం కావడంతో అగ్ని ప్రమాదాలు సంభ వించే ప్రమాదం ఉంటుందని అగ్ని ప్రమాదాల భారీ నుండి టేకు తోటలకు రక్షణ కల్పించే చర్యలు చేపట్టి ప్రతిరోజు టేకు తోటలను సందర్శించాలన్నారు. టేకు తోటల అక్రమ రవాణాకు తావు లేకుండా అక్రమార్కుల ఆగడాలకు కళ్లెం వేయాలని నిరంతరం నిఘ పెట్టి అక్రమ కలప దోచుకుపోయే వారిని గుర్తించాలని ప్రతి చెట్టుకు బాధ్యత స్థానిక అధికారులదేనని అన్నారు. సక్రమంగా విధులు నిర్వహించి అటవీశాఖ సంపదను పూర్తిస్థాయిలో సంరక్షించాలని అటవీశాఖ సంపదను నిర్వీర్యం చేస్తూ అవకత వకలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. విశాఖపట్నం సర్కిల్ అటవీ సంరక్షణ అధికారి శ్రీకాంత్ నాథ్ రెడ్డి, విశాఖపట్నం ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ సోమసుందర్, చింతపల్లి డిఎఫ్ఓ సూర్యనారాయణ పడాల్, ఆర్వి నగర్ సబ్ డిఎఫ్ఓ రాజు, సెక్షన్ ఆఫీసర్ చిరంజీవి, బీట్ ఆఫీసర్స్, ఫారెస్ట్ గార్డులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ప్రచారం చేస్తున్న బేబినాయన

బొబ్బిలి, మార్చి30, ప్రభాతవార్త

బొబ్బిలి తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యేఅబ్యర్ధి బేబినాయన నేడు 4వవార్డులో పర్యటించి ఎన్నికల ప్రచారం చేసారు. ఈకార్యక్రమంలో ఇంటికివెళ్ళి తెలుగుదేశంపార్టీకు మీయొక్క ఓటు హక్కువేసి వినియోగించుకోవాలని అన్నారు. వీరితో పాటు బీజేపిపార్టీ ,జనసేనపార్టీ ఇన్‌చార్జిలు గిరడ అప్పలస్వామి, మరిశర్ల రామారావునాయుడు, వార్డు కార్యకర్త మున్నా,మజ్జిరామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం కేసులో మహిళలకు రిమాండ్

బొబ్బిలి, మార్చి30, ప్రభాతవార్త

అక్రమంగా మద్యం తరలిస్తున్న మహిళ ఈదుబిల్లిపార్వతికి రిమాండ్‌కు తరలించామని సిఐ బివి మురళీధర్, ఎస్సై ఎస్‌వి రామారావు తెలియజేసారు. బొబ్బిలి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంటు బ్యూరోసేష్టషన్ వారు బొబ్బిలి మండలం కారాడగ్రామంలోజరపిన దాడులలోఈదుబిల్లిపార్వతి 60నిబ్బలు, 6పల్ బాటిల్స్ కలిగి ఉండడంతోఆమెను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడంమైనదని ఆయన తెలియజేసారు. ఎల్ తిరుపతి రావు,హెచ్‌సి మాదవిదేవి, ఇసిలు అదినారాయణ,వై సరస్వతిలు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి : ఎస్.ఐ

లక్కవరపుకోట, మార్చి 30 ప్రభాతవార్త



మండలంలోని రానున్న రోజులో జరిగే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని ఎల్.కోట ఎస్.ఐ గోపాలరావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండలంలోని నీలకంఠాపురం గ్రామంలో అవగాహన సదస్సు ఎస్.ఐ పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ తమ ఓటుహక్కును ఎటువంటి ప్రలోభాలకు భయాలకు లోబడకుండా సద్వినియోగం చేసుకోవాలని ఎటువంటి గొడవలకు పాల్పడవద్దని అలా గొడవలు ఘర్షణలకు పాల్పడితే అరెస్టులు చేసి కేసులు నమోదు చేస్తామని ఎన్నికలు అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు



రామభద్రపురం, మార్చి 30 ప్రభాతవార్త

మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రామభద్రపురం ఎస్.ఐ జ్ఞాన ప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం రాత్రి మండలంలోని మిర్తివలస గ్రామ సమీపంలో డ్రంక్ అండ డ్రైవ్, ఓపెన్ డ్రంకింగ్ టెస్టులు నిర్వహించారు. మద్యం సేవించే వాహనాలు నడుపుతున్న ఇద్దరిపై కేసులు నమోదు చేశామని ఎస్.ఐ తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు ఉల్లంఘించి ప్రమాదాలకు గురి కావద్దని ఈ సందర్భంగా వాహనదారులను హెచ్చరించారు.

## నేను ఇండిపెండెంట్‌గా సిద్ధం : యువనేత గొంపకృష్ణ

శృంగవరపుకోట, మార్చి 30 ప్రభాతవార్త



నేను ఇండిపెండెంట్‌గా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఎస్.కోట నియోజకవర్గ యువనేత గొంపకృష్ణ తెలిపారు. శనివారం ఎస్.కోటలోని గొంపకృష్ణ తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌బాబు అంటే నాకు మంచి గౌరవం ఉందని ఆయన పిలిస్తేనే ఎస్.కోట వచ్చానని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ ఇస్తానని పార్టీ కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారని ఇప్పుడు మరోకరికి టిక్కెట్‌ను కేటాయించడం వల్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల లోకేష్‌బాబు నన్ను పిలిపించి మట్లాడారని అయితే కొన్ని హామీలు ఆయన దృష్టికి తీసుకెళ్ళామని ఆ హామీలు నెరవేరుస్తామని ఎమాటిస్తేనే మా భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని లోకేష్‌బాబుకు తెలిపామని గొంపకృష్ణ తెలిపారు. ఈ విషయాన్ని చంద్రబాబుతో చర్చించి తదుపరి సమాచారాన్ని తెలియజేస్తామని లోకేష్ చెప్పారని గొంపకృష్ణ తెలిపారు. అదిష్టానం నుంచి ఎలాంటి సమాచారం వస్తాదో మరో రెండు రోజుల వరకు వేచి చూస్తామన్నారు. ఇక నన్ను నమ్ముకున్న నాయకులు కార్యకర్తలతోనే ముందుకు నడుస్తానని వారు ఏది ఆదేశిస్తే ఆబాటలోనే పయనిస్తానన్నారు. అంతేకాకుండా నాకు పదవి ముఖ్యం కాదని టిక్కెట్ ఇచ్చినా ఇవ్వకపోయినా నాసేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ టీడీపీ పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఆర్.చంద్రశేఖర్, కొత్తవలస మండల టీడీపీ అధ్యక్షుడు గొరపల్లి రాము, ఎస్.కోట మండల టీడీపీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కూటమి అభ్యర్థి : కోళ్ళ



కొత్తవలస, మార్చి 30 ప్రభాతవార్త

బాబు సూపర్-6తోనే ప్రజలు జీవితాలు బాగుపడతాయని టీడీపీ మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి అన్నారు. మండలం చింతలపాలెం గ్రామంలో శనివారం ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎస్.కోట నియోజకవర్గ ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ళ లలితకుమారి మాట్లాడుతూ మహిళ రైతు, యువత, వెనుకబడిన తరగతుల సాధికారత, బలోపేతంతోపాటు ఇతర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పేలను ధనికులుగా తీర్చిదిద్దడానికి తెలుగుదేశంపార్టీ, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన తొలి అజెండా బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ బాబు సూపర్ 6లోని వాగ్దానాలను ఎటువంటి వివక్ష లేకుండా, నిబంధనలు విధించకుండా అమలు చేయడంతో పాటు మన రాష్ట్ర అభివృద్ధికి పాటుపడటానికి చంద్రబాబునాయుడు కృషి చేస్తారని, ప్రతి ఒక్కరూ బాబు సూర్ 6లోని పథకాలు అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ జనసేన, బిజెపీ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్నటువంటి నాయకులు, మాకిన సీతారాం పాత్రుడు, నవీన్, రత్నాజీ, బొబ్బిలి అప్పారావు, కొట్లా శ్రీను, మహిళలు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

దత్తిరాజేరు, మార్చి 30 ప్రభాతవార్త



మండల పరిధిలో గల కోమటిపల్లి చెరువు దగ్గర్లో జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీ కొని కొనిశ ఈశ్వరరావు (34) అక్కడికక్కడే మృతి చెందాడు. శనివారం తెల్లవారుజామున ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదం జరిగిన స్థలానికి పెదమానాపురం పోలీసులు చేరుకున్నారు. స్థానిక ఎస్.ఐ గ్రామస్తులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం సాయంత్రం బైకు మీద కుంటినవలస పని నిమిత్తం వెళ్ళే ఆ రాత్రి అక్కడి ఉండి తెల్లవారుజామున చుక్కపేట గ్రామానికి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందన్నారు. మృతునికి భార్య గౌరమ్మ ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తండ్రి చనిపోయిన మరణ వార్త వినగానే భార్య పిల్లలు కన్నీరు మున్నీరు బోరున విలపించారు. నా పిల్లలు అనాథలు అయిపోయారని పిల్లలకు దిక్కెవరని భార్యని ఆపడం ఎవరి తరం కాలేదు. గ్రామంలో బంధువులు కుటుంబ సభ్యులతో విషాదచాయలు అలుముకున్నాయని. పెదమానాపురం పోలీసులు కేసు నమోదు చేసి పోస్టు మార్టం కోసం విజయనగరం తరలించారు.

## అభివృద్ధిని చూసి ఓటేయ్యండి

విజయనగరం అర్బన్, మార్చి 30 ప్రభాతవార్త



ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరంలోని పదాలపేట పరిధిలో స్పీకర్ వీరభద్రస్వామి, పార్లమెంటు సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్ ప్రచార పర్వాన్ని చేపట్టారు. ప్రజలు వారీవురికి బ్రహ్మరథం పట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ అను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తులనే గెలిపించాలని కోరారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి దిశగా మరొక్కసారి కోలగట్ల వీరభద్రస్వామికి అవకాశాన్ని ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. మరోసారి అవకాశాన్ని ఇస్తే సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చుదిద్దుతామని హామీ ఇచ్చారు. జగన్మోహన్‌రెడ్డి నేతృత్వం సంక్షేమ పాలన సాగిందన్నారు. ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాయన్నారు. నగరంలో మారుమూలప్రాంతాలను సైతం అభివృద్ధి చేసిన కోలగట్ల వీరభద్రస్వామేనని కొనియాడారు. రహదారుల విస్తరణ, ప్రధాన జంక్షన్ల అభివృద్ధి, పట్టణ సుందరీకరణ అనేక సమస్యలు ప్రజలకు తీర్చిన ఘనత స్థానిక శాసనసభ్యులదేనన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జమ్ము శ్రీను, కార్పొరేటర్ ఆల్తి సత్యకుమారి, గ్రామ సర్పంచ్ సువ్వాడ శ్రీదేవి, పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బాబు చెంతకు బ్రాహ్మణాస్త్రం

విజయనగరం అర్బన్, మార్చి 30 ప్రభాతవార్త



విజయనగరం పట్టణంలో గత కొంతకాలం నుంచి బ్రాహ్మణ సంక్షేమ అంతా ఉమ్మడి తెలుగుదేశంపార్టీ అభ్యర్థి పూసపాటి అదితివిజయలక్ష్మిగజపతిరాజుని గెలిపించేదుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. అందులో భాగంగా శనివారం 9,10 డివిజన్లలలో తెలుగుదేశం బ్రాహ్మణ సంక్షేమ కమిటీ నాయకులు బాబు చెంతకు బ్రాహ్మణాస్త్రం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి తెలుగుదేశంపార్టీ బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కరపత్రాలను అందజేసి త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే నారా చంద్రబాబునాయుడు ప్రజలకు సూపర్ 6 హామీలను వారికి తెలియజేసి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు పేరి రామయ్యపంతులు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి బ్రాహ్మణులపై దాడులు, హిందూ దేవాలయాలపై దాడులు, బ్రాహ్మణ కార్పొరేషన్ నిర్వీర్యం చేయడం ఇలా అన్ని విధాలుగా బ్రాహ్మణ జాతికి తీవ్ర అన్యాయం చేశారని పేర్కొన్నారు. అందువలన బ్రాహ్మణులంతా ఏకమై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని కోరారు. బ్రాహ్మణులకు న్యాయం జరగాలంటే ఈ రాష్ట్రానికి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రితో పాటు విజయనగరం నియోజకవర్గానికి అదితి గజపతిరాజును ఎమ్మెల్యేగా గెలిపించాలని అప్పుడే బ్రాహ్మణులకు మంచి రోజులు వచ్చినట్లేనన్నారు. అందువల్ల బ్రాహ్మణులంతా సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వడ్లమాని సుభద్ర, శేఖర్, శంబర సన్యాసిరావు, సారిపాక రమణమూర్తి, ద్వాదశ వేణు, బి.శ్రీనివాస్, పాల్గొన్నారు.

## యుద్ధానికి మీరంతా సిద్దమేనా : ఎమ్మెల్యే కడుబండి

శృంగవరపుకోట, మార్చి 30 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో యుద్దానికి మీరంతా సిద్ధమేనా అని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని బొడ్డవరంలో నిర్వహించిన గ్రామ సందర్శన కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా గ్రామ దేవత బంగారమ్మ తల్లి అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కడుబండికి మంగళ హారతులు, పుష్పగుచ్చాలు, పుష్ప మాలలతో కనీవినీ ఎరుగని రీతిలో గ్రామంలోకి ఘనంగా స్వాగతం పలికారు. గ్రామ పురవీధుల్లో కడుబండి ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కడుబండి మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో జగనన్న ఒక వ్యక్తికి ఎమ్మెల్సీ పదవిని బహుమానంగా ఇచ్చారని ఈ రోజు అతను పార్టీకి ద్రోహం చేశారని అడ్డదారులు తొక్కుతున్నాడని విమర్శించారు. అలాగే సొంత గ్రామమైన బొడ్డవర ప్రాంతం అభివృద్ధికి కూడా కృషి చేయలేదన్నారు. నేను బొడ్డవర ప్రాంత అభివృద్ధికి ఎన్నోసార్లు ముందుకు వచ్చినా నన్ను అడుగడుగునా ఆ వ్యక్తి అడ్డుకునేవాడని కడుబండి ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఎస్.కోట ఎమ్మెల్యేగా నన్ను, విశాఖ ఎంపిడి బొత్స ఝాన్సీలక్ష్మిని బారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇంతటి అదరాభిమానాలతో స్వాగతం పలికిన బొడ్డవర గ్రామ ప్రజలకు నేను ఎప్పుడూ రుణపడి ఉంటానని చేతులు జోడించి కడుబండి ధన్యవాదాలు, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట నియోజకవర్గ వైసిపి పరిశీలకులు తైనాల విజయకుమార్, మాజీ ఎమ్మెల్యే శోభాహైమావతి, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, ర్యా ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైసిపి ఎంపిపిలు, జడ్పీటీసీలు, బొడ్డవర సర్పంచ్ దేవాపురపు మీన వైసిపి నాయకులు తిరుమలరాజు సాంతరాజు, దేవాపురపు దేముడు, అల్తి బాబూరావు, పి.రామకృష్ణ, టి.నాగరాజు, కేతవీరనన, కార్యకర్తలు బారీ ఎత్తున ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఒడిశా ప్రభుత్వం గిరిజనులపై దౌర్జన్యం ఆపాలి



సాలూరు, మార్చి 30 ప్రభాతవార్త

ఒడిశా ప్రభుత్వం గిరిజనులపై దాడిని ఆపాలని కోటియా సరిహద్దు సమస్యపై ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కారం కోసం చొరవ చూపాలని ఆదివాసీ గిరిజన సంఘం ఆద్వర్యంలో గిరిజనులు శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆదవాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు వంతల సుందరరావు మండల కమిటీ సభ్యుడు తాడంగి సన్నం మాట్లాడుతూ ఒడిసా ప్రభుత్వం అక్రమంగా అనుమతిస్తూ ఈ ప్రాంతంలో గిరిజనులు సాగులో ఉన్న భూములను లాక్కోవాలని ప్రయత్నం చేస్తుందని తెలిపారు. దూళి భద్ర, దిగుసింబి, ఎగోసెండి, గంజాయి భద్ర తదితర గ్రామాలన్నీ షెడ్యూల్ గ్రామాలుగా కేంద్ర ప్రభుత్వం గుర్తించి ప్రకటించిందని షెడ్యూల్ గ్రామాల్లో ఎటువంటి కార్యక్రమాలు చేయాలని గిరిజనులు గ్రామ సభలు అనుమతులు ఉండాలని తెలిపారు. మహిమ తాడంగి కొమ్ములు గేమ్మెల మంజుకోనేటి సుబ్బ గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## యువత రాజకీయాల్లోకి రావొద్దు

గరివిడి, మార్చి 30 ప్రభాతవార్త



యువత రాజకీయాల్లోకి రావొద్దని మాజీ జిల్లా టీడీపీ అద్యక్షుడు కిమిడి నాగార్జున కోరారు. యువత రాజకీయాల్లోకి వచ్చి మీ భవిష్యత్‌ని నాశనం చేసుకోవద్దని ఆయన స్పష్టం చేశారు. సమాజ సేవకు రాజకీయాలు వేదిక కాకుండా మీ గ్రామాల్లో నేరుగా అవసరార్థలకు సే లందించాలన్నారు. శనివారం ఆయన తన అనుచరులతో సమావేశం అయ్యారు. తాను చేసిన సిఐలకు అదిష్టానం గుర్తించక పోవడంపై ఆవేదన చెందారు. కార్యకర్తలతో మాట్లాడుతూ బావోద్వేగానికి గురయ్యారు. నాయకులు వేదకలెక్కి యువత రాజకీయాల్లోకి రావాలని ప్రకటనలు చేస్తుంటారని ఆయన పేర్కొంటూ యువత రాజకీయాల్లోకి వచ్చి తన భవిష్యత్ లా మీరు తయారు కాకూడదన్నారు. చీపురుపల్లి నియోజకవర్గ యువతకు తన సందేశం ఇదేననారు. మీరు చూపించిన ప్రేమ, అభిమానంతో నేను ఇంత కాలం ఇక్కడ కొనసాగానని పేర్కొన్నారు. నిజాయితీగా బాద్యతలు నిర్వర్తించే నాకు అధినేత గుర్తించకపోవడం బాధకలిగిందన్నారు. మీ వెంట ఉన్నామని నియోజకవర్గ ప్రజలు వెన్నెంటి లేకపోతే తాను రాజకీయాల్లో కొనసాగే పరిస్థితి ఉండేది కాదనానరు. ఐదేళ్ళ కష్ట పడినా అదిష్టానం టిక్కెట్ కేటాయించకపోవడం పై ఆయన ఆవేదన ప్రసంగంలో కనిపించింది.

### స్వతంత్ర్య అభ్యర్థిగా నాగార్జున?

చీపురపల్లి నియోజకవర్గ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా కమిడి నాగార్జున పోటీ చేసేందుకు సన్నద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. చీపురపల్లి టీడీపీ టిక్కెట్ ఆశించి బంగపడ్డ నాగారుజన చీపురుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా రంగంలోకి దిగుతారని సమాచారం. రెండు రోజుల్లో నాగార్జున తన నిర్ణయాన్ని వెల్లడించే అవకాశం ఉందని ఆయన క్యాడర్ చెంబుతోంది.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం

రామభద్రపురం, మార్చి 30 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే చంద్ర బాబుకే సాధ్యమని, ఆయన ముఖ్యమంత్రిగా రావాలని, ఈ రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృదిధ జరగాలంటే కూటమి అధకిఆరంలోకి రావాలని రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. శనివారం స్థానిక మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఈ ఐదేళ్ళలో సంక్షేమ పథకాలు పేరిట లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి ప్రజలకు నేరుగా వేస్తున్నామని చెప్పి వారి కొనుగోలు శక్తిని పెంచారు. నిత్యావసర వస్తువులు ధరలు పెరగడంతో వీరికేసిన సొమ్ములతో ప్రభుత్వ ఖజానాతో పాటు వారి ప్రైవేటు ఖజానాని నింపుకున్నారని, జనాలను సోమరిపోతులుగా మార్చేస్తారని అన్నారు. ఇక అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని విజ్ఞప్తి చేశారు. బొబ్బిలి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు, గ్రామ తెలుగుదేశంపార్టీ అద్యఓఉడు కనిమెరక వెంకటి తదితరులు పాల్గొన్నారు.



పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తా

### టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు

నెల్లిమర్ల,మార్చి 30 ప్రభాతవార్త



రెండు రోజుల్లో టిడిపి అధిష్టానం తన విషయంలో పునరాలోచన చేయకపోతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని టిడిపి సీనియర్ నాయకుడు, రాష్ట్ర కార్యదర్శి , నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు వెల్లడించారు. ఎంఎల్ఎ టిక్కెట్‌ను ఆశించి భంగపడిన బంగార్రాజు తన అనుచరులతో భోగాపురం మండలం పోలిపల్లిలో శుక్రవారం రాత్రి సమావేశం నిర్వహించారు. నెల్లిమర్ల నియోజక వర్గంలోని నెల్లిమర్ల, డెంకాడ, భోగాపురం, పూసపాటిరేగ మండలాల నుంచి టిడిపి శ్రేణులు, బంగార్రాజు అభిమానులు అధిక సంఖ్యలో ఈ సమావేశానికి హాజరయ్యారు.టిడిపి సీనియర్ నాయకడు, జిల్లా ఉపాధ్యక్షుడు , మాజీ జెడ్పిటిసి ఆకిరి ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాలుగు మండలాల నుంచి వచ్చిన నాయకులు బంగార్రాజును ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేయాలని సూచించారు. అలాగే బంగార్రాజు నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామని అన్నారు.ఈ సమావేశంలో బంగార్రాజు మాట్లాడుతూ తాను ఇంత కాలం నిజాయితీగా పనిచేశానని అన్నారు. టిడిపి అధిష్టానం ఇచ్చిన లక్ష్యాలను శత శాతం పూర్చిచేశానని ఆయన గుర్తు చేశారు. తనను ఎలాగైనా అసెంబ్లీకి పంపిస్తానని పార్టీ అధినేత చంద్రబాబునాయుడు తనకు మాట ఇచ్చారని చెబుతూ ఆవేదన చెందారు. తన కృషిని కూడా పార్టీ గుర్తించిందని పార్టీ అధిష్టానం తన నిర్ణయాన్ని మార్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తలు, అభిమానులు ఎవరూ నిరాశ చెందవద్దని, రెండు రోజుల్లో నియోజక వర్గంలోని పెద్దలందరిని కలిసి తన పరిస్థితిని వివరిస్తానని అన్నారు. రెండు రోజులు నిరీక్షిద్దామని పేర్కొన్నారు. రెండు రోజుల్లో పార్టీ న్యాయం చేయకపోతే తనతో ఎవరు కలిసి వచ్చినా ? కలిసి రాకపోయినా ? స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని అన్నారు. కార్యకర్తలు, ప్రజలు తనను కావాలని కోరుకుంటున్నారని, తాను నీతి నిజాయతీతోపనిచేశానని , ప్రజలందరి ఆశీస్సులు తనకు ఉన్నాయని బంగార్రాజు వివరించారు. తనకు జరిగిన అన్యాయాన్ని ఇంటింటికి వివరిస్తానని ఆయన స్పష్టం చేశారు. తన వెంట వచ్చిన వెయ్యి దండాలు, రాని వారికి శత కోటి దండాలు అని ఆయన సబా వేదిక పై నుంచే స్పష్టం చేశారు. ప్రజల ఆత్మవిశ్వాసం ఉంటే తన గెలుపు ఖాయమని బంగార్రాజు పేర్కొన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్,సీనియర్ నాయకుడు ఇచ్ఛాపురం నియోజక వర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు తదితరులు మాట్లాడుతూ బంగార్రాజుకు అన్యాయం జరిగిన మాట వాస్తమేనంటూ, తమ మండల కమిటి సమావేశం ఏర్పాటుచేసి అన్ని గ్రామాల నాయకులతో చర్చించి తమ నిర్ణయాన్ని చెబుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆకిరి ప్రసాదరావుతో పాటు కర్రోతు సత్యనారాయణ,పిన్నింటి సన్యాసినాయుడు, అట్టాడ శ్రీదర్ (బుజ్జి),దంగా భూలోకం, మైలిపల్లి సింహాచలం, మంగమ్మ, అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి, కలిశెట్టి సీతారాం, సరగడ తోగుల్‌రెడ్డి, పిన్నింటి శ్రీనివాసరావు,ఇజ్జురోతు ఈశ్వరరావు తదితరులు మాట్లాడి బంగార్రాజుకు సంఘీభావం తెలిపారు

## సతివాడ పిహెచ్‌సిని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



నెల్లిమర్ల, మార్చి 30 ప్రభాతవార్త

మండలంలోని సతివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించారు. నిల్వ ఉన్న మందులను తనిఖీ చేశారు. వైద్యులతోనూ, వైద్య సిబ్బందితోనూ మాట్లాడారు.ఇహెచ్‌ఆర్ లాగిన్ అప్‌లోడ్, అభ కార్డుల అప్‌లోడ్‌ల అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయిరామ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏసీబీకి వలలో పంచాయతీ కార్యదర్శి



మక్కువ, మార్చి 30 ప్రభాతవార్త

మండంలో కాశీపట్నం పంచాయతీ కార్యదర్శి పెంట మురళి 2,600 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పంచాయతీ కార్యదర్శి పట్టుకున్నారు. సాల్వన్సీ సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేయగా పంచాయతీ కార్యదర్శి లంచం డిమాండ్ చేశారు. ఈ మేరకు బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. లంచం ఇస్తుండగా అధికారులు పంచాయతీ కార్యదర్శిని, లంచం డబ్బులతో పాటు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

## ప్రశాంత ఎన్నికల నిర్వహణే లక్ష్యం

పార్వతీపురం, మార్చి 30 ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా, సమర్థవంతంగా నిర్వహిం చాలన్నదే లక్ష్యంగా అవసరమైన శిక్షణను అందించాలని జిల్లా కలెక్టర నిశాంత్‌కుమార్ అన్నారు. ఇవిఎం గొడౌన్‌ను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు సమర్థవంతంగా పటిష్టంగా నిర్వహించేలా ప్రీ నియోజకవర్గంలో ఇవిఎం వి.విప్యాడ్‌లపై శిఓణ అందించనున్నామన్నారు. దీని కోసం నియోజకవర్గ స్థాయిలో ఆరు ఈవిఎంల చొప్పున అందించనున్నామని తెలిపారు. ఈవిఎంలపై ఎటువంటి సందేహాలు ఉన్నా వాటిని నివృత్తి చేసి ఎన్నికలు సాఫీగా జరిగే విధంగా చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. ఈవిఎంల శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహణకు అందరూ సహకారం అందించాలని కోరారు. ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవానలి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ పనితీరు, నిఘాను జిల్లా కలెక్టర నిశాంత్‌కుమార్ శనివారం పరిశీఇంచారు. ఈ సందర్భంగా సబ్ కాస్టింగ్ ద్వారా ఆంధ్రా, ఒడిసా సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర ఎస్.కోట శోబిక, కంట్రోల్ రూం ఇన్‌చార్జి అధికారి ఎస్డీసి ఆరి.వి సూర్యనారాయణ, టీడీపీ, లోక్‌సత్తా, జి.ఎస్.పి.రాజకీయ పార్టీ ప్రతినిధులు జి. వెంకటనాయుడు, కె.పాపారావు, పి.శ్రీనివాసరావు, ఇన్‌చార్జి డిఆర్‌ఒ జి.కేశవనాయుడు, తహశీల్దార్ కె.ఆనందరావు, డిప్యూటీ తహశీల్దార్ వెంకటరమణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వి.రామకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడి సంధ్యారాణి ఇంటింట ప్రచారం

మెంటాడ, మార్చి 30 ప్రభాతవార్త



కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి మండలంలోని గురమ్మ వలస, బుచ్చిరాజుపేట గ్రామాలలో జరిగే ఇంటింట ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సంధ్యారాణి ఇంటింటికి వెళ్ళి చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. గ్రామంలో మహిళలు వచ్చి హారతలు ఇచ్చి స్వాగతం ఘనంగా పలికి వారి సమస్యలు తెలిపారు. సంధ్యారాణి మాట్లాడుతూ మీరందరూ తనను ఎమ్మెల్యేగా గెలిపించి, టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే మీ సమస్యలు అన్ని తీర్చుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు చలుమూరి వెంకటరావు, గెద్ద అన్నవరం, సర్పంచ్ తాడ్డి తిరుపతి, ఎంపిటిసి ఎర్రినాయుడు, ముసలినాయుడు, గురునాయుడు, గుమ్మిడి సింహచలం, సత్యం, జనసేన, బిజెపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 'లవ్ మీ' చాలా కొత్త ప్రయత్నం: దిల్‌రాజు....

ఆశిష్, వైష్ణవి చైతన్య హీరోహీరోయిన్లుగా శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్‌రెడ్డి, హన్షిత, నాగమల్లిడి నిర్మించినచిత్రం లవ్‌మీ. ఈచిత్రానికి అరుణ్ భీమవరపు దర్శకత్వం వహించారు. ఈసినిమా నుంచి టీజర్ రీసెంట్‌గా విడుదలై మంచి స్పందన రాబట్టుకుంది.. ఇపుడు ఈ మూవీ నుంచి రావాలి రా.. అనే పాటను శనివారం విడుదల చేశారు. ఈసందర్భంగా దిల్‌రాజు మాట్లాడారు.. ఈ స్టోరీ విన్నపుడు కొత్త కత విన్న ఫీలింగ్ కల్గిందన్నారు. చాలా ఆసక్తిగా సినిమా కోసం వెయిట్ చేస్తున్నానని అన్నారు. ఇది చాలా కొత్త కథ అని మాత్రం నమ్ము తున్నానని చెప్పారు. సినిమా ఆద్యంతం ఉత్కంఠగాఉంటుందని, సినిమా అంతా అయ్యాక ఆడియెన్స్‌కు అర్ధం అవుతుందని అన్నారు. ఆశిష్ మాట్లాడుతూ, ఇంత వరకు ఎన్నో హారర్ కామెడీ చిత్రాలను చూశారని, ఇది డిఫరెంట్ జానర్ అని చెప్పారు. డిఫరెంట్ హారర్ థ్రిల్లర్ లవ్ స్టోరీ అని పేర్కొన్నారు. ఇలాంటి కథ సినిమాలను ఆడియెన్స్ ఆదరిస్తారని ఆశిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో వైష్ణవి చైతన్య, దర్శకుడు అరుణ్ భీమవరపు తదితరులు



లేటెస్ట్ ట్రెండీ లుక్ అయిషా ఖాన్

# సుహాస్ హీరోగా .. 'ఓ భామ అయ్యో రామ' ప్రారంభం

వైవిధ్యమైన చిత్రాలతో నటుడిగా తనకంటూ ఒక ప్రత్యేక మార్క్ క్రియేట్ చేసుకున్న హీరోసుహాస్.. ఆయన హీరోగా నటిస్తున్న మరో వైవిధ్యమైన ప్రేమకథా చిత్రం ఓ భామ అయ్యో రామ. మాళవిక మనోజ్ హీరోయిన్. ఈచిత్రం షూటింగ్ చిత్రీకరణ పూజాకార్యాక్రమాలు శనివారం హైదరాబాద్‌లో ఫిలింనగర్ దైవసన్నిధానంలో ప్రారంభమయ్యాయి.. ఆర్ట్స్ అండ్ చిత్రలహరి టాకీస్ పతాకంపై హరీష్ నల్లా, ప్రదీప్ తాళ్లపురెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. రామ్





గోదాల దర్శకుడు. హీరో, హీరోయిన్లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత దిల్‌రాజు క్లాప్ ఇచ్చారు.దర్శకుడు వశిష్ట కెమెరా స్విచ్చాన్ చేశారు.. మరో దర్శకుడు శైలేష్ కొలను స్క్రిప్టును దర్శకుడికి అందించారు.. టైటిల్ పోస్టర్‌ను దర్శకులు విజయ్ కనకమేడల, కిశోర్ తిరుమల, నిర్మాత సుదర్శన్‌రెడ్డి ఆవిష్కరించారు.. ఈసందర్భంగా హీరో సుహాస్ మీడియాతో మాట్లాడారు. దర్శకుడు మారుతి గారి వద్ద దర్శకత్వశాఖలో పనిచేస్తున్నప్పటి నుంచి నాకు దర్శకుడితో పరిచయం ఉందన్నారు. మంచి కథతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఈచిత్రం కీలకపాత్రలో నటిస్తున్న అనితా హాస్సానందిని మాట్లాడుతూ, నా సెకండ్ ఇన్నింగ్స్‌కు పర్ఫెక్ట్‌గా కుదిరిన చిత్రమన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, ఇదొక బ్యూటిఫుల్ లవ్‌స్టోరీ అని అన్నారు. సుహాస్ కొత్తగా డైరెక్షన్ చేసేవాళ్లకు దొరికిన వరం అని అన్నారు. ఫ్రెండ్లీ వాతావరణంలో ఈ సినిమా చేస్తున్నామని అన్నారు. సమావేశంలో ప్రముఖ హాస్యనటుడు ఆలీ, సినిమాటోగ్రాఫర్ మణికందన్, సంగీత దర్శకుడు రధన్, కోప్రొడ్యూసర్ ఆనంద్ గడగోని తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ చూడాల్సిన 'మెర్సి కిల్లింగ్' -ఆర్టికల్ 21 ఆధారంగా నిర్మాణం

సాయి సిద్ధార్థ్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం1గా తెరకెక్కిన చిత్రం మెర్సి కిల్లింగ్. సాయికుమార్, పార్వతీశం, ఐశ్వర్య, హారిక ప్రధాన పాత్రల్లో సిద్ధార్థ్ హారియల, మాధవి తాలబత్తుల నిర్మిస్తున్న ఈ సినిమాకు శ్రీమతి వేదుల బాల కామేశ్వరి సమర్పిస్తున్నారు. ఏప్రిల్ 12న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తోంది. సూరపల్లి వెంకటరమణ దర్శకత్వంలో వస్తున్న ఈసినిమాకు జి.అమర్ సినిమాటోగ్రాఫర్‌గా , ఎంఎల్ రాజా సంగీత అందిస్తున్నారు. ఇటీవల




ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్‌ను యువ హీరో ఆకాష్ పూరి విడుదల చేశారు. తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా జరిపారు. సాయికుమార్‌న, కోనా వెంకట్, పూరి ఆకాష్, యాంకర్ రవి తదితరులు పాల్గొన్నారు. నటుడు సాయికుమార్ మాట్లాడుతూ, మెర్సికిల్లింగ్ అనే సినిమా స్వేచ్ఛ అనే అమ్మాయి చుట్టూ తిరుగుతుందని తెలిపారు. స్వేచ్ఛ పాత్రలో హారిక బాగా నటించిందని అన్నారు. దర్శకుడు చక్కటి కథతో తెరకెక్కించారని, పార్వతీశం, ఐశ్వర్య పోటీపడి నటనలో రాణించారని, తాను ఈచినరతంలో మరోమంచి రోల్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు తెలిపారు. ప్రతి మహిళ చూడాల్సిన చిత్రమన్నారు. సమాజంలో ఆడవారిపై జరుగుతున్న అకృత్యాలు ఈసినిమాలో దర్శకుడు కళ్లకు కట్టినట్టు చూపారన్నార. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఆధారంగా తెరకెక్కిన చిత్రమన్నారు. స్వేచ్ఛ అనే అనాధ బాలిక తనకు న్యాయం జరగాలంటూ ఈ కథ

# సందీప్ కిషన్ మూవీ 'వైబ్'

కెప్టెన్ మిల్లర్, ఊరు పేరు భైరవకోన విజయాలతో క్లౌడ్ నైన్‌లో ఉన్న హీరో సందీప్ కిషన్.. కెపాత్ బ్రేకింగ్ మూవీ ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ మేకర్‌నసతో చేతులు కలిపారు. ఎస్‌కె 31కి స్వరూప్ ఆర్‌ఎస్‌జె దర్శకత్వం వహిస్తున్నారు. రాహుల్ యాదవ్ నక్కా స్వధర్మ్ ఎంటర్‌టైన్ మెంట్ పై ప్రొడక్షన్ నెం.5 గా నిర్మిస్తున్నారు. తన మొదటి సినిమాతో ప్రశంసలు అందుకున్న స్వరూప్ ఆర్‌ఎస్‌జె మరో ఆసక్తికరమైన ప్రాజెక్టుతో రాబోతున్నారు. కథ ఎంపికలో మంచి అభిరుచితోపాటు మంచి సాంకేతిక, నిర్మాణ విలువలతో కంటెంట్ బేస్డ్ సినిమాలను తీయటంలో



పేరుగాంచిన రాహుల్ యాదవ్ నక్కిన ఈ కొత్త చిత్రాన్ని హైబడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. దీంతో ఈ బ్లాక్‌బస్టర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమాపై భారీ అంచనలు నెలకొన్నాయి.. ఈ చిత్రాని వైబ్ అనే ఆసక్తికరనమైన టైటిల్ పెట్టారు. టైటిల్ లోగోసినిమా నేచర్‌ను సూచిస్తే, హ్యాండ్ పంచ్‌గా డిజైన్ చేయబడింది. యుద్ధం ఎంత పెద్దదైనా గెలవటం ఎంత కష్టమైనదైనా, ముఖ్యమైంది ఏంటంటే.. మీ పోరాటంలో మీకోసం కొంతమంది స్నేహితులు ఉన్నారు. ఎందుకంటే మీరు వారితోవైబ్ ఉంది.. ఫస్ట్‌లుక్‌లో సందీప్ కిషన్ వైల్డ్ యాక్షన్ అవతార్‌లో కన్పించారు. తను సిటీలో అల్లర్లలో పాల్గొన్న అతని స్నేహితుల బృందంతో పాటు కన్పిస్తున్నారు. వైబ్ కాలేజీ బేస్డ్ యాక్షన్, లవ్‌స్టోరీ. ఇది ఒక స్టూడెంట్, అతని స్నేహితులు సాధారణ వ్యక్తుల నుంచి రెబల్‌గా మారటం వరకు జరిగిన కథ అని మేకర్స్ తెలిపారు. మరిన్ని వివరాలు వెల్లడిస్తామని 2025 వేసవిలో వైబ్ చిత్రాన్ని విడుదల చేస్తామని తెలిపారు.

# ఆకట్టుకునే రీతిలో 'జితేందర్‌రెడ్డి'

బాహుబలి సినిమాతో జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందిన రాకేష్ వర్రే..గతంలో ఎవ్వరికీ చెప్పొద్దు' సినిమాతో హీరో, నిర్మాతగా మారిన సంగతి తెలిసిందే. రీసెంట్‌గా నిర్మాతగా పేకమేడలు చిత్రం టీజర్‌ను లాంచ్ చేసి మంచి కథ, కొత్త కథలను ప్రేక్షకులకు అందించాలనే ప్రయత్నంలోభాగంగా ఇపుడు జితేందర్‌రెడ్డి అనే చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. గతంలో రిలీజ్ చేసిన ప్రోమోకి, అస్సలు ఈ జితేందర్‌రెడ్డి ఎవరు.. హీరో ఫేస్ రివీల్ చేయకుండా విడుదల చేసిన పోస్టర్స్ కూడ మంచి ఆదరణ వచ్చింది.. ముదుగంటి క్రియేషన్స్ బ్యానర్‌లో రాబోతున్న ఈ జితేందర్‌రెడ్డి సినిమా రిలీజ్ డేట్‌ను యూనిట్ శనివారం విడుదల చేసింది. ఈ ఏడాది మే3న ఈచిత్రం విడుదల కానుందని చిత్ర దర్శకుడు విరించి వర్మ



తెలిపారు. ఈసినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ నుంచి కూడా మంచి స్పందన రాబట్టుకుంటోందని అన్నారు. హీరో ఎవరు అనది చూపించకుండా విడుదల చేసిన పోస్టర్స్ మంచి క్యూరియాసిటీని పెంచాయన్నారు. ఈ జితేందర్‌రెడ్డి జగిత్యాలలో 1980ల్లో యదార్థంగా జరిగిన కథ అని అన్నారు. రియల్‌స్టోరీని బాగా తియ్యటానికి చాలా రిసెర్చ్ అవసరమైందన్నారు. దాని కోసం తాను మా టీం వర్క్‌షాప్పులు చేసి రిఫరెన్సులు తీసుకున్నామన్నారు. మే 3న ప్రేక్షకుల ముందుకు వస్తుందని తెలిపారు. నిర్మాత ముదుగంటి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ, దర్శకుడు ఈచిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారని తెలిపారు. ఎవ్వరికీ కించపరిచేవిధంగా మాత్రం చేయలేదన్నారు. సుబ్బరాజు గారి లాటి విలక్షణ నటులు కూడా మనసుపెట్టి అద్భుతంగా ఈ కథ కోసం పనిచేశారని అన్నారు. మేం మొదటిసారి ఇండస్ట్రీకిలోకి ఈ సినిమాను చేస్తున్నామని అన్నారు.

# హీరో నితిన్ 'తమ్ముడు' మూవీ

టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటైన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్స్ నుంచి ఎన్నో బ్లాక్‌బస్టర్ చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ బ్యానర్ నుంచి క్రేజీ కాంబినేషన్‌లో ఎంటర్‌టైనర్ ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతోంది.. యూత్ స్టార్ నితిన్, ఎంసిఏ, వకీల్‌సాబ్ చిత్రా దర్శకుడు శ్రీరామ్ వేణు కలయికలో రూపొందుతున్న ఈచిత్రం 'తమ్ముడు'.. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. శనివారం యంగ్ టాలెంటెడ్ హీరో నితిన్ పుట్టిన రోజు సందర్భంగా తమ్ముడు సినిమా నుంచి మేకర్స్ టైటిల్ లోగో, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. టైటిల్ లోగో, పోస్టర్ చూస్తుంటే చాలా క్రియేటివ్‌గా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.. స్పెషల్ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం అన్ని ఎలిమెంట్స్‌తో ప్రేక్షకులను మెప్పించటానికి యూనిక్‌గా రూపొందుతోంది.. తమ్ముడు చిత్రంలో నితిన్ లుక్ చాలా కొత్తగా ఉంది.. పోస్టర్‌ను చూస్తుంటే ఓ బస్సు మీద చిన్ని పాటి గడ్డంతో నితిన్ కూర్చొని ఉన్నారు. ఆయనచేతిలో సుబ్రహ్మణ్యస్వామి ఆయుధమైన శూలం ఉంది. చూపులు కూడా తీక్షణంగా ఉన్నాయి. బస్సును ఓ మహిళ డ్రైవ్ చేస్తోంది.. బస్సలోసీనియర్ నటి లయ కన్పిస్తున్నారు. టైటిల్ లోగో, ఫస్ట్‌లుక్ ఆకట్టుకుంటున్నాయి.. గత చిత్రాలకంటే భిన్నంగా నితిన్ ఈచిత్రంతో మెప్పించబోతున్నారని తెలుస్తోంది. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. ఈ బ్లాక్‌బస్టర్ కాంబినేషన్‌తో రాబోతున్న ఈసినిమా కోసం అభిమానులు, సినీ ప్రేమికులు ఆసక్తిగాఎదురుచూస్తున్నారు.



బర్త్‌డే స్పెషల్

# రాబిన్‌హుడ్' స్పెషల్ పోస్టర్

హీరో నితిన్ తనకు బ్లాక్‌బస్టర్ 'భీష' అందించిన దర్శకుడు వెంకీ కుడు ముల దర్శకత్వంలో చేస్తున్న చిత్రం రాబిన్‌హుడ్... ఈచిత్రంతో మేకర్స్ ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ హ్యూమరస్ యాక్షన్ అడ్వెంచర్ టీజర్‌లో నితిన్ దొంగగా కన్పించారు. వెంకీ కుడుముల నితిన్ పాత్రను చాలా యూనిక్ ప్రజెంట్ చేశారు. నితిన్ పుట్టిన రోజు సందర్భంగా రాబిన్‌హుడ్ మేకర్స్ సరికొత్త పోస్టర్‌తో ముందుకు వచ్చారు. సినిమాలో ట్రెండీ లుక్‌లో కన్పించిన నితిన్ బర్త్‌డే స్పెషల్ పోస్టర్‌లో తన అన్ బిట బుల్ స్టైల్‌ను చూపించారు. బ్లూటూత్ డివైజ్‌లో మాట్లాడుతూ, గ్రేస్ ఫుల్‌గా నడుస్తూ కన్పించారు.. నితిన్ ప్యాంట్ పాకెట్స్‌లో గన్స్ కూడ ఉన్నాయి. అతను ఏజెంట్ లాగా ఉన్నాడు.. టిషర్ట్‌పై ఏజెంట్ ఆర్‌హెచ్ (రాబిన్‌హుడ్) అని రాసుంది. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈచిత్రానికి అత్యున్నత సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. ఈచిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్, వెన్నెల కిశోర్ కీలకపాత్రల్లోనటిస్తున్నారు.



# నాని 33 మూవీ అనౌన్స్‌మెంట్

'దసరా' మూవీ 2023లో బిగ్గెస్ట్ హిట్స్‌లో ఒకటి.. నానితో సహా ఈసినిమాలో భాగమైన ప్రతిఒక్కరికీ అత్యధిక వసూళ్లు తెచ్చిపెట్టింది.. దసరా త్రయం మరోసారి చేతులు కలిపింది. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ సుధాకర్ చెరుకూరి నిర్మించనున్న కొత్త చిత్రం నాని 33 కోసం దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో నాని మరోసారి చేతలుకలిపారు. శ్రీకాంత్ ఓదెల దసరాతో ఆకట్టుకునే అరంగేట్రంచేశారు. రచయితగా, దర్శకుడిగా తన సత్తా నిరూపించుకున్నారు.అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఎరుపురంగులో పెయింట్ వేయబడింది. ఇది వైలెన్స్‌ను సూచిస్తోంది. నాని గడ్డం, మెలితిప్పిన మీసాలతో మ్యాసీవ్ అవతార్‌లో కన్పిస్తు న్నారు. స్టైలిష్ షేడ్స్ ధరించి, గ్రేస్‌ఫుల్‌గా సిగార్‌ను కాలుస్తూ కన్పించారు.. నానిని పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లోప్రజెంట్ చేయటానికి శ్రీకాంత్ మరో విన్నింగ్ స్క్రిప్టురెడీ చేశారు. ప్యాషనేట్ ప్రొడ్యూసర్ సుధాకర్ చెరుకూరి ఈ కొత్తసినిమాన భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నారు. ఈచిత్రాన్ని 2025 వేసవిలో విడుదల చేస్తామని మేకర్స్ ప్రకటించారు.



# 'మంజుమ్మల్ బాయ్స్' విశేషాలు చెప్పిన దర్శకుడు

'మంజుమ్మల్ బాయ్స్' సినిమాను తెలుగులో మైత్రీ మూవీ మేకర్స్ విడుదల చేయటం గర్వంగా, సంతోషంగా ఉందని దర్శకుడు చిదంబరం ఎస్ పొదువల్ అన్నారు. బాక్సాఫీసు వద్ద రూ.200 కోట్లు కలెక్ట్ చేసిన తొలి మలయాళ సినిమా ఈచిత్రం చరిత్ర సృష్టిం చింది. ఇది యదార్థంగా గుణ కేవ్స్‌లో జరిగిన సంఘటన స్ఫూర్తితో కొచ్చికి చెందిన కొంద మంది స్నేహితలకథను అద్భుతంగా చూపించిన మలయాళ సర్వైవల్ థ్రిల్లర్‌గా తెలిపారు. ఈచిత్రంలో సౌబిన్ షాహిర్, గణపతి, ఖలీద్ రొహమాన్, శ్రీనాధ్ బాసి ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. ఆయన మాటల్లోనే.. మలయాళ ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. అది మాట టీం అందరికీ ఎంతో సంతోషాన్ని ఇచ్చింది.



 మేం మంచి సినిమా తీశాం. కంటెంట్ మీద మాకు నమ్మకం ఉంది. ఈసినిమా పెద్ద హిట్ అవుతుందని నమ్మకం ఉంది. అయితే రూ.200 కోట్ల కలెక్షన్స్ వస్తాయని ఊహించలేదు. కలెక్షన్స్ కోసం మేం సినిమా తీయలేదు. నేనుగానీ, నిర్మాతలు గానీ, ఎవ్వరం కలెక్షన్స్ గురించి ఆలోచించలేదు. నా మొదటి సినిమా జానెమన్.. 2021లో వచ్చింది.. ఆ తర్వాత కేరళలో కొందరు స్నేహితులు గుణ కేవ్స్‌కి వెళ్లారని, ఈ సంఘటన జరిగిందని నాకు తెలిసింది. ఆ స్నేహితుల కథ, వాళ్ల స్నేహం నన్ను ఎగ్జయిట్ చేసింది. అప్పట్నుంచి వర్క్ స్టార్ట్ చేశాను. రియల్‌గా మంజుమ్మెల్ బాయ్స్‌ను కలిశా. ఆల్‌రెడీ నేనొక సినిమా చేశానని చెప్పారు. అందరూ తమ జీవితాల్లో ఏం జరిగిందో వివరించారు. సినిమాకు కావాల్సిన మెటీరియల్ ఉందని అర్ధమైంది. ఇది ప్రజలకు చెప్పాల్సిన కథ.. సినిమా తీయాలి అన్నాను. వాళ్ల కథను సినిమా తీస్తానని చెప్పే సరికి ఎగ్జయిట్ అయ్యారు. రియల్ ఇన్‌సిడెంట్స్ బేస్ చేసుకుని కథలు రాయటం, టఫ్ ప్రాసెస్.. ముంజుమ్మల్ బాయ్స్ స్క్రిప్టు రాయటానికి నాకు ఏడాది, ఏడాదిన్నర పట్టింది. ఆ తర్వాత ప్రీ ప్రొడక్షన్ వర్క్ క్సోం ఆరు నెలలు తీసుకున్నాం. పోస్ట్‌ప్రొడక్షన్ వర్క్ కోసం మరో ఆరు నెలలు పట్టింది. సినిమా తీసే ప్రతి ప్రాజెస్ నేను ఎంజాయ్ చేశా.మంజుమ్మెల్ బాయ్స్ గుణ కేవ్స్ వెళ్లే వరకు ఆ కొడైకెనాల్ ట్రిప్, కేవ్స్ అవుట్ సైడ్ సీన్స్ అన్నీ రియల్ లొకేషన్స్‌లో తీవాం. కేవ్స్‌లో పలు సీన్స్ కోసం సెట్స్ వేశాం. ఆ నెట్‌వర్క్ కోసం నాలుగు నెలలు పట్టింది. షూటింగ్ ప్రాసెస్ అంతా ఈజీగా ఉంది. మేమంతా కలిసి టూర్ వెళ్లినట్టు రియల్ లొకేషన్స్‌లోఆడుతూ, పాడుతూ సినిమా చేశాం. మా సినిమా టీం అంతా కమల్‌సార్ ఫ్యాన్స్. అయన్ని కవటం మాకొక మేజికల్ మూమెంట్. నాకు సినిమా బాగా నచ్చింది.. అని కమల్‌హాసన్‌గారు చెప్పటం ఇంకా ఇంకా సంతోషం. అది మాకు పెద్ద అవార్డుతో సమానం. మమ్మల్ని ఆహ్వానించి మాతో విలువైన సమయాన్ని గడిపిన కమల్‌సార్‌కు ఎంత థాంక్స్ చెప్పినా తక్కువ అవుతుంది. మైత్రీ మూవీ మేకర్స్ గురించి మలయాళంలోకూడా తెలుసు. పుష్ప చేశారు కదా.. మైత్రీ రవిగారితో నేను మాట్లాడాను.. తెలుగులో ఆ సంస్థ ద్వారా సినిమా విడుదల కావటం నాకు ఎంతో సంతోషంగా, గర్వంగా ఉంది. మా సినిమాకు మంచి సపోర్ట్ దొరికింది. కేరళలో ఏం తెలుగు సినిమాలు ఎక్కువ చూస్తాం. అల్లు అర్జున్‌గారికి కేరళలో పెద్ద ఫ్యాన్ బేస్‌ఉంది. మలయాళంలో మంజుమ్మెల్ బాయ్స్‌కు వచ్చిన స్పందన తెలుగులో కూడా వస్తుందని ఆశిస్తున్నాను

## ఆమదాలవలసలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం



ఆముదాలవలస, మార్చి 30 ప్రభాతవార్త

ఆముదాలవలస మండల కేంద్రంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని శనివారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆముదాలవలస మండల ఫాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు జి.కృపావరం మాట్లాడు తూ మానవ జీవితానికి లోక రక్షకుడు ఏసుక్రీస్తు బోధనలే పరలోక ప్రాప్తికి మార్గమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

## మళ్లీ సీఎంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రావాలి : తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, మార్చి 30 ప్రభాతవార్త

నవరత్న పథకాలు ద్వారా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మరోసారి అధికారంలోకి వస్తేనే పేద ప్రజలు సుఖసంతోషాలతో ఉండగలరని సభాపతి స్థానిక వైఎస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆమదాలవలస మండలం కొర్లకోట గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు, ఈ నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని వివరించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం స్పీకర్ తమ్మినేని సీతారామ మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో కరోనా సమయంలో కూడా ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథకాలను యధావిధిగా అమలు చేశారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కరోనాను ఆరోగ్యశ్రీలో చేర్చి పేద ప్రజల జీవితాలకు భరోసా ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం జగన్ అన్నారు. అమ్మఒడి, చేయూత, వాహనమిత్ర, రుణమాఫీ వంటి దాదాపు 33 సంక్షేమ కార్యక్రమాలు ద్వారా పేద ప్రజల జీవన లబ్ధిదారులను ప్రమాణాలను పెంచేందుకు సీఎం జగన్మోహన్‌రెడ్డి అవిశ్రాంతం శ్రమించారన్నారు. నిత్యం పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం పరితపించే ఇటువంటి సీఎం మరోసారి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలు ఆనందం, సుఖ సంతోషాలతో జీవించగలరన్నారు. ఓట్లు కోసం తప్పుడు హామీలు ఇచ్చే ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ బెండి గోవిందరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, నాయకులు, తిర్లింగి రామారావు, బొడ్డేపల్లి నారాయణరావు, నిరంజన్‌బాబు, కూటుకుప్పల సన్యాసిరావు, ఎన్ని రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కుపై అవగాహన




కంచిలి, మార్చి 30 ప్రభాతవార్త

ఈ ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో 18 సంవత్సరాలు పైబడిన వయోజనులందరూ తమ ఓటుహక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని అధికారులు తెలిపారు. నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆదేశాల మేరకు శనివారం కంచిలి మండల పరిధిలో గల తలతంపర, కాళింగపుట్టుగ, కొన్నాయిపుట్టుగ, కొక్కిలిపుట్టుగ పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటర్లును చైతన్యపరిచే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంఈఓ ఎస్.శివరాంప్రసాద్, బిఎల్ఓ వి.జయలక్ష్మి, రాంబాబు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## పీఓల విధులు అత్యంత ప్రతిష్టాత్మకం : కలెక్టర్



ఆముదాలవలస, మార్చి 30 ప్రభాతవార్త

ఎన్నికల నిర్వహణలో పీఓ, ఏపీఓలదే కీలక పాత్ర అని, పీఓల విధులు అత్యంత ప్రతిష్టాత్మకమని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మంజీర్ జిలాని సమూన్ అన్నారు. శనివారం ఆముదాలవలస మండలంలో కొర్లకోటలో ఉన్న శ్రీనివాస ఫంక్షన్‌హాల్‌లో కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ రోజున సంబంధిత పోలింగ్ బూత్‌లో పీఓదే పూర్తి అధికారమన్నారు. అందరి విధులపైనా పీఓలకు అవగాహన ఉండాలని సూచించారు. రీపోలింగ్‌కు ఎక్కడా అవకాశం ఇవ్వకూడదని, ఎట్టి పరిస్థితిలోనూ తప్పులు, పొరపాట్లు జరగకూడదన్నారు.



ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఖచ్చిత ంగా అమలు చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎటువంటి అనుమానాలు ఉత్పన్నమైనా జిల్లా ,నియోజకవర్గస్థాయి మాస్టర్ ట్రైనీస్‌ని అడిగి అనుమానాలు నివృత్తి చేసుకోవాలన్నారు. హింసకు తావు లేకుండా ఎన్నికలు తిరిగి నిర్వహించే అవసరం రాకుండా పూర్తి స్వేచ్ఛగా సజావుగా ఈ దఫా సార్వత్రిక ఎన్నికలను నిర్వహించడమే లక్ష్యంగా ఈసీ పని చేస్తోందన్నారు. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ ఏజెంట్లుగా వాలంటీర్లు ఉండకూడదన్నారు. ముందు రోజు రాత్రే తప్పనిసరిగా పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలని ఉదయం 5.30 గంటలకే మాక్ పోల్ జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణలో పలు మార్పులు జరిగాయని, వాటికి సంబంధించి మార్గదర్శకాలు మాస్టర్ ట్రైనీస్ వివరిస్తారన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారమేఅందరూ నడుచుకోవాలన్నారు. శిక్షణ తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలని, పూర్తిస్థాయి దృష్టి సారించాలన్నారు. ఈసీ నిబంధనలను అధికారులంతా తప్పనిసరిగా పాటించాలన్నారు. ఉన్నతాధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వేణుగోపాల్, ఎలక్షన్ డిటి నాయక్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలే వైఎస్సార్‌సీపీకి శ్రీరామరక్ష ఎమ్మెల్యే కళావతి



వీరఘట్టం, మార్చి 30 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలే వైఎస్సార్‌సీపీకి శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్ అన్నారు. శనివారం వీరఘట్టం మండలంలోని నడిమికెల్ల, కడకెల్ల విక్రమపురం, కంబరవలస, నడుకూరు గ్రామాల్లో వారు ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఆయా గ్రామాల్లోని అన్ని వీధుల్లో ఉన్న మహిళలు ఎమ్మెల్యే కళావతికి హారతులు ఇస్తూ విజయ తిలకాన్ని దిద్దుతూ బ్రహ్మరథం పట్టారు. జైజగనన్న అంటూ ఆడపడుచులు నినాదాలు చేశారు. ఎమ్మెల్యే కళావతి తమ గ్రామాల్లో పర్యటించడంతో రెట్టింపు ఉత్సాహంతో వైఎస్సార్ సీపీ శ్రేణులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఎమ్మెల్యే కళావతమ్మకు మద్దతుగా మేమంతా సిద్ధం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కడకల్లా, నడుకూరు గ్రామాలకు చెందిన పలువురు టీడీపీ నుంచి వైకాపా పార్టీలో చేరారు.

## రాజకీయాల్లో నూతన ఒరవడి సృష్టిస్తా!

**కుటుంబ పాలనకు స్వస్తి పలకాలి : సువ్వారి గాంధీ**



ఆముదాలవలస, మార్చి 30 ప్రభాతవార్త

రాజకీయాల్లో నూతన ఒరవడి సృష్టించేందుకే ఎన్నికల బరిలో స్వతంత్రంగా పాల్గొంటున్నానని స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి సువ్వారి గాంధీ అన్నారు. శనివారం లక్ష్ముడుపేడ గ్రామంలో ప్రచారం నిర్వహిస్తూ మాట్లాడారు. కుటుంబ పాలనకు స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ద్వారా అభివృద్ధికి కృషి చేశానని అందుకు మీ అందరి సహకారం అందించాలని కోరారు. దశాబ్దాల పాలనలో మామా అల్లుళ్ల నియోజకవర్గ అభివృద్ధికి కనీస చర్యలు చేపట్టలేదని విమర్శించారు. ఒక అవకాశం ఇస్తే నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడతానని తెలిపారు. కనీస అభివృద్ధికి చర్యలు తీసుకుని నాయకులను ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని తద్వారా నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడే వ్యక్తిని శాసనసభకు పంపాలని సూచించారు. కార్యక్రమంలో సాయికుమార్ మన్మధరావు, గోపి రాజశేఖర్, సూర్యారావు, ఎస్.దివ్య సువర్ణ సూరిబాబు, భాస్కరరావు, షన్ముఖరావు, మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ జీసస్



ఇచ్ఛాపురం, మార్చి 30 ప్రభాతవార్త

ఏసుక్రీస్తు పునరుత్థానం కాంక్షిస్తూ క్రైస్తవులు రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. గుడ్ ఫ్రైడే తర్వాత రోజు, ఈస్టర్‌సండేకు ముందు రన్ ఫర్ జీసస్ నిర్వహిస్తారు. ఎంపీడీఓ కార్యాల యం నుంచి సురంగిరాజా మైదానం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆంధ్రాబాపిస్టు చర్చి అధ్యక్షులు ప్రత్తి విజయ్‌కుమార్, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్, ఫాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు ఎలియా, ప్రభుదాస్, సుందరరాజు, పాల్, ప్రవీణ్‌కుమార్, ప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

## నౌపడలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్‌మార్చ్



సంతబొమ్మాళి, మార్చి 30 ప్రభాతవార్త

రాబోవు సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకోవచ్చని నౌపడ ఎస్సై కిషోర్‌వర్మ పేర్కొన్నారు. ఇందులో భాగంగా శనివారం నౌపడ వీధుల్లో కేంద్ర పోలీసు బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కిషోర్‌వర్మ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు, ప్రజాప్రతినిదులు సహకరించాలని ఆయన కోరారు. సభలు, సమావేశాలు నిర్వహించాలంటే ముందుగానే అనుమతి తీసుకోవాలని తెలిపారు. నిబంధనలను అతిక్రమించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరాదన్నారు. కార్యక్రమంలో ఎఎస్సై మెట్ట చంద్రరావు, కానిస్టేబుల్ రాజు, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

## బంకివాడలో మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమం



కొత్తూరు, మార్చి 30 ప్రభాతవార్త

కొత్తూరు మండలం పొన్నుటూరు సచివాలయం పరిధి బంకిగూడలో వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి రెడ్డి శాంతమ్మ ఆదేశాలు మేరకు శనివారం వైకాపా నేత మాతల సర్పంచ్ ప్రతినిధి కలమట రమేష్ గడపగడపకు వెళ్లి మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు ఆయన గడచిన ఐదేళ్ల కాలంలో వైకాపా ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ పాతపట్నం శాసనసభ్యురాలు, ప్రస్తుత వైకాపా ఎమ్మెల్యే ప్రతినిధి రెడ్డి శాంతి మండలంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి గురించి గ్రామస్తులకు తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులుగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్ (ఎంపి) రెడ్డి శాంతి (ఎమ్మెల్యే)లను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కలమట రమేష్ అభ్యర్థించారు. అనంతరం కొత్తూరు మండలం మహాదేవపురంలో గద్దెవారి వివాహ విందులో పాల్గొని పెండ్లి కుమార్తెకు కలమట రమేష్‌తన దివ్యాశీస్సులు అందించారు. కార్యక్రమంలో కలమట రమేష్ వెంట బోడసింగి గిరి, పిఎసిఎస్ డైరెక్టర్ గార రాజులునాయుడు, కురిగాం సర్పంచ్ సీపాన అశోక్‌కుమార్, పొన్నుటూరు వైస్ ప్రెసిడెంట్ చిన్నారావు, డోల లోకేష్, వైఎస్సార్ సీపీ అభిమానులు పాల్గొన్నారు.

## అచ్చెన్నను కలిసిన కొత్తూరు తెదేపా సీనియర్ నేతలు

**మాజీ ఎమ్మెల్యే కలమట మాట తీరు మార్చుకోవాలని హితవు పలికిన పార్టీ అధ్యక్షులు**



కొత్తూరు, మార్చి 30 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు కొత్తూరు మండలానికి చెందిన పలువురు తెలుగుదేశం సీనియర్ నేతలు శనివారం కోటబొమ్మాళి టీడీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువ కప్పారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు కొత్తూరు నేతలతో మాట్లాడుతూ పాతపట్నంలో నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలంలో పార్టీ ప్రస్తుత పరిస్థితులను, పరిణామాలను అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది. నియోజకవర్గ పార్టీ పరిస్థితుల గురించి ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయాలకు ప్రతి ఒక్కరం కట్టుబడి ఉంటూ మిత్ర పక్షాల ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించడంలో సైనికుల్లా పని చేయాలని సూచించారు. పాతపట్నం టికెట్ ఆశించి చివరి నిమిషంలో భంగపడ్డ మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి తన భాషను మార్చుకోవాలని ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు హితవు పలికారు. ఇటీవల నివగాంలో జరిగిన కార్యకర్తలు, నేతల సమన్వయసమావేశంలో తెదేపా అధిష్టానంపై అదే విధంగా కింజరాపు కుటుంబంపై చేసిన విమర్శలు సరికావని అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. తెలుగుదేశం పార్టీ అలాగే కింజరాపు కుటుంబం కలమట కుటుంబానికి ఇచ్చిన ప్రాధాన్యత ఏమిటో పాతపట్నం నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు. ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే కలమట తన తీరు మార్చుకుంటే మంచిదన్నారు. లేకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించినట్లు తెలిసింది. తెదేపా రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడును కలిసిన వారిలో మాతల గాంధీ, గెడ్డవలస కమలాకర్, అగతముడి మాధవరావు, వనప లాయర్ సుధ, పెద్దిన అమర్, ముగితి కృష్ణయాదవరాజు ఉన్నారు.

## విజయమ్మ గెలుపు కోసం ప్రచారం



ఇచ్ఛాపురం, మార్చి 30 ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయమ్మ గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ ప్రచారం నిర్వహించారు. 4 మరియు 5 వార్డుల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థితో పాటు ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలకరాజ్యలక్ష్మి, పిలకసంతు, పట్టణ పార్టీ అధ్యక్షులు బలివాడ ప్రకాశరావుపట్నాయక్, సాలిన ఢిల్లీరావు, గేదెల సోమయ్య, కిరమణి బెహరా, ప్రత్తి అన్వేష్, సుగ్గు ప్రేమ్‌కుమార్, తేజేశ్వరరావు, పరపటి కోటి, జగన్నాయకులు పాల్గొన్నారు.

## 'సమన్వయ సమావేశం నిర్వహించేంత వరకు ఎమ్మెల్యే అశోక్‌కు సహకరించేది లేదు'

**నియోజకవర్గ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి**



ఇచ్ఛాపురం, మార్చి 30 ప్రభాతవార్త

ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థిగా బరిలో ఉన్న సిటింగ్ ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కు సమన్వయ సమావేశం నిర్వహించే వరకు సహకరించేది లేదని బిజెపి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి చెప్పారు. ఈ మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముఖ్యులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల మేరకు అసెంబ్లీ స్థాయిలో తెలుగుదేశం, జనసేన, బిజెపి సమన్వయకమిటీ మరియు మండలానికి నలుగురితో కమిటీ ఏర్పాటు చేసి సమావేశం నిర్వహించాలని చెప్పారు. ఇంత వరకు ఎటువంటి సమావేశం నిర్వహించలేదని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గపరిధిలో 6 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు జరిపినప్పటికి ఇచ్ఛాపురంలో బిజెపితో కలిసి వెళ్లేదిశగా సమావేశం ఏర్పాటు చేసేంత వరకు సహకరించబోమని చెప్పారు. ఈ సమావేశంలో ఆశి సత్యం, బర్రి రామ్మూర్తి, సుశీల, విశ్వనాధరెడ్డి, భగవాన్, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు




ఇచ్ఛాపురం, మార్చి 30 ప్రభాతవార్త

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ నవీన్‌కుమార్ హెచ్చరించారు. స్థానిక ఆర్.జె ఫంక్షన్ హాలులో పీఓలు, ఏపీఓలతో శిక్షణ తరగతులు నిర్వహించారు. గత ఎన్నికల్లో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా పని చేయాలని చెప్పారు. మే 12 పోలింగ్ సామాగ్రి పంపిణీ చేస్తామని చెప్పారు. రీపోలింగ్‌కు అవకాశం లేకుండా ఓటింగ్ శాతం పెంచేలా కృషి చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఎన్నికల అధికారి సుదర్శన దొర తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర పంచాయతన దేవాలయ శిఖర పునఃప్రతిష్ట



కోటబొమ్మాళి, మార్చి 30 ప్రభాతవార్త

మండలం హరిశ్చంద్రపురం గ్రామంలో శ్రీ రాజరాజేశ్వరి సహిత వెంకటేశ్వర పంచాయతన దేవాలయ పునఃప్రతిష్ట కార్యక్రమం శనివారం నుంచి అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభ ంమయ్యాయి. ఉదయం 8 గంటల నుంచి ప్రతిష్ట విగ్రహములు, తిరువీధి (గ్రామ ప్రదర్శన) 10.30 గంటలకు విఘ్నేశ్వరపూజ, పుణ్యాహ వచనం, పరిషత్ ప్రాయచిత్తం, పంచద్రవ్య మండపారాధన, రక్షా సూత్రధారణ, అఖండ దీప స్థాపన, జలాదివాసాంతం జరిగాయి. సాయంకాలం 5 గంటలకు ప్రతిష్ట సంకల్పం, యాగశాల ప్రతిష్ట వాస్తు యోగిని క్షేత్ర పాలక నవగ్రహ సర్వతోభద్ర మండల ఆవాహన ఆరాధన కుంకురార్పన అగ్నిప్రతిష్ట, పతాక ప్రతిష్ట, వేద స్వస్తి తీర్థప్రసాద వితరణ తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీరామానంద దైవజ్ఞ శ్రీ పెంట వెంకట సుబ్రహ్మణ్యం శర్మ మరియు గ్రామదేవాలయ పురోహితుల పర్యవేక్షణలో సహాయ సహకారాలతో సుప్రసిద్ధ వేద పండితులచే ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా జరిగాయి.

శ్రీకాకుళం వార్త



## మత్స్యకార గ్రామాల్లో తెలుగుదేశంపార్టీకి ఆపూర్వ ఆదరణ



కవిటి, మార్చి 30 ప్రభాతవార్త

మండలంలోని మత్స్యకార గ్రామాల్లో తెలుగుదేశంపార్టీ ఆపూర్వ ఆదరణ లభిస్తుంది. ఈమేరకు శనివార ంనాడు ఎమ్మెల్యే సతీమణి నీలోత్పల మత్స్యకార గ్రామాలైన చిన్ని, పెద్దకర్రి వానిపాలెం, ఇద్దివాని పాలెం, బట్టివానిపాలెం మత్స్యకార గ్రామాల్లో తన భర్త ఎమ్మెల్యే బెందాళం ఆశోక్‌ను అలానే ఎంపి రామ్మోహన్ నాయుడు బలపరిచి సైకిలు గుర్తుపై ఓట్లు వేసి అత్యదిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేపట్టారు. ఈ సందర్భముగా మత్స్యకార గ్రామాల్లో తెలుగుదేశంపార్టీ లభిస్తున్న ఆదరణ చూస్తే తెలుగుదేశంపార్టీ పూర్వవైభవం వచ్చిందా అనే ఆశ్చర్యం కలిగిస్తుంది. కాగా నీలోత్పల పలుచోట్ల మాట్లాడుతూ తెలుగుదేశం విజయం అబివృద్ధికి మార్గం అని సంక్షేమ పథకాలు తెలుగుదేశంపార్టీతోనే వచ్చాయని అన్నారు. ఈకార్యక్రమ ములోమాజీ జెడ్పిటిసిలు బెందాళం రమేష్, పొందల క్రిష్ణారావు, పలువురు దేశం అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితులకు అండగా అంబేడ్కర్ హెల్పింగ్ హేండ్స్



కవిటి, మార్చి 30 ప్రభాతవార్త

మండలం డి గొనపుట్టుగ పంచాయితీలోగల అంబేడ్కర్ హెల్పింగ్ హేండ్స్ సంఘం కిడ్నీ బాధిత కుటుంబానికి అండగా నిలిచింది. ఈమేరకు శనివారంనాడు విశాఖపట్నంకు చెందిన ఇద్దరు కిడ్నీ బాధితులైన అచ్చెమ్మ, నరసమ్మలకుపదివేలరూపాయిల ఆర్థిక సహకారం అందించి ఆదుకున్నారు. ఈ ఇద్దరు రోగులు గత కొంతకాలం కిడ్నీ వ్యాధితో బాదపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. సమాచారం తెలుసుకున్న అంబేడ్కర్ హెల్పింగ్ హేండ్స్ ప్రతినిధులు విశాఖపట్నం వెల్లి వారికి ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమములో బి ఆనంద, పి మధు, ఎ హేమకుమార్, డి మోహన్‌బాబు పాల్గొన్నారు.

## కొత్తపేటలో ఘనంగా రామాలయ ప్రతిష్టా ఉత్సవాలు



నెల్లిమర్ల, మార్చి 30 ప్రభాతవార్త

మండలంలోని కొత్తపేటలో నూతనంగా నిర్మించిన కోదండ రామాలయ ప్రతిష్టా ఉత్స వాలు శనివారం శాస్త్రోక్తంగా జరిగాయి. ఉదయం 8 గంటల నుంచి ప్రారేపాసన, సూక్ల హోమా లు, ముహూర్తకాలంలో గర్తన్యాస, ధాతున్యాస, రత్నన్యాస, యంత్రమూర్తి, శిఖర ప్రతిష్ట, కళన్యాసహోమాలు, నేత్రోన్మేళనం, ధేను, ధర్పణ, శీఘ్ర దర్శనాలను నిర్వహించారు. జయాది పూర్ణాహుతి హోమాలు, కూష్మాండ బలి, అమృత స్నానం, ఆశీర్వచనం, పండిత సత్కారాలు, మంగళహారతి నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ పెద్దల ఆద్వర్యంలో జరిగాయి. ప్రతిష్టా మహోత్సవాలకు గ్రామస్తులు, భక్తులు అదిక సంఖ్యలో హాజరయ్యారు.

## అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, మార్చి 30 ప్రభాతవార్త

మండలంపెద్ద బమ్మిడి పంచాయతీ నిమ్మాడ జంక్షన్‌లోని శ్రీఅభయాంజనేయస్వామిని టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు శనివారం దర్శించుకున్నారు. పురోహితులు మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేకపూజలు నిర్వహించారు. గ్రామపెద్దలు, పురోహితులు దుశ్శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శిమ్మ నారాయణరావు తదితరులు ఉన్నారు.

## విజయం వైసీపీదే



కోటబొమ్మాళి, మార్చి 30 ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధిస్తుందని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, పిఎసిఎస్ అధ్యక్షులు బాడాన మురళిలు అన్నారు. శనివారం మండలం చిట్టివలస పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో అభివృద్ధి సంక్షేమాలే గెలిపిస్తాయని మళ్లీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అవుతారని వారన్నారు. మౌళిక సదుపాయాల కల్పనలో మన రాష్ట్రం దేశంలోనే అగ్రగామి అన్నారు. ఇంటింటా తిరుగుతూ ఎవరికి ఎంతెంత లబ్ధి చేకూరిందన్నది వివరించారు. వైసీపీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆదరించాలని వారు కోరారు. అలాగే టెక్కలి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు శ్రీకాకుళం పార్లమెంట్ అభ్యర్థి పేరాడ తిలక్‌లకు ఆదరించి చట్ట సభలకు పంపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దుక్క రోజా రామకృష్ణారెడ్డి, సర్పంచ్ సంపతిరావు వెంకటరమణ మూర్తి, ఎంపీటీసీ ప్రతినిధి బగాది దివాకర్, మండల విప్ బొడ్డు అప్పన్న, జెసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, ఎంపీటీసీ ప్రతినిధి బొడ్డు చెంచులు, మెట్ట సింహాచలం, సీనియర్ నాయకులు పేడాడ వెంకటరావు, కవిటి రామరాజు, మూల మోహన్, బమ్మిడి గణపతిస్వామి, సనపల కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

## కొత్తమ్మతల్లి నూతన దేవాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న దువ్వాడ, పేరాడ



కోటబొమ్మాళి, మార్చి 30 ప్రభాతవార్త

మండలం చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామంలో శ్రీకొత్తమ్మతల్లి దేవాలయ నూతన ప్రారంభోత్సవంలో వైసీపీ టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుళం పార్లమెంట్ అభ్యర్థి పేరాడ తిలక్‌లు శనివారం పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు కోటబొమ్మాళి, నందిగాం మండలాల ఎంపీపీలు రోణంకి ఉమామల్లేశ్వరరావు, ఎం.శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, మండల విప్ బొడ్డు అప్పన్న, జెసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, పేడాడ వెంకటరావు, కవిటి రామరాజు, బమ్మిడి గణపతి స్వామి, ఎంపీటీసీ ప్రతినిధి బొడ్డు చెంచులు, చిట్టివలస సర్పంచ్ సంపతిరావు వెంకటరమణమూర్తి, హనుమంతు దాలయ్య, తదితరులు పాల్గొనగా వీరందరికీ గ్రామపెద్దలు దుశ్శాలువతో సత్కరించారు.

## అభివృద్దే ధ్యేయంగా జగన్ పరిపాలన



సోంపేట, మార్చి 30 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త, ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ మండలం ఉప్పలాం పంచాయతీ గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు, అభివృద్ధి రాష్ట్ర వ్యాప్తంగా చేస్తూ జనరంజకమైన పాలన అందిస్తూ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉన్నారని తెలుపుతూ మళ్లీ రాష్ట్రానికి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా మరొకసారి అవకాశం ఇస్తే ప్రజలంతా సుఖసంతోషాలతో ఉంటారని, రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని, అభివృద్ధిలో రాష్ట్రం దేశంలో ముందు వరుసలోకి తీసుకొస్తారని తెలిపారు. ప్రజలంతా ఇచ్ఛాపురం నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, శ్రీకాకుళం ఎంపిలను అత్యధిక మెజార్టీతో గెలిపించి జగన్మోహన్‌రెడ్డికి కానుకగా ఇవ్వాలని ఉప్పలాం పంచాయతీ గ్రామాల్లో గడపగడపకు వెళ్లి ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ నిమ్మన దాసు, మత్స్యకార కార్పోరేషన్ డైరెక్టర్ మద్దు రాజారావు, మండల పార్టీ అధ్యక్షులు శిలగాన భాస్కరరావు, మండల జెసిఎస్ అధ్యక్షులు బుద్దాన శ్రీకృష్ణ, సర్పంచ్ బట్టి మాధవరావు, ఎంపీటీసీ మైలపల్లి నరేంద్ర, పండు బాబు, రాజారావు, అమర లోకనాథం, వెదుళ్ల జయరాం, జానకిరావు, పార్టీ నాయకులు, గ్రామపెద్దలు ఉన్నారు.

31-3pg10.qxd:31-3pg10.qxd 1/1/02 6:00 AM Page 1



# సమ్‌థింగ్ ఈజ్ ముంబై ఇండియన్స్ ఫిషి



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో అత్యంత విజయ వంతమైన జట్లలో ముంబాయి ఇండియన్స్ ఒకటి. పేరు ప్రఖ్యాతలు, ఫ్యాన్ బేస్, జట్టు విలువ పరంగా ఎటువంటి ఢోకా లేదు. మిగిలిన ఫ్రాంచైజీల కంటే ముందే ఐదు ట్రోఫీలు నెగ్గిన టీమ్‌గా మంచి గుర్తింపు ఉంది. అయితే ఇదంతా నిన్నటి వరకూ. కెప్టెన్సీ మార్పుతో ఇప్పుడు ఆ జట్టును మునిగిపోయే నావలా మార్చేసింది. అభిమానుల మద్దతు లేదు, ముఖ్యంగా జట్టులోని ఆటగాళ్ల మధ్య అసలే సఖ్యత, సమన్వయం లేదు. రెండు వర్గాలుగా విడిపోయిన ఆటగాళ్లతో ఇప్పుడు ముంబాయి ఇండియన్స్‌లో సమ్‌థింగ్ ఈజ్ ఫిషి అన్నట్లు తయారైంది. ముంబాయి ఇండియన్స్‌లో కెప్టెన్సీ మార్పు జట్టును రెండు గ్రూపులోగా విభజించినట్లయింది. తమ జట్టుకు 5 ట్రోఫీలను అందించిన మేటి సారథి రోహిత్ శర్మను ఈ సీజనుకు ముందు తప్పించి గుజరాత్ టైటాన్స్ నుండి అరువు తెచ్చుకున్న హార్దిక్ పాండ్యను కెప్టెన్‌గా నియమించడంపై రెండు నెలల నుంచే అసహనం నెలకొంది. ముంబాయి కెప్టెన్‌గా ఊహించుకోవడానికి ఇష్టపడని ఆ జట్టు అభిమానులు

## కెప్టెన్సీ మార్పుతో జట్టు రెండు గ్రూప్‌లు

ఎంఐ ఆడుతున్న మ్యాచ్‌లలో బహిరంగంగానే అతడిని హేళనచేస్తూ ఆగ్రహ జ్వాలలు వెళ్లగక్కుతున్నారు. దీనికి కొనసాగింపుగా ముంబై డ్రెస్సింగ్ రూమ్‌లో టీమ్ రోహిత్ వర్సెస్ టీమ్ హార్థిక్‌గా ఆటగాళ్ల విడిపోయినట్లు పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. కాగా మైదానంలో హార్థిక్ తీసుకుంటున్న నిర్ణయాలు వివాదాస్పదమవుతున్నాయి.

స్టార్ పేసర్ బూమ్రాను పక్కనపెట్టి 3 లేదా 4 ఓవర్లో బౌలింగ్‌కు దించడం, సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌లో అసలు అనుభవం లేని దక్షిణాఫ్రికా పేసర్ క్వెనా మపాకాకు ఓపెనింగ్ ఓవర్ ఇవ్వడం, హైదరాబాద్ బ్యాటర్లు ఎడాపెడా పరుగులు రాబడుతున్నా కొయెట్టితో వరుస ఓవర్లు వేయించడం వంటి నిర్ణయాలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు ఎంఐ సారథి మైదానంలో వ్యవహరిస్తున్న తీరు కూడా చర్చనీయాంశమవుతోంది. రోహిత్‌ను బౌండరీ లైన్ వద్దకు ఫీల్డింగ్‌కు పంపడాన్ని ముంబాయి అభిమానులైతే అసలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇక హార్థిక్ సారథ్యంపైఇదివరకే బూమ్రా, సూర్యకుమార్ యాదవ్ ఇన్‌స్టాగ్‌రామ్ స్టోరీస్ ద్వారా తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు డ్రెస్సింగ్ రూమ్‌లోనూ బూమ్రా, తిలక్ వర్మ, ఆకాశ్ మధ్వాల్ వంటి పాత ముంబై ప్లేయర్లు ఒక వర్గంగా ఉండగా, రోహిత్‌కు విధేయుడిగా ఉన్న ఇషాన్ కిషన్ ఇప్పుడు పాండ్య గ్రూప్‌లో చేరినట్లు చర్చ జరుగుతోంది. హార్థిక్ తన సొంత జట్టును నిర్మించుకునేందుకు గత సీజన్‌లో ఆడిన కీలక ప్లేయర్లను వదిలేసినట్లూ వార్తలు వస్తున్నాయి. కాగా కెప్టెన్సీ మార్పుపై రోహిత్ శర్మ ఇంత వరకూ బహిరంగంగా స్పందించకపోయినా, అతడు అసంతృప్తితోనే ఉన్నట్లు బహిరంగంగా వినిపిస్తోంది. హిట్ మ్యాన్ ముంబై క్యాంప్‌లో చేరగానే హార్థిక్ వెళ్లి హగ్ చేసుకున్న ఫొటోలను ముంబై షేర్ చేసి అంతా బాగానే ఉంది అన్నట్లు చూపించే ప్రయత్నం చేయాలని చూసినా, ఇద్దరి మధ్య టివీలలో సంభాషణలను చూస్తున్న వారికి అర్థమవక మానదు. ఇది ఇలాగే కొనసాగితే ముంబాయి ఇండియన్స్‌కు మరో సీజన్‌లోనూ నిరాశ తప్పదని క్రికెట్ ప్రముఖులు విశ్లేషిస్తున్నారు.




## జట్టును వదలి ఇంటికెళ్లిపోయిన హార్దిక్

**న్యూఢిల్లీ:** ముంబాయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్య ప్రస్తుతం పెద్ద ఎత్తున విమర్శలను ఎదుర్కొంటున్నాయి. ఓ వైపు కెప్టెన్సీలోను, మరోవైపు ప్లేయర్‌గాను ఫెయిల్యూర్ అవుతూ తీవ్ర ఒత్తిడిలో పాండ్య సతమతమవుతున్నాడు. దీనికి తోడు వ్యక్తిగతంగా ఈ ముంబాయి ఇండియన్స్ కెప్టెన్ ఆటిట్యూడ్ ఎవరికీ నచ్చడం లేద. ఎన్నో అంచనాల మధ్య ముంబాయి జట్టులోకి రాయల్‌గా అడుగుపెట్టిన పాండ్యకు ప్రస్తుతం కష్టకాలం ఎదురైంది. ఇప్పటి వరకూ ఆడిన తొలి రెండు మ్యాచ్‌ల్లోనూ ముంబాయి ఇండియన్స్ జట్టు పరాజయం పాలైంది. ఈ మ్యాచ్ తర్వాత జరిగే మ్యాచ్‌కు మూడు, నాలుగు రోజుల పాటు విరామం రావడంతో హార్దిక్ ఒక కీలక నిర్ణయం తీసుకున్నాడు. ఈ సమయంలోనే సన్ రైజర్స్‌తో ఓటమి చెందిన తర్వాత ముంబాయి జట్టు సొంత గడ్డపై అడుగు పెట్టింది. అయితే హార్దిక్ విమానాశ్రయంలో దిగిన వెంటనే జట్టును వదలిపెట్టి ముంబైలోని తన ఇంటికి వెళ్లిపోవడం తాజాగా చర్చనీయాంశమైంది. ఆటకు నాలుగు రోజుల విరామం వచ్చిన సమయంలో ఆ సెలవులను ఎప్పుడూ జట్టుతో కలిసి గడిపే పాండ్య ఈ సారి జట్టును పక్కన పెట్టి తన కుటుంబంతో గడపాలని నిర్ణయం తీసుకున్నాడు. దీంతో హార్దిక్ విమానం దిగిన వెంటనే జట్టు సభ్యులను వదలిపెట్టి కారులో తన ఇంటికి వెళ్లిపోయారు. కాగా ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 తొలి మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హార్దిక్ పాండ్య సారథ్యంలోని ముంబాయి ఇండియన్స్ జట్టు ఓడిపోయింది. ఆ తర్వాత మ్యాచ్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్‌పై 31 పరుగుల తేడాతో ఘోరంగా పరాజయం పాలైంది. ఇక తాజాగా ముంబాయి ఇండియన్స్ తన తదుపరి మ్యాచ్ ఏప్రిల్ 1వ తేదీన రాజస్థాన్ రాయల్స్‌తో తలపడనుంది. సొంత గడ్డపై వాంఖడేలో ఈ మ్యాచ్ జరగనుంది. మరి హార్థిక్ పాండ్య ముంబాయి జట్టును విజయాల బాట పట్టిస్తారా లేదా అనేది పెద్ద ప్రశ్నగా తయారయింది.

## లక్ష్యసేన్‌కు పారిస్ బెర్త్ ఖరారు

### 20 ఏళ్ల తర్వాత ఒలింపిక్స్‌లో ఇద్దరు ప్లేయర్లు



**న్యూఢిల్లీ:** ఇండియా యంగ్ షట్లర్ లక్ష్యసేన్ పారిస్ ఒలింపిక్స్ బెర్త్‌ను ఖరారు చేసుకున్నాడు. బాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ (బీడబ్ల్యూఎఫ్) ర్యాంకింగ్స్‌లో ఇండియా నుండి హెచ్ ఎస్ ప్రణయ్, లక్ష్యసేన్ వరుసగా 9, 13వ ర్యాంక్‌ల్లో కొనసాగుతున్నారు. ర్యాంకింగ్స్ ప్రకారం టాప్-16లో ఉన్న ప్లేయర్లకు ఒలింపిక్స్‌లో పోటీపడే అవకాశం దక్కుతుంది. దీంతో ఇండియా నుండి మెన్స్ సింగిల్స్‌లో ప్రణయ్, లక్ష్యసేన్ బరిలోకి దిగనున్నారు. ఇదే జరిగితే 20 ఏళ్ల తర్వాత మళ్లీ ఇండియా నుండి ఇద్దరు ప్లేయర్లు మెన్స్ సింగిల్స్‌లో బరిలో ఉంటారు. 2004 ఏథెన్స్ ఒలింపిక్స్‌లో అభిమన్ శ్యామ్ గుప్తా, నిఖిల్ నెట్కర్ ఒలింపిక్స్‌లో ఆడారు. ఫ్రెంచ్ ఓపెన్, ఆల్ ఇంగ్లండ్‌లో సెమీస్‌కు చేరుకోవడం ద్వారా లక్ష్యసేన్ తన ర్యాంక్‌ను గణనీయంగా మెరుగుపర్చుకున్నాడు. ఇక విమెన్స్ సింగిల్స్‌లో పివి సింధు, మెన్స్ డబుల్స్‌లో సాత్విక్-చిరాగ్ రెండోసారి మెగా ఈవెంట్‌లో బరిలోకి దిగనున్నారు.



## లక్నో జట్టులోకి స్టార్ బౌలర్ మ్యాట్ హెన్రీ

**న్యూఢిల్లీ:** పంజాబ్ కింగ్స్‌తో ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌కు ముందు లక్నో సూపర్ జెయింట్స్ కీలక ప్రకటన చేసింది. డేవిడ్ విల్లే స్థానాన్ని న్యూజిలాండ్ సీమర్ మ్యాట్ హెన్రీతో భర్తీ చేయనున్నట్లు శనివారం ప్రకటించింది. కాగా ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 వేలంలో ఇంగ్లండ్ ఆల్ రౌండర్ డేవిడ్ విల్లేను లక్నో సూపర్ జెయింట్స్ 2 కోట్ల రూపాయల ధరకు కొనుగోలు చేసింది. అయితే వ్యక్తిగత కారణాల దృష్ట్యా డేవిడ్ విల్లే ఇండియన్ ప్రీమియర్ లీగ్ తాజా ఎడిషన్ మొత్తాన్ని దూరమయ్యాడు. ఈ నేపథ్యంలో లక్నో సూపర్ జెయింట్స్ న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ మ్యాట్ హెన్రీని జట్టులోకి తీసుకువచ్చింది. లక్నో సూపర్ జెయింట్స్ 1.25 కోట్ల రూపాయల కనీస ధరకు అతడిని సొంతం చేసుకుంది. కాగా న్యూజిలాండ్ తరపున 2014లో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన మ్యాచ్ హెన్రీ ఇప్పటి వరకూ 25 టెస్టులు, 82 వన్డేలు, 17 టీ 20లు ఆడి, ఆయా ఫార్మాట్లలో 95, 141, 20 వికెట్లు తీశాడు. 32 ఏళ్ల హెన్రీ రైటార్మ్ ఫాస్ట్ బౌలర్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు.

## స్పెయిన్ మాస్టర్స్ టోర్నీలో పివి సింధు ఓటమి

### తట్టుకోలేక నేలకొసి కొట్టిన రాకెట్



**న్యూఢిల్లీ:** మాడ్‌రిడ్ స్పెయిన్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీలో క్వార్టర్స్ మ్యాచ్‌లో పివి సింధు ఓటమిపాలైంది. థాయిలాండ్‌కు చెందిన సుపనిద కేటితాంగ్ చేతిలో సింధు పరాజయం చవి చూసింది. ఆరో సీడ్ సువనిద కేటితాంగ్ 24-26, 21-17, 22-20 స్కోరుతో పివి సింధుపై విజయం సాధించింది. తొలి గేమ్ 4-8 స్కోర్ తేడాతో కైవసం చేసుకుంది. టోర్నీ నుండి స్పెయిన్ క్రీడాకారిణి కరోలినా మారిన్ తప్పుకోవడంతో పివి సింధు టోర్నీ ఫెవరేట్‌గా నిలిచారు. ఆ ఓటమిని తట్టుకోలేక సింధు గేమ్ ముగిశాక తన చేతుల్లో ఉన్న రాకెట్‌ను నేలకేసి కొట్టింది. అయితే ఈ ఘటనను నిర్వాహకులు సీరియస్‌గా తీసుకున్నారు. ప్రవర్తిన సరిగా లేని కారణంగా సింధుకు ఎల్లో కార్డు జారీ చేశారు. చైర్ అంపైర్ ఆ కార్డును జారీ చేశాడు. టోర్నీల్లో ఆడే సమయంలో ఓటమి, విజయం తదితర సమయాల్లో మార్గదర్శకాలను అమలు చేయాల్సి ఉండగా, దాన్ని ఉల్లంఘించినందుకు గాను ప్రవర్తన సరిగా లేని షట్లర్లకు ఇచ్చే ఎల్లో కార్డును సింధుకు జారీ చేశారు.

## టిసిఎస్‌పై యుఎస్ ఉద్యోగుల తీవ్ర ఆరోపణలు

**వాషింగ్టన్, మార్చి 30:** ప్రముఖ ఐటి కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) కంపెనీపై అమెరికన్ ఉద్యోగులు సంచలన ఆరోపణలుచేశారు. ఖర్చు తగ్గించుకోవడానికి టిసిఎస్ అనైతిక చర్యలకు పాల్పడుతోందని, అమెరికన్ చట్టాలను అతిక్రమిస్తోందని ఆరోపించారు. తమను తొలగించి, తమ స్థానంలో ఇండియా నుంచి టెకీలను నియమించుకుంటోందని విమర్శించారు. హెచ్1బి వీసా ద్వారా తాత్కాలికంగా నియామకాలు చేపడుతోందని మండిపడ్డారు. అమెరికాలో ఈ కంపెనీ ఉద్యోగులు మొత్తం 22 మంది ఇవే ఆరోపణలు చేశారు. తమతో పోలిస్తే హెచ్1బి ద్వారా పిలిపించుకునే ఉద్యోగులు తక్కువ వేతనానికే పని చేస్తారనే దురాశతో కంపెనీ ఈ అనైతిక చర్యకు పాల్పడుతోందని అమెరికన్లు మండిపడుతున్నారు. ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్లు షార్ట్ నోటీస్ అందించి తమను ఇంటికి పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఈక్వల్ ఎంప్లాయ్‌మెంట్ ఆపర్చునిటీ కమిషన్ (ఇఇఒసి) వద్ద టిసిఎస్‌పై ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. దేశంలోని దాదాపు పన్నెండు రాష్ట్రాల్లో టిసిఎస్‌కు పనిచేస్తున్న ఉన్నత విద్యావంతులను, సీనియర్ ఉద్యోగులను ఇంటికి పంపించిందని ఆరోపించారు. ఇండియా నుంచి ఉద్యోగులను పిలిపించుకోవడంతోపాటు అమెరికాలోనే ఉంటున్న ఇతర హెచ్1బి వీసాహోల్డర్లనూ నియమించుకుంటోందని చెప్పారు. కాగా ఈ ఆరోపణలపై టిసిఎస్ కంపెనీ వివరణ ఇచ్చింది. టిసిఎస్ ఎన్నటికీ



అనైతిక చర్యలకు పాల్పడదని, సమాన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని ఓ ప్రకటనలో తెలిపింది. కంపెనీ చరిత్రను పరిశీలిస్తే ఎవరికైనాసరే ఈ విషయం అర్థమవుతుందని పేర్కొంది.

## ఇన్వెస్టర్లకు లాభాలు పంచిన 'హీరో'

**ముంబై, మార్చి 30:** మన దేశంలో టాప్ ద్విచక్ర వాహనాలతయారీదారుల్లో హీరో మోటోకార్ప్ ఒకటి. ఈ సంస్థ షేర్లు పెట్టుబడిదారులకు ఊహించని రాబడిని అందించింది. యేడాది కాలంలో పైపైకి ఎగబాకి ఏకంగా 103 శాతం రాబడిని ఇచ్చింది. ఇప్పటికే గణనీయమైన లాభాలు పొందినప్పటికీ హీరో మోటోకార్ప్ స్టాక్‌లో వృద్ధికి ఇంకా గణనీయమైన సంభావ్యత ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. 2025 ఆర్థిక సంవత్సరానికి ద్విచక్ర వాహన పరిశ్రమలో రెండంకెల ఆదాయ వృద్ధిని అంచనా వేస్తోంది. ఈ ధోరణి నుంచి కంపెనీ గణనీయంగా ప్రయోజనం పొందుతుందని భావిస్తున్నారు. స్టాక్ అసాధారణ పనితీరును ప్రతిబింబిస్తూ, హీరోమోటోకార్ప్ పెట్టుబడిదారులకు గణనీయమైన రాబడిని అందించిందని స్పష్టంగా తెలుస్తుంది. స్టాక్ ధర మార్చి 27, 2023న రూ.2,308.60 నుంచి ప్రస్తుతం 4,698.15కి పెరగడంతో, పెట్టుబడిదారులు కేవలం ఒక సంవత్సరంతోనే తమ డబ్బును దాదాపు రెట్టింపు చేసుకున్నారు. ఇటీవలి నెలల్లో, హీరో కంపెనీ షేర్లు స్థిరంగా రాణిస్తున్నాయి. గత నెలలోనే నాలుగున్నర శాతం పెరుగుదలను నమోదు చేశాయి. గత ఆరు నెలల్లో 58శాతం పెరుగుదలను నమోదు చేసింది. 2024లో ఇప్పటి వరకు ఈ స్టాక్ పెట్టుబడి దారులకు ప్రశంసనీయమైన 14శాతం రాబడిని అందించింది. బిఎస్ఇ డేటాప్రకారం హీరో మోటో కార్ప్ ప్రమోటర్లు 34.76 శాతం వాటాను కలిగి ఉండగా, మిగిలిన 65.24శాతం ప్రజల సొంతం. బిఎస్ఇలో మార్కెట్ కేపిటలైజేషన్ రూ.93,600 కోట్లకు మించి ఉండడంతో స్టాక్ యేడాది గరిష్టస్థాయి రూ.4,979.95వద్దకు ఫిబ్రవరి 12, 2024న చేరుకుంది. ముఖ్యంగా బ్రోకరేజ్ సంస్థ షేర్‌ఖాన్, కంపెనీ సానుకూల దృక్పథాన్ని నొక్కి చెబుతూ స్టాక్‌పై 'బై' రేటింగ్‌ను పునరుద్ఘాటించింది. హీరోమోటోకార్ప్ మేనేజ్‌మెంట్



## వాణిజ్యం

## గోధుమ నిల్వలపై నివేదికివ్వండి: కేంద్రం

**న్యూఢిల్లీ, మార్చి 30:** చైనా తర్వాత ప్రపంచంలో రెండవ అతిపెద్ద గోధుమ వినియోగదారు అయిన భారత్ దేశీయంగా గోధుమ నిల్వలను పెంచడానికి, అలాగే ధరలు అందుబాటులో ఉండేలా చూడడానికి కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని వ్యాపారులు, ప్రధాన రిటైలర్లు, ఫుడ్ ప్రాసెసర్‌లు ప్రతి శుక్రవారం తమ వద్ద ఉన్నటువంటి గోధుమ నిల్వల డేటాను అందించాలని ప్రభుత్వం పేర్కొంది. గత రెండు సంవత్సరాలుగా గరిష్ట ఉష్ణోగ్రతల కారణంగా గోధుమ ఉత్పత్తి తగ్గింది. ఈ నేపథ్యంలో స్థానికంగా గోధుమ సరఫరాను పెంచడానికి వ్యాపారులు తమ వద్ద ఎంత మేరకు గోధుమలు నిల్వ ఉంచవచ్చో ప్రభుత్వం పరిమితిని విధించింది. అయితే ఈ పరిమితి మార్చి 31తో ముగిస్తుంది. ఆ తర్వాత వ్యాపారులు తమ గోధుమ నిల్వలను తప్పనిసరిగా ప్రకటించాలని ప్రభుత్వం ఇక ప్రకటనలో తెలిపింది. ఈ చర్యల వల్ల దేశంలో గోధుమల నిల్వలు ఎంత వరకు ఉన్నాయనే విషయంలో స్పష్టత వస్తుంది. ఈ యేడాది గోధుమల సేకరణ పెంచాలని ప్రభుత్వం చూస్తోంది. ప్రైవేట్ కొనుగోళ్లను పర్యవేక్షించడంతో పాటు అవసరమైతే, సేకరణను సులభతరం చేయడానికి ప్రభుత్వం స్టాక్ పరిమితిని మళ్లీ విధించే అవకాశం ఉందని సమాచారం. ఈ నెల ప్రారంభంలో ప్రభుత్వ గోదాముల్లో ఉన్న గోధుమ నిల్వలు 9.7మిలియన్ మెట్రిక్ టన్నులకు తగ్గాయి. 2023లో ప్రభుత్వం స్థానిక రైతుల నుంచి 34.15 మిలియన్ టన్నుల గోధుమలు కొనుగోలు చేయాలనిలక్ష్యంగా పెట్టుకోగా, 26.2 మిలియన్ టన్నులు కొనుగోలు చేసింది.



## హెచ్‌డిఎఫ్‌సి హోమ్ లోన్ వడ్డీరేట్ల పెంపు

**ముంబై, మార్చి 30:** హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు కస్టమర్లకు పెద్దషాక్ ఇచ్చింది. ప్రైవేట్ రంగ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు రెపో-లింక్డ్ హోమ్‌లోన్ వడ్డీరేట్లను 10-15బేసిస్ పాయింట్లు పెంచింది. ఈ పెంపుతో వడ్డీరేటు 8.70 శాతం నుంచి 9.8శాతానికి చేరుకుంది. జులై1, 2023న హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి విలీనం కారణంగా గృహ రుణ రేటులో మార్పు జరిగింది. ఇకపై రిటైల్ ప్రైమ్ లెండింగ్ రేట్‌కి లింక్ చేయబడదని బ్యాంకు తన వెబ్‌సైట్‌లో స్పష్టం చేసింది. కొత్త రెపో లింక్డ్ వడ్డీరేటు కొత్త కస్టమర్లకు వర్తిస్తుందని బ్యాంకు స్పష్టం చేసింది. అయితే పాత కస్టమర్లు ఆర్‌పిఎల్‌ఆర్‌తో కొనసాగవచ్చని తెలుస్తోంది. రిజర్వ్ బ్యాంకు ఆరుగురు సభ్యుల ద్రవ్య విధాన కమిటీ సమావేశం ఏప్రిల్ 3 నుంచి ఏప్రిల్ 5 వరకు జరగనున్న తరుణంలో వడ్డీరేట్ల పెంపు ప్రకటనను బ్యాంకు వెల్లడించింది. ఇది 2024-25 కొత్త ఆర్థిక సంవత్సరంలో మొదటి సమావేశం కావడంతో చాలా మంది వడ్డీరేట్ల తగ్గింపు ప్రకటన కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దేశంలో మరో ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం అయిన ఐసిఐసిఐ బ్యాంకు ప్రస్తుత గృహ రుణ వడ్డీరేట్లు 9శాతం నుంచి 10.05శాతం మధ్య ఉన్నాయి. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా గృహరుణ రేట్లు 9.15శాతం నుంచి గరిష్టంగా 10.05 శాతం వరకు ఉన్నాయి. అలాగే యాక్సిస్ బ్యాంకు తన కస్టమర్లకు 8.75 నుంచి 9.65శాతం వరకు గృహ రుణాలపై తక్కువ వడ్డీ రేట్లను అందిస్తోంది. కోటాక్ మహీంద్రా బ్యాంకు హోమ్ లోన్ ప్రారంభ వడ్డీరేటు 8.70శాతంగా కొనసాగుతున్నాయి. 2024-25 కొత్త ఆర్థిక సంవత్సరానికి ద్రవ్య విధాన కమిటీ ద్వైమాసిక సమావేశాల షెడ్యూల్‌ను రిజర్వ్ బ్యాంకు ప్రకటించింది. తొలి సమావేశం ఏప్రిల్ 3 నుంచి 5 వరకు జరగనుంది. తదుపరి సమావేశం జూన్ 5న ప్రారంభం కాగా ద్రవ్య సమీక్ష జూన్ 7న ప్రకటించబడుతుంది. తదుపరి ఆగస్టు 6 నుంచి 8 వరకు, అక్టోబరు 7 నుంచి 9 వరకు, డిసెంబర్ 4 నుంచి 6వరకు చివరి సమావేశం ఫిబ్రవరిలో జరుగుతుంది. ఇది ఫిబ్రవరి 5 నుంచి 7 వరకు జరుగుతుంది.




## పిఎఫ్ ఖాతాదారులకు ఇ-కెవైసి తప్పనిసరి

**ముంబై, మార్చి 30:** ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ దేశవ్యాప్తంగా కోట్లాది ఖాతాదారులను కలిగి ఉంది. మీరు కూడా ఇపిఎఫ్ఒలో ఖాతా ఖాతాదారులతే ఈ వార్త మీకు ఉపయోగకరంగా ఉంటుంది. ఇపిఎఫ్ఒ చందాదారులకు ఇ-కెవైసిని తప్పనిసరి చేసింది. దీంతో పాటు కెవైసి ఇపిఎఫ్ఒకి సంబంధించిన క్లెయిమ్‌లు, సెటిల్‌మెంట్ కేసులను కూడా వేగవంతం చేస్తుంది. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ కోట్లాది మంది ఖాతాదారులకు ఇంటి వద్ద కూర్చొని ఇ-కెవైసి చేసే సౌకర్యాన్ని అందిస్తుంది. కొన్ని సులభమైన దశలను అనుసరించడం ద్వారా మీరు కెవైసి ప్రక్రియను సులభంగా పూర్తి చేయవచ్చు. దీని కోసం ఆధార్ కార్డు, పాన్‌కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటరు గుర్తింపు కార్డు, రేషన్‌కార్డు పత్రాలు అవసరం. కెవైసిని అప్‌డేట్ చేయడానికి ముందుగా ఇపిఎఫ్ఒ అధికారిక వెబ్‌సైట్‌కు వెళ్లాలి. తర్వాత సర్వీస్ ట్యాబ్‌పై చేసి, ఫర్ ఎంప్లాయిస్ సెక్షన్‌పై క్లిక్ చేయాలి. తర్వాత మీ యుఎఎన్ మెంబర్ పోర్టల్‌పై క్లిక్ చేయాలి. దీని తర్వాత మీరు యుఎఎన్ నంబరు, పాస్‌వర్డ్‌ను నమోదు చేయాలి. తర్వాత హోమ్ పేజీలో నిర్వహించు ఎంపికను ఎంచుకోవాలి. తర్వాత మీరు కెవైసి ఎంపికను ఎంచుకునే అనేక ఎంపికలు కనిపిస్తాయి. దీని తర్వాత మీ ముందు ఒక పేజీ ఓపెన్ అవుతుంది. అందులో ఇచ్చిన పత్రాలను ఎంచుకోవాలి. పాన్, ఆధార్, సమాచారాన్ని నమోదు చేయడం తప్పనిసరి. వివరాలను పూరించిన తర్వాత అన్నివివరాలను తనిఖీ చేయాలి. దీని తర్వాత అప్పిల్ బటన్‌పై క్లిక్ చేయాలి.



## ఏప్రిల్ 1 నుంచి పెరగనున్న ఔషధాల ధరలు..

**న్యూఢిల్లీ, మార్చి 30:** ఏప్రిల్ 1 నుంచి అవసరమైన ఔషధాల ధరలు స్వల్పంగా పెరుగుతాయని నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పిపిఎ) పేర్కొంది. ఇందులో యాంటీబయాటిక్స్, పెయిన్ కిల్లర్స్ మందులు ఉండనున్నాయి. పారాసెటమాల్, అజిత్రోమైసిన్, విటమిన్లు, మినరల్స్, కొవిడ్-19ని ఎదుర్కోవడానికి కొన్ని మందులు, స్టెరాయిడ్స్ జాబితాలో ఉన్నాయి. ఇన్ఫెక్టివ్‌లతో సహా అవసరమైన మందుల ధరలు స్వల్పంగా పెరగనున్నాయి. టోకు ధరల సూచీలో వార్షిక మార్పుకు అనుగుణంగా నేషనల్ లిస్ట్ ఆఫ్ ఎసెన్షియల్ మెడిసిన్స్ (ఎన్‌ఎల్ఇఎం) కింద ఔషధాల కోసం 0.0055 శాతం మార్పు ఉంటుందని ఎన్‌పిపిఎ ప్రకటించింది. 'ఆర్థిక సలహాదారు కార్యాలయం, పరిశ్రమల శాఖ, వాణిజ్య, పరిశ్రమల అంతర్గత వాణిజ్య మంత్రిత్వ శాఖ అందించిన డబ్ల్యూపిఐ డేటా ఆధారంగా 2023 కేలండర్ ఇయర్‌లో సంబంధితకాలంలో 0.00551శాతంగా ఉంటుంది' అని ఎన్పీపీఏ తెలిపింది. ఔషధాల ధరలను గతేడాది 12శాతం, 2022లో 10శాతం పెంచిన తర్వాత ఈధరలు పెరిగాయి. కొత్త ధరల జాబితాలోని 800 కంటే ఎక్కువ ఔషధాలను కవర్‌చేస్తాయి. ఫార్మా పరిశ్రమను ఉత్సాహపరిచేందుకు ఇది ఏమీ లేదని పరిశ్రమలోని ఒక వ్యక్తి అన్నారు. ప్రత్యేకించి 2023, 2022లో ధరలు 12శాతం, 10శాతం చొప్పున రెండు భారీ పెంపుదలలు జరిగాయి. అయితే ఒక ఎన్‌జిఒతో అనుబంధించబడిన ఎగ్జిక్యూటివ్ మాట్లాడుతూ, ఇది ఫార్మా పరిశ్రమకు కలిసొచ్చే అంశమని పేర్కొన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.